
సుజ్ఞాన చంద్రోదయము



శ్రీరస్తు.

శ్రీ సుజ్ఞానచంద్రోదయము.



విషయసూచిక.

విషయసూచిక.

విషయసూచిక.

విషయసూచిక.

విషయసూచిక.


విషయసూచిక.

విషయసూచిక.

విషయసూచిక.

విషయసూచిక.


వి ష య సూ చి క .



అనుబంధ సూచిక.

విషయము.	సంపుటము.	అనుబంధపు సంఖ్య.
సంగ్రహములు	రెండవది	[illegible]
స్త్రీలు స్వతంత్రులా పరతంత్రులా!	,,	[illegible]
[illegible] ?	,,	[illegible]7
గ్రంథసారస్యము	,,	325
[illegible] భూషాలంకారములు	,,	[illegible]
[illegible]ములు	మూడవది	[illegible]
రాజయోగ [illegible] వేకము	,,	357
విగ్రహారాధనలు	,,	[illegible]
సోమయాజులు	,,	[illegible]
సన్యాసులు వ్రాయుట	,,	[illegible]
బాల్యవివాహములు	,,	371
తిరుపతి వేంకట కవులు సాక్షి చెప్పినది	,,	[illegible]

కళావిభాగసూచికా.





వెల రూ. 1—4—0

కారుపల్లి, శివరామయ్య,
(కారంటగిరి)
(Via) డెంకణీకోట,
(శేలం జిల్లా)

ఓమ్.





ఈశ్వరస్తుతి.

కం॥ ఓంకార నిలయభవహర
పంకజభవపద్మనాభ, పశుపతిరూపా ।
సంక్రందనాదివినుతశ
శాంకసహస్రాంశనేత్ర, సదమలచరితా ॥

కం॥ అజ్ఞానతిమిరభాస్కర
సుజ్ఞాననిధాననిత్య, సూరివినోదా ।
సుజ్ఞానమొసగినాదగు
విజ్ఞాపనమాలకించు, విమలగుణాఢ్యా ॥

తే॥గీ॥ అరయసుజ్ఞానచంద్రోద, యంబనాగ ॥
బరగునీగ్రంథమునుశుద్ధ, భక్తితోడ ॥
నీకొసంగితిచేకొనుని, ర్మలాత్మ ॥
ధన్యగుణభూష భవశోష, దాసపోష ॥

శ్రీసుజ్ఞానచంద్రోదయము— మొదటికళ.

సర్వాంతర్యామి.

శ్లో॥ అచింత్యావ్యక్తరూపాయ నిర్గుణాయగుణాత్మనే ।
సమస్తజగదాధార మూర్తయే బ్రహ్మణేనమః ॥

స్వయంభువై, పరాత్పరుండై, నిత్యుండై, శుద్ధుండై, తేజఃప పూర్ణుండై, అవాఙ్మానసగోచరుండై, ఆదిమధ్యాంతరహితుండై, దిగ్దే శకాలవ్యవస్థలులేనివాడై, సర్వకారణుండై, సర్వవ్యాపియై, సజా య విజాతీయ స్వగతభేదరహితమై, స్త్రీపున్నపుంసక భేదములేక బ్రహ్మాదిస్థావరాంతమువరకుఁగల సకలజీవులయందును, అంతర్యా మియై కర్తృత్వ భోక్తృత్వాదులయందతీతమై, సత్యమూలమై, సరా శ్రయమై, వెలయు జగత్కారణవస్తువునకే “ సర్వాంతర్యామి యని పేరు. సర్వభూతనివాసుండగుటవలన “ వాసుదేవుండని పెద్దలు వచింతురు (1)

బ్రహ్మవిచారము.

సర్వాంతర్యామియగుటచే. సమస్తజీవులయందును వ్యాపిం

(1) శ్లో॥ సర్వత్రాసౌసమస్తంచ ॥ వసత్యత్రేతివైయతః ॥ తస్మాత్సవాసుదేవేతి విద్వద్భిఃపరిపఠ్యతే ॥

దేశకాల వర్తమానముల ననుసరించి (1) యనేకులచే ననేకవిధములగా పిలువబడుచుండు, సర్వశక్తియుతంబైన, సత్యతత్వమునకే బ్రహ్మమని పేరు! "సత్యంజ్ఞానమనంతంబ్రహ్మ" నిత్య, స్వయంప్రకాశ, నాకారరహితమైనదే బ్రహ్మము "తత్సత్యమిత్యాచక్షతే" (తైత్తిరీయోపనిషత్తు) అనగా బ్రహ్మము సత్యమనుట.

"యత్సత్యం తద్బ్రహ్మం" అనగా నేది సత్యమో అదే బ్రహ్మము. (2)

(శ్రుతి) త్వం, యజ్ఞ, స్త్వం వషట్కార, స్త్వ మింద్ర, స్త్వం రుద్ర, స్త్వం విష్ణు, స్త్వం బ్రహ్మ, స్త్వం ప్రజాపతిః ||— (తైత్తిరీయోపనిషత్తు)

---

(1) భగవంతునకు దేశకాలవ్యవస్థలు లేకున్నను వ్యవహారమునకు కల్పింపబడెను.
(శ్రుతి) అణోరణీయాన్; మహతో మహీయాన్ ||
బ్రహ్మము అణువుకన్న అణువై; మహత్తునకు మహత్తైయుండును.

(2) Brahman is the name for the supreme existence; supreme, self; We give it many names, but it is one and the same thing. No matter how the names may differ. the Hindu calls it the Brahman supreme, the Christian calls it God, The Musalman (ముసల్మాన్) calls it, Allah, and men of other faiths have different names ....That is the one supreme existence out of which we all go forth, the one supreme life, which is the root and source of everything that exists That life is bliss that life is happiness, that life is joy, It is an unending unchanging and eternal bliss, ...etc, etc.

LECTURE BY
MRS. ANNIE BESANT. (1900)

భగవంతుడు కల్పవృక్షమువంటివాడు.

భగము; అనగా మోక్షము; సంపద యిచ్ఛ; జ్ఞానము క్రియా శక్తి; శ్రీ; వీర్యము ధర్మము మొదలగు ననేకార్థములకు మూలనామ... ఇట్టివన్నియుకలవాడగుటచే "భగవంతుడు" నిపెద్దలు వచించిరి:—

భగవంతుడు కల్పవృక్షమువంటివాడగుట వలన నెవరేది మేమికోరిన నానాటికవి లభించును; యద్భావం తద్భవతి యను సంకీర్తోక్తి (కలదు) అట్టి భగవంతునాశ్రయించి "మోక్ష"మిమ్మని యడుగక; ఆయురైశ్వర్యాదితుచ్ఛ సుఖముల వేడువారు కల్పవృక్షమునాశ్రయించి "కంబళి" నడిగినవారివలె వ్యర్థులగుదురు. *

మాయావిచారము.

మేఘములు సూర్యుని మరుగుపరచు విధంబున; బ్రహ్మాని... రమును మరుగుపరచి; సువర్ణ మొక్కటేయైనను, ఆభరణ భేదము వలన పలువిధనామములు జనించునట్లు, భేదరహితమగు బ్రహ్మము...

(i) A man sat under a Kalpa—Vriksha, a tree wh... would cause the fulfilment of any desires, and wished; Let me ... come a King and in an instant he was King. The next he ... let me have a hand some woman, and in the twinkling of an ... a damsel was by his side. To test further the wonderful virtues of the tree—

(ii) Says Sree Ramakrishna Paramahamsa,— "the ... wished that a tiger should come and devour him and the next ... ment he was in the jaws of a tiger and soon devoured. God is ... tree of all desires; who ever says in his presence, Oh God! I ... got nothing really gets nothing, but he who says, Oh Lord! ... has given me everything, gets, everything"—A. B. (1900)

సంబంధమువలన భేదయుక్తమైనట్లు భ్రాంతి(1) జనించునో; దానికే మాయయని పేరు; అట్టి సర్వానర్థకారణమైన మాయ. సూర్యకిరణములు ప్రాణికోట్లను ఆవరించుకొన్నను; సూర్యునకవి స్వాధీనములైనట్లు (మాయ) జీవాత్మల నావరించియున్నను; పరమాత్మకు స్వాధీనమే యగును;—

త్రిమూర్తులు—త్రిశక్తులు.

సర్వాంతర్యామియగు జగదీశ్వరునియందు ప్రతిఫలించిన వారే త్రిమూర్తులు. ఈ విషయమునే! జ్ఞానులనేకులు వచించిరి.

శ్లో॥ బ్రహ్మత్వే సృజతే సర్వం ॥ స్థితౌ పాలయతే పునః॥ రుద్రరూపాయ కల్పాంతే॥ నమస్తుభ్యం త్రిమూర్తయే ॥ ॥ప్రహ్లాదః॥

అనుటవలన; జగద్వ్యాపారమున; వ్యవహరింపఁబడు త్రిమూర్తులు స్మర్తవ్యులు; ఈశ్వరుడు గొప్ప సముద్రమువంటివాడు గావున నదీరూపులైన సర్వదేవతలును అతని సంబంధము కలవారగుటవలన; వాక్కమలాంభికలతో గూడిన త్రిమూర్తులు ; సర్వజన సంస్తవనీయులు.

శ్లో॥ నతేరూపం నచాకారో ॥ నాయుధానినచాస్పదం ॥ తథాపి పురుషాకారో ॥ భక్తానాం త్వం ప్రకాశసే ॥

అనుటవలన; భగవంతునకు రూపనామక్రియాదులు లేకున్నను; భక్తులకొఱకై యన్నియు జెందునట్లు; జగద్వ్యవహారార్థమై త్రిమూర్తు లేర్పడిరని; శాస్త్రప్రమాణములు ఘోషించుచున్నవి.

---

(1) రజ్జువును సర్పముని భ్రమించుటచే భ్రాంతి సువిచారమువలన భ్రాంతినశించును.

“ప్రకృతింస్వామధిష్ఠాయ; సంభవామ్యాత్మమాయయా ॥ స్వకీయమైన మాయను స్వాధీనముచేసికొని స్వశక్తిచే; అవతరించుచున్నాను” ॥భగవద్గీత॥

వేదములు.

లోకమునందుగల సకల విద్యలయందును ప్రధానవిద్య, యేదో; దేని సహాయమువలన సృష్టిక్రమములన్నియు తెలుసుకొనుదుమో; అట్టి సర్వోత్కృష్టమైన ప్రధమవిద్యకు "వేద" మని పేరు. "వేదయితీతి వేదః" తెలియజేయునది కావున వేదమని పేరు. "శ్రూయతయితి శ్రుతిః" అనగా (పరమేశ్వరునివలన) వినబడుటంజేసి "శ్రుతియనబడెను" వేదము మొదట పరమేశ్వరునివలన బ్రహ్మకును, బ్రహ్మవలన ఋషులకును; ఋషులవలన తచ్ఛిష్యపరంపరకును; సాంగముగా నుపదేశింపబడెనని పెద్దలు వచింతురు. మరియు నట్టి పవిత్రమైన వేదవిద్య మహానీయులగు, భారద్వాజ, అంగీరస పరాశర, గౌతమ, నారద వసిష్ఠ, విశ్వామిత్ర, ప్రభృతి తాపసో త్తములచే లోకమున బ్రచురింపబడెననియు; పరమతపోధనులైన వ్యాసభగవానులు వేదవిభజనగావించిరనియు పెద్దలు వచింతురు. (1)

వేద చతుష్టయము.

ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వణవేదము అని నాలుగువిధములు.

వేద విభాగములు.

కర్మ కాండము, ఉపాసనా కాండము, జ్ఞాన కాండము అని మూడు విభాగములు.

కర్మకాండము= అశ్వమేధ వాజపేయ పౌండరీకాది ఇహలోకసుఖములనొసంగగల యజ్ఞములుచేయు విధములను తత్ఫలములను తెలియచేయును.

(i) Veda the ancient divine unwritten knowledge.—I. H

ఉపాసనకాండము=నిత్యుడైన భగవంతునియందు భక్తి చేయు విధమును తత్ఫలమును తెలియజేయును.

జ్ఞానకాండము=తత్వమార్గమును; తత్ఫలంబగు నిత్యానంద వైభవమును దెలియజేయును.

ఉపనిషత్తులు.

ఉపనిషత్=అను శబ్దమునకు జ్ఞానప్రకాశక భావమనియు, దీనికే వేదాంతమనియు, అంతరంగవిద్యయనియు, అనేకార్థములు గలవని పెద్దలు వచింతురు. సుప్రసిద్ధములైన ఉపనిషత్తులు 108; అందు దశోపనిషత్తులు సర్వాంగీకారములు (1) అవి యేవనగా;

(౧) ఈశావాస్యోపనిషత్తు, కేనోపనిషత్తు, కఠవల్లి, ప్రశ్నోపనిషత్తు, మాండూక్య, తైత్తిరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకములని దశోపనిషత్తులు.

వేదాంగములు.

శిక్ష, వ్యాకరణము, ఛందము, నిరుక్తము, జ్యోతిషము, కల్పము అని వేదాంగములు ఆఱు.

ఉపవేదములు.

౧. ఆయుర్వేదము= ఇది రోగముల ఉత్పత్తియు, తన్నివారణోపాయమును సాంగముగా దెలుపును; ఎవరకోట్ల కనుదినము సంభవించెడి యాతనాబాధల నివారించుటకు సాధకమగుటవలన నిది మిక్కిలి ప్రధానవిద్యయనబడును.

౨. ధనుర్వేదము=ఇది శత్రుజయార్థము; యుద్ధాదులకు గావలసిన, అస్త్ర శస్త్రాది మహోపాయములఁ దెలుపును.

---

(1) Upanishad (means) collection, full of Phylosophical speculation.

౩. అర్థవేదము= (సన్మార్గ) ఇది సర్వత్ర వాడుకయందుం ... ధనసంపాదనకు కారణభూతమైన విద్య; ఇందు శిల్పి, నీతి, అశ్వశాస్త్రాది యనేక విషయములు కలవు.

౪. గాంధర్వ వేదము=ఇది సామవేద నిర్ణయప్రకారము స రి గ మ ప ద ని, యను సప్తస్వరములును; (రాగ) స్వర, తాళ, మూర్ఛ, నృత్యాది పరమానందకరమగు సంగీతవిషయమును చెప్పును. మరియును; పలుపోకలబోవుచుండు చిత్తమును గ్రహించి "యొకస్థాయిని" నిలిపి ఈశ్వర స్తోత్రముచేయు మార్గము బోధించును.

పురాణములు.

పురాణములు=౧౮. అందు

(౧) బ్రాహ్మము, బ్రహ్మాండము, బ్రహ్మవైవర్తము, మార్కండేయము, భవిష్యోత్తరము, వామనము అను నీయారును బ్రహ్మప్రతిపాద్యములు.

(౨) విష్ణుపురాణ, భాగవత, నారదీయ, గారుడ, పాద్మ, వారాహములను నివి యాఱును విష్ణు ప్రతిపాద్యములు.

(౩) శైవపురాణ, లైంగ, స్కాంద, ఆగ్నేయ, మాత్స్య, కూర్మములను నివి యాఱును శివ ప్రతిపాద్యములు.

ఇందు మొదటిది రాజసమనియు, రెండవది సాత్వికమనియు, మూడవది తామసమనియు వచింతురు. ఇట్టి భేదకల్పనిరర్థకము.

ఇవిగాక; శంభు, సనత్కుమార, కాళి, కపిల, ఉశనస, దూర్వాస, నందీయ, నారసింహ, నారదీయ, పారాశర, ఆంగి, భృగు, మారీచ, మానవ, వాసిష్ఠ, లింగ వారుణ ... ములను పురాణములు ౧౮ గలవు.

ఇతిహాసము.

[illegible] భావుడైన శ్రీవ్యాసభగవానుని చే [illegible] పంచమవేదమని పొగడిన దీనియం [illegible] విలసిల్లుచున్నవి.

[illegible] శ్రీ రామావతారకథా విశే షములతో [illegible] ధర్మముల నచ్చటచ్చట [illegible] పరమ పవిత్రత గాంచినది.

సత్యాత్మ్యము.

శ్లో॥ మంత్రే [illegible] ॥ దైవజ్ఞో భేష జేసరౌ ॥ యాదృశీభా [illegible] ॥ సిద్ధిర్భవతి తాదృశీ ॥

[illegible] మంత్ర, తీర్థ, ద్విజ, దైవముల [illegible] సట్లట్ల ఫలించును. కావున [illegible] నవలెను.

[illegible] మతము.

[illegible] లేక, [illegible] తద్విరుద్ధమైన [illegible] నానావిధములను [illegible] సిద్ధాంతములను [illegible].

దేవతా సృష్టి.

[illegible] అందు [illegible] గరుడ, గం ధర్వ, [illegible] సిద్ధ [illegible] యక్ష (రాక్షస) [illegible] బుట్టెను.

భూమి.

సప్త సముద్రావృతమై, గోళాకారముగలదై, అనేక పర్వత నది, వృక్ష, గుల్మలతాదుల కాలవాలమై, (ఈ) భూమి, విచిత్ర శోభా ప్రదంబై యొప్పుచు పంచభూతములందొక్కటై యున్నది.

భూచర ఖేచర విచారములు.

ఇట్టి భూమిపై చరించు జంతువులు మూడువిధములు:—మనుష్య; మృగ, సరీసృపాదులు; భూచరములు; మత్స్య, మండూకాదులు జలచరములు; పక్ష్యాదులు ఖేచరములు.

మానవోత్పత్తి.

పూర్వోక్త బ్రహ్మాదులవలన మనువును; మనువువలన మానవులును బుట్టిరి. అట్టి మనువులు పదునాల్గురనియు, వారందరును కాలక్రమమున తమ యధికారములం జెల్లింతురనియు శాస్త్రములయందు వచింపంబడినది.

ఆయుర్దాయ విచారము.

మానవులకు శతాయుః పురుషః। అనియు, ఆయుర్వర్ష శతన్నృణాంపరిమితం॥ అనియు, ప్రమాణములు; కావున, నరులు నూరేండ్లాయువని చెప్పబడినది, (1)

ఈ విషయమునుగురించి మహనీయులనేకులు వ్యాఖ్యానము చేసి, "శతాయుః" అనుచోట శత, శబ్దమునకు అనేకము; అని గ్రహింపుట సమంజసమని నుడివిరి; (సాధారణముగా నిప్పటికిని కొందరు (౧౨౧) యేండ్లును, మహనీయులగు మరికొందరంతకంటె అధికముగను జీవించియుండుట సుప్రసిద్ధము)

---

(1) (దినము నకు (౨౧౬౦౦) ఉచ్ఛ్వాస నిశ్వాసముల వంతున ఆయు నిర్ణయించినట్లు శాస్త్రప్రమాణము కలదు)

ఇతరజంతువుల ఆయుర్విచారము.

గోవు జాతికి (౨౦) యేండ్లు, ఏనుగునకు (౨౦౦) యేండ్లు, ఒంటెకు (౪౦) యేండ్లు, గుఱ్ఱమునకు (౩౦) యేండ్లు, కుక్కకు (౧౨) యేండ్లు, కప్పకు (౧౫) యేండ్లు, పిల్లికి (౧౦) యేండ్లు, కాకికి (౨౦) యేండ్లు, మేకకు (౧౫) యేండ్లు, చిలుకకు (౧౦౦) యేండ్లు, పాము జాతికి (౧౦౦) యేండ్లు, (కొందరు ౧౦౦౦ యేండ్లు అనిరి) ఈ విధముగా జంతువుల హృదయ కమల నాడీ సంచారాది గతుల ననుసరించి, ఆయువేర్పడినది.

ప్రాణుల తారతమ్యము.

కం॥ వృక్షములిరువదిలక్షలు,
పక్షులుపదిలక్షలుధకభవనవలక్షల్,।
లక్షత్రిదశమపశుక్రిమి,
లక్షలుపదియొండునాల్గులక్షలుమనుజుల్,॥

అనుటవలన (౮౪) లక్షల జీవరాసులలో దుర్లభం నరజన్మ'' మను శాస్త్రోక్తి ననుసరించి, యితరప్రాణులకంటె మనుష్యులు శ్రేష్ఠులు(1)

ఐహిక విచారము.

ఇహము, అనగా (నీ) భూలోకమున పుణ్యాపాప రూపములగు కర్మల నాచరించుట. దీనికి సంబంధించిన విషయములన్నియు నైహికములగును. భార్యా, పుత్ర, గృహ, క్షేత్ర, పశు, విత్తములాదిగాగల సర్వసంపదలలో గూడియుండుట. లేక రిక్తుడైయుండుట. మొదలగు సుఖ దుఃఖ రూపముగా పరిణమించు సర్వవిషయములును ఐహికములేయగును.

(1) సద్విచారమునకిదియే ప్రథమాంశము.

సం[illegible]

ఇహలోకమున పూర్వ[illegible] [illegible] పరలోకమున స్వర్గ [illegible] చియు, మరల భూమిని జనించియు, [illegible] వారలు సంస్కా[illegible].

[illegible]

శాస్త్రవిధుల ననుసరి[illegible]; [illegible] సన్యాస, ము[illegible] నాలుగా[illegible].

బ్ర[illegible]

బ్రహ్మచర్య[illegible] ([illegible]) [illegible] శ్రుతి స్మృ[illegible] దేశముజెందిన తరువాత, [illegible] వేదాధ్య[illegible] బడును. అట్టి బ్రహ్మచా[illegible]

శ్లో॥ స్మరణం కీర్తనం [illegible] ॥
సంక[illegible] ॥

అనగా, రతికేళి స్మరణము, [illegible] చుట, వ్యంగోక్తు[illegible] ను సంపూర్తిముగా [illegible]

గృ[illegible]

పూర్వోక్త బ్రహ్మచర్య[illegible]

[illegible] (1) [illegible] పివప [illegible] యు పిత్రు [illegible] చేసుకొనవలెను.

శ్లో॥ [illegible] ॥ భార్యామూలమిదం గృహం ॥
[illegible] ॥ [illegible] ॥

అనగా, [illegible] గృహమునకు భార్య మూలము.

శ్లో॥ [illegible] గృహముచ్యతే ॥

అను [illegible] ననుసరించి గృహమునకు భార్యయే [illegible] గృహస్థునకు సద్భార్య యావశ్యకము.

[illegible] నకు ద్వేషము [illegible] చేసకొనక శా స్త్రీ [illegible] సులుకలుగును.

[illegible]

[illegible] కన్యాలక్షణ [illegible] వినయ, వి ద్యా, [illegible] యుక్తురాలును, [illegible], [illegible] చాతుర్య, జాగరూకత, [illegible], [illegible] సమన్వితురాలు గను [illegible] గ్రహింపదగును.

[illegible]

[illegible]

[illegible]

---

(1) [illegible] (1) [illegible]

మహానీయులగు మన మూలపురుషుల మహోద్దేశములకు సంపూర్ణ విరోధముగా నిప్పటివారనేకులు దురాశాపిశాచగ్రస్తులగుటచేతనో, లేక వెఱ్ఱిమురిపముల కాశించియో, అతి బాల్యవివాహముల నాచరించుచున్నారు. ఇది కేవల దూష్యము.

బాల్య వివాహము.

ప్రజావృద్ధికాకరమైన వివాహము పరమ సౌఖ్యప్రదంబేయైనను, కేవల బాల్యవివాహము మిక్కిలి హానికరము. కావున యుక్తవయస్సంపన్నులకే వివాహము చేయవలెను (1) లేనియెడల నిరంతర దుఃఖభాజనముగా నుండును

వయోవిచారమును గురించి మహానీయులనేకు లనేకాభిప్రాయములఁ జెందియున్నను,

శ్లో॥ యావచ్చేలంనగృహ్ణాతి ॥ యావత్క్రీడతిపాంసుభిః ॥
యావద్దోషం నజానాతి ॥ తావద్భవతి కన్యకా ॥

అను, సంవర్తకారుని వాక్యానుసారము యిట్టి బాల్య చాపల్యము లన్ని వీడి శాస్త్రమునకు విరోధములేకనుండు వయస్సు సాధారణముగా (త్రయోదశవర్షము) (౧౨) యేండ్లైనను యుండవలెను.

కావున నింతకంటె బాల్య వివాహములే కారణము చేత జేయదగదు.

స్త్రీపురుష గుణ ప్రవర్తనములు.

శ్లో॥ అర్ధంభార్యామనుష్యస్య॥భార్యాశ్రేష్ఠతమస్సఖా॥ఇత్యాది

అను ఇత్యాది మహావాక్యముల ననుసరించి, భార్య పురుషుని యొక్క యర్ధశరీరముగను, స్నేహితులందరికన్న నుత్తము స్నేహి

(1) వయోవిచారమును గురించి మహానీయులనేకులు చర్చలుగావించియుండుటవలన; నద్దానిగురించి విశేషముగా నిచ్చట వివరించలేదు.

తురాలుగను (మరి సమస్తవిషయములందును) సమాన స్వాతంత్ర్యములు గలదిగను నుండుటవలన స్త్రీపురుషుల గుణ ప్రవర్తనములు నిర్మలముగా నుండవలెను. యెటులనగా; ఒండొరులపై విశ్వాసము కలిగియుండుట, సమసౌఖ్యముల ననుభవించుట, సత్యావాచాదురంధరులై యుండుట, సఫల కార్యములయందే ప్రవేశించుట, నిర్మల వస్త్రములు ధరించుట, కష్టములయందు వెనుదీయక సహాయపడుట, మొదలగు సుగుణములు గలవారై యుండవలెను.

సంతానము.

ఆటుల నిర్మల ప్రవర్తనకలవారగు స్త్రీ పురుషులకు జనించు సంతానము ఆయురారోగ్యైశ్వర్య ప్రదంబై పరోపకారాది సత్కార్యముల కాలవాలమై ; ధైర్య, స్థైర్య, వినయ, విశ్వాస, వివేక సుగుణ గణ విరాజితంబై యుండును.

సంసార ధర్మములు.

శ్లో॥ దాక్షిణ్యం స్వజనే, దయా పరిజనే, శాఠ్యం సదా దుర్జనే ॥
ప్రీతిస్సాధుజనే, నయో నృపజనే, విద్వజ్జనే చార్జవం ॥
శౌర్యం శత్రుజనే, క్షమా గురుజనే, నారీజనే ధూర్తతా ॥
ఏవంచైవతి పురుషాః కళాకుశలా; స్తేష్వేవలోకస్థితిః ॥

అనగా సంసారియైన పురుషుడు స్వజనులయందు దాక్షిణ్యము, ఇతరులయందు దయ, దుర్జనులయందు కాఠిన్యము, సాధువులయందు ప్రీతి, నృపజనులయందు నయము, విద్వాంసులయందార్జవము, శత్రువులయందు శౌర్యము, గురువులయందు ఓర్పు, స్త్రీలయందు దిట్టతనము కలిగి ప్రవర్తించవలెను. అట్లు ప్రవర్తించువారికీలోకయాత్ర సుఖముగా జరుగును కాని సూక్ష్మగ్రాహ్యములేక స్వేచ్ఛగా చరించువారికది కష్టతరమై పరిణమించుటేగాక సంసార

ధర్మమునకు విరుద్ధమగును. కావున జాగరూకత గలవారై ప్రవర్తింపవలెను.

వానప్రస్థ విచారము.

గృహస్థాశ్రమమున కొంతకాలము వర్తించి తత్సుఖముల ననుభవించిన పిమ్మట వైరాగ్యోపశాంతులుగలిగి భార్యాసహితుడై వనవాసముచేయుచు కందమూల ఫలాహారాదులచే దేహయాత్రఁ జరుపుచు, నిత్యానందవిచారముచే కాలముగడుపుచుండవలెను. దీని కే వానప్రస్థాశ్రమమని పేరు.

సన్యాస విచారము.

అటుల వానప్రస్థాశ్రమమున దృఢవైరాగ్యము జనించగా, సన్యాసాశ్రమస్వీకారమున కర్హత్వము సిద్ధించును. పిదప సన్యాసియై వర్తించుట నైజము—

ఆట్టి సన్యాసము:— తీవ్రమని, తీవ్రతరమని రెండువిధములు, అందు తీవ్రమున వార్ధక్యమున గౌరవార్థముగ సన్యాసము పుచ్చుకొని (యొక గ్రామమునఁ జేరి) భిక్షాటనచేయుట మొదటితరము—శయనించిన గ్రామమున భుజింపక, భుజించిన చోట శయనింపకనుండుట రెండవతరము—తీవ్రతరమున పరమోత్కృష్టుండగు పరమహంస యను సన్యాసి తీవ్రవైరాగ్యము కలవాడై, జ్ఞానసంపన్నుడై, నిత్య నిరంజనుడై (బ్రహ్మాండకటాహాదులను భేదించువాడై) యనవలగా ముక్తినొందును. ఇదియే పరిశుద్ధ సన్యాసమనఁబడును.

కపట సన్యాసము.

శ్లో॥ జటిలో ముండీలుంచితకేశః ॥ కాషాయాంబర బహుకృతవేషః।
పశ్యన్నపిచ నపశ్యతిమూఢో॥ హ్యుదరనిమిత్తో బహుకృతవేషః
భజగోవిందం, భజగోవిందం ॥

అను శ్రీ శంకరాచార్యస్వాముల మహా వాక్యప్రకారము తలలు బోడించుకొని కాషాయాంబరముల ధరించుకొన్నవారందరును నిజమైన సన్యాసులుగారు ఉదరనిమిత్యమయి యనేకులట్లు చేయుదురు.

ఆ॥వే॥ వేషభాష లెఱిగి, కాషాయవస్త్రముల్ ॥
కట్టగానెముక్తి, కలుగబోదు ॥
తలలుబోడులైన, దలఁపులుబోడులా ॥
విశ్వదాభిరామ, వినర వేమ ॥

అను మహా జ్ఞానసంపన్నులగు వేమనగారి వాక్య ప్రకారము తలలు బోడులైన మాత్రమున తలంపులు బోడియగునా? కావున శుద్ధ వైరాగ్యములేనివారు కుడుంబరులేకాని సన్యాసులుకాజాలరని పండితాభిప్రాయము.

దేవాసురత్వము.

పరోపకారాది సుగుణములచేవిరాజిల్లు మహనీయులే దేవతలనియు, పరహింసాపరాయణులే అసురులనియు, శాస్త్రమర్యాదనతిక్రమించి స్వేచ్ఛానువర్తనులై కంటకులై చరించువారే చండాలురనియు పెద్దలు వచించిరి; కావున మానవులు సుగుణవంతులై సన్మార్గమున వర్తించవలెను.

సన్మార్గ సంగ్రహము.

దేహారోగ్యముకలిగి మలినములేకయుండుట, గురుజనుల వాక్యములనాలకించి తదనుసారముగా వర్తించుట—"తనయందే గల శత్రువులగు రాగద్వేషాదులను జయించుట" యుక్తవాక్యము

లుపచరించునెడల బాలురైనను వారిని గౌరవించుట, ఓర్పుకలిగియుండుట, విద్యాధనముల నార్జించుట, దాన ధర్మములయందనురాగము గలవాడై దేశ కాల పాత్రతల ననుసరించి గావించుట, అన్నదానమున భేదాభేదములను పాటింపకుండుట, దుర్జన సాంగత్యము చేయక నిజధర్మమును విడనాడక నిష్ఠుడైయుండుట, ఆపత్కాల మొదగినను ధైర్యమును విడువకుండుట, అతిథి సత్కారము చేయుట, శుచిర్భూతుడై యుండుట, నిర్మల వస్త్రముల ధరించుట, సత్యవాచాదురంధరత్వముకలిగియుండుట, ఏకార్య మారంభించినను నిరుపాధికముగా నుండునట్లు యోచించి నిస్సందేహముగా నారంభించుట, యౌవనమదాంధత్వముచే విఱ్ఱవీగక సాధుభావమునచరించుట, పరధన పరనారీ పరాఙ్ముఖుండగుట, సర్వభూతములను తనవలె జూచుట, వ్యర్థప్రసంగములకు దలపెట్టకుండుట, సర్వమునుదైవాధీనమేయని గట్టిగా నమ్మియున్నను పురుషప్రయత్నము విడువకుండుట, ఆత్మస్తుతి పరనిందల విడనాడుట, పరులయందలి సుగుణమేగ్రహించుట, సత్కథా కాలక్షేపము చేయుట, మలినాన్న వస్త్రముల వర్జించుట, విశేషముగా ఋణముచేయకుండుట, ఋణ, శత్రు, రోగ, శేషముల పరిహరించుకొనుచుండుట, లోతు నీళ్ళ దిగకుండుట, మత్తుపదార్థములను సేవించకుండుట, స్వభార్యయందనురాగము కలిగియుండుట, ఏ కారణముచేతను యితరులకు నొప్పికలుగ జేయకుండుట, ఆయు, ర్విత్త, గృహ చ్ఛిద్రములనుగురించి యొవరితో మొఱబెట్టక యోగ్యులగు మిత్రులతో మాత్రమే చెప్పుట, స్వామి, మిత్ర, వంశ, ద్రోహకార్యముల నాచరింపకుండుట, భాగస్థులకు మోసముచేయకుండుట, తనకన్న పెద్దలను, భూషించుట, వేకువను మేల్కొని భగవంతుని ధ్యానించుట, కూటసాక్ష్యము చెప్పకుండుట, పంచమహాపాతకము

లను స్మరింపకుండుట, వేశ్యాసంగమము చేయకుండుట, తనకు తెలిసిన విషయముల నితరుల పేక్షించి లేని వారికది యవశ్యకముగా చెప్పుట, డంభమును విడనాడుట, పటాటోపమును పారదోలుట, ఐశ్వర్య దారిద్ర్యాదులయందు సమబుద్ధి కలిగియుండుట, డంబార్థముగాపూజల నాచరింపకుండుట, భూతదయ పశ్చాత్తాపములు కలిగియుండుట, సదా సంతోషియైయుండుట, యథాలాభసంతుష్టి నొందుట, భగవత్కథాశ్రవణ పఠనాదులయందనురాగము కలిగియుండుట, శాంతమును వహించుట, మొదలగు సుగుణములన్నియును సన్మార్గమనంబడును; మానవులీ సన్మార్గానువర్తనముచే మిక్కిలి మేలొందుదురు.

ఓమ్ తత్సత్.



ఓమ్.

శ్రీ సుజ్ఞానచంద్రోదయము.

రెండవ కళ.



చాతుర్వర్ణ ధర్మములు.

సనాతనధర్మ గ్రంథంబులయందు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను నాలుగు వర్ణములు చెప్పబడియున్నవి—కాలక్రమమున లక్షోపలక్షలుగా; మతాంతరములు ప్రబలియున్నను సనాతన ధర్మ యుక్తములైన పై నాలుగు వర్ణములను గురించి మాత్రమే వివరించుట ముఖ్యము.

శ్రీ భగవద్గీతయందు కృష్ణమూర్తి అర్జునునితో "చాతుర్వర్ణ్యం మయాసృష్టం, గుణకర్మవిభాగశః" అని వచించెను; అందు బ్రాహ్మణులు. యజన, యాజన, అధ్యయన, అధ్యాపక, దాన, ప్రతిగ్రహములను షట్కర్మనిరతులైయుండుటయు,

క్షత్రియులు యజనాధ్యయన, దాన, దుష్టనిగ్రహ శిష్టపరిపాలనములన పంచకర్మనిరతులై యుండుటయు,

వైశ్యులు, విద్యుక్త సత్కర్మాచరణముగలవారై; కృషి గోరక్షణ వాణిజ్యములు చేయుటయు, (1)

శూద్రులు, ద్విజాతులైన బ్రహ్మ క్షత్రియ వైశ్యులకు పరిచర్యలు సలుపుచుండుటయు శాస్త్రవిహితము

---

(1) ఈ కాలమునందిట్టి నిబంధనలులేక కృషి, గోరక్షణాదులు శూద్రాది యనేకుల ననుసరించి యుండుట సంతోషకరముగదా ?

మతాంతర చర్చలు.

సనాతనంబగు వర్ణచతుష్టయమున నిప్పుడు మత విభాగము సంఖ్యాతములుగా జనించి తమ మతముపెద్ద యనియు, ఇతరమ ముల శాస్త్రీయములనియు, శుష్కచర్చలకు లోనై పారమార్థిక చింతనలేక కేవల మతమద్ధాంధత్వముచేతనే గౌరవము లభించున పోరాడుచు ద్వేషభావములూనిచిందఱ వందఱ జెందియుండుటేగా తమతమ యౌన్నత్యమును స్థాపించుటకై; దేవతాభేదములు కల్పించి దూషణగావించుట కేవల శోచనీయము. (1)

శివ కేశవ భేద పరిహారము.

శ్లో॥ నారాయణశ్శివోవిష్ణు శ్శంకరః పురుషోత్తమః ॥
ఏతేషునామభిర్బ్రహ్మపరం ప్రోక్తం సనాతనం ॥

అనగా సనాతనంబగు నొక్క పరమాత్మవస్తువే నారాయణ, శి విష్ణు, శంకరాది నామములచే వ్యవహరింపఁబడుచున్నది.

శ్లో॥ ఏకామూర్తే స్త్రిధాజాతా; బ్రహ్మావిష్ణు మహేశ్వరః ॥

ఒక్కపరమాత్మయందుండి బ్రహ్మ, విష్ణు, రుద్రులను ముమ్మూర్తు కలిగిరి.

శ్రీ మహా భాగవతమున—అత్రివాక్యము.

శ్లో॥ విశ్వోద్భవస్థితిలయేషు, విభజ్యమానై ॥
ర్మాయాగుణైరనుయుగం విగృహీత దేహాః ॥
తే బ్రహ్మ విష్ణు గిరిశాః ప్రణతో స్మ్యహంవ ॥
స్తేభ్యః కయేవ భగవా న్మయిహో[illegible] ॥

(1) ఇట్టి యవస్థపరంపరలఁజూచి మహాయోగి వేమన,—

ఆ॥వె॥ చదువుచదువనేల, సన్యాసిగానేల ॥ షణ్మతములజిక్కి చొపనేల ॥ అతనిఁ
చేసి గతిచెందవలెనయా విశ్వదాభిరామ వినర వేమ ॥ అని నచించెను.

తనకు త్రిమూర్తులు ప్రత్యక్షమైనప్పుడు వారలఁజూచి; ప్రపంచముయొక్క సృష్టి స్థితిలయాదులయందు ఏర్పఱుపఁబడిన ప్రకృతి గుణములచే యుగయుగమున బ్రహ్మ విష్ణు శివరూపములను పరిగ్రహించు మిమ్ముఁగూర్చి వందనము చేసెదను. అని పరమవిజ్ఞానసంపన్నుండగు అత్రి మహాముని వచించెను; మరియు,

శ్లో॥ హరం హరిం విధాతారం । యః పశ్యే దేకరూపిణం ॥
సయాతి పరమానందం । శాస్త్రాణామేషనిర్ణయః ॥

బ్రహ్మ విష్ణు రుద్రులను ఏకరూపమని తలంచువాడు పరమానందమును పొందును; ఇదే శాస్త్రములయొక్క నిశ్చయము; కావున, భేదబుద్ధులు తమ యభిప్రాయములను చక్కపరచుకొనవలయును.

విగ్రహారాదన.

సర్వవ్యాపియును, సచ్చిదానందమయుండైన భగవంతుని, నిరాకారమార్గమున పూజించుట; సాధారణముగా నలవికాదని యెంచి మహా మేధావులైన ఋషులు సాలిగ్రామాది ప్రతిమారూపమైన విగ్రహార్చన పరమసులభోపాయమని యేర్పఱచి యుంచుటవలన నిది యెల్లవారికిని సులభసాధ్యము. (1)

శ్లో॥ విష్ణో రర్చావతారేషు లోహభావంకరోతియః ॥
యోగురౌ మానుషంభావం ఉభౌనరకపాతినౌ ॥

(I) Hinduism teaches that God is omnipresent and may be found in idol as well as in other places and that Hindus are not worshipping the image thinking it to be a mere image, but as the representation of God. As men cannot form an adequate idea about Nirakar (నిరాకార) God the images are indispensable in order to concentrate the worshipper's mind upon God...... .. .. ..etc. ..
(1908) (E) P. R.

అనగా విగ్రహార్చనయందు లోహభావము సేయువాడును, గురునియందు మానుషభావము సేయువాడును, వీరిద్దరును నరకమున బడుదురని బ్రహ్మాండపురాణ వాక్యముకలదు .... విశ్వవ్యాపియయిన భగవంతుని స్మరణాదులు మనకు సామాన్యముగా స్ఫురణకు రాజాలదు. అట్టితరి భగవద్విషయిక జ్ఞానమును స్ఫురింపజేయుటలో "విగ్రహార్చన" కంటె సులభోపాయము వేరొండు కానరాదు.

సాధారణముగా మన మొకత్రోవను బోవుచుండగా మనకు భగవద్విషయము మనసున తోచదు. అట్టితరియా మార్గమధ్యమున నొక దేవాలయమున్నయెడల దానిజూచిన వెంటనే భగవద్విషయము మనంబున నాటుకొని భక్తి కలుగును. కావున "విగ్రహార్చన" మంచి మార్గమేయని పెద్దలానతిచ్చియున్నారు. (1)

దివ్యమంగళ విగ్రహారాధనా విధులు.

ఆవాహనము, ఆసనము, పాద్యము, అర్ఘ్యము, ఆచమనీయము, స్నానము, యజ్ఞోపవీతము, గంధము, పుష్పము, ధూపము దీపము, నైవేద్యము, తాంబూలము, నమస్కారము, ఉద్వాసనము అను ౧౬ విధములగు ఉపచారములతో పూజించవలెను.

విగ్రహమే భగవంతుడగునా.

" అణోరణీయాన్ మహతో మహీయాన్ " అను వాక్యప్రకారము అన్నిటియందును వ్యాపించియుండు భగవంతుడు సర్వజ్ఞత్వ సర్వశక్తిత్వములు కలవాడు కావున, ప్రతిమలయందావేశిం

(1) ప్రతిమాస్వల్ప " బుద్ధీనాం " అనియున్నను మొదటిసాధనము కావున విగ్రహారాధన మహనీయులచే నంగీకరింపఁబడినది.

యుండుట [illegible] అట్టిచో, [illegible] ఈశ్వరమయముగా నుండునపుడు ప్రతిమా మాత్రము [illegible] కాదని సూచించుట కెట్లగును.

కం॥ ఇందుకలఁడంద లేఁడను
సందే[illegible]లదుచక్రి సర్వోపగతుం ।
డెందెందు వెదకిజూచిన
నందందే కలఁడుదానవాగ్రణివింటే ॥

అను పరమభాగవత శిరోమణియైన ప్రహ్లాదోక్తి ప్రకారము "స్తంభమునందే భగవంతుఁడావిర్భవించియున్నాడు" కావున ప్రతిమాదులు భగవన్మయములే యగును.

కేవల విగ్రహారాధనమే మోక్షప్రదమా.

"జ్ఞానవిహీన స్సర్వమతేన, ముక్తిం నలభతి జన్మశతేన" అను ఆదిశంకరులవాక్యప్రకారము జ్ఞానములేనిదే యెన్నిజన్మములెత్తినను మోక్షములేదనుట సత్యమేయగును మిక్కిలి యనురాగముతో నిరంతరము విగ్రహారాధన చేయుటవలన చిత్తము భగవదాకారముగా మారి తద్వారా సాధుజన కటాక్షము లభించి సుజ్ఞానము జనించును; కావున కేవల (భక్తిపూర్వక) విగ్రహారాదన మోక్షప్రదమనుట నిర్వివాదాంశము.

యోగులుసహితము సగుణారాధనమే చేయుట.

భగవంతుడు సగుణ నిర్గుణుండనియు, సంకల్ప వికల్పములు కలవాడనియు, లేనివాడనియు, సాక్షి [illegible]నియు, స్త్రీపుంనపుంసక భేదములేనివాడనియు, సర్వవ్యాపకుడనియు, పలువిధములు

నతని మహామహిమలను పెద్దలు వర్ణించియుండుటవలన, నతడు కేవల నిర్గుణియని వచించుట యసమంజసము; అట్టి సచ్చిదానందమ యుని కనుగొంటిమనెడి యోగులు వచించు వాక్యములను విచారిం చగా, వారేమి కనుగొనిరి ! భగవంతుడు జ్యోతిర్మయాకారుడని వచించినను, ఆనందమయుడని వచించినను, తానే తానని వచించి నను తత్వమసి వాక్యార్థ సారాంశమును గ్రహించినను మరి యెన్ని రీతుల నాలోచించినను సగుణసంబంధముతప్పదు. నారదాది యో గులుసయితము భేదములేక సగుణమునే యవలంభించిరి. (1) కావున యోగులుసయితము సగుణారాధనమే చేయుట.

అన్నియు నొకటే.

ఖట్వాంగునకొక ముహూర్తమాత్ర కాలమున ముక్తిలభిం చెను. పరీక్షిన్మహారాజున కేడుదినములలో ముక్తిలభించెను. మఱి కొందఱికి వేలకొలది సంవత్సరములు తపంబాచరించినను ముక్తి దొ ఱకుట దుర్లభంబయ్యె; మఱికొందఱికి కొంతకాలముననే ముక్తిల భించెను. సర్వమునకును (కాలగతిభేదమున్నను) గమ్యస్థానమొ కటే కావున అన్నియు నొకటేయని మహనీయులు వచించుట సత్యమేయగును.

పరిహాస్యము పాపకారణము.

అటుల లక్ష్యార్థమున నన్నిటికిని పరస్పర సంబంధముండ టంజేసి:—

---

(1) సంపూర్ణ విచారజ్ఞానము లభించినపిదప సగుణ నిర్గుణముల సంకల్పభేద ముండదని శ్రీ శివానందులు ప్రస్తాపనలమున నొకనాడానతిచ్చిరి.

ఆ॥వె॥ కొండకుదరమన్న, కుండభాండంబన్న ॥
ఉప్పులవణమన్న, నొకటగాదె ॥
భాషలెన్నియైన బరతత్వమొక్కటే ॥
విశ్వదాభిరామ వినర వేమ ॥

అను వేమనగారి వాక్యప్రకారము బరతత్వమొక్కటే గావున యోగులు సగుణారాధన చేయువారిని భేదబావముతో జూడరాదు. మరియు వారల జ్ఞానులని పరిహాస్యముచేయరాదు. (అట్లుగాక) పరిహాస్యముచేయుట పాపకారణమగును.

శుష్క కలహములు. జుట్లు, బొట్లు.

భగవదారాధనకు భక్తిప్రధానమని దలంపక కొందఱు జుట్లు, బొట్లు; కూడునని యు కొందఱు కూడదనియు కలహించుచున్నారు. ఇది మిక్కిలి నిరర్థకము. జుట్లుంచుకొనుటొక దూష్యమని వాదించుట న్యాయముకాదు. అట్లే తీసివేయుటకూడ దూష్యముకాదు.

ఇక "బొట్లు" విషయమై యోచింపనవి యుంచుట మంగళప్రదమేయగును; వీభూతినిగాని, తిరుమణిగాని మూడు రేఖలుగా నుంచుటవాడుక. అది అకార, ఉకార, మకారములనియు ప్రణవము ధరించునట్లనియు, అకారము సత్స్వరూపుఁడగు భగవంతుడనియు, ఉకారము చిత్స్వరూపిణియగు దేవియనియు, మకారము తద్భక్తులనియు మూడు రేఖలుగా నుంచుట వలన మూడుమార్గముల నెఱింగి, మూడవస్థలఁగడచి, మూడుజన్మములఁబాటి మూడు తాపములకంటక, మూడు దేహముల మర్మమెఱిఁగి మూర్తులఁగాంచి ముక్తిజెందవలెనను యర్థమును భోదించునను పెద్దలవాక్యము భక్తజనసమ్మతమనుట నిర్వివాదాంశము.

లోకమున సౌశీల్యము.

నిరతాన్నదాన ప్రధాతలును, వాపీకూప తటాక వన నిక్షేప (ప్రయుక్త) గ్రంథనిర్మాణ కౌతూహలులును, బహుగ్రంథ శోధకులును, దివ్య సంపత్కాంతా పుత్ర దాసదాసీజనయుతులును, నూతనయంత్ర తంత్ర నిర్మాణాది మహాకార్యవేత్తలును, కాషాయ వస్త్రాది భూషితులును, కర్మమార్గాను వర్తనులును, యిటుల వచింప నలవి కాని యెన్నియో మహాకార్య దురంధరులనేకులు రత్నములవలె వెలయుచున్నారు. ఇట్లు మనుజులనేక విధములఁ భూషింపఁబడుచుండ నన్నిటికంటె శ్రేష్టమైనదియు, పరమభాగవత సమ్మతమైనదియు, భగవత్కృపకు పాత్రమైనదియు, లోకోత్తరమైనదియునై, గరుడ గంధర్వ కిన్నర కింపురుష సిద్ధ విద్యాధర యక్ష రాక్షస సవకోకిల బ్రహ్మాదులకును అవశ్యాచరణీయమైన దెద్దియో! యేభూషణము లేనందుచే—విశ్వామిత్రుడు గొప్ప తపంబులను గోలుపోయెనో యే భూషణమును విడనాడుటచే అహల్య లోకాపవాదమొందెనో దేనిని విడుచుటచే దక్షుఁడధ్వర భ్రష్టుండయ్యెనో, దేనిని విడుచుటచే ద్రౌపది ఋషికనుకూలింపఁ ఫలమును చెట్టున నిల్పఁజాలకపోయెనో, తార నిరంతర లోకాపవాదమునకుఁ గురియయ్యెనో, రేణుకాదేవి యిసుకతో [illegible] రోమజాలక శిరశ్ఛేదన [illegible]నింపంబడెనో చిత్రకేతుడు రాక్షసుడయ్యెనో, దశరథుడు ఖిన్నుడయ్యెనో, యింద్రుడు పలుమార్లు రాజ్యభ్రష్టుడయ్యెనో, నహుషుడు ఋషిశాపమొందెనో, కీచకుడు భీమునిచే హతుడయ్యెనో, రావణుడు సమూలముగా నశించెనో, సైంధవుడు పరాభవింపంబడెనో? తృణావర్త కంస, చాణూర, ముష్టిక, బక, హిడంబాది రాక్షసులు వధింపఁబడిరో; అట్టి దివ్యమార్గమును విచారించు నెడల, మృతులయిన వారికి

మరల [illegible]సినను, హరిహర బ్రహ్మాదాదులను రక్షింపవలసినను, సకలభూతములను రక్షింపవలసినను, యేదివ్య భూషణమావశ్యకమో, యే భూషణముయొక్క దివ్యాధారముచేత:—

1. బలిచక్రవర్తి శ్రీ విష్ణుదేవుని తన వాకిట దేనిచే కావలిగా నుండచేసెనో;
2. పరమ దుర్లభమయిన పాశుపత మర్జునునకు దేనిచే లభించెనో;
3. మార్కండేయునకు చిరంజీవిత్వము దేనిచే కలిగెనో;
4. చారెడటుకులు పరమార్థసంపదలను కుచేలునకు దేనిచే నొనగూర్చెనో;
5. ఋష్యశృంగుడు ఘోర క్షామమును దేనిచే నివారించెనో;
6. సావిత్రీదేవి పతిని దేనిచే బ్రదికించుకొనెనో;
7. దమయంతీదేవి కిరాతుని దేనిచే భస్మముగావించెనో;
8 చంద్రమతి మహా ఘోరమయిన (విశ్వామిత్రునిచే నంపబడిన) దావాగ్నిని దేనిచే చల్లార్చెనో;
9. సీతాదేవి యగ్నిలో దేనిచే దుమికెనో;
10. బృంద విష్ణుమూర్తి మాయలం దేనిచే దెలిసికొనెనో;
11. అనసూయ త్రిమూర్తులను దేనిచే బిడ్డలనుగావించెనో; దేనిచే నారదునికి యాడరూపమొసంగెనో;
13. ఆమె దేనిచే ఉక్కుసెనగలను పక్వముచేసెనో;
13. పార్వతి పరమేశ్వరుని అర్థాంగమును లక్ష్మీదేవి విష్ణు వక్షస్థలమును దేనిచేత సంపాదించిరో;
13. అరుంధతి సప్తర్షీమండలమును దేనిచేత నధిష్ఠించి వసిష్ఠుని వరించెనో;

యే దివ్య భూషణమును విడచిపెట్టి తక్కిన యజ్ఞ, యాగ, తప, జప, నిత్యాన్నదాన వ్రతానుష్ఠానము లాచరించినను సద్గతి కలుగదో అట్టి భూషణ మొకటికలదు.

ఆ భూషణమే సర్వలోకముల కాధారము; అదియే కర్మ, భక్తి, జ్ఞానముల నెడి మూడు మార్గముల కాధారము. సర్వలోక సర్వార్థ రక్షరణ్యము అని పెద్దలు వచించిరి. కావున నట్టి "భూషణ" మెద్దియని మనము విచారించు నెడ,—

మహాకవి కాళిదాసు:—

శ్లో॥ ఐశ్వర్యస్య విభూషణం సుజనతా శౌర్యస్య వాక్సంయమో ॥
జ్ఞానస్యోపశమః కులస్యవినయో ॥ విత్తస్య పాత్రేవ్యయః ॥
అక్రోధ స్తపనా క్షమాబలవతాం ధర్మస్య నిర్వ్యాజతా ॥
సర్వేషామపి సర్వకారణమిదం శీలం పరం భూషణం ॥

అనగా ఐశ్వర్యమునకు సజ్జనత్వమును శౌర్యమునకు క్రౌర్యము లేకుండుటయు, జ్ఞానమునకు శాంతమును, కులమునకు వినయమును, ధనమునకు సత్పాత్రధానమును, తాపసులకు క్రోధము లేకుండుటయు, ధర్మమునకు కారణరాహిత్యమును, భూషణములని వచించి, తుదకు

"సర్వేషామపి సర్వకారణమిదం శీలం పరంభూషణం"

అనగా అన్నిటికిని. అన్ని కారణములకును, సర్వే సమస్తములకును ముఖ్యమైన (సద్గతిదాయకంబైన) భూషణము "శీలము" అనగా సన్మార్గము అని వచించెను. కావున సన్మార్గమునకంటె మించిన మోక్షసాధనమేదియును లేదు. అట్టి శీలమనెడి సద్గుణమును పెద్దలు భక్తియనియు ముక్తిమార్గమనియు, సత్కర్మమనియు సత్పురుషత్వ మనియు, సాధుభావ మనియు, పాతివ్రత్య మనియు, దయయనియు, ఔధార్య మనియు, ధర్మ మనియు, ధాన మనియు

భూతకారుణ్యమనియు, ఇంక ననేకరీతుల వచించినారు. దీనినే:—

The ornament of authority is goodness control of spech of knowledge, patiene of high caste: politeness, of wealth meritorious charity of penance, of power, plain dealing, అనిచెప్పి తుదకు charecter is the ornament of ornaments........ ...

అని పండిత ప్రకాండులచే వచింపబడినది.

దీనినే మన నీతిశతకమునందు—

కం|| చేతులకు తొడవు దానము
భూతలనాథులకు తొడవు, బొంకమిధరలో।
నీతియె తొడవెవ్వారికి
నాతికిమానంబుతొడవు, నయముగ సుమతీ ||

అని వచింపఁబడియున్నది. కావున భక్తి, జ్ఞాన, వైరాగ్యములక న్నిటికిని నీతి (సుశీలత్వము) ప్రధానము. అట్టి (నీతి) లేనియడల యేకార్యముగాని ప్రకాశింపదు. మరియు ఫలింపదు. యెందుకనగా

శ్లో|| యేనైకేన వినాగుణా స్తృణలవప్రాయా స్సమస్తాయిమే ||

అనగా (శీల) మనెడియొక్క గుణము లేకపోయినయెడల తదితర కార్యములు (అనగా జప, తప, దాన, ధర్మ వ్రతాదులు)అన్నియును వ్యర్థములు. అనగా తృణప్రాయములగును.

కావున కర్మ, భక్తి, జ్ఞానములను మూడింటికిని సన్మార్గమే ముఖ్యము. అదిలేనిదే అన్నియు వ్యర్థము.

అని పండిత ప్రకాండులందరును ఒప్పుకొని యుండుటవలన సౌశీల్యము సర్వోత్కృష్టము.

ఓమ్ తత్సత్.





శరీరవృక్షము.

సంసారమను కాంతారమున శరీరమను వృక్షమొకటి కలదు. ఆ వృక్షమున కొక పాదు, రెండు ఫలములు, మూడు వేళ్లు, నాలుగు రసములు, అయిదు ఊడలు, ఆరు తొఱ్ఱలు, ఏడు పొరలు, ఎనిమిది కొమ్మలు, తొమ్మిది రంధ్రములు, పదియాకులు గలిగి రెండు పక్షులచే నాశ్రయింపఁబడియున్నది.

అట్టి వృక్షమును బోలి యుండెడు శరీరము (ప్రకృతి) యనెడు పాదియు, సుఖ దుఃఖములను రెండు ఫలములును, సత్వరజస్తమో గుణములను మూడు వేర్లును, ధర్మార్థ కామ మోక్షములను నాలుగు రసములును, పంచేంద్రియములను ఊడలైదును* శోక మోహ జరా మరణ క్షుత్పిపాసములను (షడూర్ములు) తొఱ్ఱలారును, మజ్జ మాంస మేధో రక్త చర్మ శుక్ల శోణితములను (సప్తధాతువులు) ఏడు పొరలుగను,† కంఠ ఉదర హస్త పాద శిరో ఎముకములను (అష్టాంగములు) కొమ్మలుగను, కర్ణ నాసిక వాక్నేత్ర గుహ్యములను నవ రంధ్రములును, ప్రాణాపాన వ్యానోదాన సమాన నాగ కూర్మ కృకర దేవదత్త ధనుంజయముల నను (దశవాయువులు) ఆకులుగను విచిత్రముగానుండు శరీరవృక్షము పరమాత్మ జీవాత్మలను పక్షులచే నాశ్రయింపఁబడి, సుఖ దుఃఖములను రెండు ఫలములను భుజించుచుండుట జ్ఞానులకు గోచరము.

---

* పంచేంద్రియములనగా జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములన్నిటియొక్క పంచకము గ్రహింపవలెను.

† పొరలు = పట్టలు.

‡ అనగా కూటస్థుడు జీవుడు అని అర్థము.

జీవేశ్వర సంబంధము.

అటుల వృక్షమును నాశ్రయించియుండు పక్షులు రెండును ఆ వృక్షము శిథిలముకాగా దానినెడబాసి పోవును; అనగా వృక్షమనెడి దేహము నశించినను, పక్షులనెడి జీవేశ్వరులకు సంబంధము తొలగదు.

పరమ విజ్ఞానసంపన్నుండగు జడభరతుడు;—"జ్ఞానానందమయస్త్వాత్మా॥ శేషోహింపరమాత్మనః॥" అని జీవేశ్వర సంబంధమునే వచించెను.

యోగము.

యోగ మిట్టిదని వివరించుటకు మొదట; మనస్సిట్టిదని విచారించుట ముఖ్యము.

శ్లో॥ ఆత్మానం రథినంవిద్ధి॥ శరీరం రథమేవచ॥ బుద్ధింతు సారథిం విద్ధి॥ మనః ప్రగ్రహమేవచ॥ ఇంద్రియాణి హయనాహు ర్విషయాంస్తేషు గోచరాన్॥

ఆత్మయనగా రథికుడనుకు శరీరము రథము, బుద్ధి రథముందోలెడి సారథి, ఇంద్రియములు గుఱ్ఱములు, గుఱ్ఱముల బంధించియుండు పగ్గమే మనస్సు, అది సారథి చేతనుండును. అని కఠోపనిషద్వాక్యము.

సారథి యజాగ్రతకలవాడై పగ్గమును బిగబట్టక గుఱ్ఱములను విచ్చలవిడిగా విడిచినచో నవి రథమును మిట్టపల్లములకీడ్చి తుదకొక చోట నా రథమును రథికుని బడద్రోయునటుల; బుద్ధిబలముచే మనంబును నిగ్రహింపకున్న నది ఇంద్రియ వశవర్తియై విషయముల జిక్కుకొనును.

క్షణభంగురంబులగు వృత్తులనెల్ల నిరోధించి మనస్సును వృత్తిశూన్యముగావించుటయే యోగమనఁబడును. ఒక క్షణమాత్రమైన నూరకుండక, నొక్క చోటైన స్థిరంబుగ నిలువక, నొక విషయమునుండి వేరొక విషయమునకు పఱుగెత్తుచుండును. అట్టి మనశ్చాంచల్యమును గుఱించి యర్జునుడు (శ్రీకృష్ణ భగవానునకిట్లని విన్నవించెను)

శ్లో॥ చంచలంహి మనః కృష్ణ । ప్రమాదిబలవద్దృఢమ్ ॥
తస్యాహం నిగ్రహం మన్యే । వాయోరివసుదుష్కరమ్ ॥

ఓ శ్రీకృష్ణమూర్తీ! మిగుల చంచలస్వభావము కలదియు, క్షోభ పెట్టునదియు, నిగ్రహింప శక్యముకానిదియు, దృఢమైనదియు (నగు) మనస్సును నిరోధించుట. వాయువును నిగ్రహింపఁబూనుటవలె మిక్కిలి దుష్కరమైనదని విన్నవించెను.

పరశ్రేయమునందభిలాషలేక గర్వము, తిరస్కారభావము దురభిమానము, మొదలగు స్వభావ దోషములంటియుండుటనే మనస్సు కల్మషయుక్తమై ఇంద్రియములవెంటదగిలి విషయసుఖమున మగ్నమై పోవును గాన, నట్టి చాంచల్యమును బోనడచి నిలుకడగా నిలుపుట యోగసాధనకు ముఖ్యము.

"యోగశ్చిత్తవృత్తినిరోధః" మనోవృత్తులను నిరోధించుటయే యోగమని మహానుభావులైన పతంజల్యాదులు వచించిరి.

యోగమనగా ధ్యానము; నిత్య శుద్ధ నిర్మల సచ్చిదానందమయంబగు బ్రహ్మమే తానని, తన్ను తా దెలిసికొనుట. తదేక ధ్యానముతో నానందమయుండై యుండుట (యోగము) ని శ్రీ శివానందులు వచించిరి.

అట్టి యోగము చిత్తపరిపక్వమైనవారికి జ్ఞానయోగమనియు పక్వము కానివారికి అభ్యాస యోగమనియు రెండువిధములు.

జ్ఞానయోగము.

జ్ఞానయోగము పరమోత్కృష్టమైనది. యోగములకెల్ల రాజుగా నుండుటచే నిది రాజయోగమనఁబడియె; వైరాగ్యోపశాంతి వివేక వృత్తులుగలిగి గురువులవలన నుపదేశింపఁబడిన వేదాంత విద్యను శ్రవణమన నాదులచే నభ్యసింపుచు [illegible] తత్వముల సాక్షి, తానని యెరుంగుటచే సాంఖ్యమును, సూర్య, చంద్రాగ్ని మండలత్రయ మధ్యమునందా త్మజ్యోతిని గాంచుటచే తారకమును అటుల దర్శించిన జ్యోతిర్మయ, నిత్య, నిర్వికల్ప, నిరాకార బ్రహ్మమందైక్యమగుటే అమనస్కమనియు, తెలియవలెను.

అభ్యాస యోగము.

అభ్యాస యోగమునకు ప్రాణాయామమని వేరొక పేరు కలదు. అది ప్రాకృతమని, వైకృతమని, కేవల కుంభకమని మూడువిధములు.

అందు ప్రాకృతము మంత్రయోగమనియు, వైకృతమునియు యోగమనియు, కేవల కుంభకము హఠయోగమనియు మూడువిధములు.

మంత్ర యోగము.

ఇది అజప, జప, క్రియ, స్మరణ, యని నాలుగువిధములు. అందు అజపమనగా, ఒకదినమున (మానవులకుఁ గల)

౨౧౬౦౦* ఉచ్ఛ్వాస నిశ్వాసము (లనెడి హంసగాయత్రి) లను విద్యుక్త ప్రకారముగా,

శ్లో॥ షట్శతాని గణేశాయ, షట్సహస్రం స్వయంభువే ॥ విష్ణవే షట్ సహస్రంతు, షట్సహస్రం పినాకినే ॥ సహస్రమాత్మనేచైవ, సహస్రం పరమాత్మనే ॥ సహస్రమేకం గురవే అర్పయామి కృతంజపం ॥

గణపతికి ఆరునూరు, బ్రహ్మకు ఆరువేలు, విష్ణువుకు ఆరువేలు, శివునకు ఆరువేలు, ఆత్మకు వెయ్యి, పరమాత్మకు వెయ్యి, గురునకు వెయ్యి, ఇట్లు ఇరువదియొకవేల ఆరునూరు హంస గాయత్రీ మంత్రముచే (యఖండ) [illegible] సమర్పించుటే అజపారూప మంత్రయోగము.

ఋషి, ఛంద, దేవతా శక్తి, బీజ, కీలక అంగన్యాస కరన్యాసములతో ఇష్ట దైవమునుగురించి జపించుటే జపరూప మంత్రయోగము.

గర్భాదానాది షోడశ కర్మలయందు చరువాజ్య సమిదక్షత లాజాది ద్రవ్యములతో అగ్నిహోత్రమున హోమము చేయుచు క్రియలనాచరించుటే క్రియారూప మంత్ర యోగము.

* దీనినే అజపాగాయత్రి యనుటయు గలదు. (గాయత్రి) "గాయంతం త్రాయతే ఇతి గాయత్రి" అనగా గానముచేయువారిని పాలించునది కావున గాయత్రి

ఇది గురూపదేశమువలన లభించఁదగియున్నది— (గురువు) శ్లో॥ గుశబ్దస్త్వంధకారస్స్యాత్ రుశబ్దస్తన్నిరోధకః ॥ అంధకారనిరోధిత్వాద్గురురిత్యభిధీయతే ॥

గు, అను శబ్దమున కంధకారమని యర్థము.

రు, అను శబ్దమునకు తన్నిరోధకమని యర్థము.

అనగా (శిష్యుని) ఆవరించియుండు అంధకారమును పోగొట్టువాడు కావున గురువని శబ్దార్థ మేర్పడెను.

గోవింద, నారాయణ, మహాదేవాది నామముల నుచ్చరించుట, వాద్య విశేషములతో భజనచేయుట, శత, సహస్ర, లక్ష, కోటి సంఖ్యలుగా భగవన్నామముల వ్రాయుట, మొదలగునవి. స్మరణరూప మంత్రయోగము. ఇది కేవల భక్తిప్రధానము.

లయ యోగము.

లయయోగమనగా శిఖారంధ్రములయందు వచ్చునట్టి ప్రాణవాయువును దినక్రమంబున లయంబుగావించి, రేచక పూరక కుంభములచే భ్రూమధ్యమున నిలపి, ఊర్ధ్వాధోగతుల సంచరించు ప్రాణోపానాదుల నొకటియందొకటి లీనంబుగావించి నాదాకర్షణ, చిత్కళాదర్శనమునందు చిత్తమును లయమొందించుటే లయయోగమనంబడును*

హఠ యోగము.

నిర్మల ప్రదేశమందు హఠయోగ మఠము గట్టించుకొని, యోగవిద్యా విశారదుండగు సద్గురుని యుపదేశప్రకారము యుక్తాహారాదులచే శరీర రక్షణ చేయుచు, కల్పఘృత గండూషాదులచే

---

* రేచకమనగా, స్వగతిని సంచరించెడి ప్రాణవాయువును పైకి లేపుట.
పూరక మనగా—నట్లు లేపిన ప్రాణవాయువునదే మార్గముగానె క్రిందికి దింపుట.
కుంభకమనగా—నట్లు దింపిన ప్రాణ వాయువును (నిలుకడగా) నిలుపుట.
దశవిధ ప్రణవ నాదములు—చిణీనాదము, చిణీచిణీనాదము, శంఖనాదము, వేణునాదము, తాళనాదము. ఘంటానాదము, భేరీనాదము, మృదంగనాదము, మేఘనాదము, అను (నీ) దశనాదములు (ఓం) అను ప్రణవమునందుండుటంబట్టి ప్రణవనాదములని హంసోపనిషత్తునందు చెప్పబడినది.

శ్లో॥ మథనం సర్వశాస్త్రాణి నవనీతం యథాకృతం ॥ యోగితం పిబతిస్సర్వం తక్రం పిబతి పండితాః ॥—సర్వశాస్త్రములను మథించగా, నందు బుట్టిన నేతిని యోగులు త్రాగుదురనియు, మజ్జిగను పండితులు త్రాగుదురనియు అభిప్రాయము.

కషాయత్థాసులను హరించుచును; అంజనాదులచే దుష్ట మలములను విసర్జించుచు; పరమ పవిత్రమైన భస్మమును శరీరమునకుఁ బూయుచు; గురుదేవతా భక్తియు నిర్మలాంతఃకరణుఁడై కాయశుద్ధినొందుచు; సింహ, సిద్ధ, పద్మాసనాదులలో నేదైన నొక యాసనమును వేసి, స్థిరాసనుఁడై మూల, ఉడ్యాణ జాలంధర* బంధములతోడ శీత్కార, పూత్కారాద్యష్టవిధ కుంభకములచేత ప్రాణవాయువును నిరోధించి. కాయసిద్ధిఁ బొంది దూరశ్రవణ, దూరదృష్టి, ఆకాశగమన, ఘుటికా పాదుకాసిద్ధులను, అణిమాద్యష్టసిద్ధులను, స్వేచ్ఛావిహారమును బొందుటను హఠయోగ మనఁబడును।

---

* ఉడ్యాణ బంధము సామాన్యముగా చేయుదురు. మూలబంధము [illegible] జాలంధర బంధము [illegible]

1. నాభికిసుమారు క్రింది వైపు నాలుగంగుళములను వీపునకు తాకునట్లు వెనకకు లాగుట ఉడ్యాణబంధము.

2. క్రిందికిపోవునట్టి అపానవాయువును పైకిలాగుట మూలబంధము.

3. కంఠమును సంకుచితముచేసి, రొమ్ముదగ్గర తలనుంచుట జాలంధర బంధము

† మంత్ర, లయ, హఠ, రాజ, యోగాదులలోనే యోగమభ్యసింపఁ దలచినను యమ, నియమ, ఆసన, ప్రాణాయామాదులను నాలుగును యోగసిద్ధికి పూర్వాంగములను ప్రత్యాహార ధ్యాన ధారణ సమాధులను నాలుగును యోగ పూర్తియందును అభ్యసింపఁదగినవి. అన్నిటికంటె రాజయోగము సర్వోత్కృష్టమైనదని మహనీయులగు ఋషులు వచించియున్నారు

(ఋషి) యనగా;

శ్లో॥ ఊర్ధ్వరేతా స్తపస్యుగ్రో । నియతాశీచ సంయమీ ॥ శాపానుగ్రహయో
శ్శక్తః ॥ సత్యసంధో భవేదృషిః ॥

తా॥ ఊర్ధ్వరేతస్కుఁడుగను, ఉగ్రతపస్సు చేయువాఁడుగను, ఆహారనియమము గలవాఁడుగను, జితేంద్రియుఁడుగను, శాపానుగ్రహశక్తి గలవాఁడుగను, సత్యసంధుఁడుగనుండు మహనీయుఁడు (ఋషి) యనఁబడును.

తాప త్రయము.

ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆదిదైవికములని మూడువిధములు.

ఆధ్యాత్మికమనగా; తన దేహేంద్రియాదులకుఁ గలిగిన రోగలోపములకై దుఃఖించుట.

ఆదిభౌతికమనగా; తనకు అన్యులైన దారా పుత్రాదులకు కలిగిన రోగలోపములకును, సర్ప వృశ్చికాదుల బాధలకును దుఃఖించుట.

ఆది దైవికమనగా; లోకమంతటికిని కలిగిన అతిగాలి, యెండ అతివృష్టి, అనావృష్టి మొదలగు వానివలన కలిగిన దుఃఖములను తనయందారోపించుకొని దుఃఖించుట.

అనుసీ తాపత్రయమును వివేకముచే చల్లార్చుటదప్ప మరే యుపాయముఁ గానరాదు.

నైర్మల్యము.

స్నానాది కార్యములచేత బాహ్య మలముల నివారించుటయు, సద్విచారముచేత అంతర్మలముల నివారించుటయు సహజము.

పంచ మలములు.

ఆణవ మలమనగా=పరబ్రహ్మ విచార మెప్పుడును స్ఫురింపకుండుట.

కార్మిక మలమనగా= గురువులు సద్విషయములఁ జెప్పుచుండగా నది చెవిని బడకుండుట.

మాయిక మలమునగా=సద్విచార మెప్పుడప్పుడు స్ఫురణకు వచ్చుచుండగా దానిని మరుగుబుచ్చుట.

మాయేయ మలమనగా=యెప్పుడును పాపకార్యములయందే మనస్సును చొరబెట్టుట.

తిరోధాన మలమనగా=నిర్గుణ సచ్చిదానంద మయంబగు బ్రహ్మమున కంటె నన్య దేవతాదులుగలవను మిథ్యాభిలాషగలుగుట. అను నీ పంచమలములను బోగొట్టవలెను.

సాధన చతుష్టయ సంపత్తి.

నిత్యానిత్య వస్తు వివేకము;— అనగా నీ దృశ్య ప్రపంచమంతయు బ్రహ్మసత్యము, జగన్మిథ్య యనియు 'యద్దృశ్యం తన్నశ్యం' అనియు పెద్దలు వచించి యుండుటచే నీ ప్రపంచాది భోగము లన్నియు మిథ్యయు. బ్రహ్మమొక్కటె సత్యమనియు నెఱుగుట.

ఇహాముత్రార్థఫల భోగవిరాగము=అనగా నీ ప్రపంచమునందాచరించెడి కర్తలకు స్వర్గలోకాదులయందు రంభా సంభోగాది సుఖములు కలుగవలెనని యాశింపకుండుట.

శమాది షట్కసంపత్తి.

శమము=అంతరేంద్రియ నిగ్రహము.

దమము=బాహ్యేంద్రియ నిగ్రహము.

తితీక్ష=శీతోష్ణాది సుఖదుఃఖములను సహించియుండుట.

ఉపరతి=వేదోక్త నిత్యాద్యాగ కర్మములు త్యజింపకయున్నను బ్రహ్మానందమునకే మాత్రమును యడ్డుగాకుండునట్లు నెమ్మదిగా వాట్లను విడుచుట.

శ్రద్ధ=గురువులయందును, వేదాంత విద్యయందును పరిపూర్ణానురాగము కలిగియుండుట.

సమాధానము=అట్లు గురువులుపదేశించిన మహావాక్యములను మననాదులచే మనోవృత్తుల నడచి సమాధానముండుట.

రాగద్వేషాదులు.

వృత్తి	వివరము.	అవలంబించిచెడినవారు.
రాగము	పరస్త్రీలనుకోరు చిత్తవృత్తి	రావణాదులు
ద్వేషము	ఒకడుచేసిన యపకారమునకుఁ బ్రత్యపకారము చేయవలెనను చిత్తవృత్తి	హిరణ్యకశ్యపాదులు
కామము	ధన ధాన్య పశు క్షేత్ర సుందరీ మణుల ననేకముగా సంపాదించవలెనను చిత్తవృత్తి	నరకాసురాదులు
క్రోధము	తానుచేయు కార్యములను తన పదార్థములను యితరులు చెరచకూడదను వృత్తి	బకాసురాదులు
లోభము	తనకు లభించిన పదార్థముల నితరులకివ్వ కూడదనుట	దుర్యోధనాదులు
మోహము	తన వస్తువులు మొదలగువా నియందు విశేష కాంక్షగలిగియుండుట	దశరథాదులు
మదము	ధన బల మదముచే తానేమిచేసినను చెల్లుననువృత్తి	కార్తవీర్యార్జునాదులు
మాత్సర్యము	ఇతరుల కీర్తినిపిని సహింపకుండుట	శిశుపాలాదులు

వృత్తి.	వివరము.	అవలంబించిచెడినవారు.
ఈర్ష్యము	తనకు సంభవించిన దుఃఖములితరులకు రావలెననుట	దుర్యోధన అరుణాఖ్యాదులు
అసూయ	తనకు గలిగిన కీర్తి యితరులకు కలుగరాదనుట	పౌండ్రకవాసుదేవాదులు
దంభము	తానుచేయు పూజా దాన ధర్మాదుల నితరులు మెచ్చవలెననుట	ఆకాశరాజాదులు
దర్పము	తాను బహు గౌరవనీయుడనియు, అన్యులు తనకుసమానము కాదనియు దలంచువృత్తి	రావణాదులు
అహంకారము	తానుపట్టిన కార్యమును విడువువాడుకాడనియు, గొప్పవాడనియు, ఇతరులను బెదరించు చిత్తవృత్తి	మధుకైటభాదులు

సప్తభూమికలు,

శుభేచ్ఛ, విచారణ తనుమానసి సత్వాపత్తి, సంసక్తినామి! పదార్థాభావన, తురీయము అను నేడును(సప్త) భూమికలనఁబడున

1. శుభేచ్ఛ; యనగా దుస్సాంగత్య, దుస్సంగతుల వర్జించి విరకలిగి మోక్షమున పేక్షించుట.
2. విచారణ; యనగా సత్సాంగత్యమువలన జ్ఞానమార్గము నభ్యసించుట.

3. తనుమానసి; విషయసంబంధములకు జిక్కక మనోవృత్తులను నిగ్రహించి సంకల్పరహితముగా జేయుట.

4. సత్వాపత్తి; యనగా పూర్వోక్త భూమికాత్రయ మర్థమెఱిఁగి ఇంద్రియాదులయందాశమాని శుద్ధాంతరంగుడై బ్రహ్మనిష్ఠకలిగి యుండుట.

5. సంసక్తినామిక;* యనగా నట్లు పట్టిన బ్రహ్మనిష్ఠను నిర్విచారముగా సాధించుట.

6. పదార్థాభావన; పూర్వోక్త పంచభూమికాభ్యాసముచేత ఆత్మారాముడై అంతర్బహిః పదార్థములయందాశ త్యజించుట.

7. తురీయము; పూర్వోక్త సప్తభూమికలను బహుకాలమభ్యసించుటచే ప్రపంచాది భేదములు నశించి, ఆత్మానందమునందే నెలగొనియుండ నిట్టి మహాత్మస్థితికి తురీయమని పేరు.

పై మూడు భూమికలయందును జన్మములు కలవనియు, తక్కిన నాల్గిటియందును జన్మములు లేవనియు వేదాంతప్రమాణము కలదు.

పంచకోశ వివేకము.

అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ, ములను పంచకోశములు (5) గలవు. ఈ పంచకోశములును ఆత్మను కప్పుకొని మరుగుజేయును.

ఆత్మ నిరూపణము.

పూర్వోక్త పంచకోశములచే కప్పఁబడిన ఆత్మ వేరుకాదనియు, ఆత్మకోశములు యివి యొక్కటేయనియు కొందరు వచింతురు.

---

* అసంసక్తి, యని కూడ వాడుక కలదు.

శ్రుతి॥ ఏకోవశీ సర్వభూతాంతరాత్మా ॥
ఏకం బీజం బహుధాయఃకరోతి ॥

అనగా సూక్ష్మమగు మఱ్ఱివిత్తనమునుండి గొప్ప వృక్షము కలిగినను; ఆ బీజమునందలిసత్తే ఆ చెట్టంతయు వ్యాపించియుండునట్లు బ్రహ్మమగు ఆత్మ తనవలన కలిగిన సకల చరాచర ప్రపంచమునందంతట తాను ఒక్కడే వ్యాపించియున్నాడని (కఠోపనిషద్వాక్యము)

శ్రుతి॥ అణోరణీయాన్, మహతోమహీయాన్ ॥
ఆత్మాస్యజంతుర్నిహితో గుహాయాం॥ అని కఠోపనిషత్తు॥

అనగా నీలోకమున చీమలకంటెను మిక్కిలి సూక్ష్మములైన జంతువులయొక్కయు, ఏనుగవంటి గొప్ప జంతువులయొక్కయు శరీరములయందు ఆత్మ నివసించుచుండును.

శ్రుతి॥ అజోనిత్యశ్శాశ్వతోయం పురాణో ॥
నహన్యతే హన్యమానే శరీరే ॥ (కఠోపనిషత్తు)

ఆత్మ జనన మరణాదులు లేనివాడు; నిత్యుడు ఆదిమధ్యాంతరహితుడు; ఈ శరీరము నశించిపోవును, ఆత్మకు నాశములేదు.

శ్రుతి॥ ఆత్మైవాస్యజ్యోతిర్భవతి ॥ (బృహదారణ్యకోపనిషత్)
అను యిత్యాది మహావాక్యములననుసరించి,—(ఏ జ్యోతిప్రకాశమువలన సర్వలోక సర్వవస్తు ప్రకాశ తత్వములును నెరుగఁగబడునో) అదే స్వయంజ్యోతియనియు, ఆత్మయనియు చెప్పఁబడును.

అష్టాంగయోగములు.

1. యమ*, నియమ, ఆసన ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన

* యమము; అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, క్షమ, ధృతి దయ, ఆర్జవము, మితాహారము, శౌచము అని పదివిధములు.

ధారణ, సమాధులని యోగాంగములు ఎనిమిది.

(అడుగున వివరించిన) అహింసాది పదియును; యమము.

2. నియమ మనగా, పరతత్త్వమునందు సన్నాహాసక్తి*

---

1. అహింస యనగా; మనోవాక్కాయములచే నెవరికిగాని, ఏ జంతువునకుగాని హింస కలుగజేయకుండుట.

2. సత్యమనగా; కన్నది కన్నట్లును, విన్నది విన్నట్లును పలుకుట.

3. అస్తేయమనగా; పరద్రవ్యములయందు ఆశ లేకుండుట.

4. బ్రహ్మచర్యమనగా; గృహస్థుడు ఋతుకాలమునందు (యింగిత స్వస్త్రీ నాంతరము) మాత్రము రతితో గలయుట; బ్రహ్మచారి అష్టవిధ మైథునములయందును భిన్నము నొందకుండుట.

5. దయయనగా; శత్రు మిత్రులయందును సుఖదుఃఖములయందును సమభావము గలిగి ఓర్పుతో నుండుట.

6. ధృతియనగా; సంసారమునందు వేదవిహితము యుక్తమని నమ్ముట.

7. క్షమయనగా; సకల జీవరాసులను సమముగ జూచుట.

8. ఆర్జవమనగా; సాత్త్విక స్వభావము కలిగియుండుట.

9. మితాహారమనగా; ఆకలివేసిన సమయమునందు స్వల్పాహారము గ్రహించుట.

10 శౌచమనగా; శరీరమునందలి మలములను పోగొట్టు బాహ్య శౌచము. (మనశ్శుద్ధి భావన అంతశ్శౌచము)

* తప, సంతోష, ఆస్తిక్య, దాన, ఈశ్వరపూజన, (స) సిద్ధాంతశ్రవణ, హ్రీ, మతి, జప, వ్రతములు అను పదియును నియమము లనబడును.

1. తపమనగా కృచ్ఛ్రచాంద్రాయణాదులచే దేహశోషణము.

2. యదృచ్ఛాలాభ (సంతుష్టి) యనగా తృప్తి సంతోషము.

3. శ్రుతి స్మృతులయందు విశ్వాసముంచుట ఆస్తిక్యము.

4. పాత్రమెరింగి ధన ధాన్యముల నొసంగుట దానము.

5. శక్త్యానుసారము బ్రహ్మాది దేవతల నారాధించుట ఈశ్వరపూజనము.

6. సద్విద్యా విచారణ, సద్వాక్య శ్రవణాదులు వేదాంతశ్రవణము.

3. ఆసనమనగా; (స్వస్తికాసనాది 108 ఆసనములు) మరియును (సర్వ వస్తువులయందును వైరాగ్యము కలిగియుండుట) ఇవి పూర్వాంగములు.

4. ప్రాణాయామము; (ఈ సమస్తప్రపంచంబును మిథ్యయనియు, బ్రహ్మము సత్యమనియు దెలిసికొనుట) పద్మాసనస్థుండై (సూర్య, చంద్ర) నాడులచే ప్రాణవాయువును రేచక, పూరక, కుంభక ములద్వారా నిరోధించి సూక్ష్మ (వివేక) ము కలిగి చిన్ముద్ర లతో ప్రణవధ్యానముగావించుట. (దీనిచే యమునివలన భయ ము లేకపోవును) యోగాసనస్థుండై ఇంద్రియములను నిగ్రహించి.

5. సర్వమును బ్రహ్మార్పణము చేయుట ప్రత్యాహారము,

6. ఆత్మేంద్రియ మనంబుల నైక్యంబుచేయుట ధారణయనఁబడును.

7. పూర్వోక్త విధుల ననుసరించి నిత్యమైన బ్రహ్మమునందైక్యభా వము నభ్యసించుట ధ్యానము.

9. పూర్వోక్త ధ్యానముచేగలుగు నిర్వికల్పానంద (స్వరూపజ్ఞానమే) సమాధి. ఇవి అష్టాంగయోగములనఁబడును.

---

7. అనధికారులగు (మూర్ఖుల) తో సంభాషించుటకు వెనుదీయుట లజ్జ.

8. బ్రహ్మానందావలంబనాభిలాష మతి.

9. వేదోక్తమంత్ర పఠన జపము.

10. విధ్యుక్త నిత్య నైమిత్తిక కర్మములను అనుష్ఠించుట వ్రతము †

---

† ఇటుల యోగశాస్త్రమున వివరింపఁబడియున్నది. " శాస్త్రమనగా; శాసనా త్త్రాయతే ఇతి శాస్త్ర మిత్యభిధీయతే ॥ శాసనముచే రక్షించుచున్నది కావున శాస్త్రమనఁబడెను.

వైరాగ్యము.

వైరాగ్యమనగా (స్రక్చందనవనితాది భోగములును తదితర పశు విత్త క్షేత్రాది) సమస్త ఆశలను విడనాడుట, దీనికే వైరాగ్యమని పేరు. అనగా నన్నిటియందును ఆశ విడనాడి (బ్రహ్మముదక్క తక్కినవాట్లయందిచ్ఛలేక) యుండుట.

వైరాగ్యము రెండువిధములు—నిజవైరాగ్యము, శుష్కవైరాగ్యము. అందు నిజవైరాగ్యము ముముక్షువులకత్యావశ్యకము. శుష్కవైరాగ్యము నిరర్థకము.

పురాణ వైరాగ్యము, ప్రసూతి వైరాగ్యము, స్మశాన వైరాగ్యము, అభావ వైరాగ్యము, రాక్షస వైరాగ్యము, పిశాచ వైరాగ్యము అని శుష్కవైరాగ్య మనేక విధములు. ఇవి ముముక్షువులకాచరణీయములు కావు.

వాచా బ్రహ్మజ్ఞానము.

బ్రహ్మజ్ఞానము సామాన్యముగా నొక జన్మమందే లభించునది కాదు, అది యనేక జన్మాంతర సుకృత విశేషముచేత కలుగుచున్నది. కొందఱు ఈ జన్మమునందే బ్రహ్మవిద్యాప్రాప్తికై ప్రయత్నపడుదురు. కొందఱు ప్రయత్నముచేయక మాటలతో చెప్పుచుందురు. అట్లు మాటలతో మాత్రమే చెప్పుటకు వాచాబ్రహ్మజ్ఞానమని పేరు.

ఇది కూడ నిందింపదగినది కాదు. గత జన్మమునందు బ్రహ్మవిచారమునకై విశేష ప్రయత్నము చేసినవారికీజన్మమునందు తత్సాధనా విపాకము కలుగును. (గత జన్మమున) ప్రయత్నమల్పముగా జేసినవారికీజన్మమున తద్వాచా సంతోషప్రాప్తి లభించును. ఇట్లే జీవితకాలమంతయు బ్రహ్మజ్ఞానవిషయమునే వచించుచు వినుచునుండుటవలన అంతఃకరణము తద్భావావృతమై మరుజన్మమున తత్సాధ

నకు మార్గ మేర్పడును కావున; వేదాంతవిద్య తమకు గలదను మదముచే నితరులను వాచా బ్రహ్మజ్ఞానులని పరిహాస్యము చేయు వారు నరకభాజనులగుదురని మహానీయులు వచించిరి*

త్రికరణములు.

మనస్సు, వాక్కు, కాయము, అని మూడువిధములు. మనస్సంబంధమైన సర్వవృత్తులును మానసికమనియు, వాక్సంబంధమైన పుణ్యపాపవృత్తులు వాచికమనియు, శరీరసంబంధమైన సమస్తవృత్తులు(ను)కాయికమనియు పండితాభిప్రాయము.

త్రికరణముల కూడిక.

శ్రుతి॥ యన్మనసా ధ్యాయతి, తద్వాచా వదతి, యద్వాచా వదతి తత్కర్మణా కరోతి, యత్ కర్మణా కరోతి తదభిసంపద్యతే

(యజు, బ్రా, వచనము)

అనగా, (జీవుడు) దేనిని మనస్సుతో ధ్యానించునో దానిని వాక్కుతో చెప్పును దేనిని వాక్కుతో జెప్పునో దానిని కర్మతో చేయును; దేనిని కర్మతో జేయునో దానిని బొందును:—అనుటవలన త్రికరణములలో దేనిచేత చేసినను ఫలముకలుగునని అర్థము కావున త్రికరణశుద్ధి కలిగి యుండవలెను.

త్రిశుద్ధి.

హస్తశుద్ధి, వాక్శుద్ధి, గుహ్యశుద్ధి, అని మూడువిధములు†

హస్తశుద్ధియనగా చేతులచే నితర జంతువులను తత్పదార్థములకును హాని కలుగజేయకుండుట.

---

* శ్రీ శివానందులు (ఈ విషయమును) పలుమారు వచించియున్నారు.

† నేత్రశుద్ధి, అనగా నెచ్చటనుండినను పరనారీ వీక్షణముచేయకుండుట; సాక్షాత్ సమ విడనాడుట నేత్రశుద్ధి (ఇదిసహా) నాలుగుశుద్ధులని శ్రీ శివానంద వచనము.

వాక్శుద్ధి, యనగా మాటలచే నెవరికిని నొప్పి కలుగజేయక దుష్ప్రసంగము చేయక నుండుట.

గుహ్యశుద్ధి, యనగా గుహ్యమును దుర్వ్యాపారములయందు వినియోగింపకుండుట.

ఈ శుద్ధులను జక్కగా నలవాటు చేసినవారు త్రిలోకములయందె చ్చటనున్నను బాధకము కలుగదు.

హెచ్చరిక.

పూర్వోక్త త్రిశుద్ధిగలవారు భువనత్రయమందెక్కడనున్నను భయములేదని వచించుట వలన నిర్మలత్వమునకే బాధకమును కలుగ జాలదనుకేగాని;

కం॥ పరసతులగోష్ఠినుండిన
పురుషుడు గాంగేయుడైన, భువినిందపడున్ ।
పరసతిసుశీలయైనను
పరుసంగతినున్ననింద, పాలగుసుమతీ ॥

అను పండితోక్తివలన విచ్చలవిడిగా పరులచెంత మెలగరాదు.

యోగ విఘ్నములు

యోగమనగా, ఈశ్వరప్రణిధాన సాధనము; లేక సత్కార్యమునకై చేయబడు ప్రయత్నము లేక అభ్యాసము. ఐహిక బంధములఁ దొలఁగించుకొని నిత్యానందము నొందుటకై చేయబడు యోగము తక్కిన యన్నిటికంటే శ్రేయస్కరము; అట్టి యోగమును (లేక సత్కార్యమును) భంగపఱచుట కనేకులు వేచియుందురు అట్టి విఘ్నకారులును అనేకములుగా నున్నవి.

"శ్రేయాంసి బహువిఘ్నాని" యని పండితోక్తి.

శ్రీ శివగీతయందు—

శ్లో॥ యథాకథంచిజ్జాతాపి, మధ్యే విచ్ఛిద్యతే నృణాం ॥
జాతంవాపిశివజ్ఞానం నవిశ్వాసం భజత్యలం ॥

అనగా దైవభక్తి కలుగుటే దుర్లభము; కలిగినను మధ్యకాలంబున విఘ్నంబు కలుగును అనియు; భక్తిమార్గమును పొందుటకు దేవతలుసయితము వేచియుందురనియు సూచింపఁబడినది. లోకమున మాత్సర్యము విశేషముగా ప్రబలియుండుటచే సత్కార్యమును లౌకికులు విఘ్నపరచుచుందురు. (అట్లు విఘ్నపరచినను మంచి పనులను జెడదు)* ఏపుణ్యముచేతనో యెవ్వరైన నొక సత్కార్యారంభముగావించిన యడల దానికి విఘ్నములు సంఘాతములు;— గాఁదోత్సాహసాధన సంపత్తి తమకు లేకున్నను కార్యోత్సాహముగల వారికి దోడ్పడకున్నను కొదవలేదు; కాని కార్య భంగమునకై [illegible] ముల బ్రయత్నించెడి విఘ్నములు [illegible] ప్రాయశ్చిత్తము [illegible] చినను తీరదు. ఇట్టి విఘ్నములు బహుకాలమునుండి ధార్మికులనాశ్రయించియున్నవి† విఘ్నోత్సవమునకు మహాకారణము అసూయ; విశేషించి దుర్వాద పిశాచగ్రస్తులు యసూయాపరులు [illegible]

* Goodness may be attacked but it can neither injured nor de
tryed and every missle that is sent against it will return fro
whence it came defeated of its purpose. N. R.

† విశ్వామిత్రాదులు చేయు తపమును చెఱచుటకై ఇంద్రాదులు ప్రయత్నములొనరించి రనుట పురాణములయందు ప్రసిద్ధము.

ఒకరు అవును అన్నవిషయమును మరొకరు కాదు అనుట ప్రకృతిసిద్ధమైనది. పూర్వగ్రంథములు కొన్నిటియందును ఇప్పటి యనేక గ్రంథములయందును మొదట "విఘ్నపరిహారము" నకై దేవతాప్రార్థనలు చేయబడియుండుటవలన వస్తులు సహితము మా (శంక) కలిగియుండెనని తెలియగుచున్నది.

కొందఱు విద్యార్థులు నయిత మిట్టి దురభిప్రాయమునకు లోబడి యుండుట మిక్కిలి విషాదకరము.

సత్ప్రయత్నము సఫలమేయగును.

అట్లు విఘ్నములు సంభవించుచున్నను అంగీకృత కార్యమును విడువక సాధించువారె ఉత్తమ పురుషులు* సాధారణముగా నొక విషయ మొకసారి కష్టతరముగా కనుపించినను ఆ విషయమే మఱొకసారి సులభముగానుండును. భగీరథుడు గంగానదిని భూమికిఁ దెచ్చుట కెంత శ్రమ జెందెనుగదా? పట్టువదల విడువక ప్రయత్నము చేయుచుండువారె సన్నద్ధైన ఫలమనోరథులగుదురు† గొప్ప కార్యములొక్కనాటికే పూర్తికాజాలవు‡

* పురుషులందు ఉత్తములనియు, మధ్యములనియు, అధములనియు మూడు విధములు.

శ్లో॥ ప్రారభ్యతే న ఖలు విఘ్నభయేన నీచైః ॥
ప్రారభ్య విఘ్న విహతా విరమంతి మధ్యాః ॥
విఘ్నైః పునః పునరపి ప్రతిహన్యమానా ॥
ప్రారభ్యముత్తమగుణాస్న పరిత్యజంతి ॥ (భర్తృహరి)

అనగా విఘ్నముల కైభయపడి కార్యారంభము చేయనివాడు నీచుడు(అధముడు)ప్రారంభించి మధ్యకాలమున విఘ్నములకు వెఱచి విడనాడువాడు మధ్యముడు; విఘ్నములు మాటిమాటికిని తొందరపెట్టుచున్నను చేకొన్న కార్యమును విడువనివాడు ఉత్తముడు. (అని భర్తృహరి నీతి శతకము)

దీనినే యొక మహాతత్త్వశాస్త్రపండితుడు ఉపన్యాసకాలమున;

The first time I Studied the philosophy I found it very difficult
The second time, I found it something difficult.
The third time I found it no difficult.

† బాలకులు సయితము విడువక ప్రయత్నించవలెనని విద్యార్థనకున్నాడు. దీనినే యొక విద్వాంసుడు;

Try try and try again, ? boys ? (then) you will succeed one day;

‡Rome was not Built in one day.

విశ్వామిత్రుడు బ్రహ్మఋషి కాగోరి వానకాలమున జలమధ్యమునను, యెండకాలమున పంచాగ్ని మధ్యమందును, నిలిచి తీవ్రతపంబాచరించినందునగదా బ్రహ్మాదులెల్లరును పరమాశ్చర్యదుర్యులై యతని యభీష్టముల నొసంగిరి. ఇచ్చట విశ్వామిత్రాదులు కృతాది యుగాంతరపువారు కావున కార్య సాధన గావించిరి. ఇప్పటివారలు అల్పాయుష్కులగనుక నట్టి మహాత్కార్యములు సాధించువఱకును బ్రదికియుండుటే దుర్లభముకదా యని కొందరనవచ్చును; ఈ విషయమునుగురించి శ్రీ భగవద్గీతయందు యోగమునకు బ్రయత్నించి యది పూర్తియగుటకుమునుపే (భంగపడిన) మృతినొందిన యోగభ్రష్టులగతి యేమనియడిగిన పార్థునితో శ్రీకృష్ణుడు, —

శ్లో॥ పార్థనైవేహనాముత్ర వినాశ స్తస్యవిద్యతే ॥
నహికల్యాణకృత్కశ్చి ద్దుర్గతిం తాతగచ్ఛతి ॥


ఓ పార్థా! అట్టి యోగభ్రష్టునకు ఇహ పర లోకములయందు నాశములేదు, నాయనా మంచిపనిని చేయువా డెప్పటికిని చెడుగతిని బొందడు అని వచించెను*

కావున సత్కార్య మెన్నటికైన ఫలించియే తీరును. ఈ విషయము నిస్సందేహకరము.

---

* "అథవా యోగినామేవ కులే భవతిధీమతాం ॥ ఏతద్ధిదుర్లభతరం లోకే జయదీదృశం" అట్టి యోగభ్రష్టుడు స్వానుభవాత్పూర్వమే గతించినను (రెండవజన్మమున) జ్ఞానవంతులగు యోగుల వంశమునందు బుట్టుచున్నాడు. ఇట్టి జన్మము కలుగు లోకమంచు బహుదుర్లభము. (శ్రీ భగవద్గీత)

With goodness, and fearlessness, firmly established in heart a man is superior to all evil, and walks free and open: N



ఓమ్.

శ్రీసుజ్ఞానచంద్రోదయము—౪వ కళ.

ఆనంద విచారము.

కోరినవస్తువు లభించుట; లేక కోరినవస్తువునందు కలయుట మొదలగు కార్యములయందు కలిగెడి సంతోషమునకు లేక తృప్తికి ఆనందమని పేరు.

అట్టి ఆనందము యెనిమిది విధములు; బ్రహ్మానందము, వాసనానందము, విషయానందము, ఆత్మానందము, అద్వైతానందము, విద్యానందము, యోగానందము, సహజానందము అని యష్ట విధములు.

అందు బ్రహ్మానందమనగా, నిద్రావస్థనలెనుండుట.

వాసనానందమనగా, బహిర్వ్యాపారమునకు వచ్చినవృత్తి

విషయానందమనగా, అన్నివిషయములు తనకుదెలిసి సంతోషించుట.

ఆత్మానందమనగా, కోరినవస్తువులన్నియు లభించి సంతోషించుట.

అద్వైతానందమనగా, అందరికంటె తానధికుడనియు తనక సములు లేరనియు సంతోషించుట.

విద్యానందమనగా, తనకు బ్రహ్మవిద్య లభించినదను వృత్తి

యోగానందమనగా, అట్లు లభించిన పదార్థ జ్ఞానము(తా దానియందుండి నిష్ఠసలుపుట)

సహజానందమనగా, అట్టి నిష్ఠ వాడుకపడి అప్రయత్నప గా తసంతత (సంతోషము) సహజముగానుండుట.

బ్రహ్మమే ఆనందము.

శ్లో॥ ప్రతిష్ఠా సర్వభూతానాం ప్రజ్ఞానఘనలక్షణః ॥
తద్విద్యా విషయం బ్రహ్మసత్యజ్ఞానసుఖా*ద్వయం ॥

బ్రహ్మము సకలభూతములకును ఆత్మగానున్నది; జ్ఞానముచే తనే తెలిసికొనందగినది; సత్యము, జ్ఞానము, సుఖము, అద్వయము అను లక్షణములను స్వయముగా కలిగియున్నది;—సమష్టియందు బ్రహ్మమే ఆనందము†, ఆనందమే బ్రహ్మము‡

ఆనంద భేదములు.

శ్రుతి॥ ఆశిష్ఠోద్రఢిష్ఠో బలిష్ఠః । తస్యేయం పృథివీ సర్వావిత్తస్య । పూర్ణాస్యాత్ ।సఏకోమానుష ఆనందః। శ్రోత్రియస్యచాకామహతస్య ॥ తేయేశతంమానుషా ఆనందాః । సఏకోమనుష్యగంధర్వాణామానందః।... తేయేశతంమనుష్యగంధర్వాణామానందాః । సఏకఃపితౄణాం చిరలోక లోకానామానందః ।(౨)... తేయేతశం పితౄణాం చిరలోకలోకానామానందాః..... తేయేశతం దేవానామానందాః । (3) సఏక ఇంద్రస్యానందః... తేయేశతమింద్రస్యానందాః ॥ సయేకో బృహస్పతేరానందః . . . తేయేశతం బృహస్పతేరానందాః। సయేకఃప్రజాపతేరానందాః। తేయేశతం ప్రజాపతేరానందాః। సఏకోబ్రహ్మణఆనందః(1) (ర'(. . .) (2) (తై. నిషత్)

---

* సుఖమనగా—ఆనందము † నిత్యానందము ‡ శ్రీ శివానందుల వచనము

(1) వస్తుసామ్యమువలన నిర్వికల్పమగు అద్వయపరబ్రహ్మము వాచామగోచరము, విషయాతీతమును నైనదను తత్వమును తెలిసికొనియందు బ్రహ్మవేత్తపొందు ఆనందము బ్రహ్మానందమనంబడును.

(2) స్థలసంకోచమువలన......ఇట్టి గుర్తులుగల చోట్లయందు కొన్ని శృతివాక్యములు వదలివేయబడినవి.

తా॥ మిక్కిలి దృఢమైనవాఁడును, బలిష్ఠుఁడును, యుక్తమైన పూర్వ వయస్సుగలవాఁడును, వేదాధ్యయనము చేసినవాఁడును నైన(ప్రభువుయొక్క)ధనధాన్యాది సకలసాధనసంపత్తిచే గలుగు ఆనందము మనుష్యానందమనఁబడును. నూఱంతలగు మనుష్యానందము, మనుష్యగంధర్వానందమనఁబడును. అట్టివి నూఱంతలుచేరగా పితృదేవతానందమగును. అట్టివి నూఱు రెట్లుగూడిన నొక దేవానందమగును. అట్టి దేవానందములు నూఱంతలు(చేరగా)నొక ఇంద్రానందమగును. అట్టి ఇంద్రానందములు నూఱంతలు(చేరగా)నొక బృహస్పత్యానందమగును. అట్టి యానందములు నూఱంతలొక ప్రజాపతి (విరాట్టు) యొక్క ఆనందమగుచున్నది. అట్టి ప్రజాపత్యానందములు నూఱంతలు (గూడగా) బ్రహ్మయొక్క* ఆనందమగుచున్నది. ఇట్టి ఆనందములన్నియును కామహతుడుగా బ్రహ్మనిష్ఠునకుఁ గలిగియుండును.

సీ॥ కోరినకోరిక,కొనసాగె నేనంత । నానందమనియెద రవనియందు
పుణ్యాత్ములనుజూచి, పూజగావించు టే। యానందమనియెద రవ
[యందు
స్రియబంధుదర్శనంబయిన నాటిసుఖంబె । యానందమనియెద
[రవనియందు
పుత్రభాగ్యముకల్గి పొందికతోనుండు । టానందమనియెద రవ
[యందు

* పూర్వోక్తసమస్తానందములును ఎచ్చట నేకీభావమునొందుచున్నవో ఉపాధిత్రయ తత్కారణమైన జ్ఞానమును అజ్ఞానవిషయమగు కోరికయును (మరి యన్నిలములును)ఎచ్చట నిర్విశేషమగుచున్నదో అట్టిది బ్రహ్మానందమనఁబడును.

గీ॥ గానినీదర్శనముచేత గలుగుసౌఖ్య ॥
మన్నియానందములకంటె నధికమయ్య ॥
మోక్షకాములకెల్ల మోదావహంబు ॥
సాధురక్షక జగదేక సార్వభౌమ ॥ (శ్రీసాధురక్షక శ.)

జ్ఞానరత్నము.

పొందవలసిన యన్నిటికంటె మోక్షము సర్వోత్కృష్టమై నది. అట్టి మోక్షమునకు సాధనము జ్ఞానము. అభరణములలో రత్నము శ్రేష్ఠమైనట్లు విద్యలలోనిది శ్రేష్ఠమగుటవలన జ్ఞానరత్న మని పెద్దలు వచించెదరు.

దాని నపహరించు దొంగలు.

ఆభరణ సంబంధములైన రత్నములను తస్కరు లపహరించు నట్లు జ్ఞానమనెడి రత్నముగూడ దొంగలచే నపహరింపఁబడును. అట్టి దొంగలెవరనగా;—

పూర్వ మొకరాజు తన పట్టణమును రాత్రివేళలందు (పట్ట ణ సంరక్షణార్థమై) గస్తు తిరుగుటకై యొక తలారిని నియమించి యుండగా, నొకనాఁడా తలారి కేదోకార్యాంతర నిర్బంధముండినం దున ఊరిప్రక్క (ను) పొలమున శయనించియుండిన యొక జ్ఞానిని* బట్టి తెచ్చి తనకార్యమునకాతని (ని) నియమించగా నతండు,

మొదటిజామున;

శ్లో॥ ఆశయా బద్ధతే లోకే । కర్మణా బహుచింతయా ॥
ఆయుక్షీణం నజానాతి । తస్మాజ్జాగ్రత జాగ్రత ॥ —అనియు;

* అతడే జడ భరతుడని యొకవ్రాత ప్రతియందు కలదు

రెండవ వజామున,—

శ్లో॥ క్షణం చిత్తం క్షణం విత్తం । క్షణం జీవితమావయోః ॥
యమస్య కరుణం నాస్తి। తస్మాజ్జాగ్రత జాగ్రత॥ —అనియు;

మూడవ వజామున,—

శ్లో॥ మాతానాస్తి, పితానాస్తి, నాస్తిబంధుస్సహోదరః ॥
అర్థంనాస్తి గృహంనాస్తి । తస్మాజ్జాగ్రత జాగ్రత॥ —అనియు;

నాలుగవ వజామున,—

శ్లో॥ కామశ్చక్రోధశ్చ లోభశ్చ । దేహేతిష్ఠంతి తస్కరాః ॥
జ్ఞానరత్నాపహారేణ । తస్మాజ్జాగ్రత జాగ్రత॥ అని ప్రకటించి యుండుటవలన జ్ఞానరత్నమునపహరించుటకై వేచియుండు 'దొంగలు' కామక్రోధాదులు కాక వేరుకాదు, కావున నట్టి రత్నమును పదిలముగా కాపాడుకొనుట వివేకి లక్షణము.

అదిమసిగట్టియుండుట.

అప్పుడప్పుడు శుభ్రిపరచి సానబెట్టి వాడుకొనక నొకమూల వేసియుండిన రత్నములెట్లు దుమ్ముతగిలి మసిగట్టి ప్రకాశము మరుగి పడునో అలాగుననే జ్ఞానరత్నమును శుభ్రపరచక పోవుటవలన న యును మరుగుపడి నిరుపయోగమగును.

సానబెట్టువారెవరు.

అట్టి యమూల్య రత్నములు మసిగట్టి నిరుపయోగకరము యుండగా వాని నెట్లు సానకిచ్చి, శుభ్రిపరచి ప్రకాశవంతముగ జేయబడునో అట్లే జ్ఞానరత్నమును నయితము శుభ్రిపరచి ప్రకాశ వంతముగా జేయవలయును.

వారే గురువులు.

అట్టి యమూల్య రత్నమనఁదగిన జ్ఞానరత్నమును శుభ్రపరచు మహనీయులకే గురువులను పేరు సార్థమగును.

గురు శబ్దార్థ విచారము.

శ్లో|| గుకారశ్చ గుణాతీతో । రుకారో రూపవర్జితః ॥
గుణాతీతమరూపంచ । య త్తత్వం సగురు స్మృతః ॥

అనగా; మొదటి గు, అను అక్షరము గుణాతీతమైన పరమాత్మ, రెండవదియగు రు, అను అక్షరము రూప (నామ) వివర్జితము, కావున నట్టి గుణాతీత నామరూప వివర్జిత తత్వమే గురువని చెప్పఁబడును.

వితర్కాధికము.

గురువు అనగా చీకటిని (అనగా అజ్ఞానమును) పోగొట్టువాడు. శిష్యునియొక్క అజ్ఞానమును నశింపఁజేసి భక్తిని పేరేపించి తద్వారామనోమాలిన్యమును నశింపఁజేసి, సన్మార్గమున కుఁద్రిప్పి పరోపకారాది సత్కార్యములయందు వర్తింపఁజేసి, జన్మ సార్థకముగావించి, నిత్యానంద మార్గావలంబన సాధనములందెలిపెడి ధన్యమూర్తియే గురువనంబడును.

కార్య-కారణ గురువులు.

కం|| గురువర్యులందుకారణ
గురువనియటుగాక కార్య, గురువని రెండా ।
తరగతులుచెప్పబడియెను
పరమార్థవిచారమందు, ప్రాజ్ఞులచేతన్ ॥

అనగా గురువులందు కారణ గురువులని కార్యగురువులని రెండువిధములు. అందు,

కారణ గురువులు.

నిత్యానందానుభవముచే మాయను జయించి జీవులయందుం డు అజ్ఞానమును నశింపంజేసి సర్వకాలములయందును శాంతస్వరూ పులై; ఆశ్రయించినవారిని సన్మార్గమునకుం ద్రిప్పి జ్ఞానదానము చేయు మహానుభావులే కారణగురువులు.

కార్య గురువులు.

కార్య గురువులయందు రెండుతరగతులు. అందు మొదటి వారు కారణాచార్య కృపావీక్షణులై చిత్తయేకాగ్రత, ఈశ్వరధ్యా నము, భూతదయ, పరోపకారము, సత్యప్రవర్తన మొదలగు సద్వి షయముల నభ్యసింపుచు, ఇతరులగు జీవులతో గలసి మెలసి తా మభ్యసించెడి రాజయోగమార్గమును తదితరులకు బోధచేయువారే కార్య గురువులలో మొదటివారు; వీరును పరమార్థ సాధనకు కారణభూతులే యగుదురు. ఇట్టివారి నాశ్రయించి యనేక జీవులు కారణాచార్య కృపాపాత్రులగుదురు.

కారణ గురువులయొక్క దివ్య ప్రకాశముపై కార్య గురువు లయందు ప్రవేశించుటచేతనే వారికట్టి పారమార్థిక బుద్ధి పుట్టు చున్నది.

వీరలే కారణాచార్యకృపకు మార్గదర్శకులు. ఇట్లు కార్య గురువుల యనుగ్రహమువలన చిత్తశుద్ధి కలిగి వర్తించువారలకు కారణగురువులు పిలువబడకనే క్షుద్బాధం జెందియుండు శిశువునద్దకు తల్లి తనంతటనే వచ్చి పాలిచ్చులాగున శ్రద్ధాళువులగు శిష్యులవద్దకు వచ్చి పరమార్థోపదేశము చేసి పోదురు శిష్యులు పరిశుద్ధులై శ్రద్ధాభక్తులు కలవారై అసూయారహితులై లోకోపకారపరా

ణులై సద్గురు కటాక్షమునకై వేచియుండిన చాలును; గురుకటాక్షము లభించును.

ఆ॥వె॥ వెదుక వెదుక జిక్కు వేదాంతవేద్యుండు — వెదకువారిదాను
వెదుకుచుండు (వేమన)

ఇందుకు దృష్టాంతము.

ధ్రువునికి అరణ్యములోను, ప్రహ్లాదునికి గర్భములోను, దివ్యదర్శియగు నారదమహాముని తనంతటనేవచ్చి ఉపదేశము చేసెను. పరీక్షిన్మహారాజునకు పిలువబడకనే దయాసముద్రుండగు శుకమహర్షి వచ్చి శ్రీమద్భాగవతమును బోధచేసెనుగదా? అట్లే గురువులు తమంతటవచ్చి బోధచేతురు. అట్లనపేక్షితముగ గురుకటాక్షము లభించును కావున ముఖ్యముగా తమ తమ పరిశుద్ధత్వమునకై పాటు పడవలెను. మొదటిసాధనము కార్యగురువులు; రెండవది కారణ గురువులు.

కార్యగురువులలో రెండవవారు.

వీరికే బాధగురువులని పేరు. సన్మార్గము కించన్మాత్రమునులేక పరోపద్రవకారకులై గురుత్వమునకే యపఖ్యాతిదెచ్చుచు జనులకు సద్బోధజేయక ప్రవర్తన చక్కపరచుకొనక జ్ఞానపత్రియనుచు (గంజాయి) ని పీల్చుటే సుజ్ఞాన సాధనమని పామరులకుపదేశింపుచు బంగారు చేసెదమనియు, అంజనమువేసి ధనము గనిపెట్టెదమనియు, గ్రామాంతరసంచారముచేయుచు; పామర ప్రపంచమును మోహింపజేసెడి జాలవిద్యలచే సంతోషమొందుచు; న్యాయవివక్షతలేక వారి వారి యిష్టానుసారముగా వచింపుచు సుజ్ఞానులను దూషించుచు భార్యాబిడ్డలే సంసారమనియు, అది విడనాడుటే మోక్షమనియు దుర్భాషములంజిక్కుకొని దురభిమాన పిశాచగ్రస్తులై విభూతి రు

దాక్షు తులసీమాలా ధారణలచేతనే పామరులను మోహపెట్టుచు కుమార్గవర్తనులై యుండువారందరును ఈ తరగతియందు జేరినవా రని పండితాభిప్రాయము. సర్వేశ్వరు డిట్టివారినిగూడ సన్మార్గమున కుఁదిప్పి రక్షించుగాక.

శిష్య లక్షణము.

కం॥ సుజనులఁగూడుచు భగవ
ద్భజనముగావింపుచఖిల, భాగవతులకున్ ।
నిజసేవచేయుచుండెడి
సుజనుడె సచ్ఛిష్యుడంద్రు, సూరివరేణ్యుల్ ॥

సత్సహవాసము, సాధుసేవ, సహనము, సత్యము మొదలగు సద్విచారములకై ప్రయత్నించుచు దినేదినే శ్రద్ధాభక్తికలవాడై సాత్వికాహారములఁ భుజింపుచు, తనవంటివారలకందరికిని తనకుదెలిసిన సన్మార్గముఁ దెలుపుచు వర్తించు సజ్జనుడే శిష్యుడనఁబడును.

దుశ్శిష్యులు.

తమ యిష్టానుసారముగా దుర్మార్గములయందు వర్తించుచుండగా నట్టిది కూడదని వచించిన పెద్దలపై కోపించుట, మొదలగు దుర్వర్తనము కలవారందరును ఈ తరగతితో చేరినవారు.

అంగీకారమునకవధి.

శ్లో॥ సంవత్సరం తదర్థంవా, మాసత్రయమథాపివా ।
పరీక్ష్యవివిధోపాయై స్తైనశిష్యపరిగ్రహేత్ ॥

అనుసటుల సంవత్సరముకాని, ఆరు నెలలుకాని, మూడు నెలలుకా వివిధముల బరీక్షించి పిదప శిష్యునిగా గైకొనవలెను.

కలి మహిమ.

శ్లో॥ దాతా దరిద్రః కృపణో ధనాఢ్యః ॥
పాపీ చిరాయు స్సుకృతీగతాయుః ॥
రాజా కులీన స్సుకులేన సేవ్యః ॥
కలౌ యుగే షడ్గుణమాశ్రయంతి ॥

దాతలు దరిద్రులుగను, లుబ్ధు లైశ్వర్యవంతులుగను, సత్కులప్రసూతులు సేవకులుగను నుండుట, పాపాత్ములు చిరకాలము బ్రదుకుట, పుణ్యాత్మలు శీఘ్రముగ గతించుట (కలియుగమున) నిట్లు విచిత్రముగా నుండునని మునీంద్రులు ధర్మపుత్రునితో వచించిరి.

"తస్మాత్ జాగ్రత జాగ్రతః" అనునట్లు వివేకముకలిగి జాగరూకులై యుండవలెననుటే ముఖ్యాంశము.

గురువే పరమగతి.

శ్లో॥ పతిహీనా యథానారీ । మాతృహీనా యథాశిశుః ॥
గురుహీన స్తథాప్రాణీ । తస్యజన్మనిరర్థకమ్ ॥

పతిలేని స్త్రీయును, మాతృహీనయగు శిశువును, యెట్లు వ్యర్థములో అట్లు గురువులేని జన్మము వ్యర్థము.

అనగా సెంతటివారికిని గురూపదేశమావశ్యకము. "గురువు లేనివిద్యకూడ దెవ్వరికైన" అనియు "గురువులేని విద్య గుడ్డివిద్య" అనియు పండితోక్తి. అందుచేతనే భగవంతుడు "శ్రీనామదేవులకు" గురూపదేశము పరమోత్కృష్టమని బోధించెను.

గురుముఖ మొందినవారి లక్షణము.

గురూపదేశ మొందిన మహానుభావులు నిర్మలులై, సంశయరహితులై, సదానందమయులై, జీవులకు మొదట సన్మార్గోపదేశముచేయుచు అందుచే వారలు సజ్జనులగుదురేని తదుపరి పరమార్థబోధ

చేయుచు పరోపకారమే ముఖ్యముగానెంచి స్వార్థత్యాగముగా వించియుండు మహానుభావులే గురుకటాక్ష మొందినవారని దెలియ వలెను.

విశేష విషయము.

(1) బాహ్యము.

శాంత, శమదమ, పరోపకారాది సన్మార్గములను బోధించుటయు, తద్వారా సాధుభావము పుట్టుటయు, అట్లు సద్భావాంకురమగుటచే జీవులు స్వయముగా ఈశ్వర కటాక్షమునకై ప్రయత్నపడునట్లు చేయుటయు, ఇంతమాత్రమే బాహ్యోపదేశము ధర్మసభలందును తదితరములందును వచించుట సులభసాధ్యమే దీనికంటె నధికముకాదు.

(2) గుప్తము.

ఈశ్వరకటాక్ష మావశ్యకమన్నపిరప నా యీశ్వరకటాక్షమును లభింపఁజేసెడి సద్గురూపదేశ మతిసూక్ష్మము—చిత్తపరిపక్వమైనవారికది లభించును; ఇది గుప్తము=ఇది శ్రద్ధాభక్తి, ధ్యానవైరాగ్యాదులచే తాను (స్వయముగా) పొంది యనుభవమునకు తెచ్చుకొని ఆనందమొందవలయుంగాని ఇతరులచే నిరూపణచేయుద నదికాదు. "చక్కెర చక్కెర బహురుచికరము రుచికరమని" యెంత వచించినను నేమి ఫలము. అనగా ఫలరహితముకాదు. అట్లు వచించుటచే చక్కెర తినవలెనను శ్రద్ధ కలుగును. తదుపరి దాని ప్రయత్నముచేయుట తటస్థించును. అట్లే ఉపదేశములచే శ్ర కలుగును; లోకములో వేదాంతము చెప్పనివారెవరును నుండరు అంతమాత్రము నందరికిని సాక్షాత్కారమైనదని వచింప నలగాదు. సాక్షాత్కారముకా లేదని నారిని దెగడరాదు. సాధారణముగా నితరోపదేశములన్నియు బాహ్యరూపముగానుండి సన్మా

ప్రిపర్తక కారణములై యున్నవికాని కారణాచార్యోపదేశము మాత్రము గుప్తము. ఆ గుప్తమార్గముపదేశమొందినవారు పరమోత్తమ పరమోచితసమయమున లభింతురు. జనులకు సన్మార్గము బోధించి విన్నవారిలో నెవ్వరైనను ఆమార్గమునకుఁ దిరిగి శ్రద్ధాళువులగుదురేని వారికి మాత్రము గుప్తవాక్యోపదేశముచేసి (తాముభుజించెడి చక్కెరయందలిరుచి) అనగా తామనుభవించెడి నిత్యానంద సాధనమును వారికేఁ బ్రసాదించుట సనాతనాచారము.

బ్రహ్మజ్ఞాని విశేషలక్షణములు.

శ్లో॥ సమశ్శత్రౌచ మిత్రేచ । తథామానవమానయోః ॥
శీతోష్ణసుఖదుఃఖేషు । సమస్సంగవివర్జితః ॥
తుల్యనిందాస్తుతిర్మౌనీ । సంతుష్టోయేనకేనచిత్ ॥ భగవద్గీత॥

అనగా, శత్రు మిత్రులందును, మానావమానముల యందును, శీతోష్ణ సుఖ దుఃఖముల యందును, నిందాస్తుతులయందును (మరిదేనియందును) కలతలేనివాడై అన్నిటియందును సమవర్తియై యథాలాభసంతుష్టుండై (బాలభానునిపగిది దేనియందును అసూయలేక) అంటియంటక నుండుట.

జీవన్ముక్తి.

పూర్వోక్త సప్తభూమికలలో సత్వాపత్తి, అసంసక్తి, పదార్థాభావన, అను భూమికలను బొందినవారికి జీవన్ముక్తి (లభించునని) పెద్దలు వచింతురు. అనగా లోకవ్యాపారములఁ ద్యజించుటచే జీవించియున్నను ముక్తినొందినవారని తాత్పర్యము.

విదేహముక్తి.

పై భూమికలకంటె (నధికమైన) "తుర్య" మను భూమికను పొందినవారికి విదేహముక్తి కలుగునని జ్ఞానులు వచింతురు. దేహ

ముండియు తద్వ్యాపారములయందు సాక్షిత్వము లేకుండునట్టిదశ.
ఇది జీవన్ముక్తికంటె శ్రేష్ఠమైనది.

జీవన్ముక్తులెవరు.

శ్లో॥ కృష్ణోభోగీశుకస్త్యాగీ నృపౌ జనకరాఘవౌ ॥
వసిష్ఠః కర్మకర్తః పంచైతే జ్ఞానసమ్మతాః ॥
దత్తాత్రేయ స్తథోన్మత్తః ప్రహ్లాదోభక్తసత్తమః ॥
నారదో గాన ... స్తు సనకాద్యాస్తుయోగినః ॥
హానూమానపిదూతోభూః జీవన్ముక్తాయిమేమతాః ॥

అను మహనీయులును, సనక సనందన, యాజ్ఞవల్క్య, వామదేవ
విశ్వామిత్ర, భృగు, పరాశర, వ్యాస, భరద్వాజాది మహనీయుల
జీవన్ముక్తులనఁబడుదురు.

ఉపదేశములు.

కారుణాచార్యునిచే విద్యుక్తముగా నంగీకరింపఁబడిన శిష్య
న కతనిచే చెప్పఁబడు సద్వాక్యములేక గుప్తవాక్యమునకు ఉపదే
మని పేరు.

యజ్ఞములు.

యజ్ఞములైదువిధములు. అవన్నియు జ్ఞాన యజ్ఞమున
సాటిగావు. అట్టి జ్ఞానయజ్ఞలక్షణమును గురించి తైత్తిరీయోపని
త్తు నందిట్లు వివరింపఁబడియున్నది.

జ్ఞానయజ్ఞము.

ఆ యజ్ఞమునకాత్మయే యజమానుడు. శ్రద్ధ యతనికిపత్ని
దేహమే సమిత్తు. వక్షస్థలమే యజ్ఞవేదిక. దేహమునందలిరో
ములే దర్భలు; శిఖయే వేదము; హృదయమే యూపస్తంభ
కామమే అజ్యము; క్రోధమే పశువు; తపస్సే అగ్ని; శాంత

దక్షిణ; వాక్కు హోత*, ప్రాణము ఉద్గాత.† నేత్రమే అధ్వర్యుడు‡ మనస్సే బ్రహ్మ; శ్రోత్రము త్రేతాగ్నులు; ప్రాణధారణావధియే యజ్ఞదీక్ష; అన్నపానముల గ్రహించుటే సోమపానము. సంచారాదివ్యాపారములే అగ్నిష్టోమాదులు; ముఖమే అవహనీయాగ్ని. యజమానుని జ్ఞానమే హోమము; అహోరాత్రములే పూర్ణిమామావాస్యలు. ఋతువులు పశుబంధములు;—మరణమే యజ్ఞాంతమునజేయు దీక్షా విసర్జన స్నానము. ఈ మానసిక యజ్ఞమునకు బాహ్యోపకరణములక్కరలేదు. ఇట్టి యజ్ఞమాచరించు జ్ఞాని దేహాంతమున ముక్తినొందును:— కావున నిది యన్నిటికంటె శ్రేష్ఠము. (1)

పంచయజ్ఞములు.

దేవయజ్ఞము, పితృయజ్ఞము, బ్రహ్మయజ్ఞము, భూతయజ్ఞము, మనుష్యయజ్ఞము అని యజ్ఞములయిదువిధములు.

---

* ఋగ్వేదము చదువువారిపేరు. † సామగానము చేయువారిపేరు.

‡ యజుర్వేదము చదువువారిపేరు.

(1). సావధానముగా నాలోచించువారికిది బోధపడును. కొందఱు ఏ విషయముఁగాని చక్కగా విచారించుటకు మునుపే తలయూచుచు—

శ్లో॥ పురేపురే పండిత యూధయూధం ॥ గృహేగృహే పుస్తక భారభారం ॥
మఠేమఠే తాపస బృందబృందం ॥ నకర్మకర్తా న చ బ్రహ్మవేత్తా ॥

పండితులు పుస్తకభాండారములు. తాపసబృందములు లెక్కలేక నున్నారు గాని; కర్మకర్తలును బ్రహ్మవేత్తలును నయినవారు లేరని తలత్రిప్పుట కేవల శోచనీయము.

పండితులు గ్రంథములు, తాపసులు నుండుటంబట్టి యే లోకవ్యాపారము క్రమముగా జరుగుచున్నదనుటను మఱచి తమకు బ్రహ్మజ్ఞానము కరతలామలకముగా నుండునట్లు నటించుచు ఏ గ్రంథమును చూచినను ఇట్టి గ్రావము సూచించుట వారి గర్వమో లేక కర్మమో భగవంతునకెఱుక.

౧. దేవయజ్ఞమనగా;—అగ్ని ముఖముగాను, బ్రాహ్మణ ముఖముగాను మంత్రపూర్వకముగా దేవతలకొఱకు ఆహుతులు మొదలగునవి.

౨. పితృయజ్ఞమనగా;—పితృదేవతలనుగురించి అగ్ని ముఖముగాను బ్రాహ్మణ ముఖముగాను అన్నోదకాది తర్పణములు నాచరించుటే పితృయజ్ఞము.

3. బ్రహ్మయజ్ఞమనగా;— అధ్యయనాధ్యాపనాది వేదోక్త కర్మలుచేయుటే బ్రహ్మయజ్ఞము.

౪. భూతయజ్ఞమనగా;—జంతువులను బలియిచ్చుట భూతయజ్ఞము; అనగా (స్వోదరపోషణార్థమైకాదు) దేవతోద్దేశముకొఱకై పూర్వకాలమున రాజులాదిగాఁగల యనేకులు యజ్ఞములద్వారా (బహుకాలమునకొకసారి) జంతువులను (మంత్రబలముచే) చంపి వాటికి వెంటనే సద్గతి నొసంగుచుండిరనియు; అట్టి యజ్ఞములు సాతము కేవల స్వర్గమున రంభాసంభోగాదులకు మాత్రమే సాధకములగుయు; ప్రాచీనబర్హియను రాజు అమితమైన యజ్ఞములుచేసి యున్నాడు శ్రీ నారదమునీంద్రునివల్ల దివ్యదృష్టినడపి జూడగా సతంజ (యజ్ఞములందు) జంపిన జంతువులు భీకరాకృతిఁ దాల్చి యతనిఁ జండిచి చంపుటకు వచ్చుటఁజూచి భయకంపితగాత్రుండై నారదమునివల్ల శాంతింపఁబడెననియు పురాణములయందు వచింపఁబడినది కావున యజ్ఞములయందే అట్లుండ నిక ఉదరపోషణార్థమై జంతుహింస గావించుట మహా పాతకమనుట వేఱుగా చెప్ప నక్కఱలేదు. 'అహింసా పరమోధర్మ' మను వాక్యమును గమనించి వర్తించు మహాభావులకు మోక్షమార్గము కరతలామలకము.

౫. మనుష్యయజ్ఞము;—అతిథుల నభ్యాగతుల నాదరించుట (మనుష్యయజ్ఞము.)

శ్లో॥ యజ్ఞానాం జపయజ్ఞోస్మి॥ న్నని భగవంతుడే వచించెను.

అపార్థఖండనము.

అతిథుల నభ్యాగతుల నాదరించుటకెట్లు మనుష్యయజ్ఞమని పేరిడిరో అట్లే జంతుజాలముల నాదరించుటకే భూతయజ్ఞమను పేరు సార్థకమగునదియు "భూతయజ్ఞమనగా" జంతువులను బలియిచ్చుట యని చెప్పుట కుత్సితజనులు చేయు "అపార్థమనియు" జిహ్వాచాపల్యము చేనిట్టి యపార్థములు కల్పింపఁబడెననియు, నిగ్రహానుగ్రహ సమర్థులగు పూర్వీకులు చేసిన యజ్ఞములకును యిప్పటి (ఉదరపోషణార్థమైన) జంతుహింసలకును ఉపమానము కల్పించుట, మిక్కిలి దోషమనియు సాధువరేణ్యులు వచించెదరు, కావున జంతుహింస యే మాత్రమును చేయరాదు.

అతిథి సత్కారము.

భక్తుడిదివరకు చెప్పినట్లు సత్కర్మాచరణగావించి అన్నాతురులై వచ్చియుండు అతిథులను ప్రేమపూర్వకముగా పురస్కరించి యారాధగించవలెను. అతిథులును వారికంటే అభ్యాగతులును పూజార్హులని పండితాభిప్రాయము. సత్పాత్రులైన అతిథులను విడచి గృహస్థుడు భుజించెనేని అతడు దినెడి యన్నము గోమాంస తుల్యమనియు, అతడు పుచ్చుకొను ఆపోశనము సురాపానతుల్యమనియు పెద్దలానతిచ్చియున్నారు.

నరక విచారము.

నరకవిచారమునుగురించి గ్రంథము లనేకవిధములుగా జెప్పుచున్నవి;—దుఃఖనివృత్తికాకుండుటయే నరకమని కొందరును, సం

సారమే నరకమని కొందఱును, నరకము దక్షిణదిక్కున యమునిచే పాలింపఁబడుచున్నదని కొందఱును వచింతురు. ఎవరెట్లు చెప్పినను పాపఫలానుభవమునకు నరకమని చెప్పుట సర్వసమ్మతముగా నుండును.

నరకములెన్ని.

అసిపత్రవన, రౌరవ, క్రిమిభోజన, తప్తతైల, (కుంభీపాక) అగ్ని స్తంభ ములాదిగాఁగల నరకములు ఇరువది యెనిమిది యని కొన్నిచోట్లను, నూటయెనిమిది యని కొన్నిచోట్లను వర్ణింపఁ బడినవి.

నరకభాదలు(కొన్ని)

కాగిన నూనెయందువేయుట, అగ్ని స్తంభముల కంటగట్టుట మలమూత్రాదుల ద్రావించుట, గదలచే గొట్టుట, కొండలనుండి దోయుట, వ్రేవుల దెంచుట, పాములచే గరపించుట, క్రిమిభోజన ము చేపించుట, కత్తులచే నరుకుట. ముండ్లపై ద్రోయుట, దేహము ను ఖండలు ఖండలుగా కోయుట, (మొదలగు) పెక్కువిధంబులఁ పాపాత్ములను హింసించుట నరకభాదయనఁబడును.

స్వర్గమునకు పోవువారెవరు.

విద్యానిధియు, ధానకర్ణుడనబరగిన శ్రీ భోజరాజేంద్రు డొకనాడు తన యాస్థానమున కొలువుదీరియుండి ప్రస్తావవశమున కవీంద్రులతో స్వర్గమునకెవరు పోదురని ప్రశ్న చేయగా; నేమిచెప్పు టకును దోచక కవులందరును మౌనముద్ర ధరించియుండ కవికులశ్రే ష్ఠుడైన కాళిదాసు భోజునితో “నేను” పోతే పోవచ్చుననెను. అనగా (నేను) అహం అను దురభిమానముపోతె (విడనాడితె) పోవచ్చుననిఁ యర్థముః—అప్పుడెల్లవారును ఆశ్చర్యమొందిరట కావున ‘అహం

కారము యెంతవారికిని కారాదు. అది పిడిచినవారు స్వర్గమునకుఁ బోవుట నిజము.

విశేష విషయము.

భోజుని పట్టణమున చిత్రాంగియను వేశ్య గొప్ప విదుషీమణియై యుండెను. ఒక బ్రాహ్మణుఁడొకానొక దినమున కొన్ని సందేహములఁ దీర్చుకొనుటకై యామెవద్దకు వచ్చియుండగా, నంతలోనా ప్రక్కయింటివారెవరో గతించిరని వర్తమానము వచ్చెను. అప్పుడా వేశ్య తన దాదిని పిలచి, యా చచ్చినవాడు స్వర్గమునకుఁ బోయెనా, నరకమునకుఁబోయెనా విచారించుకొని రమ్మని బంప నది వెలికేగి కొంతసేపటికి మరలవచ్చి యాతండు స్వర్గమునకు బోయెనని చెప్ప, నదే సందేహనివారణకై వచ్చియుండిన బ్రాహ్మణుఁడా వేశ్యతో; అమ్మా! ఇదేమాశ్చర్యము? స్వర్గ, నరక, నిర్ధారణ మెట్లు తెలియుననగా; నామె ధరామరా? ఒకఁడు చావగానే ప్రజలు వాని విషయమున పశ్చాత్తాపపడి, అయ్యో మంచిప్రాణి పోయెనే యని వచింతురేని వాఁడు స్వర్గమునకే పోవును. మహాపాపి, ఘోరపాతకుఁడు, ద్రోహి, పరహింసకుఁడు, కడచిపోయెను; అని వచింతురేని అతఁడు నరకమునకే పోవును. అని వచింపగా వారుఁడాశ్చర్యమొంది సందేహనివృత్తి గావించుకొనెను కావున లోకకంటకత్వము పాపకరము.

క౦॥ తగినట్టి త్యాగనిరతిలో
పగవారి సాధులకు బీదవారికి నెగ్గుల్ ।
మొగి జేయుచుండ్రనీతుల
కగునని మిత్త్రాగమంబులైన భయంబుల్ ॥ (శ్రీమహాభా.)



ఓమ్.

శ్రీసుజ్ఞానచంద్రోదయము—౫వ కళ.

సత్యము.

లోకమున మానవులాచరింపవలసిన ధర్మములలో నెల్ల నగ్రగణ్యమయినది "సత్యము" సత్యమునకంటే నధికమైన ధర్మము వేఱెద్దియునులేదు. శ్రీ మహాభారతారణ్య పర్వమున యక్ష, ధర్మరాజ సంవాదమున;—

శ్లో॥ కింస్విదాదిత్యమున్నయతి । కేచతస్యాభితశ్చరాః॥
కశ్చైనమస్తంనయతి । కస్మింశ్చప్రతితిష్ఠతి ॥

(అనగా— ఓ ధర్మరాజా) సూర్యుని నడపునదియెద్ది; ఆ సూర్యుని సేవింపుచు అతనిచుట్టును తిరిగెడివారు యెవ్వరు; ఆ సూర్యదేవుని అస్తమింపజేయునదెద్ది; ఆ సూర్యుడు యే అధారమందు నిలచియున్నాడు;— అని యడిగిన యక్షునకు;

శ్లో॥ బ్రహ్మాదిత్యమున్నయతి । దేవాస్తస్యాభితశ్చరాః ॥
ధర్మశ్చాస్తం నయతిచ । సత్యేచప్రతితిష్ఠతి ॥

ఓ యక్షుడా ? బ్రహ్మము* సూర్యుని నడుపుచున్నది; ఆ సూర్యుని సేవింపుచు నతని చుట్టు(ను)నుండువారు దేవతలగుదురు. ధర్మము సూర్యుని అస్తమింప జేయుచున్నది. ఆ సూర్యుడు సత్యమనెడి ఆధారమందు నిలిచియున్నాడు అని ధర్మజుండు ప్రత్యుత్తరమిచ్చెను.

---

* అనగా వేదము

కావున సత్యమునకు సాటియైన ధర్మము వేఱొద్దియును లేదు† ఒక్క సత్యమునకే గదా హరిశ్చంద్రుడు కష్టపడరానిపాట్లుపడినది. ఒక్క సత్యముచేతనే సూర్య చంద్రులగతులు క్రమముగా జరుగుచున్నవి; సముద్రములు మేర మీరకున్నవి; తరుగుల్మ లతాదులు సకాలమున పుష్ప ఫలాదుల నొసంగుచున్నవి. వానలు కురియుచున్నవి. వెయ్యేల సృష్టి స్థితులకన్నిటికిని సత్యమే పరమాధారము.‡

---

† సత్యాన్నాస్తిపరోధర్మః ॥ సత్యమునకంటె నెక్కువ ధర్మములేదు కావున సత్యవ్రతానుష్ఠాన మందరికిని యత్యావశ్యకము.

‡ సత్యేన వాయురావాతి; సత్యేనాదిత్యోరోచతే । దివిసత్యంవాచప్రతిష్ఠా ॥ సత్యేసర్వం ప్రతిష్ఠితం ॥ తస్మాత్సత్యం పరమంవదంతి ॥ తైత్తిరీయోపనిషత్ (నారాయణపన్నము)

తా॥ సత్యముచే వాయువు వీచుచున్నది. సత్యముచే సూర్యుడు ఆకాశమందు ప్రకాశించుచున్నాడు. సత్యముచేత వాక్కు ప్రతిష్ఠింపబడుచున్నది. సమస్తమును సత్యమందు నిలిచియున్నది. గనుక సత్యమునకంటె శ్రేష్ఠమైన ధర్మములేదు.

"సత్యమేవజయతేనానృతం" (ముండకోపనిషత్)
సత్యమే జయించును; అసత్యమెన్నటికిని జయింపదు

Truth crushed to earth shall rise again: The eternal years of God are her's. K. L O.—N. R.

నాస్తి సత్యసమంతపః" సత్యమునకు సమమైన తపస్సులేదు (విదురమహానీతి)

మనుస్మృతి—అ. 5. శ్లో—109

శ్లో॥ అద్భిర్గాత్రాణిశుద్ధ్యంతి మనస్సత్యేనశుద్ధతి ।
విద్యాతపోభ్యాంభూతాత్మా బుద్ధిర్జ్ఞానేనశుద్ధ్యతి ॥

జలమువలన స్థూలశరీరమును, సత్యమువలన మనస్సును, విద్యవలనను, తపస్సువలనను జీవుడును, బ్రహ్మజ్ఞానమువలన బుద్ధియును శుద్ధియగును.

శుక్రవాక్యము.

సర్వలోకసమ్మతమైన సత్యప్రభావ మిట్లుండగా కొందఱు శ్రీ భాగవతమునందుగల బలి శుక్ర సంవాదమున,—

శుక్రాచార్యులు బలిచక్రవర్తితో,

ఆ॥వె॥ వారిజాక్షులందు, వైవాహికమునందు ॥
ప్రాణవిత్తమాన, భంగములను ॥
చకితగోకులాగ్ర, జన్మరక్షణమందు ॥
బొంకవచ్చు నఘము, బొందదధిప ॥

అనగా, స్త్రీల విషయములందును, వివాహమందును, ప్రాణ, ధన, మానహాని సమయములందును, గో బ్రాహ్మణ రక్షణమందును అబద్ధము చెప్పవచ్చును దానం బాపము రాదని వచించి యుండుటచే, పై విషయములం దబద్ధ మాడవచ్చునని దలచి, యబద్ధమాడుచు; ఆ క్షేపమునకు (పై) శుక్రవాక్యము సమాధాన మిచ్చుచున్నారు. ఇది కేవల నింద్యము. లోకములో పైని వివరించిన విషయములు తప్ప వేరేమున్నది— సమష్టియందన్నిటియందును అబద్ధమాడవచ్చునని గదా చెప్పవలెను. ఇంక "సత్య" మను మహాధర్మ మెందుకై యేర్పడెనో తెలియకున్నది.

ఆ సిద్ధాంత మచ్చటనేయున్నది.

శుక్రాచార్యులు బలిచక్రవర్తియందనుపమాన ప్రేమకలవారగుటచేత నట్టి యసాధారణకార్యమందతనికి హితముచెప్ప నెంచి యట్లు వచించినను మహానుభావుడైన బలీంద్రుడు సూక్ష్మగ్రాహియగుటచే శుక్రులావాక్యమున పొరబడిరని యెంచి యతనితో;—

శా॥ కారే రాజులు రాజ్యముల్ గలుగవే? గర్వోన్నతిం బొందరే ॥
వారేరీ సిరిమూటఁగట్టికొనిపోఁ జాలిరే భూమిపైఁ ॥

బేరైనంగల దేశిబిప్రముఖులుం; బ్రీతిక్ యశఃకాములై ॥
యీ రేకోర్కులువారల క్షమరచిరే;యిక్కాలముక్ భార్గవా॥
(అనగా నో శుక్రాచార్యా) రాజులగుటయు రాజ్యములఁ జెంది గర్వించుటయులేదా, అట్టివారు (తమ) సంపదనంతయు మూటకట్టుకొని పోజాలిరా; కీర్తికాములై 'శిబి' మొదలగురాజులు (యాచకులకు) కోరికలిచ్చుచుండలేదా; (లెక్కింపనమ్మహానుభావులు దివికేగి) బహుకాలమైనను జనులిప్పటికిని వారలను మరచిరా కావున

కం॥ మేరువుకలక్రిందైనను
బారావారంబుఇంక, బాటెనలోకో।
ధారుణిగజమైపోయిన
దారాధ్వముబద్ధమైన, దప్పకయిత్తుక్ ॥

అని వచించిన బలిచక్రవర్తి యాధార్య సత్య శాంతాది సుగుణగణంబునకెంతేయు సంతసింపవలసియున్నది.

సుజనమాననీయము కానందుచే శుక్రవాక్యమైనను చోఁగనలేదయ్యె కావున, (అసత్యమెన్నటికిని గూడఁదనియు) సత్యమె సర్వోత్కృష్టమైనదనియు, బలిచక్రవర్తి యప్పుడే సిద్ధాంతపరచియుండుటవలన ధర్మవిరుద్ధవాక్యము లెవ్వరు వచించినను సజ్జనులంగీకరింపరు. అట్లగుటచే నెల్లకాలమును సత్యమే పలుకవలెను.

ధర్మసందేహ నివృత్తి.

అట్లు సత్యమే సర్వోత్కృష్ట ధర్మమని భావించినను కొన్నివేళలందసత్యమాడక తీరదు; (పవిత్రమైన) యొక వస్తువును క్రూరుడెవడైన హింసింప నుద్యమించుచుండుతరి అసత్యమయినను వచించి యా ప్రాణికి సంభవించిన యాపదను దప్పింపరాదాయని కొందరు వచ్చును..... ...

పూర్వమొక సాధువు అరణ్యమున తపంబాచరించుచుండెను అచ్చటికి సమీపమున నొక గ్రామము కలదు. ఆ గ్రామవాసి యగు కిరాతుడొకనాడొక గోవును బట్టి దెచ్చి దానితల నరుకుటకై కత్తిఁ దేబోవ నంతలో నాపశువు పగ్గమును దప్పించుకొని యరణ్య మార్గమున వెళ్ళి పోవనా కిరాతుడా గోవును వెదకుచువచ్చి యా సాధువునడుగగా; నతఁడు తనలో, నే నిప్పుడు పశువుయొక్క పోబడి దెలిపితినా నీ కంటకుడన్యాయముగా దానిఁ దెగటార్చును. చెప్పకపోతినా అసత్యదోషమువాటిల్లును, అని కొంతతడవు యోచించి తుదకా కిరాతునితో ఓ,రీ* పశువును చూడగల కన్నులు మాట్లాడజాలవు; మాట్లాడ గలిగిన నోరు చూడజాలదు; కావున నావలన నీకేయుత్తరమును దొరకదనగా కిరాతుడుమరలిపోయెనట. కావున సత్యవ్రతమాచరించు మహానుభావులు ధర్మమును సూక్ష్మముగా కాపాడుకొనవలెను.

అసత్యమునకతృప్తియే జన్మస్థానము.

సత్యవిరుద్ధమయిన అసత్యమునకు జన్మస్థానము అతృప్తి అనగా నెంతలభించినను తనివిదీరక పైపై దురాశజెందుట ప్రజ్వలాగ్నియందు నేతిని బోయుచుండిన నది మరి మరి యెక్కువగునట్లు అతృప్తి యెక్కువైన కొలదిని, అసత్య మభివృద్ధిజెందుచునే యుండు

---

*The eyes which saw the cow, cannot talk, and the mouth which can talk, cannot see the cow.

†A contented and unselfish man, though poor finds it possible for, him to have moral courage to dare do right and to speak, the truth, whereas an, ambitious, and selfish millionarie, has to servile deceitful and mean.

(The New Reformer)

ను; అసత్య మెక్కు_వైన కొలదిని "పాపభీతి" తొలగి పోవును. పిదప నెంతటి ఘోరకార్యమైనను వెనుదీయకుండు బుద్ధి కలుగును. అందుచేత నిహపరములయందును లంపటకలిగి దుఃఖము ప్రాప్తించును. కావున అసత్యమునకు చోటివ్వక జాగరూకత కలిగి యుండవలెను.

కోప తాపములు.

దుర్గుణమన్నిటిలో మిక్కిలి నీచమైనది కోపము. ఈ పిశాచమునకు లోబడిన పిమ్మట మానవులు కడదేరుట దుర్లభము. పెద్దలనక, సత్పురుషులనక; మంచి చెడ్డల విచారింపనీక, దైవద్రోహమనక లోకకంటకమనక, వెయ్యేల దేనినీ పాటింపక దుష్కార్యములాచరించి, మానవులు దుర్గతికేగుటకీ కోపమే ప్రధాన కారణము* ఈ కోపముచేతనే మహానుభావులగు మునివరేణ్యులు సయితము గొప్ప తపంబులఁగోల్పోయిరి.

శ్లో॥ ఉత్తమం క్షణకోపస్య మద్యమం ఘటికాద్వయం ।
అధమం అహోరాత్రాణి పాపిష్టీ మరణాంతకం ॥

కోపము ఉత్తమునియందొక క్షణమాత్రమె యుండును; మద్యమునియందది రెండుగడియలకాల ముండును; అధమునియందొక రాత్రియు బగలును నుండును; పాపాత్మునియందు మరణాంతము వఱకును నెలకొనియుండును. కోపమువలన తాపమును, తాపమువలన పాపమును, పాపమువలన పరలోకహానియు సంభవించును.

Anger is the hell. It destroys peace, happiness, and prosperity, Banishes love and wisdom, makes, criminals and prevents, from realizing the good and perfection of life N. R.

కొన్ని తిర్యగ్జంతువులు సయితము శాంతమునకు నిదర్శనము లుగా నున్నవి (1)

కం॥ తనకోపమె తనశత్రువు
తనశాంతమె తనకురక్ష, దయచుట్టంబౌ ।
తనసంతోషమెస్వర్గము
తనదుఃఖమె నరకమండ్రు, తథ్యముసుమతీ ॥

అని నీతివాక్యము ఘోషించుచున్నది, కావున కోపమునకెడమివ్వక వివేకముకలిగి మెలగుట శ్రేయస్కరము.

భూతదయ.

మనుజులాచరించవలసిన సద్ధర్మములలో 'భూతదయ' మిక్కిలి యావశ్యకమును, శ్రేయస్కరమును నైనది, దీనికంటె నుత్తమం బగు ధర్మము నెందునుకానరాదు; శ్రీమహాభారతారణ్యపర్వమున యక్షప్రశ్నలయందు ఓ ధర్మరాజా ! సాధువెవడు, దుర్మార్గుడెవడు అని యక్షుడడుగగా;

శ్లో॥ సర్వభూతహితస్సాధు । రసాధుర్నిర్దయ స్స్మృతః ॥

అనగా, సర్వభూతములయందును దయగలవాడు (హితుడు) సాధువు, (భూతదయలేని) నిర్దయపురుషుడు, దుర్మార్గుడు, అని ధర్మరాజు వచించెను *

భూతదయనుగూర్చిన [illegible] [illegible]ములుగానున్నవి.

జీవహింస జేయువారెన్ని వ్రతములాచరించినను బూడిద

(1) Dogs (కుక్కలు) are more grateful and asses, (గాడుదలు) more patient, than some men N. R.

* సజ్జనధర్మమునందు కోధర్మం? అని యడిగిన సుమతికి 'భూతదయ' యని గుణవంతుడు బదులుచెప్పెను

యందు వేల్చిన ఆహుతులవలె నవి యెల్లను వ్యర్థములగునని జీవకారుణ్యముగల మహాపురుషులనేకులు వచించియున్నారు.

రానురాను విదేశీయులలో సయితమనేకులు మద్యమాంసాదులను వర్జించుచున్నారు*

మేషకుక్కుటాదు లెందుకుబుట్టినవి.

ఇట్లు ధర్మచింతనగలవా రెందరో మద్యమాంసాదులను వర్జించుచుండగా హైందవులలో కొందరాచింత బొత్తిగాలేక వితండవాదములకుపక్రమించుట మిక్కిలి శోచనీయము; అట్టి వితండవాదుల యభిప్రాయ మీక్రింద వివరింపబడినది.

ప్రశ్న॥ మద్యమాంసాదులు నిషేధించవలెనా ?
ఉత్తరము॥ బొత్తిగా నిషేధింపవలెను.
ప్ర॥ అట్లయిన మేకలు గొర్రెలు యెందు కొఱకు నిర్మింపబడినవి ?

---

* Our food in future; by Sir Benzamin Richardson. M. D., F. R. A. S.

భవిష్యత్కాలమందలి మనభోజనము.—

"సర్ బెంజామిన్ రిచార్డ్సన్" అను వైద్యశాస్త్రి మనుష్యుడు తన భోజనమునిమిత్తమై హింసించుజంతువులనుగూర్చి మిక్కిలి దుఃఖముతో కొన్ని సంగతులను వివరించి చెప్పి అటుపిమ్మట మనుష్యుని "భవిష్యత్కాలభోజనము" మాంసభోజనమును నిరాకరించును; ఇక సంభవించు నాలుగైదు సంతతులవారి కాలమునకంతయు మానవులు జీవహింసను బొత్తిగా విసర్జించి, సమస్త జీవరాసులను తమ సహోదరులవలె లేక తమ కుమారులు కుమార్తెలవలె కాపాడి రక్షింతురు; వాని స్థలమందు ఫలవృక్షములు పెంపొంది పూచిపూచి ఫలభరితమగును అని జ్ఞానదృష్టితో వివరించెను

ఆరోగ్యసంస్కారిణి, (విద్యావతి)

ఉ॥ అట్లైన వినుడు; మేకలు గొఱ్ఱెలు మానవులకాహారముగా నిర్మింపఁబడలేదు. సృష్టికి మానవులు తలకట్టుగా నుండుటవలన తక్కిన జంతువులన్నియు వారి కుపకరించుచుండును. యెట్లనగా; మనుజులకాహారమగు పలువిధ దాన్యములను పండుట కనుకూలమైన ఎరువును, వారికి కప్పుకొనుటకనుకూలించు బట్టలను నేయుటకుఁదగిన ఉన్నిని నిరంతర మొసగుచు వేసటజెందక సేవజేయుచుండు జంతువులనే హింసించుట యెంతటి క్రూరకృత్యమో కొంత యోచించిన (నది) విశదమగును.

ప్ర॥ మంచిది; మేకలు గొఱ్ఱేలేమో యిట్లు సేవజేయుచున్నవి గాని కోళ్ళెమిటికై సృజింపఁబడినవి?

ఉ॥ కుక్కుటములు మరింత లోకోపకారము చేయుచున్నవి; కాలక్రమము దెలియక సృష్టికర్తను ధ్యానించవలసిన వేళయందు అంధప్రాయముగానిద్రించుచుండు మానవులను మేలుకొలపి

కం॥ ఱెక్కలువిదలించియుతను
ముక్కుతొచరణములుగోకి, ముదమొప్పంగా।
గ్రక్కున వారినిదలఁపుడని
కొక్కొరొ కోకో యటంచు కోడులు కూయున్॥

ఇట్ల జ్ఞానాంధకారమునుండి మేలుకొలిపి, భగవద్భజనకు పురికొల్పుటకంటె మరేమికావలెను.

ప్ర॥ చేఁపలే యుపకారమును చేయుగలవు?

ఉ॥ మనుజులకు ప్రాణాధారమైన జలమునందలి యశుద్ధ పదార్థములను భక్షించి నీళ్ళను శుభ్రపరచి మిక్కిలి మేలు కలుగ జేయును.

ప్ర॥ పక్షిజాతులో ?

ఉ॥ పక్షులనేకములైన దుర్గంధపదార్థములను భుజించి చెడ్డగాలిని పరిహరించును; మరియు కొన్ని పక్షులు మధురగానముచే మిక్కిలి సంతోషమొనగూర్చును.

ప్ర॥ జింకలు, కుందేళ్ళు మొదలైన వేమిచేసును ?

ఉ॥ జింకలు, కుందేళ్ళు మొదలగు సర్వజంతువులును సదా మేతే కలుగజేయును. జింక చర్మములు శ్రేష్ఠమైన ఆసనములుగా నుపకరించును* కుందేళ్ళ పిచికలు† మందున కుపయోగించును.

ప్ర॥ మంచిది; పులులు మొదలైన యరణ్యజంతువులు జింకలు, మొదలగు చిన్న జంతువులను భక్షించుటలేదా ?

ఉ॥ సరి సరి! పులులు మొదలగునవి ఘాతుక మృగములు అవి చేయు ఘాతుక కృత్యములను మనుజులు చేయవచ్చునా! అట్లు చేయువారు ఘాతుకమృగములవంటివారే యగుదురు. అవి నాలుగుకాళ్ళ పులులు, వీరు రెండుకాళ్ళ పులులు; అయ్యో! యెంతటియవివేకము.

తమ దుఃఖమును మొఱబెట్టుకొనుటకు సయితము సాధ్యము లేని యల్పజంతువులనుబట్టి చంపుటొక గొప్ప కార్యమా?‡ కరుణా

---

* చర్మముకొఱకై జింకలను జంపవలెనని యభిప్రాయపడదగదు. కాలాంతమున సైజముగా జచ్చు వాటి చర్మములను గ్రహించవలెను.

† మలము

‡ జీవహింస చేయరాదనుటనుగురించి యొక పురాణపండితుడు:—

Let them enjoy their little day,
Their humble, bless receive.
Oh ? do not lightly take away,
The life that cannot be given again.

సముద్రమునందైన జగదీశ్వరుడు తనచే సృష్టింపబడిన సర్వప్రాణుల కును సమగ్రముగాను [illegible] సూర్యచంద్రాదులను సృష్టించియున్నాడు*

[illegible]తంత్రగ్రంథములు.

సనాతన ధర్మగ్రంథములందు [illegible] లను అంగీకరించియుండలేదు। ఇతరుల [illegible] గ్రంథములందు [illegible] శ్లోకములను [illegible], సనాతన [illegible] నిర్వాణ[illegible] లకేలుగ. అట్టి గ్రంథములు [illegible] చున్నవి. ఇట [illegible] శోధింతము. అట్టి గ్రంథములేవనగా— మహానిర్వాణతంత్ర గ్రంథము, [illegible] తంత్రము, [illegible] తంత్రము, [illegible] మొదలగునవి.

కొన్ని శ్లోకములు—

పీత్వా పీత్వా పునః పీత్వా యావత్పతతి భూతలే ।
పునరుత్థాయ వై పీత్వా పునర్జన్మ న విద్యతే ॥
మద్యం మాంసంచ మీనంచ । ముద్రా మైథునమేవచ ॥
ఏతే పంచమకారాః స్యుర్మోక్షదాహి యుగే యుగే ॥ ‡

జిహ్వా [illegible] సత్య[illegible] విరోధములును [illegible] తంత్రగ్రంథము[illegible] పూసిన [illegible] శ్లోకములను [illegible] పొందుట ముక్తి [illegible].

---

* He made the sun the moon the stars for all the creatures free.
† శ్రీ శివానంద[illegible]
‡ పై శ్లోకము[illegible] దీసుకొనబడినవి

మాంసాహార మండనము.

సీ॥ ఇరుప్రొద్దుగుడుచుచు, నెడ నెడగుడువక ॥
నుండునాతండుస, దోపవాసి ॥
ఋతుకాలమున నా[illegible] ॥
భవ్యశీలుఁడు సదా బ్రహ్మచారి ॥
దేవపి త్రతిథిపూ జలయందు మాత్రమే ॥
మాంసముదినువాడమాంసభోజి* ॥ (శ్రీ మహాభారతము)

ఇందువలన కొన్ని సమయములయందు మాంసము దినువచ్చునని యేర్పడుచున్నది.

శ్లో॥ ఘృతేనవర్ధతే బుద్ధి । క్షీరేణాయుష్యవర్ధనం ॥
శాఖేనవర్ధతే వ్యాధి । మాంసంమాంసేనవర్ధతే॥

అనియు; భారతాది గ్రంథములయందు మరికొన్నిచోట్లను మాంసాహార ప్రశంసయున్నది. అందుచే మాంసమును భుజింపవచ్చునని కొందఱు తలఁచుచున్నారు.

తన్నిరసనము.

అటుల స్వరూపవిరోధముగానుండు వాక్యములు ప్రక్షిప్తభూయిష్టములని పరిగణింపవలెను†

శ్లో॥ సత్యంమాతాపితాజ్ఞానం । ధర్మోభ్రాతృదయాసఖా ॥
శాంతిఃపత్నిక్షమాపుత్రా । షడైతే మమబాంధవాః ।

అని వచించిన ధర్మపుత్రుడును, పరమదయాశాలియైన రామచంద్రుడును, తదనువర్తనులును మాంసాహారమునందిచ్ఛ కలిగియుండిరనుట విశ్వసింపదగినది కాదు.

---

* ఈ పాదము (పాఠాంతరములచే) రెండు మూడు విధములుగానున్నది.
† శ్రీ శివానందులవాక్యము

"నివృత్తిస్తుమహాఫలః†" (అనగా సంసారనిబంధమునుండి తొలగించుకొని పోదలచువారు) దుర్వ్యసనములఁ ద్యజించుట మంచిదని మనువు మొదలగువారు వచించిరి.

శ్లో॥ అశ్వాలంభం, గవాలంభం, సన్యాసం మాంసభక్షణం ।
దేవరేణ సుతోత్పత్తిః కలౌపంచవివర్జయేత్ ॥

అనగా అశ్వ, పశు యజ్ఞములు, సన్యాసము, మాంసభక్షణము, దేవరన్యాయమున సంతానోత్పత్తిచేయుట యివి యైదును కలియుగమున తగనికార్యములు.

మాంసాహారము దూష్యమని యెందరో మహానుభావులు వచించియున్నారు. పరమ దయాశాలియైన బుద్ధుడీ ధర్మమునే బోధించెను * మనకనేక విషయములయందుపకరించు జంతువులనే జంపి కఠినులై తన్మాంసమును భుజించుట మిక్కిలి క్రౌర్యము.
"జీవకోట్లయెడ దయకలుగనివారేవిధమున బూజించిన కలు

---

† మద్యపస్యకుతస్సత్యం దయామాంసాశినఃకుతః ।
కామినశ్చకుతోవిద్యా నిర్ధనస్యకుతఃక్రియా ॥

మద్యపానముచేయువానికి సత్యమెక్కడిది. మాంసభోజనముచేయువానికి దయయెక్కడిది. కాముకునకు విద్యయెట్టులవచ్చును. దరిద్రునకు కార్యమేలుసిద్ధించును

* Buddhas doctrines :—

(Animal sacrifices, were of no use.) As an expiation for sin obedience to parents, kindness to children, and mercy to inferior, animals.

All men tremble at punishment, all men love life, remember that though art like unto them and do not kill, nor cause slaughter

గదు ఇహలోకం పరలోకం " అని యొకభక్తుడు వచించెను.

అశోకుడు.

జీవకారుణ్యముగల మహాత్ములలో నశోకుడగ్రగణ్యుడు. పిపీలికాది సకల భూతములను దయతో జూడనాజ్ఞాపించియు, జీవహింస పాపకరమనియు నెఱిగినతోడనే పశువధనాపివేసియు, మాంసాహారమును మానుటయు, వేటాడుటను చాలించుటయు, తుదకు యుద్ధములను సయితము మానుకొనుటయు జూడ నమ్మహానుభావుని యందు పరమసాధువుయొక్క సాత్విక సద్గుణములు నెలకొనియుండెననుట యతిశయోక్తి కానేరదు. అసాధారణ చక్రవర్తియగు నమ్మహానుభావుడు తానవలంభించిన సద్ధర్మమును తనతో బోసిక యనేకులకు భోదించియు దేశాంతరముల బ్రకటింపించియు అహింసాధర్మమును స్థాపించి కీర్తిశేషుండయ్యెను*

వామమార్గులు.

మద్యమాంసాదులే ప్రధానముగాగల శాక్తేయులు (దేవీమతస్థులు) రామానుజ కూటస్థులు మొదలగు దురాచారపిశాచగ్రస్తులకెల్లను వామమార్గులని పేరు.

వామమార్గులుచేయు కార్యములెల్లను నీతిబాహ్యములు; ఈ మతస్థులకు మద్య, మాంస, మత్స్య, ముద్రా, మైథునములను

And likewise here in the King's dominions, among the yonas, and Kambhojas in......Nabhaka of the nabhitis, among the Bhojas and pitinikas, among the Andhras, and Pulindhas, everywhere men follow the law of ...piety, as proclaimed by his Majesty (Rock edict. (XIII)

పంచమకారములు మోక్షసాధనములు† ఈ మతస్థులు మద్యము (కల్లు) ను తీర్థమనియు, మాంసమును సత్ప్రసాదమనియు, ఉల్లిగడ్డను వ్యాసులనియు, వెల్లుల్లిని శుకులనియు, కల్లుద్రాగువారిని దీక్షితులనియు, దుర్మార్గస్త్రీలును క్షేత్రవాసినులనియు, కులటయగు నీచస్త్రీని పూజించుటయు దానియెంగిలిం దినుటయు ద్రాగుటయు, గలియుట మొదలగు దుష్కార్యములాచరించుచు పామరులనేకులను మోసబుచ్చుచున్నారు*

వస్తువులకు వీరొసంగియుండు నామపత్రినామములు జూడ పరమాశ్చర్యకరముగానున్నది.

మేకను భూచరియనియు, మాంసమునకై దెచ్చు పక్షులను ఖేచరియనియు, (మత్స్యమును జలచరియనియు) కల్లును మద్యమయనియు, వ్యభిచారస్త్రీని శాంభవియనియు, తత్సమాగమమునకు షణ్ముఖి (పంచముద్ర) యనియు, అదియే మోక్షదాయకమనియు, దురభిప్రాయముజెందియుండుట మిక్కిలి విషాదకరము‡ కల్లు సారాయములను విశేషముగా ద్రాగి, మాంసమును భుజించి స్వేచ్ఛగా చరించెడి యిట్టి వామమార్గులను సర్వజీవదయాపరుడైన భగవంతుడు సన్మార్గమునకుం ద్రిప్పి రక్షించుగాక.

---

† మద్యంమాంసంచ మీనంచ । ముద్రామైథునమేవచ॥ ఏతే పంచమకారాస్స్యు । ర్మోక్షదాహి యుగేయుగే ॥ (కాళీతంత్రగ్రంథము)

* శాక్తేయ వామమార్గులవలెనే వైష్ణవవామమార్గమున శరణాగతియను పేరున గొప్ప యకార్యకరణమునకు లోబడి, గురుత్వ శిష్యత్వములకే యపఖ్యాతి దెచ్చుకొనుచుండుట కేవల శోచనీయము

‡ "సహవాసయా పుణ్యగుణాభవంతి । సహవాసయా దోషగుణాభవంతి" అనునట్లు సత్సహవాసముచే సన్మార్గమును, దుస్సహవాసముచే దుర్మార్గమును లభించును కావున దైవకృపాభిలాషగలవారలిట్టి దుస్సహవాసములం ద్యజింపవలెను

మద్యమాంసత్యాగ మహాఫల నిరూపణము.

పూర్వోక్త వామమార్గులును వారితోఁజేరి యాసంసర్గ దోషమునఁజిక్కి భ్రాంతిజెంది యా మార్గమే సర్వోత్కృష్టమని భావించు వారును, యది దోషమని యెవరైనను వివరించినయెడల నది పూర్వాచారమేనని వితండవాదమునకుపక్రమింతురు; పూర్వులాచరించినవి యెల్లఁ ప్రమాణములు కావు; గుహ్య జిహ్వాచాపల్యబద్ధుడైన మూర్ఖుఁడెవడో యొక దుష్కార్యమును జేసెనేని వాని సంతతిలోని మఱియొకఁడుఁను దానినే యనుష్ఠించవలసినదేమి న్యాయము. కొందఱట్టి దురాచారములను తమ "మతసాంప్రదాయ" మని వాదింతురు. ఇది ముక్కిలి శోచనీయము; సర్వమతములకును, ఆదిగురువులు శ్రీ శంకర రామానుజ మధ్వాచార్యులు;—వారెవ్వరును ఆచరింపని కార్యము మతసాంప్రదాయములు కాజాలవు. శంకరధర్మసూత్ర, వచనభూషణ శ్రీవైష్ణవ సమయాచారనిర్ణయ, విలక్షణమోక్షాధికార నిర్ణయాది యనేక గ్రంథములయందు మద్యమాంసాదులు నిషేధింపఁబడినవి.

స్మృతులనుండి కొన్ని యుదాహరణములిందు వివరింపఁబడు చున్నవి*

"కలౌపారాశరస్మృతః" అని కలియుగమునకు ప్రధాన ప్రమాణగ్రంథమగు పరాశర స్మృతి పదునొకండవ యధ్యాయము.

శ్లో॥ మద్యమాంసరతంనిత్యం నీచకర్మప్రవర్తకం ।
తంశూద్రం వర్జయేద్విప్ర శ్వపాకమివదూరతః ॥

తా॥ మద్యము మాంసము వీనియందాసక్తికలిగి సదా నీచకార్య

* అహింసాపరమోధర్మ మనిశ్రుతివాక్యము కలదు;

ములను చేయుచునుండు క్షత్రియుని చండాలునివలె బ్రాహ్మణుడు త్యజింపవలయును.

మను ధర్మశాస్త్రము; 5వ అధ్యాయము.

శ్లో॥ నభక్షయతియోమాంసం విధింహిత్వాపిశాచవత్ ।
సలోకేప్రియతాంయాతి వ్యాధిభిశ్చనపీడ్యతే ॥

తా॥ ఎవ్వడు దయ్యమువలె మాంసభక్షణము చేయకుండునో (అనగా విడనాడునో) వాడు లోకములో అందరికిని మిత్త్రుడును, రోగములేనివాడునునై యుండును.

మాణిక్యమాల.

శ్లో॥ మాంసంనజాయతేభూమ్యాం నవృక్షేనచపర్వతే ।
జీవఘాతసముత్పన్నం హేయంమాంసంవ్రతార్థిభిః ॥

తా॥ మాంసము భూమియందును, వృక్షములయందును, పర్వతములయందును పుట్టలేదు; అది ప్రాణులను చంపుటవలననే కలుగుచున్నది. కాబట్టి సదాచారపరులు మాంసమును వర్జింపవలయును.

శ్లో॥ నవేత్తిమద్యపానతః స్మరేణవిహ్వాలీకృతః ॥
స్వమాంతరం స్వయోషితాస మానమేవమన్యతే ॥
వివేకబుద్ధిహీనతః కరోతిదేహినాంవధం ॥
తతోవివేకభిర్జనైః స్సురానిషిధ్యతేసదా ॥

తా॥ మద్యపానముచేత మదించిన కామపీడితుడు తల్లినే "భార్య యని" తెలియుచున్నాడు; వాని వివేకమును బుద్ధియును, నష్టమైనందుచేత వాడు ప్రాణులను హింసించుచున్నాడు;

కాబట్టి బుద్ధిశాలురు (కల్లు) సారాయి త్రాగుట నిషిద్ధమని యెఱుంగుచున్నారు*

శ్లో॥ వైరూప్యం వ్యాధిపీడా స్వజనపరిభవః కార్యకాలాతిపాతీ ॥
విద్వేషోఽజ్ఞాననాశః స్మృతిధృతిహరణం విప్రయోగశ్చసద్భిః ॥
పారుష్యంనీచసేవాకులగిరిచలనం ధర్మకామార్థహానిః ॥
కష్టంభోషోడశైతే నిరుపచయకరామద్యపానస్యదోషాః ॥

తా॥ మద్యపానము (కల్లు) వలన కురూపులును, రోగపీడితులునై స్వజనులచేత అవమానమునొందుచున్నారు. వారు వ్యర్థముగా కాలహరణము చేయుచున్నారు. అందరిచేతను ద్వేషింపఁబడుచున్నారు. వారి జ్ఞానము నాశమగుచున్నది. జ్ఞాపకశక్తియు ధైర్యమును లేకపోవుచున్నది. సజ్జనులు వారి సాంగత్యము వదలెదరు. వారు క్రూరులను, నీచులను, సేవించువారును కులభ్రష్టులును అగుచున్నారు. ధర్మము, అర్థము, కామము (అనగా మోక్షేచ్ఛ) లేకపోవుచున్నది. ఇట్లు పదునారుదోషములకు మనుష్యులు పాత్రులగుచున్నారు, కావున మద్యపానమును విడిచిపెట్టవలెను†

---

* యక్షరక్షః పిశాచాన్నం మద్యం మాంసం సురాసవమ్ ॥
అనగా సారాయి, మాంసము, కల్లు, ఆసవము (పుష్పసారాయము) అను నివి యక్ష, రాక్షస, పిశాచములకు ఆహారము. (అనగా మానవులు వీటిని త్యజింపవలెననుట)

† శుక్లమాత్రప్రవాహేణ స్త్రీనింద్యాజాయతేస్ఫుటం ।
ద్విధాతుజంపునర్మాంసం పవిత్రంజాయతేకథం ॥ (పూజ్యపాదులు)

తా॥ రజస్స్నాన (బహిష్ఠ) మాత్రముచేత నే స్త్రీదోషము కలదియగుచున్నది. ఇట్లుండ శుక్రశోణితములను (రెంటివలన) కలుగు మాంస మెట్లు యోగ్యమగును ? (అనగా అశుద్ధమనుట)

శ్లో॥ శుక్రశోణితసంభూతం త్రసాంగిసంకులంపలం ।
తద్భోజీనరకంయాంతి యావచ్చంద్రదివాకరౌ ॥

(మాణిక్యమాల)

తా॥ శుక్రశోణితములచే కలుగునట్టి మాంసము త్రసజీవుల (పురుగుల) చేత నిండియున్నవి. దానిని భుజించువారు సూర్యచంద్రులుండునంతకాలము నరకమున దుఃఖమనుభవింతురు.

అని యసంఖ్యాత మహావాక్యములు మద్యమాంసాదులను నిషేధించుచున్నవి.

వైష్ణవ ప్రబంధమగు తిరువాయ్మొழியందును మద్యమాంసాదులు నిరాకరింపఁబడినవి.

తిరువాయ్మొழி 6వ మొழி 4వ పది 3వ పాశురము.

...అన్నోర్ కళ్ళుమిఱైచ్చియుమ్ తూవేల్గిన్ ॥

తా॥ కల్లును, సారాయిని, మాంసమును బెట్టి అశుద్ధపఱచకుడు.

(అదేమొழி)8వ పాశురము.

వేదంవల్లార్గళైక్కొండు.................కళ్ళాడుగళాழி.........
...................కల్లును, సారాయిని, మాంసమును వుంచుటకూడదు.

6వ మొழி 4వ పది 7వ పాశురము

...............మరున్దుయెన్ఱు అజ్గోర్ ఆమం కళ్ళుమ్ పరాయ్॥

.... ఔషధమని అచ్చట కల్లును సారాయిని ఉపయోగింపకుడు.......................... ఇట్లు యెచ్చటను మద్యమాంసాదులంగీకరింపఁబడలేదు*

---

* మనుధర్మశాస్త్రమునను మరికొన్ని స్మృతులు మొదలగువాటియందును మద్యమాంసమండనవాక్యములున్నను నవి ప్రక్షిప్తభాగములై యుండవలెను.

శ్లో॥ నమాంసభక్షణేదోషో నమద్యేనచమైథునే ।
ప్రవృత్తిరేషాభూతానాం నివృత్తిస్తుమహాఫలా ॥ (మను. 5వ, అ. 56వ శ్లో)

పంచమహాపాతకములు.

(మనుధర్మశాస్త్రము 11వ అ. 48వ శ్లో.)

శ్లో॥ బ్రహ్మహత్యాసురాపానం స్తేయంగుర్వంగనాగమః ।
మహాంతిపాతకాన్యాహుః సంసర్గశ్చాపితైస్సహ ॥

తా॥ బ్రహ్మహత్య, సురాపానము, (కల్లుత్రాగుట) బంగారుదొంగలించుట, గురుభార్యాగమనము, ఇవి చేసినవారితో గూడి యుండుట; అను నివియైదును పంచమహాపాతకములు.—

కాబట్టి పరమపదముజెంద గోరువారు పాపకార్యములను పరిత్యజించవలెను.

జంతుహత్యయే నరహత్యకుపునాది.

"కఠినచిత్తుల కేలబ్బు కనికరంబు" అను పండితోక్తి ననుసరించి, జీవహత్యజేయుట కలవాటుపడినవారికి దయాదాక్షిణ్యము లేమాత్రము నుండదు. అట్లు పశ్వాది తిర్యగ్జంతువులను అప్పుడప్పుడు జంపుచుండుటచే హృదయము క్రూరభూయిష్ఠమై "ప్రాణములతీయుటనగా నొక లెక్కలేక మదాంధులై సంచరించు మానవరూపరాక్షసులు తుదకు నరహత్యచేయుటొక యాశ్చర్యముకాదు; ఇట్టి దుస్సహవాసమున మరగియుండుటచే" అగ్రవర్ణనామధారులు సయితము కొందఱిట్టి రాక్షసకృత్యములకు పాల్పడుట తటస్థించు

తా॥ మాంసభక్షణము, సురాపానము (కల్లుత్రాగుట) అన్యస్త్రీ [illegible] ప్రాణు లకు దోషము కలుగజేయునని ప్రవృత్తిశాస్త్రము చెప్పుచున్నది. (ప్రవృత్తిమార్గమనగా; పారమార్థికచింతనలేక సదా పాపకర్మములాచరించుచు చచ్చుచు పుట్టుచుండుట) వీనిని వర్జించినయెడల మహాఫలము గలుగునని నివృత్తిశాస్త్రము చెప్పుచున్నది. (నివృత్తిమార్గమనగా; నీచమైన పాపబంధనములనుండి తొల గించుకొని నిత్యానందముజెంగగోరుట)

చున్నది. నిండు ప్రాణములదీయుట యందేమాత్రమును జంకని పాతకుల హృదయ మింకెంతకఠినమో? (1)

విదేశీయుల సంస్కారములు.

"అహింసాపరమోధర్మ" మని వచించియుండు మహనీయులగు మనమూలమూలపురుషుల సదుద్దేశమునకు ప్రత్యక్ష విరుద్ధముగా భారతీయులలో ననేకులు జీవహింసాది కార్యములకు వెనుదీయక హేయమగు మాంసాహారమును చేకొనుచున్నను; సదసద్వివేకవంతులగు విదేశీయులనేకులు మాంసాహారాదులను తాము వర్జించియు; వర్జించవలెనని ఇతరులకు బోధించియు, గ్రంథములను వ్రాసియు, "అహింసాధర్మము ను ప్రకాశపఱచుచున్నారు. అట్టి పూతచారిత్రుల విషయమిందు కొంతవరకును వ్రాయబడును.

The Tailer and his food by Sir william. Cooper C. I. E. 153. 155, Bompton Road. London. S. W.

We hail with delight, the appearance of this boo which is a valuable edition, to the strong advocate, o

---

(1). Do not hurt the weak. Their cry is so powerful. A breath from the leather of a dead animal burneth iron to ashes, coming into this world give up all pride Take up promptly whatever you can. The market is closing —(Kabir) A B. B.

Cruelty to Animals naturally indicates and promotes a habit of mind which leads to cruelty to men.—(Lecky) N R

తా॥ జంతువులయెడల క్రూరత్వము వహించియుండువారి చిత్తము నానాటికి మానవులయెడల క్రౌర్యము నహించును

తే॥గీ॥ అన్నితపములకును బెద్ద, యన్నిదాన ॥
ములకునెక్కున యన్నినో, ములకుహెచ్చు ॥
అన్నితీర్థములకునుగ, న్నాకువినుము ॥
భూతదయకంటెధర్మంబు, భూమిలేదు॥ (దే. భాగవతము 4వ స్కందము)

vegetarianism and denounces, animal food by exposing, its, baneful results. It has dwelt upon the subject with remarkable scholarship tact and ingenuity and we recommend it to all our readers, who take pride in seeing the cause of their ancient "Rishes" thus vindicated what was said in India thousands of years ago is now being proclaimed in Europe with a flourish as it were of trumpets We see in our daily life the good results (health, longivity and etc) attained by persons such as pandits, Gossains, Hindu widows etc., by adopting the fruitarian system of living and still we are blind to our own good. What more calamity, can befall a country.

The Indian Empire. (16—1—1912)

"అహింసాపరమోధర్మ" మని వేదము శాసించుచున్నది. వేలకొలది సంవత్సరములనుండి భారతభూమికి వన్నెదెచ్చుచుండిన ఈ ధర్మమార్గ మీకాలమున క్షీణదశనొంది మాంసభక్షణ మద్యపానాది దురాచారములు ప్రబలుచున్నవి. ఇది యట్లుండ మాంసభక్షణమునందే మునిఁగి తేలుచుండిన విదేశీయులలో ననేకు లిపుడు (విచారపరులై) మాంసాహార మద్యపానాదులు దురాచారమని పరిగణించి వదలివేయుచున్నారు. "టెంపరెన్స్" సొసైటీల వారు మద్యమాంసములను వర్జించియుండు విషయ మిాక్రింద వ్రాయబడుచున్నది.

(I) Flesh food is unnatural for man To eat the flesh of murdered animals is therefore contrary to our creator's intention and will.

(2) Flesh food is unnecessary. Half the human race do not consume it many of the strongest nations have abstained from it.

(4) Three fourths of our poverty and crime are the consequences of intemperance.

(6) Carnal diet, tends to make men and other creatures that are fed upon it pugnacious, quarrelsome, and bloodthirsty where as noncarnivorous nations, have been noted for their peaceable disposition.

(7) The consumption of flesh blood necessitates, the infliction of an appaling amount of pain and cruelty and death by violence in its most brutal forms (unmitigated by pity consideration or mercy) upon at least a milllon large animals every day in what are called christian countries.

SIDNEY H. BEARD,
Temperance. Society (London.)

(ముఖ్య తాత్పర్యము)

1. మాంసాహారము మానవున కస్వాభావికము. వధింపఁబడిన జంతువుల మాంసమును దినుట "సృష్టికర్త" యుద్దేశమునకును ఇష్టమునకును విరోధమైన కార్యము.

2. మాంసాహార మనావశ్యకము. మానవ సంతతియందర్ధభాగము మాంసమును దినుటలేదు. బలిష్ఠులైన యనేక జాతులవారు దీనినుండి తొలఁగియున్నారు.

4. మన దారిద్ర్యము అపవిత్రతలను నవి మాంసమును విడువకుండు దానిఫలమే యగును.

5. మాంసాహారులగు మానవులు మరి ఇతరజంతువులు మొరటుతనము గలవారుగను, కలహప్రియులుగను రక్తమును ద్రావు నిచ్ఛ కలవారుగను నుందురు. ఆ మాంసాహారులగు (జనాంగము) వారు శాంతస్వభావము కలవారని ప్రసిద్ధిఁజెందియున్నారు.

7. మాంసమును రక్తమును పుచ్చుకొనుటవలన దయా దాక్షిణ్యములు నశించి కరుణ, యోచన, పశ్చాత్తాపములు ఇసుమంత యునులేక క్రైస్తవరాజ్యములయందు అనుదినమును పదిలక్షల (సంఖ్యగల) జంతువులను మృగస్వభావముతో జంపుటకుఁ గారణముగా నున్నది.

సిడ్నే హెచ్. బర్డు,
మద్యమాంసనిషేధ సంఘము,
లండన్.

It is good neither to eat flesh nor to drink wine.

మాంసముదినక సారాయము పుచ్చుకొనకనుండుట మంచిది.

The practice of flesh eating is demonstrated to be a totally unnecessary habit.

మాంసభక్షణము బొత్తిగా అనావశ్యకమైన అభ్యాసమని నిశ్చయింపఁబడినది.

Wherefore I will eat no flesh so long as the world endureth.

ప్రపంచమందుండువఱకును నేను మాంసమును భక్షింపను.

HARRY COCKING.
హ్యారి కాకింగు

మాంసాదులను వదలివేయుటవలన రోగములు నహింతము త్వరగా కుదురును.

The patients themselves quickly recognized tha they are better without flesh meat since it acts as a stimulant* and they want none.

Temperance Association,
(Food Reform department).

* మాహౌషధము.

I am quite sure it is going to be a wonderful help in saving the poor drunkards.

(Captain Helen Hudson)

The natural food of man judging from his structure appears to consist principally of the fruits roots and other succulent parts of vegetables.

మనుజుల స్వాభావికాహారమేదియని విమర్శించగా పండ్లు, వేర్లు, (గడ్డదినుసులు) ఇతరశాఖ సంబంధపదార్థములు అని తోచుచున్నది.

Professor Baron Cuvior.

ప్రొఫెసర్ బ్యారన్ కూవియర్.

Meat is absolutely unnecessary for a perfectly healthy existence and the best work can be done on a vegetarian diet.

నిర్మలారోగ్యముగానుండుటకు మాంసము బొత్తిగా అనావశ్యకము. శాఖాహారము దానికంటె మేలుగానుండును.

Professor G. Sims Wood head.

M D., F. R. C P., F. R. S.

ప్రొఫెసర్ సిమ్సు ఉడ్ హెడ్.

(Extracts from Sir William Earnshaw, Cooper's, The Toiler and his food and other leaflets.)

ఇంగ్లాండులో నొకడు పది నిమిషములలో 13 సగము సారాయిబుడ్లను త్రాగుటకు పందెమునువేసెను. ఏడు నిమిషముల లో సారాయినంతను త్రాగి పందెమును గెలిచెను కాని తెల్లవారు సరికి చచ్చిపడియుండెను.

ఆంధ్రపత్రిక, 15-11-1911.

గొప్పవారి యభిప్రాయము.

ప్రఖ్యాతిఁగాంచిన అమెరికా దేశవాసియు, నవీనయంత్రతం త్రనిర్మాణచాతురీ దురీణుఁడును నగు ఎడిసన్ అను నతడిట్లు వక్కా ణించెను.

Health. ఆరోగ్యము. (ఎడిసనుగారి యభిప్రాయము.

ఈ..... శాస్త్రివేత్త ఇంగ్లండును చూచుటకై అమెరికా నుండి వచ్చియుండెను. ఈయన ఫ్రెంచివారి క్షీణతకు కారణము వారు సిగరెట్లను తెగత్రాగుటయనియు............... ఇంగ్లీష వారికి విస్తారము దేహపరిశ్రమ కావలసివచ్చుట భుజించిన మాం సపు ముద్దలను జీర్ణించుకొనుటకని ఈయన వక్కాణించెను మనుష్యులు మితభోజనము చేసినయడల శరీరపరిశ్రమయే వారికవః రములేదని ఎడిసనుగారి మతము. ....యంత్రములు సాగ టకై కొద్దిగా మనము ప్రతిదినము నూనెను వేయునట్లే మన శరీ యంత్రమును నడుపుటకు బహు కొద్దిగా దినినచో జాలును. ఇట్ల తినువారు నూరు (100) సంవత్సరముల నాయాసముగా బ్రతుకగల రనియు దీర్ఘాయువుయొక్క రహస్య మిదియే యనియు జెప్పినాడు తాను నిస్సందేహముగా నూరుసంవత్సరములకుపైగా బ్రతుకగలడట మత్తుకు కారణము మితాహారభక్షణము. ....(ఇట్లు ఎడిసనుగారనిరి*

ఆంధ్రపత్రిక. 15-11-1911

---

* ఇట్లు మతాంతర పండితులు వక్కాణించియుండిరి. మన శాస్త్రములన ఈయర్థము నే బోధించుచున్నవి.

నిర్మల బ్రహ్మవిద్యావలంబనాసక్తిగలవారు చేయవలసిన కార్యములనుగురించి మనువు బ్రహ్మచర్య ధర్మములను చెప్పుచు,—

శ్లో॥ అనారోగ్యమనాయుష్య మస్వర్గ్యంచాతిభోజనం ।
అపుణ్యంలోకవిద్విష్టం తస్మాత్ తత్పరివర్జయేత్ ॥
వర్జయేన్మధుమాంసంచ.........ప్రాణినాంచైవహింసనం॥ (మనుధర్మ శా.)
(ఇచ్చట స్థలవిస్తరభీతిచే ఇంక ననేక వాక్యములు వదలివేయబడినవి)

తా॥ అతిభోజనము ఆరోగ్యమును పాడుచేయును. ఆయుస్సును నశింపఁజేయును. స్వర్గమునకు బోనీకఁజేయును; పుణ్యమును పాడుచేయును. లోకనిందితముగాను నున్నది. కావున దానిని విడువబడని బ్రహ్మమార్గప్రవర్తకుడు మద్యమాంసములను..................ప్రాణిహింసను వర్జించియుండవలెను.

You, man, do not over load your stomach, because it creates dangerous wonderful diseases.

S. S.





శ్రీముక్తిసాధనప్రదీపము—ఉపకళ.

ఏకాంగ పూజ.

శ్లో॥ స్తుతిస్మరణపూజాభి ర్వాఙ్మనఃకాయకర్మభిః |
సునిశ్చలా భవేద్భక్తి రేతదేకాంగపూజనం ||

అనగా వాక్కుచే స్తుతించుటయు, మనస్సుచే స్మరించుటయు, కాయముచే పూజించుటయు, ఈ మొదలగునవి భక్తి యనబడును. దీనినే ఏకాంగపూజయని (పద్ధతి) చెప్పుదురు. మరియును,

శ్లో॥ సమారాధనభావార్థః శ్రీశతనుకరణార్థక్త్యైః భజ్యతే, సేవ్యతే,
భగవదారాధనమతః కరణం క్రియతే నవవిధభక్తిః ||

అనగా శ్రీశనివారణ (సమారాధ) భావనయని తృప్తు భజన సేవ చేయు చున్నవి; అనగా భజించుటయను ఆరాధనము భగవదారాధనముగా చేయబడుచున్నది. అది ఏకాంగపూజయనంబడుచున్నది. అట్టి పూజ శ్రవణ, కీర్తన, స్మరణ, సేవన, అర్చన, వందన, దాస్య, స్నేహ, ఆత్మనివేదన, మొదలగు నవవిధములు. ఈ నవమార్గములును ఏకాంగ పరిశోధానస్వానుభవ నియమములందు చెప్పబడియున్నవి.

శ్లో॥ స్మరణాత్ ధ్యానాద్ధేన, ప్రాప్నోతి పరమాంగతిం ||

అని సనత్కుమారులు సూచించియున్నారు.

ఏకాంగపూజకు భూతదయ మొదలగు సద్గుణములు ప్రధానాంగములు. అట్టి సద్గుణములు లేక ఎంతపూజ చేసినను అది

అసుర పూజ యనఁబడును. అది పరమార్థ-సాధనమున కతిదూరము;—దీనినే పెద్దదాసులవారు "జీవకోట్లయెడ దయకలుగనివారే విధమున పూజించిన కలుగదు యిహలోకం పరలోకం" అని వచించిరి. కావున పూజకు భూతదయ ముఖ్యాంగము. దానికే సన్మార్గమని పేరు. అట్టి సన్మార్గముతోఁగూడిన పూజవలన సజ్జనసాంగత్యము లభించును. పిమ్మట ఆత్మానాత్మవిచారము లభించును. పిమ్మట సుజ్ఞానమవలీలగా తనంతట నుదయించును. అది మోక్షమునకు హేతువగును. అట్లుగాని పూజ వ్యర్థమని పెద్దలు వచింతురు.

మొదట భూతదయ పశ్చాత్తాపములలవాటు చేయవలెను. ఇదియే ప్రధానమార్గము. అట్టి మార్గము నానాటికి దృఢపడుచు వచ్చెనేని సర్వజీవదయాపరత్వము సిద్ధించును. పిదప పిపీలికాది బ్రహ్మపర్యంతముగల నేప్రాణినిజూచినను పరమానురాగము (అనగా జీవకారుణ్యము) తనంతట యుదయించుటేగాక సర్వమును భగవదాకారము దప్ప వేఱుకాదను దృఢనిశ్చయము పట్టువడును. తద్వార్గా స్థావరజంగమాది సర్వమును ఈశ్వరాకారమగుటఁజేసి దేనికి గీడుచేసినను దైవద్రోహమే యగునను భయము పుట్టును. అట్టి భయము కలిగినవెంటనే వినయము జనించును. అంతట వినయ విశ్వాసములు రెండును నేకీభవించి సద్విచారమునకుఁ ద్రోవజూపును; వెంటనే సజనులగు విద్వాంసుల నన్వేషించుట కారంభమగును. అట్టి సజ్జనశిఖామణుల సాంగత్యములభించెనేని;—

శ్లో॥ పశుర్మనుష్యఃపక్షీవా । ఏచసజ్జనసంశ్రయాః ॥
తేనైవతేప్రయాస్యంతి । తద్విష్ణోః పరమంపదం ॥

అనగా పశువైనను, మనుష్యుడైనను, పక్షియైనను పరమభాగవతోత్తములగు మహానుభావులనాశ్రయించి(నయెడల)వారి కటాక్షముచే

పరమపదము లభించును. అను పండితోక్తిననుసరించి యట్టి సత్పురుషసాంగత్యముచే భక్తిమార్గము చక్కగా బోధపడును. ఇది ఈశ్వరపూజకు సాధనము. ఇక పూజనుగురించి విచారించునెడల సర్వకాల సర్వావస్థలయందును సత్యము పలుకుచు భగవంతుడుదప్ప యితరమార్గములేదని యెంచి తనకు ప్రాప్తించు కష్ట సుఖముల నన్నిటిని యా దయానిధికర్పించుచు తద్విభూతియగు జీవకోటిని యథాశక్తి (గా) సత్కరించుచు తనవలననే జంతువునకును హాని కలుగకుండునట్లు హెచ్చరికతో చరించుచు నొకవేళ ప్రమాదవశమున నేప్రాణికైనను తనవలన కీడు సంభవించెనేని యందులకై పశ్చాత్తాపమొంది యట్టి యకార్యకరణమునకుఁదన్ను పాల్పడనీక నిక ముందు కరుణతోదన్ను రక్షింపవలెనని దయానిధియైన భగవంతుని స్మరింపుచు, మనంబున భగవద్గుణానుభవమును వాక్కున సత్కథాపఠనమును, కాయముచే పరోపకారాది (ఈశ్వరప్రియ) కార్యాచరణమును గలిగి యుండుటే సర్వతోభద్రమైన పూజయనఁబడును.

సజ్జనసాంగత్యమునకై ప్రయత్నించుటయు, ఆత్మజ్ఞానము నభ్యసించుటయు, తద్వలంబనానంద పరవశుండై యుండుటయు, భూతదయగలిగి వర్తించుటయు నీమొదలగు సత్కార్యములన్నియు ఈశ్వరపూజ యనఁబడును.

భక్తి.

ధర్మార్థ కామ మోక్షములను పురుషార్థచతుష్టయము (లో) మోక్షము సర్వోత్కృష్టమైనది అట్టి మోక్షసామ్రాజ్యము నొందుటకు ముఖ్యసాధనము సుజ్ఞానము.

శ్రీభగవద్గీత.

శ్లో॥ మనుష్యాణాంసహస్రేషు । కశ్చిద్యతతిసిద్ధయే ॥
యతతామపిసిద్ధానాం । కశ్చిన్మాంవేత్తితత్త్వతః ॥

తా॥ వేలసంఖ్యగల మనుష్యులలో ఒకానొకడు జ్ఞానసిద్ధికొఱకు యత్నముజేయుచున్నాడు. యత్నముజేయునట్టి సిద్ధులలో ఒకానొకడు మాత్రమే నన్ను వాస్తవముగా తెలిసికొనుచున్నాడు అని భగవానుడు వచించెను.

అట్టి జ్ఞానమార్గము ప్రారంభమందే సాధ్యముకాదు; మొదట భక్తియోగమునభ్యసించవలెను. అట్టి భక్తికి చిత్తశుద్ధియు, సత్కర్మానుష్ఠానమును ప్రధానాంగములు.

శ్రీభగవద్గీతాయాం భగవానువాచ॥

శ్లో॥ అథచిత్తం సమాధాతుం । నశక్నోషిమయిస్థిరం ॥
అభ్యాసయోగేనతతో । మామిచ్ఛాప్తుంధనంజయ ॥
అభ్యాసేప్యసమర్థోసి । మత్కర్మపరమోభవ ॥
మదర్థమపికర్మాణి । కుర్వన్ సిద్ధిమవాప్స్యసి ॥

తా॥ ఓ ధనంజయా ! నీవు నన్నును బుద్ధిని నాయందు దృఢముగా నిలుపుటకు శక్తుడవుగాకపోతివేని అటుపైన అభ్యాసయోగముచేత నన్ను పొందుటకు ప్రయత్నముచేయుము.

అట్లు అభ్యాసయోగమందును అశక్తుడవైతివేని నాకుఁ బ్రీతిఁ గలుగచేయు నుత్తమకర్మములను చేయుము; అట్లు నాప్రీత్యర్థమ

సత్కర్మము జేసితివేని నీకు మోక్షముకలుగును* ఇట్లు వచించిన శ్రీ కృష్ణమూర్తివాక్యమువలన సత్కర్మాచరణమే భక్తికి (మోక్షసాధనమునకు) ముఖ్యాంగమని విశదమగుచున్నది.

ఇంక భక్తియనగా నెట్టిదో కొంతవిచారించునెడల, ప్రతిదినమును పలుతడవలు స్నానముచేయుట భక్తియా; దేహమునకు తిరుమణి శ్రీచూర్ణ విభూతి ధారణాదులు చేసికొనుట భక్తియా; (5) తులసీ రుద్రాక్ష రత్నమణిమయ హారములు ధరించుట భక్తియా; (6) వృక్షాగ్రములపై నుండుట భక్తియా; (7) కొండల గుహాలయందును (8) చెట్లు పొదలయందును నుండుట భక్తియా; (9) కండ్లుమూసుకొని జపముచేయుటవలె నుండుట భక్తియా; మరి యేది భక్తియనివిచారింపగా నీవిషయమున మూర్ఖత్రయనిరూపణాదులయందు—

శ్లో॥ మీనస్నానరతః పవనభుక్ । మేషస్తుపర్ణాశనః ॥
నీరాషాదపిచాతకః । హరిదినః షే తేబిలేమూషకః ॥
భస్మోద్ధూళితవిగ్రహాఃఖలుఖరో । ధ్యానానురక్తోబకః ॥
సర్వేషాంఫలమేవనాస్తిహ్యాచరం । జ్ఞానంప్రదాసంతవః ॥

---

* Yet if thou, hast not strength, firmly to place thy mind in [me
Then by constant practice in yoga seek to reach me, O, Dhananjaya;
If also thau, art not equal, to constant practice perform actions for my sake performing actions with me for object thau shalt attain perfection,
A. B. B.

కం॥ నీపాదకమల సేవయు
నీపాదార్చకులతోటి, నెయ్యమునునితాం ।
తాపాఠి భూతదయయును
తాపసమందారనాకు, దయసేయగదె ॥

అని యొక భక్తుడు శ్రీకృష్ణమూర్తినడిగెను.

అని యిత్యాదిగా పెద్దలు వచించిరి. ఎటులనగా, భక్తిఏది యని విచారించు నెడ;

మొదటిదిగాదు=చేపలు మొదలగు జలచరములు నిరంతరము నీటియందె మునుగుచున్నవి. వాటికన్నిటికిని మోక్షమబ్బదుకదా ?

రెండవదికాదు=గాలినిభక్షించుట. సర్పములనేకముగా * గాలినే భక్షించుచున్నవిగదా?

మూడవదికాదు=మేకలు మొదలైనకొన్ని జంతువులు ఆకుల లములనే తినుచున్నవికదా ?

నాల్గవదికాదు=గార్ధభము లెప్పుడును భూతిపూసికొన్నట్లును పులులు మొదలైన కొన్ని జంతువులు తెల్లని యడ్డచి చారలతో నుండును. అదియునుగాక విష్ణుభూత యమభూత సంవాదఘట్టమున 'యముడు' అంతరవేషమును గౌరవించెనేగాని బాహ్యవేషమును గౌరవించలేను.

ఐదవదికాదు=గంగెద్దులకును, ఆటజంకలకును, కోతులకును, నిరంతరము రుద్రాక్ష తులసీమాలలను యితరాభరణములను అలంకరించుచుందురు.

ఆరవదికాదు=కోతులు కంకగృధ్రాధిపక్షిజాతులు వృక్షముల పైననే యుండునుగదా?

యేడవది-యెనిమిదవదికాదు=పులులు, సింహములు, గజములు, భల్లూకములు, దుప్పెలు, లేళ్ళు, చమరీమృగములు, జంబుకముల మొదలగున వెప్పుడును గుహలయందును పొదలయందును దా.

* ప్యారిసు నగరము (Paris) న నొక వైద్యుడు సహజమున యాహారమును య్యక నుంచియుండగా నది వాయుభక్షణచే 28 సంవత్సరములు బ్రతికి చనిపోయెనని హిందూసుందరి పత్రికయందు వ్రాయబడినది.

యుండునుగదా? మరియును మూషికములు (యెలుకలు)యెప్పుడును బిలములందె యుండునుగదా?

తొమ్మిదవది కాదు=నీటిగట్టునందు కొక్కరలు సదా కండ్లు మూసుకొని వేచియుండునుగదా?

కావున పైచెప్పిన విషయములలో నెద్దియును భక్తికాదని తేలుచున్నది. అనగా దీని ముఖ్యభావము గుప్తము. యిట్లు చెప్పుటచేత స్నానాది నిర్మలకార్యములు చేయరాదనియు తులసీ రుద్రాక్షమాలలు ధరింపరాదనియు, త్రిపుండ్రోర్ధ్వపుండ్రములంబె ట్టుకొనరాదనియు, గుహాలలో నివసించి తపంబాచరింపరాదనియు, జపముచేయరాదనియు చెప్పుటకాదు. ఇవన్నియును అవశ్యకము గా చేయవలెయును కాని ఎన్నికార్యములాచరించినను;—

ఒకరాజకుమార్తె లక్షలకొలది వెలచేయు ఆభరణములు ధరించినను;చీనిచీనాంబరములను బనారసు పీతాంబరములను ధరించి నను మరి యెన్నియలంకారములు చేసుకొన్నను అన్నిటికంటె ముఖ్యమైన మంగళసూత్రము గళమునను ముఖమున కుంకుమబొట్టు ను లేకుండిన సుందరాంగి విధవయని (యే) పరిగణింపబడును. మరియును తదితరాలంకారము లేమాత్రమును శోభింపవు గాకను నిరర్థకంబగును.

తద్వత్తుగా యెన్నికార్యములాచరించినను "భక్తి శ్రద్ధ" లు లేనియెడల "భక్తిలేనిపూజ పత్రిచేటు" అను వేమనగారి వాక్యప్ర కారము నిరర్థకమగును. ఇట్లెన్నిరీతుల చూచినను "భక్తి" సర్వోత్కృష్టమార్గమని చక్కగా దెలియుచున్నది.

"భక్తి" యనగా శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుం డగు జగదీశ్వరునియందలి దృఢమైన విశ్వాసము అనగా నమ్మిక.

దీనికే భక్తియని పేరు. అనగా నిట్టి "భక్తియొక్కటేచాలునా" యని విచారింప దీనికి కావలసిన ముఖ్యాంగములు అనేకములున్నవి కాని వానియందు ముఖ్యములగు కొన్నిటిని "భక్తు" డవశ్యకముగా నాచరింపవలెను.

అట్టి ముఖ్యాంగములేవనగా; శ్రీమహాభాగవతమున శ్రీకృష్ణమూర్తితో నొకభక్తుడు స్వామీ "నీపాదకమల సేవయు, నీపాదార్చకులతోటి సఖ్యమును. అపారభూతదయను గలుగునట్లనుగ్రహించమని ప్రార్థించెను. భగవత్సేవయొక్కటే ముఖ్యమైయుండినను నాభక్తుడితరగుణములను కోరుటవలన భక్తికి తోడుగా అపారభూతదయ భాగవతసాంగత్యము మొదలగు ముఖ్య సన్మార్గములుండియే తీరవలయునని తెల్లమగుచున్నది.

మరియొక సుజ్ఞాని=అహింస, ఇంద్రియ నిగ్రహము, భూతదను, ధ్యానము, తపము, శాంతి, సత్యము, ఓర్పు అను 8 పుష్పముల చేత భగవంతుని పూజింపవలెనేకాని చెట్లయందలి పుష్పములంతగా శ్రేష్ఠములుకావని వచించెను.

గీ॥ అరయ దేవదేవునారాదనముసేయ ॥
నష్టదళసు మంబు లమర వలయు ॥
దీని తెలిసి కొనని దేవుని పూజేల ॥
విశ్వదాభిరామ వినర వేమ ॥

మహాయోగి వేమనవచించెను. యిచట అష్టదళ (యెనిమిది రేకులుగల) పుష్పమనగా పై వివరించిన అహింస మొదలగు 8 సుగుణములని యర్థము. ఇట్టి సుగుణాష్టకమును సాధించని ధుష్కర్మరతులు యెన్ని పూజలు కావించినను అయ్యవి వ్యర్థములేయగును.

అంతేగాక దుర్మార్గులపూజ తదితరులకు సంతాపకారణమేకాని క్షేమముకలుగదు. యెట్లనగా;—

శ్లో॥ దుర్జనస్య విశిష్టత్వం । పరోపద్రవకారణం ॥
వ్యాఘ్రస్యచోపవాసేన । పారణం పశుమారణం ॥

అనగా దుర్జనులు శిష్టాచారములుసేయబూనుట పరహింసకు కారణము. యెట్లనగా,—"పులి" ఏకాదశీవ్రతముచేసి ఉపవాసముండెనేని(ద్వాదశినాడు)దాని పారణకు అనేక పశువులనుఁజంపునుగదా?

కావున దుర్గుణములుండువఁడకును యే కార్యములాచరించినను యితరులకు హానికరముగా యుండును.

ఉష్ణోదహతిచాంగారశ్శీతః కృష్ణాయతెకరం ॥

అనగా "బొగ్గు" వేడిగానుండెనేని ముట్టినవారిని కాల్చును. ఆరియుండెనేని మశితగలి వికారముచేసును. కావున "సుగుణము" కలుగుటకై ప్రయత్నించవలెను.

శ్లో॥ గుణేష్వక్రియతాంయత్నం । కిమాటోపైశ్ప్రయోజనం ॥
విక్రీయంతేనఘంటాభిః । గావఃక్షీరవివర్జితాః ॥

అనగా, గుణగ్రహణమునకై యత్నముచేయవలెను. పటాటోపములతో ప్రయోజనములేదు. క్షీరవంతములైన గోవులు లాభము కలుగించునేకాని క్షీరములేని (గొడ్డు) ఆవులు ఘంటలచే నలంకరింపఁబడినవైనను లాభము తేజాలవుగదా?

సూక్ష్మబుద్ధులు నూతనగ్రంథముల వ్రాతురుగాక, కవులు బహుచమత్కారమైన కావ్యములు రచింతురుగాక యెందరెన్నివిధములవ్రాసినను ఈశ్వరగుణకథావిశేషములేని వన్నియును వ్యర్థములగును. భక్తి శ్రద్ధలులేని నామస్మరణ నిరర్థకమని బుధాభిప్రాయము యెందుకనగా; జంగాలి దాసరి మొదలగు బిక్షుకులాదిగాగల

యెందరెందరో చిత్రవిచిత్ర వాద్యములతో నామస్మరణచేయుచు, ద్రవ్యమునుగడించి, సాయంకాలముకాగానే సురాపానముచేయుచు యొండొరులతో కలహించి మల్లయుద్ధములుచేయుచు, యుక్తాయుక్తములులేక దుర్భాషలాడుచు, అజ్ఞానసముద్రమున మునుంగుచు పారమార్థికచింతనలేక నుండువారలనేకులున్నారు గదా; అట్లగుటవలన భక్తిలేనిదే నామస్మరణకూడ ఫలించదని పండితాభిప్రాయము. దీనినేయొక హూణాపండితుడు;

What is the good of talk or much talk is it not simply causing pain to the mouth and jaws, therefore give up much or useless talk and practise silence calmly with pleasure which claims Paramathma. (పరమాత్మ) అని వచించెను. కావున పారమార్థికభావములేని వట్టి మాటలతోనే ప్రయోజనమునులేదు. అది భక్తికాజాలదు.

సాధారణముగా హింసారహితస్థు గౌరవార్హమైన కొన్నిలౌకిక కార్యములుకూడ భక్తికి సంబంధపడి దైవపూజగా పరిగణింపఁబడును (1) "భక్తి" యనగా పూజ మొదలగువాటియందలి అనురాగమని వేదవ్యాసులును, దైవవిచారమందలి శ్రద్ధయని గార్గులును, పై రెండునుగలిసిన యాత్మధ్యానమందలి శ్రద్ధయని శాండిల్యులును అభిప్రాయ పడినారు. సకల కర్మలు భగవదర్పణావచేసి భగవద్విశ్లేషమునకు సహింపక నిరతిశయానురాగముగలిగియుండుట యని నారదులు సెలవిచ్చియున్నారు. (భక్తియనగా విశయపూర్వక విశ్వాసము)

---

(1) Every generous action, every honest thought, every sinc effort to do right, is really a part of the worship of God:

(G. F. Clarke)

భక్తివిశేషము.

భగవదారాధనకు భక్తి ప్రదానము, భక్తియనగా శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండగు జగదీశ్వరునియందలి వినయపూర్వక విశ్వాసమని ఈవరకే చెప్పఁబడియున్నది. భాగ్యాదిదేవతయు, విద్యాధిదేవతయు తక్కుంగల సర్వసంపద్విభవములును భగవంతునియధీనములు గావున బంగారు పుష్పములతోను, యితరాడంబరములతోను మరియేవిధముగాను పూజించినను "భక్తి" లేనిది భగవత్ప్రీతి కాజాలదు. "భక్తిరేవగరీయసి" యనియు "భక్తియోగాన్ముక్తిః" అనియు పెద్దలు వచించుటవలన, భగవదారాధనమునకు భక్తియే పరమోత్కృష్టసాధనము; "భక్తిలేనిపూజపత్రిచేటు" (అని మహాయోగి వేమన వాక్యము) మరియు నీమార్గమునే భాగవతమున శ్రీశుక బ్రహ్మర్షి పరీక్షిన్నరేంద్రునకుపదేశించెను. కావుననే "భక్తి" మార్గమే పరమశ్రేష్ఠమైనదని మహానీయులనేకు లీమార్గమునను సరించుచున్నారు.

భక్తివిధానము.

భక్తి మూడువిధములు:— (౧) ఏకాంతభక్తి (౨) అనన్యభక్తి (3) బాహ్యభక్తి.

ఏకాంతభక్తియనగా=సర్వవ్యాపియు, కర్తయు, భోక్తయు నగు భగవంతుడొక్కఁడు కలడను నిశ్చయముతో నతని సగుణ నిర్గుణములలో నొకటి నిగ్రహించి తద్ధ్యానాదులొనర్చుట.

అనన్యభక్తియనగా=తత్త్వార్థవిచారమున భగవంతుడు తనయందే యున్నాడనుట దెలిసికొని నిజతత్త్వమననముచేయుట.

బాహ్యభక్తియనగా=దృశ్యప్రపంచమందలి తామ్రము, దారు,

శిలా, మృణ్మయాది ప్రతిమలను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరాది భావములతో నర్చించుట.

ఇట్టి భక్తి తొమ్మిదివిభాగములతో గూడియున్నది.

నవవిధభక్తులు.

శ్రవణము, కీర్తనము, స్మరణము, పాదసేవనము, అర్చనము వందనము, దాస్యము, సఖ్యము, ఆత్మనివేదనము అని తొమ్మిదివిభాగములు—అందు,

శ్రవణమనగా; భగవంతుని లీలావిశేషములను దెలిపె పురాణేతిహాసములను వినుట.

కీర్తనమనగా; భగవంతుని గుణవిశేషములను ప్రకటించుట

స్మరణమనగా; భగవంతుని దివ్యనామములను విశ్వాసపూర్వకముగా నుచ్చరించుట.

పాదసేవనమనగా; భగవంతుని ఆలయమునకు అనగా (సన్నిధ్యమునకు) నడచుట.

అర్చనమనగా; భగవంతుని పూజించుట.

వందనమనగా; భగవంతునకు నమస్కరించుట.

దాస్యమనగా; ప్రభువునకు భృత్యునివలె భగవంతునకు తాను సేవకునివలె నుండుట.

సఖ్యమనగా; తండ్రి కొడుకులవలెను, భార్యాభర్తలవలె భగవంతునియందు వినయపూర్వకానురాగ ముంచుట.

ఆత్మనివేదనమనగా; భగవంతునికి ఆత్మార్పణముగావించి తా నస్వతంత్రుడై యుండుట.

ఈ తొమ్మిది విధములును భక్తికి లక్షణములు.

భక్తుని లక్షణములు.

భక్తుడు శాంత శమదమాది సద్గుణపుంజరంజితుండై, సర్వ భూతములను తనవలె చూచువాడై, దయా దాక్షిణ్యములు కల వాడై, పరమాస్తికుడై, సత్యవాచానురక్తుడై, సదాచార సంపన్నుడై యుండవలెను. ఇవియే భక్తుని లక్షణములు.

శ్లో॥ సద్బుద్ధిస్సాధుసేవీ, సముచితచరిత స్తత్త్వబోధాభిలాషీ ॥
శాంతోదాంతోఽనసూయా శ్శరణముపగతశ్శాస్త్రవిశ్వాస
శాలీ ॥ సద్ధర్మేసానురక్త స్సకలగుణగణస్సత్యవాచానురక్తః॥

భక్తుని ముఖ్యాచారములు.

భక్తుడు భగవంతునికి భృత్యానుభృత్యుడు. అహంకార మమకారములు వదలి నిరంతరము భగవంతుని కైంకర్యము జేయు చుండవలసినవాడు; కావున భక్తుని ముఖ్యాచారములిట్టివని వివరింపవలసినది కర్తవ్యాంశము.

వేకువను మేల్కొని భగవద్రూపమును ధ్యానించుచు, తత్కీర్తనములను స్మరించుచు, తదపారమహిమలను కొనియాడుచుండిన (భక్తుని) పాపములన్నియు నశించుటేగాక నిర్మలచిత్తముకలిగి తద్వారా సుఖముకలుగుచు.

సూర్యోదయమునకు పూర్వము 3½ ఘడియ (ఒకటిన్నర ఘంట) లను రెండుభాగములు చేయగా మొదటి రెండుఘడియలు "బ్రాహ్మముహూర్తమనియు" తక్కిన 1½ ఘడియలు రౌద్రము హూర్తమనియు భావము. బ్రాహ్మమనగా బ్రహ్మసంబంధమైన శుభకాలము. అనగా నిఖిల చరాచర ప్రపంచమును సృష్టించిన పరమాత్ముని ధ్యానించెడి కాలము. అభ్యసింపవలసినవియు, ఉపదేశ మొందవలసినవియునగు, సద్విద్యలన్నియు నీకాలమునందే చక్కగా

మనంబున నాటునుకావున ప్రాతఃకాలమున మేలుకొనుట సర్వోత్కృష్టము.

ప్రాతఃకాలమున మేల్కొను వారికి నేత్రవ్యాధులంటవని వైద్యవేత్తలు వచించెదరు.

౨. స్నానము.

బ్రాహ్మ ముహూర్తమందే లేచి భగవంతుని ధ్యానించుచు, భగవద్రూపములను చిత్రించియుండు పటములనో, పుష్పములనో, లేక శుభకరమగు మరియే వస్తువునో జూడవలెను; అట్టివి చూచుటేగాక;—

శ్లో॥ కరాగ్రే వసతేలక్ష్మీ, కరమధ్యే సరస్వతి ॥
కరమూలే మహాదేవి, ప్రభాతే కరదర్శనం ॥

అనునట్లు స్వహస్త వీక్షణగావించవలెను. అటుల మేల్కాంచి మలవిసర్జన దంతధావనాది కార్యములొనర్చి పిమ్మట శీతలోదకము (అనారోగ్యవంతులు ఉష్ణోదకము) చే స్నానముగావించవలెను.

శ్లో॥ ప్రాతస్స్నాతనరస్యపాపహరణం । దుస్స్వప్నవిధ్వంసనం ॥
శౌచస్యాయతనం, మలాపహరణం । సంవర్ధనం తేజసాం॥
రూపద్యోతకరం, శరీరసుఖదం । కామాగ్నిసందీపనం ॥
స్త్రీణాంమన్మథగాహనం, శ్రమహరం। స్నానేదశైతేగుణాః ।
(ధన్వంతరి)

ప్రాతఃకాలమందు స్నానము చేయువారికి పాపనాశము దుస్స్వప్న నాశనము; శుచి, మురికిపోవుట, తేజోవృద్ధి, శరీరకాంతి, సౌఖ్యము జఠరాగ్నిదీపనము, స్త్రీలకు మనోహరత్వము బడలిక పోవుట మొదలగు, గుణములు కలుగును.

(ప్రాతఃకాల స్నానము)

ప్రాతస్నానమువలన తీట, నేత్రరోగములు, అతిమూత్రము, శుక్లస్రావము మొదలగు రోగములు నశించును. పిత్తాధిక్యము వలనఁ గలిగెడు కొన్ని రోగములకును, తలపుత్రైలోపలఁ బుట్టెడు రోగములకును; ముఖ్యముగ చిత్తభ్రమకును ప్రత్యక్షఫలము నిచ్చెడు గొప్ప యౌషధము. దీనివలన ననేక సుగుణములు కలుగును. రాత్రికాలమందు నిద్రించియుండ నవద్వారములుగుండ మలములు స్రవించి దేహమంతయు చెమ్మటపట్టి మలినముగ నుండును. అట్టి మలినముగల శరీరముతో నేకర్మలు జేసినను నిష్ప్రయోజనము. నిద్రించియుండునపుడు లోపలి యవయవములు నాడులు, విశేషముగు పనిజేసి బడలికఁజెందియుండి మేల్కొనగనే సోమరితనము, మాంద్యము, బడలిక, ఉష్ణాధిక్యము కలిగించును. అట్టివాఁడు ప్రాతఃకాలమందు శీతోదక స్నానముఁజేసిన సోమరితనము, ఉష్ణాధిక్యము మొదలగు పైత్యరోగములన్నియు నశించి, ఉత్సాహవంతుఁడై సకల కర్తలుజేయుటకు సమర్థుఁడగును. నిద్రబోవునపుడు నోటనుండి చొంగకారి, కనులు పుసిఁగట్టి, ముఖమందును, అవయవములందును, దుర్గంధము కలిగియుండి వానికే తనదేహము బరువుగా కనంబడును. ప్రాతస్నానమువలన దేహారోగ్యము, నేత్రవికాసము చల్లదనము, బృహన్మస్తిష్కశుద్ధి, బుద్ధివికాసము మొదలయినవి కలుగును. ప్రత్యక్ష ఫలంబులగు పుష్టి, ఆరోగ్యము, వికాసము ఇవి కలుగును. పరోక్షంబులగు యమయాతనాది దండనలు తొలగుఁను. అరుణోదయమునకంటె పూర్వమే లేచి, శరీరవ్యాయామముగావించి పిమ్మట శీతలోదక స్నానముఁ గావింపవలయును. పాశ్చాత్యపండితులును ప్రకృతిశాస్త్రజ్ఞులును ప్రాతఃకాల శీతోదక స్నానమువలన ననేక

గుణంబులు కలవని నొక్కి-వక్కా-ణించుచున్నారు. ... పం
డితుఁడగు (కర్ణ్యాను) అనుసతోఁచు రచించిన అభినవ స్నానసూత్రావళి
మందు సకల రోగములను స్నానమునలనే పోఁగొట్టవచ్చుననియు,
శీతలోదకమందు విశేష గుణమున్నదనియు కనిపెట్టెను. ప్రవ
హించెడి నుదకముగల నదియందుగాని, విశాలమగు తటాకమందు
గాని స్నానముచేయవలెను. పై రెండును లేనిచోట, కూపోదక
ముచే స్నానము చేయవలెను. ప్రాతఃకాలమనగా, సూర్యోదయ
మునకంటె పూర్వకాలము. అప్పుడే స్నానముచేయుటకు హేతు
వేమనగా, ప్రవహించునుదకముగల నదియందును, గొప్ప తటాక
మందు నుండెడి నీటియందును, ఒకవిధమైన నిర్మల తేజస్సును ఆరో
గ్యప్రదమును కలదని ప్రాచీనులు కనిపెట్టియున్నారు. బ్రాహ్మము
హూర్తము (ఉషఃకాలము)నందు, ఒకవిధమైన నక్షత్రము ఉదయించి,
దానికాంతిచే జలమునకు నిర్మలత్వము కలుగును.

ఈవిషయమై బృహత్సంహితయందు ఇట్లు చెప్పబడియున్నది:—

ఉదయేచ మునేరగస్త్యనామ్నః కుసుమాయోగమలప్రదూషితాని |
హృదయానిసతామివస్వభావాత్పునరంబూని భవంతి నిర్మలాని ||

అగస్త్యమహామునియను నక్షత్రము ఉదయకాలమందును స
త్పురుషుల హృదయములవలెనే నానావిధ మాలిన్యములచే దూషితము
లగు ఉదకములు నిర్మలములగుచున్నవని శ్రీవరాహమిహిరాచార్యు
లు చెప్పియుండిరి. కాన అగస్త్యోదయము ఉషఃకాలమందగును.
ఈనక్షత్ర ప్రకాశముచే నిర్మలములగు నదులయందుగాని, తటాకము
లయందుగాని స్నానముజేసిన, అనేక రోగములు నశించి దివ్యమైన
తేజస్సు కలుగును. సూర్యోదయకాలమందీ నక్షత్రమునకు ప్రకాశ
ముండదుగాన, అప్పుడు స్నానముజేసిన అంత ఫలముండదు. పూ

ర్యమొకప్పుడు శ్రీమంతుఁడొకఁడు పైత్యసంబంధమగు వ్యాధిచే బాధ పడుచు, తన కారోగ్యము కలుగునట్లు దివ్యౌషధమియ్యుమని వైద్యులనుఁ బ్రార్థించిన వారు, ప్రాతశ్శీతలోదక స్నానముకంటె మించిన యౌషధము లేదని నుడివిన, గృహమందు గుచ్చుతొట్టియొకటి గట్టించి రాత్రికాలమందు నింపి ఉషఃకాలమందు స్నానముచేయుచుండెను గాని వాని వ్యాధి నివర్తించలేదు. అందులకు కారణమును వారలసుగగ యోచించి, కట్టించిన తొట్టియందు అగస్త్య నక్షత్రప్రకాశము కలుగలేదు; ప్రకాశము కలుగునట్టుల వెలుపల తొట్టి కట్టించి అందలి నీటిచే స్నానముచేయుమని చెప్పగ, నట్లుగావించి వ్యాధిరహితుఁడై ఆరోగ్యసంపన్నుఁడయ్యెను కాన, అగస్త్యోదయముచే నుషఃకాల శీతలోదకస్నానమెంతటి గుణమున్నదో కనుఁగొనుడు. దానిం బట్టియే;—

శ్లో॥ ఉత్తమంతునదీస్నానం మధ్యమంతుతటాకజే।
అధమం కూపస్నానం భాండస్నానంవృథావృథా॥

నదీస్నానము త్తమమనియు, తటాకస్నానము మధ్యమమనియు, కూపస్నానము అధమమనియు, కుండలోని నీటిస్నానము వ్యర్థమనియు ప్రాచీనులు నుడివెదరు కాన, ప్రాతఃకాల శీతలోదక స్నానముచే ననేక గుణములు కలవు.

ఆరవేసిన వస్త్రములను ధరించుట.

వస్త్రములను ఆరవేసి కట్టుకొనుటవలన శుచియు, ఆరోగ్యము కలుగును. కొందఱు చాకలివానిచే చలువఁజేయఁబడి తేఁబడిన వస్త్రములనే ధరించుచుండెదరా? ఏల! ఆరవేసి కట్టుకొనవలయునని యుపేక్షించెదరు. కారణమేమన! చలువఁజేయఁబడిన వస్త్రములందు గంజి బిగువువలన మార్దవము లేకపోవుటయు, పెళుచుఁద

నము; గంజిచారలులోనగునవి యుండుటవలన సుకుమారములగు నవయవములకువరిపిడి—రాపిడి తగిలి, స్వస్థము లేకుండఁ జేయును. శారీరక స్వస్థములేనివాఁడు కర్మలెట్లుసేయఁగడంగును ? సంధ్యావందనము, ప్రాణాయామము లోనగునవి యెట్లు ఒనరించును ? చలువయందు ధావళ్యగుణ మొక్కటితప్ప మార్దవగుణములేదు. చలువఁ జేసిన వస్త్రమునే ఉతికి యారవేసిన, అందలి గంజిబిగువుతనము, చారలు, పెళుచుదనము లోనగునవి పోయి మెత్తదనముఁగలుగును మెత్తదఁనముగల వస్త్రములను ధరించిన,సుకుమారములగు నవయవములకు సౌఖ్యము గలిగియుండుటచే స్వాస్థ్యమునుఁజెంది, సంధ్యావందనాది కర్మలనుఁ జక్కగ యొనరించును. చలువ వస్త్రములందు చాకలివాని యపరిశుద్ధతేజస్సు కరసంస్పర్శమువలనఁ కలిగియుండనయ్యవి దేవతారాధనాది కార్యములయం దెట్లు యుపయోగించును ? బాహ్యమునకు నిర్మలమగునట్లు కన్పడి యుండునుగాని, అంతరమందు పరిశుద్ధతేజస్సు సంక్రమించియుండదు. సకలపదార్థములకు నీటివలన శుద్ధిఁ గలుగునుగాన, నీటిచే నుతికి యారవేసిన శుద్ధిఁగలుగును. చలువఁజేసిన వస్త్రములనే ధరించవలయున నెడి నియమము కలిగినేని, కొన్ని పట్టణములయందు చాకలివాండ్రు 15 దినములు మాసమునకు గుడ్డలు చలువఁజేసి తెత్తురు. అంతవఱకు గుడ్డలనుతికి యారవేయకుండిన మురికి గలిగియుండును; గనుక ఉతికి యారవేసిన వస్త్రములను గట్టికొనుటయే యుత్తమమైన పద్ధతి. అడవులయందు తపస్సుఁజేసి కొనుచుండు మునులకు చలువఁజేసిన గుడ్డ లెట్లులభించును ? కొన్ని ప్రదేశములయందు చాకలివాండ్రు దొరకనపుడు స్వయముగనే చవుటితో నీళ్ళలోతడిపి గంజిలో నుడకఁ బెట్టి మురకినిఁ బోగొట్టెదరు. ఏలాగునైనను గుడ్డలను మురికి

నుంచుకొనక నిర్మలముగ నుంచుకొనవయును. అన్యుల స్పర్శలే కుండ ఉతికి యారవేసిన గుడ్డలను కట్టికొనినయెడల పరిశుద్ధతకలదు. ఒక ప్రభువుయొక్క అనుగ్రహము నపేక్షించి తదర్శమునకుఁబోవున పుడు ఆయనకు ప్రీతిమైన యుడుపులను అలంకారములను ధరించి పో యినచో నాయన యనుగ్రహమునకుఁ బాత్రుఁడై సఫలీకృత మనోర థుఁడగు చందంబున భగవదనుగ్రహమునకుఁ బాత్రుఁడు కాదలచిఁన మానవుఁడు తదభిమతములగు స్మృత్యుక్తన స్త్రములను అలంకార ములను ధరించవలయును. ప్రభువునకు బ్రీతికరములుకాని వస్త్రా లంకారములు ధరించిన తదనుగ్రహమునకు పాత్రమేలాగు కాజాలడో అలాగు స్మృత్యుక్తాచారానభిమతములగు వస్త్రాలంకారములను ధరించిన భగవదనుగ్రహమునకు పాత్రుఁడుకాఁజాలఁడు. కాన, ధర్మ శాస్త్రములందు స్మృతులయందు ఆయావర్ణాశ్రమములవారికి విధించిన యాచారముల నవలంబించిన శిష్టుఁడై భగవదనుగ్రహమ నకు పాత్రుఁడగును. "శ్రుతి స్మృతీమమైవాజ్ఞే; ఆజ్ఞాచ్ఛేదీ మమ ద్రోహీ" అను వాక్యముల ప్రకారము శ్రుతి స్మృతులు, భగవ దాజ్ఞాను శాసనములు, వానిని తిరస్కరించి యవలంబించక పోయె నేని ఆజ్ఞనుల్లంఘించినవాడును రాజద్రోహియు నగును. అట్టిద్రో హి సర్వకర్మలయందు బహిష్కృతుఁడగునని తెలియవలయును.

గోమయ మహిమ.

శ్లో॥ శతంవర్ష సహస్రాణాం తపస్తప్తం సుదుష్కరం।
గోభిః పూర్వవిసృష్టాభి ర్గచ్ఛేయ శ్రేష్ఠతా మితి ॥
దిష్ట్యా ప్రసాదో యుష్మాభిః కృతోమేఽను గ్రహాత్మకః ॥
ఏవం భవతు భద్రంవః పూజితాఽస్మి సుఖప్రదా ॥
(మహాభారతే దానధర్మే)

గోవులు తమ మూత్ర పురీషములచే సకల జనుల పవిత్రతఁ జెందవలయునని యు, దేవతలకుఁ బ్రీతిగలుగవలయునని యు లక్షసంవత్సరములు ఘోరమయిన తపస్సును బ్రహ్మదేవునిఁగూర్చి చేయగా, సంతుష్టుండయిన కమలాసనుండు అవి గోరిన ప్రకారంబు వరంబిచ్చి, లోకములను పవిత్రముఁ జేయుదురుగాకయని యానతిచ్చెను.

మఱియు గోవుయొక్క సర్వావయవములను దేవతలాశ్రయింప, తన కాశ్రయము లేమింజేసి వగఁజెందిన శ్రీదేవి, గోవులనుఁ బ్రార్థించి తదనుమతంబున గోమయమందును, గోమూత్రమునందును స్థితినిఁ జెందెను. దానంబట్టి, గోమూత్రముచేతను, గోమయముచేతను ఇండ్లను దేవతా మందిరములను శుద్ధిఁజేసిన, లక్ష్మీదేవి ప్రీతిఁ గలిగి, యందు నివసించును. (స్కా. ప్ర.)

భస్మత్రిపుండ్రధారణాదులు.

ఈ విషయము రెండవ కళయందు వివరింపఁబడినది.

సంధ్యావందనము.

"సంధౌభవా సంధ్యా" అనగా సంధ్యాకాలమున బుట్టినది కావున సంధ్యయని యు; అట్టి సంధ్యాకాలమున ఉపాసింపఁ దగిన దేవతకు సంధ్యాదేవతయని నామధేయమని యు; అట్టి దేవతనుగురించి చేయు స్తోత్రాధికములకు సంధ్యావందనమని యు; అది నిత్యకర్మమని యు ఋషులు వచించియుండుటఁబట్టి సంధ్యావందనము పరమార్థసాధనము *

---

* సూర్యరథమును అడ్డగించెడి రాక్షసనాశనార్థమై అర్ఘ్యమీయబడును;— వాలఖిల్యులను మహర్షులనేకవేలమంది సూర్యరథము వెంట నడుచుచు సకాలము అర్ఘ్యమిచ్చుచున్నారు.

గాయత్రి.

“నగాయత్ర్యాః పరంమంత్రం” గాయత్రిని మించిన మంత్రము వేరొకటిలేదు.

“గాయంతంత్రాయతే ఇతి గాయత్రీ” గానముచేయువారిని పాలించునదికావున గాయత్రీయనఁబడెను. వేదమున గాయత్రిని మించిన మంత్రము వేరొండు గానరాదని ఋషులు వచించిరి. దీనినే మనువు “ ఏకాక్షరం పరంబ్రహ్మ* ప్రాణాయామాః పరంతపః ॥ సావిత్ర్యాస్తుపరంనాస్తి మౌనాత్సత్యంవిశిష్యతే ॥ ”

ఏకాక్షరమైన ఓం కారము పరబ్రహ్మస్వరూపము ; ప్రాణాయామము పరమతపస్సు; సావిత్రికంటే వేరే మంత్రములేదు. మునిత్వముకంటే సత్యము గొప్పది; (అని మనువు వచించెను)

“గాయత్రీమంత్రమునందలి” తత్సవిత్సవరేణ్యం అను మొదటిపాదము జ్ఞానసంబంధమైన ఋగ్వేదప్రతిపాద్యము; భర్గోదేవస్యధీమహి యను రెండవపాదము క్రియాసంబంధమైన యజుర్వేద ప్రతిపాద్యము; ధియోయోనః ప్రచోదయాత్ అను మూడవపాదము ఇచ్ఛాసంబంధమైన సామవేద ప్రతిపాద్యము. ఇటుల వేదత్రయసారము గాయత్రియందిమిడియున్నది. “ సావిత్ర్యాస్తుపరంనాస్తి” యనుటవలన బ్రహ్మవిద్యాసాధనకుగాని, లేక మరియెట్టి దుర్లభకార్యసాధనకుగాని, ‘గాయత్రి’ యే పరమశరణ్యము.

అధ్యాత్మ (వేదాంత) రామాయణమున మోక్షమను అయోధ్యయందు ‘పరబ్రహ్మము దశరథుడు గలడనియు, అతనికి యిచ్ఛా

* “బ్రహ్మ” నిరతిశయమహత్వలక్షణ వృద్ధిమాన్ బ్రహ్మే.

“బ్రహ్మన్” అను నపుంసకలింగశబ్దము బరబ్రహ్మవాచకమైనది.

శక్తి, జ్ఞానశక్తి క్రియాశక్తి యను ముగ్గురు భార్యలుండిరనియు వచింపఁబడియున్నది.

అనగా ప్రకృతిపురుషుల పరమాంతర్యసంబంధమునకే గాయత్రీ వేద మయముగుటవలన తత్సంబంధములైన త్రిపాదశక్తులు * తదంతర్గతముగా నున్నవి. గాయత్రీ ప్రభావముచే మోక్షమే సిద్ధించు ననగా, నిక సాధింపగూడని యన్యకార్యములెవ్వియు గానరావు. పూర్వమొక కాలమున ఘోరతరక్షామడామరములు ప్రాప్తింప జీవకోట్లన్నము లేక మలమల మాడుచుండగా,— మునిసత్తముడైన గౌతముడు గాయత్రీ ప్రభావము చేత నట్టి దుర్భిక్ష దోషమును నాశించి బహుకాలము మన్నదానము చేసెనని (దేవీభాగవతమున) చెప్పబడియున్నది.

పులిచర్మములు కృష్ణాజినములు.

అరణ్యములయందు వసించుచు, కందమూలములను భక్షింపుచు, జపతపాది సద్వృత్తులయందే కాలముగడపుచుండిన మునివరేణ్యులు, సిద్ధపురుషులు మొదలగు మహాత్ములనేకులు వస్త్రముల ధరించుటకు మారుగా;— పులిచర్మములు కృష్ణాజినములు, గజచర్మములు నారబట్టలు మొదలగునవి ధరించుచుండిరని పురాణాదుల యందు వివరింపఁబడియున్నది. వాటియందలి మహిమను విచారించుట యావశ్యకము.

సిద్ధపురుషులాదిగాగల మహర్షులు శాపానుగ్రహ నిగ్రహ

* "భూర్భువస్సువః" అనునవి భూర్లోక, భువర్లోక, సువర్లోకములను తెలుపు వ్యాహృతులు; (మంత్రసంబంధమైన వచనమునకు లేక 'ఓం' అను మంత్రవిశేషమునకు 'వ్యాహృతి' యని పేరు)

ఘటుత్వము కలిగియుండిరనియు, ఏమాత్రమైనను వారికి యెగ్గుచేసిన యెడల వారి దృష్టిమాత్రముచేత పర్వతములునయితము కరగి నీరై పోవుచుండెననియు, మరి యనేకమహిమలు కలిగియుండిరనియు, వినుటవలన వారియందేదోయొక అద్భుతప్రభావము నెలకొని యుండెనని విశదమగుచున్నది. అట్టి అద్భుతశక్తిని వర్ణించు నెడల దానికి అపార 'విద్యుచ్ఛక్తి' * యను నామము సార్థకముగా నుండునని పండితాభిప్రాయము. అట్టి మహాశక్తిని కాపాడుకొనుట కే యట్టి పులిచర్మాదుల నుపయోగించుచుండిరని స్పష్టమగుచున్నది. వారి దేహములందుగల అద్భుతశక్తిని వెలికివిడువక కాపాడుశక్తి యీ చర్మాదులయందు గలదు. సాధారణముగా నిప్పుడు మనము చూచుచుండు† విద్యుచ్ఛక్తి (Electricity Power)తంతులపై నూలిపోగో లేక తత్సంబంధమైన దారమో తగులబడియుండి, దాని నేమాత్రమైన మానవులు తాకుదురేని, వెంటనే ప్రాణాంతకమైన అపాయము కలుగును. అనగా నూలు (Cotton) మొదలగు వస్త్రములకు అట్టి అద్భుతశక్తిని గ్రహించునట్టి గ్రహణసామర్థ్యముకలదు. కావున నూలి సంబంధములయిన వస్త్రములను ధరించినయెడల తమ ప్రభావశక్తి చెడునను సూక్ష్మదృష్టికలవారగుటచే వారట్టి కృష్ణాజినాదులనే యుపయోగించుచుండిరి. వాటియందలి అద్భుతమహిమ యిట్టిదని వెలిపరచక, అందలి అభూతోపమానమహిమను గూఢముగా నుంచి, పులిచర్మము కాయసిద్ధియనియు, గజచర్మము ఇష్టార్థసిద్ధియనియు, కృష్ణాజినము మంగ

* 'విద్యుచ్ఛక్తి' Electricity Power

† శివసముద్రమునుండి బెంగళూరు-బంగారుగని మొదలగు చోట్లకు దెచ్చియుండు దీపశక్తి.

శపవిత్రమనియు, గంగాదినదుల మహాత్మ్యములవలె * మహిమలేర్ప
రచిన యీ మహనీయుల సూక్ష్మాభిప్రాయము పండితగ్రాహ్యము.

భౌతికసంబంధమయిన ప్రాణ మిట్టిదని వచింప, దానినవ్వ
రును నమ్మజాలరు గాని క్షేత్ర, తీర్థముల మహిమలను విశేషము
గా నమ్ము వాడుక యనేకుల హృదయములందు నాటుకొనియుం
డుటవలన, పూర్వీకులామార్గమునే యనుసరించిరి. "ఎట్టులయినను
మా పుట్టమ్మ" అన్నట్టింటికేగిన చాలునను లోకోక్తిని బట్టుట

* గంగాజల ప్రభావము:—

గంగానది ప్రభావము స్కాందపురాణములో నిట్లున్నది. ప్రభాతసమయమునందు గంగను దర్శించి నరులు వెళ్ళుచుండగా భగీరథుడు మునిశ్రేష్ఠుని [illegible] నారదా! నీ వెల్ల మరలితివని యడుగ; "అంబ త్వద్దర్శనాన్ముక్తిః నజానే స్నానజం ఫలం" దీ నీ దర్శనమాత్రమున ముక్తిలభించునని శాస్త్రోక్తియున్నది, ఇక నీయందు స్నానము చేయుటవలన నధిక ఫలమేమని యడుగ, భగీరథుడు [illegible] మునినిట్లనెను. ఓ మునీ! మహా మహిమగల మీవంటి వారిని పావనముచేయుటకు నాకు లేదుగాని, నాయందు [illegible] పాత్ములు మునుంగుటచే తత్సంబంధమైన పాపము నన్నాశ్రయించుచున్నది; ఆ పాపమును నివారించి నన్ను పవిత్రురాలినిగా జేయుటకు (మీవంటి [illegible]) కావున నాయందు స్నానముచేయవలయునని (భాగీరథి) వచించినది. [illegible] మహాత్ములు తీర్థములను పవిత్రపరచగలరని తెలుపుచున్నది.

గంగయొక్క తీర్థమహిమ యిట్లుండ, నిక దానియందుగల భౌతిక ప్రభావమును విచారించుట యావశ్యకము.

"సీమ (ఇంగ్లాండు)లో ప్రసిద్ధ డాక్టర్లు కొందరు, విషసూక్ష్మజీవులుగల గిరొక్క దేహమునందుగల (విషపురుగు) క్రిములను తీసి, గంగాజలమునందు ఉంచి [illegible] కొంతకాలమునుండి [illegible] దాని శక్తి [illegible] ప్రయోగింపగా [illegible] కలుగలేదనియు, గంగాజలమునందు [illegible] సంబంధమైన క్రిములు నశించునట్టి సారభూతమైన శక్తియున్నదనియు" ఇట్లు ప్రకటించు నొక వ్యాసము బెంగుళూరు ఒక్కలిగర పత్రికయందు గలదు. 8-8-1

చేకొనుట యావశ్యకము. తెలిసి త్రాగినను దెలియక త్రావినను ఔషధము దాని మహిమ జూపకమానదను యనుభవసిద్ధాంతము నిర్వివాదాంశము.

సా..., తామస, పూజలు.

సత్య, శాంత, దయా, దాక్షిణ్యాది సుగుణములు గలవారు చేయు పూజ సాత్వికపూజయనియు,

కోప, తాప, మద మాత్సర్య, పరహింసాది దుర్గుణములు గలవారు చేయుపూజ రాజసపూజయనియు;

దురాచార, మలిన, దురాశాపరవశులుచేయుపూజ తామస పూజయనియు పెద్దలువచింతురు *

ఏ దేవత లెవరికి ప్రియులు.

శ్లో॥ యజంతేసాత్వికా దేవాన్ యక్షరక్షాంసిరాజసాః ॥
ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజంతేతామసాజనాః ॥

(శ్రీ భగవద్గీత)

సాత్వికశ్రద్ధగలవారు దేవతలను పూజచేయుదురు. రాజస శ్రద్ధగలవారు యక్షరాక్షులను పూజచేయుచుందురు. తామస శ్రద్ధగలవారు ప్రేతభూతగణముల నారాధించుచుందురు.

జీవహింసాదోషనము.

"ఆత్మవత్సర్వభూతాని" యను మహావాక్యార్థమును ఏమాత్రమును పాటింపనివారనేకులు మాంసాహారప్రియులై సంతోషము

* రజస్తమోగుణప్రధానులు దైవపూజ చేసినను (రావణాదులవలె) లోకకంటకులైయుందురు.

యజుర్వేదము 18వ అధ్యాయ 43, 44, 47వ మంత్రములయందు జీవహింస చేయకూడదని వివరింపబడినది. (శ్రీ శివానందులు)

తోనుండగా, మరికొందఱికది దోషయుక్తమని యెరకొలగా తెలిసి యుండుటవలన, నేమిచేయుటకునుం దోచక మాంసాహారమును విడువవలెనా! విడువరాదా యను సంశయమున జిక్కుకొని మి డకరించుచున్నారు.

శుష్కసమాధానము.

మఱికొందఱికది దోషమనుట దెలిసియున్నను, జిహ్వాచాప ల్యబద్ధులై మాంసమును భుజించినను, తాము జీవహింసచేయుట లేదనియు, పరమధర్మాత్ముడైన ధర్మవ్యాధుడు సయితము మాంస మును విక్రయించుచుండెననియు* జీవహత్య చేయువారికి పాపము సంభవించునేకాని తమకు దోషము కలుగదనియు శుష్కసమాధా నములతో తృప్తిచెందుచున్నారు.

శ్లో॥ కర్తా కారయితాచైవ ప్రేరకశ్చానుమోదకః ॥
సుకృతందుష్కృతంచైవ గచ్ఛంతమనుగచ్ఛతి॥ (నీతి.వా.)

చేయువారు, చేపించువారు, ప్రేరకులు, అనుమోదించువారు మొ దలగు నందరికిని ఫలాఫలమునందు భాగముకలదు (1)

* ధర్మవ్యాధుడు యుగాంతరప్రవాడు. తత్వవేత్త; జనకుని యాజకులోజ్జి యట్లుచేసెను. అతడు తొలిజన్మమున బ్రాహ్మణుడు; శాపగ్రస్తుడై యట్లుండెను కావున నతని స్పృష్టాంత మిచ్చుట పొసగదు.

ఋషులకు పెంబరులకును మహనీయులకును సామ్యము చెప్పతగదు. వారి సత్కా ర్యములను మాత్రమే మనము గ్రహింపవలెను.

(I) He who permits (the slaughter of an animal) he wh cuts it up he who kills, it he who buys, or sells, (meat) he wh cooks it he who serves it up and he who eats it (must all be con sidered as) the slayers, (of the animal) ! N. R.

He who during a hundred years, annually offers a hors sacrifice and he who entirely abstains, from meat, obtains th reward for his meritorious, (conduct)

"వేయి అశ్వమేధయజ్ఞములు చేసినవారికిగలుగు ఫలము (ఒక) మాంసాహారమును వర్జించినవారికి (వారి సద్గుణమునకై) లభించును.

అమ్మవార్లు.

సత్వగుణము మందునకైనలేని దురాచారపిశాచగ్రస్తులు తమ (తమ) ఇష్టానుసారముగా వేల్పుల కల్పించుకొని, మద్యమాంసాది క్షుద్రాహార పదార్థములనే పూజాసామగ్రులుగా నేర్పరచుకొని అల్పానందమగ్నులై, మదోన్మత్తులై విఱ్ఱవీగుచుండుట మిక్కిలి విషాదకరముగానున్నది. అవివేకము హెచ్చినకొలదిని అమ్మవారిమహిమ ప్రబలుచున్నది. గృహములను పరిశుద్ధముగానుంచుకొనక దేహారోగ్యమును ఏమాత్రమును పాటింపక, ఇండ్లవద్ద జలదారులు పెంటకుప్పలు మొదలైన యశుద్ధవస్తువులు కుళ్ళి, చెడ్డవాయువులు వ్యాపించి, వివిధవ్యాధులను బుట్టింపగా దానినేమాత్రమును పాటింపక అదంతయు అమ్మవారి ప్రభావమని యెంచి, క్షుద్రపూజలకారంభించి జంతుహింసచేయుచు పాపముగట్టుకొనుచుండుట మిక్కిలి శోచనీయము.

అట్లు ఇండ్లవద్ద గాలిచెడి మనుజులయందు వ్యాపించి, రక్తమును చెఱచి వేయుటవలన, శరీరమున దురదకలిగెనేని దురదమ్మయనియు; బేదులుకలిగిన బేదెమ్మయనియు; గజ్జివచ్చిన గజ్జెమ్మయనియు; జ్వరమువచ్చిన మారెమ్మయనియు నానావిధ నామములను నిర్మించుచు,— చల్లాపురమ్మ, సత్యమ్మ, శాంతమ్మ, జగజ్జ్యోతమ్మ, ఘోలేరమ్మ, అక్కమ్మ, కుక్కలమ్మ, గంగమ్మ, మద్దూరమ్మ, మశిణమ్మ, పటాలమ్మ, కాళమ్మ, దుర్గమ్మ, శీతాపాతాళమ్మ, లగుమమ్మ, బెళచమ్మ, ఎల్లమ్మ, చిక్కమ్మ, దొడ్డమ్మ, గోణెమ్మ,

ఉరుమారెమ్మ, వెంకమాంబమ్మ, అన్నమ్మ, పున్నమ్మ భద్రమ్మ * మొదలగు నూరారు పేళ్ళు కల్పించి, క్షుద్రపూజారతులై జంతుహింసాపాతకమును మోసుకొని యమమహిష ఘంటానాదమును వినుటకు లోనౌట యెంతయు పరితాపకరము.



* దివ్యశక్తిసంపన్నులని వాడుగుటచే ఈశ్వరునకున్న 'పేళ్ళు'ను తగియుండునని కొందరనవచ్చును గాని, క్షుద్రపూజలెన్నటికిని ఈశ్వరప్రీతికరములు కావు.

The vegetable world supports wise men. (The Sama Veda)

N. R.

ఓమ్.

శ్రీ సుజ్ఞానచంద్రోదయము—౭వ కళ.



పరోపకారము.

మానవజన్మమెత్తినందుకు సార్థకముగా ఈశ్వరవిభూతియగు జంతుకోటికి సహాయము చేయుచుండవలయును. ఇట్లుచేయు సహాయమునకే పరోపకారమని పేరు.

ఉపకారముచేసినవారి కుపకారముచేయుట సామాన్యమనియు; అపకారికుపకారము చేయుటయే మహాత్ముల లక్షణమనియు; ఉపకారము చేసినవారి కపకారము చేయుట నీచుల లక్షణమనియు పెద్దలు వచింతురు. అపకారము చేసినవారి కుపకారముచేయుటట్లున్నను, ఆపత్కాలమునందు తనకు సహాయముచేసి నిలువనీడ గల్పించియిచ్చిన వారికే యపకారముచేయ సమకట్టెడి దురాత్ముల నేమనవచ్చును.

శ్లో॥ ప్రథమవయసిపీతం తోయమల్పం స్మరంతః ।
శిరసినిహితభారా నారికేళానరాణాం ॥
దదతిజలమనల్పం స్వాదుతజ్జీవనాంతం ॥
నహికృతముపకారం సాధవోవిస్మరంతి ॥

తా॥ నారికేళ వృక్షములకు (కొబ్బరిచెట్లకు) బాల్యమునకొంత నీరుపోసియుండగా నద్దానిసది (జ్ఞప్తియందుంచుకొని) తాను పొందిన యుపకారమును శిరంబున ధరించి, మధురంబును

అధికంబును నగు జలంబును, జీవితాంతవఱకును ఒసగుచున్నది. సాధువులు తమకుజేసిన యుపకారమును యెన్నటికిని మరచిపోరు.

ఇట్లు జడపదార్థములాదిగాగల వృక్షజాతులునయితము పరోపకారమును సూచించుచుండగా, వివేకముగల "మానవులు" కృతఘ్నులై చరించుట మిక్కిలి శోచనీయము *

పరశ్రేయోభిలాష.

పరశ్రేయోభిలాషయనగా, ఇతరులకు మేలుకలుగవలెనని దలంచుట; ఇతరుల సంపద్వైభవ కీర్తి ప్రతిష్ఠలనుజూచి సంతోషముజెందుట, మొదలగు సద్గుణరాశికి పరశ్రేయోభిలాషయని పేరు. ఈ దివ్యగుణము కలుగుట మిక్కిలి యరుదు. ఇతరగుణ

* లగ్గుచేసినవారికి యొగ్గుచేయు విశ్వాసఘాతుకులకంటె నీచులీ జగత్రయంబు యందెక్కడను గానరారని తాత్పర్యము.

శ్లో॥ నకించిత్పర్వతాభారం నభారంసప్తసాగరం ।
స్వామిద్రోహమిదంభారం భారంవిశ్వాసఘాతకం ॥

తా॥ నాకు పర్వతములు మోచుటొక భారముకాదు; సప్తసముద్రములను భారముకాదు. స్వామిద్రోహులను మోచుట భారముగానున్నదిగాని, విశ్వాసఘాతకులను భరించుటమిక్కిలి కష్టతరముగానున్నదని భూదేవి సూచించినయున్న

One good action, one temptation resisted and ove come. One sacrifice of desire or interest purely for th sake of conscience will prove a cordial for weak and lo spirits (Paley)

ఒరులకుపకారము చేయకున్నను కొదవలేదు, అపకారము చేయకుండినంజాలు

Help if you can; If you cannot fold your hands a stand by and see things, go on do not injure if you ca not help. (Vevakananda శ్రీ వివేకానంద

ములెన్నియున్నను పరశ్రేయోభిలాష లేనిదే వ్యర్థమగును. ఇతరులచే తమకు సదా మేలే కలుగవలెనను వారు ఇతరుల శ్రేయస్సును కోరవలెను*

మన మూలపురుషులైన "ఆర్యులు" సర్వకాల సర్వావస్థల యందును పరుల క్షేమముకొఱకే పాటుపడుచుండిరి. వారేకార్యము చేయుటకారంభించినను "స్వస్త్యస్తు సదాం సన్మంగళానిభవంతు సర్వేజనాస్సుఖినోభవంతు" అని సర్వజనులును సౌఖ్యముగానుండవలెనని కోరుచుండిరి.

శ్రీరామపట్టాభిషేక, సీతాకల్యాణ, గిరిజాకల్యాణ ములాది గాఁగల సర్వకార్యములయందును, ప్రారంభమందు 'స్వస్తి' యనక నుపక్రమింపరు. పారాయణాంతవచనము—

శ్లో॥ స్వస్తిప్రజాభ్యః పరిపాలయంతాం। న్యాయ్యేనమార్గేణ మహీం మహీశాః॥ గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తునిత్యం లోకాస్సమస్తా స్సుఖినోభవంతు॥ కాలేవర్షతుపర్జన్యః పృథివీసస్యశాలినీ॥ దేశోయం క్షోభరహితో బ్రాహ్మణాః† స్సంతునిర్భయాః॥ అపుత్రాః పుత్రిణస్సంతు పుత్రిణస్సంతు పౌత్రిణః॥ అధనాస్సధనాస్సంతు జీవంతు శరదాంశతం॥

* Do to other, as you wish them to do unto you.
అని యొకజ్ఞాని వచించెను.

"నీకు మేలుకలుగవలెనని నీవితరులకు మేలుకలుగఁజేయుము" అని శివానందులు వచించిరి.

తే॥ ఒకపరోపకారంబు చేయుటకంటె కాదె॥ ఇలపయినిజన్మమెత్తిన ఫలము మనకు॥
గాన మనమెల్లఁ జాతకర్తైన ధరణి॥ పరులకుపకార మొనరింపవలయుఁ జూవె॥

† బ్రాహ్మణులు సుఖముగానుండిన యెడల న్యాయోర్వాదులనుంచే లోకమునకు

అని (వారి) అమృతవాక్యములతో నాశీర్వాదము చేయుచుండిరి. ఈ కాలమందును అట్టి కార్యములు జరుగుచున్నవికాని, ఆశీర్వచనములు ఫలించుట అపూర్వము *

పరశ్రేయోభిలాష.

1. పరశ్రేయోభిలాషకొఱకై పూర్వ మీశ్వరుడు లోకమునెల్ల భస్మముచేయుగడగిన విషమును పానముచేసెననియు;
2. బలిచక్రవర్తి పుత్రుడగు బాణాసురునింట కావలికాచినాడనియు;
3. అర్జునునకు పరమపవిత్రమయిన పాశుపతాస్త్రి మిచ్చెననియు;
4. మార్కండేయునకు చిరంజీవిత్వ మొసగెననియు;
5. విష్ణుమూర్తి బలిచక్రవర్తియింటి వాకిట కావలికాచెననియు;
6. దేవతలకొఱకై యనేక మానవావతారముల నెత్తెననియు;
7. పాండవులకొఱకు ధూతకృత్యము (రాయభారమును) నల్పెననియు;

సదా మేలుకలుగుననియు, లోకులు నిరంతరసౌఖ్య మనుభవింతురనియు "సర్వం బ్రహ్మమయం నహికించిదన్యం" అను మహావాక్యార్థమును నెఱింగిన బ్రహ్మవేత్తలు సుఖముగానుండిన (అనగా నిర్విఘ్నముగా జపతపములాచరించుచుండిన) వారి మహిమచే సర్వజంతువులును సుఖించుచుండుననియు గ్రహించవలయును.

* సత్కార్యములయందు (కేవల) భక్ష్యభోజ్యాదులచే కడుపునించుకొనుటకంటె సద్వాక్యములచే కడుపునించుకొనుట శ్రేష్ఠము.

Instead of devoting our attention to the filling up of our bellies with all sorts of sweets and other things let us think of filling up our hearts, with good thoughts.

N. R.

ర్జునునకు సారధ్యముచేసెననియు;
ృష్ణమూర్తి గో, గోప, గోపికా సంఘరక్షణమునకై గోవర్ధన
ర్వత మెత్తెననియు;
ారెడటుకులను గ్రహించి ప్రీతితో కుచేలునకు మహదైశ్వర్య
ుల నిచ్చెననియు;
ధీచి దేవతల మేలుకోరి తనదేహ మర్పించెననియు;
శిబిచక్రవర్తి తన దేహమునందలి మాంసమును గోసియిచ్చి
పోతమును రక్షించెననియు;
ఋష్యశృంగుడు దశరధునకై మిక్కలి కష్టపడి పుత్రకామేష్టి
యజ్ఞమును కావించి సంతానముకలుగజేసె ననియు;
శరధుడు తన దేశహితార్థమయి శంబరునితో పోరెననియు;
ర్మపుత్రుడు అరణిని పోగొట్టుకొన్న బ్రాహ్మణునకు అభయమి
ు బహుకష్టములఁజెందెననియు;
న్నాశ్రయించిన శునకమును దేవలోకమునకు దీసికొని వెళ్ళె
ియు;
ర్ణుడు తన కవచకుండలముల నిచ్చెననియు;
ర్జునుడు గంధర్వుని రక్షింపనెంచి కృష్ణమూర్తితో సయితము
రెననియు;
హస్పతి యింద్రునకై తాననేక కష్టముల ననుభవించెననియు;
చుడు దేవతలమేలునకై మృతసంజీవనీవిద్యను గ్రహింపఁబో
ి పడరానిపాట్లు పడెననియు మన పురాణములయందను దిన
ు చూచుచున్నాము.

ఇట్లనేకులు నారు పలుకష్టములం జెందినది పరశ్రేయో
కాంక్షకుగాక మరెందుకు.

ఒకవేళ పురాణవాక్యములు బహు పురాతనములు వాటికి (limitation) అంతగా వాయిదా తీరిపోయినదని యోచించినను, ఇటీవలివారుకూడ నామార్గమునే యనుసరించినారు. మహాత్ములైన జయదేవ, కబీరు, తులసీ దాసాది భక్తులు మిక్కిలి కష్టపడి గొప్పగ్రంథములవ్రాసి నీతిబోధించినది పరశ్రేయమున కేకదా? కావున పరశ్రేయోభిలాషకలవారై యుండవలయును

మిత్రలక్షణము.

తల్లి, తండ్రి, అన్న, తమ్ముడు భావ, మరిది, అక్క, చెల్లెలు మొదలగు బంధువులెల్లవారికంటెను "మిత్రుడు" శ్రేష్ఠమని భారత భాగవతాది మహా గ్రంథములయందు విపులముగా వర్ణింపబడియున్నది.

శ్లో॥ దదాతిప్రతిగృహ్ణాతి గుహ్యామాఖ్యాతిపృచ్ఛతి ।
భుక్తేభోజయతేచైవ షడ్విధంమిత్రలక్షణం ॥

అనగా, ఇచ్చుట (సహాయముచేయుట) తీసికొనుట (సహాయముజెందుట) తన ఏకాంతమును (కష్టసుఖములను) చెప్పుట (మిత్రుని) కష్టసుఖములను విచారించుట. మిత్రునింట భుజించుట (మిత్రునకు) భోజనమిడుట అను నీయారును సన్మిత్రలక్షణము.

విశ్వాసహీనులగు నూగుఱు మిత్రులుండుటకంటె సన్మిత్రుడొక్కడే చాలును.

True happiness consists not in a multitude of friends but in their worth and choice (Ben Jonson

కం॥ తనసిరినారవభాగము
చనువుగసద్ధర్మమునకు, సన్మిత్రులకున్ ।
తనబంధువులకునొసగని
ధనవంతుడుపాపిగాక ధన్యుండగునె ॥ (మిత్రగుణదీపిక

అనుట వలన ధనవంతుడు యోగ్యులైన మిత్రులకును సజ్జను లగు బంధువులకును యుక్తకాలమున సహాయముచేయవలయును*

సెచ్చరిక.

తే॥గీ॥ సఖుడు లేనప్పుడాతని, సతినిజూచి ॥
మాటలాడుట తనియెడ, మర్మమిడుట ॥
శుష్క వాదములొనరించి, శోచమొందు ॥
నట్లుచేయుట మిత్రుని, పట్లదగదు ॥

"యత్రమిత్రత్వమిచ్ఛంతి, తత్రత్రీణినకారయేత్" అను పెద్ద లవాక్యమును గమనించి మిత్రత్వమున జాగరూకతగలిగి నిర్మలము గా ప్రవర్తించవలెను.

కపట మిత్రులు.

శ్లో॥ పరోక్షే కార్యహంతారం ప్రత్యక్షేప్రియవాదినం ।
వర్జయేత్తాదృశంమిత్రం విషకుంభంపయోముఖం ॥

తా॥ దూరమున గార్యమునుచెఱుచుచు, ఎదుట ప్రియముగా మా టలాడుచున్న మిత్రుని, కంఠమునందునను విషమును పైన పాలునుగల కడవను విడుచునట్లు త్యజించవలెను.

సంప్రాప్త.

మ॥ నినవాదంబులు పెక్కునేర్చినను హారాజేశులన్ గొల్చినన్ ॥
అసహాయంబున శూరుడై గెలిచినన్ అంబోధులంఘించినన్ ॥
వెనతోమంత్రములభ్యసించిన మహావిద్యల్ ప్రచారించినన్ ॥
నోనటన్ వ్రాసినవ్రాలకన్నగలదే నూరేండ్లుచింతించినన్ ॥

* A friend in need is a friend indeed.
"చెడి చెలికానిఁజేరవలెను" అని లోకోక్తి.

ఏ విద్యనేర్చినను, ఎట్టివారిని గొల్చినను, ఏలాటి శత్రువును జయించినను, సముద్రమును దాటినను, ఎన్ని మంత్రములుచ్చరించినను, ఎన్ని నేర్పులు నేర్చినను అన్నియు నొసటవ్రాసిన వ్రాతనతిక్రమించి యుండజాలవని చెప్పబడుచున్నది.

శ్లో॥ హరిణాపి హరేణాపి బ్రహ్మణాపి సురైరపి ॥
లలాటలిఖితారేఖా పరిమార్ష్టుంనశక్యతే ॥

అనగా తలవ్రాలును మరిచివేయుటకు హరిహర బ్రహ్మాందాదులకు శక్యముకాదనుట.

ఇటుల ఏవిషయమునుగురించి వ్రాయునప్పుడా విషయమునకు గౌరవము కలుగునటుల వ్రాసియుండు ప్రమాణములను చేకొని* తలవ్రాతయెట్లుండిన నట్లగునని కొందరు నిరుత్సాహముజెందు చుందురు.

సోమరితనము.

ఇటుల నిరుత్సాహముజెందియుండువారలు ఏసత్కార్యమునకును బూనక మాటిమాటికిని, తలవ్రాత తలవ్రాత యని చెప్పుచు ననేకులను నిరుత్సాహపరచు చుండుట మిక్కిలి పరితాపకరము. కూర్చున్నది, లేచునది, నిద్రించునది మొదలగు సర్వమును తలవ్రాతే యగునా? అట్లైన నీ తలయందెన్ని పుక్కలు వ్రాయబడ్డను అను విషయమును విచారించునెడల, "అవశ్యమనుభోక్తవ్యం కృతంకర్మ శుభాశుభం" అను వాక్యము తేలుచున్నది.

పూర్వకర్మము.

బ్రహ్మాయేనకులాలవన్నియమితో బ్రహ్మాండభాండోదరే ॥
విష్ణుర్యేనదశావతారగహనే క్షిప్తోమహాసంకటే ॥

* పురాణములయందు శివుడే పెద్ద విష్ణువే పెద్దయని వ్రాసియుండునట్లు ఒక్కొకచోట నొక్కొక విషయమునకు ప్రాధాన్యము యివ్వబడినది

రుద్రోయేనకపాలపాణిపుటకే భిక్షాటనంసేవతే ॥
సూర్యోభ్రామ్యతి నిత్యమేవగగనే తస్మైనమఃకర్మణే ॥

కర్మమునకు బద్ధులై బ్రహ్మ విష్ణు మహేశ్వరాదులే కష్టపడు చుండగా, నిక మానవులెంతవారు? అను విషయము వ్యక్తమగు చున్నది. అట్లు పూర్వకర్మము అనుభవింపవలసినదే యైనను, ఈ జన్మమందే గాని యనుభవించి యిక ముందు జన్మమునకైనను పూర్వ కర్మములేకుండునట్లు చేసికొనుటయే ముఖ్యకర్తవ్యముగదా? పూర్వకర్మమనగా, తొలిజన్మమున మనము చేసినదేకదా (1) అటులనే "పూర్వైతిపూర్వః" అనునట్లు నదీప్రవాహమువలె నిరంకుశముగా పోవుచున్నది. దీనికి నియమమే యుండదు; కావున పూర్వజన్మకర్మము అనుభవించుచు, మరల (యిప్పుడు) నూతనకర్మము చేయక సాక్షీభూతకలిగి సర్వకర్మములను ఈశ్వరార్పణముగా జేయుచు ఫలాపేక్షలేక జాగరూకతకలిగి ప్రవర్తించవలయును.

శ్లో॥ యజ్ఞార్థాత్కర్మణోన్యత్ర లోకోయంకర్మబంధనః ।
తదర్థకర్మకౌంతేయా ముక్తసంగమాచర ॥ (శ్రీభగవద్గీత)

ఓయీ, అర్జునుడా! భగవద్విషయమైన కర్మము దక్క తక్కిన కర్మము బంధకమయినది. భగవదర్పితమైన కర్మమును ఫలకాంక్షలేనివాడై నీవు ఆచరింపుము. అన్నిటికిని పూర్వజన్మ కర్మమని నిరాశజెంది సోమరులై యుండరాదు. సర్వానర్థములకును

(I) Man is his own builder his own destroyer, no unjust fate impelse him, no outward evil smites him no unearned blessings light upon him. That which comes to him is of himself. He cannot receive that in which his mind has no part be it good or evil N. B

సోమరితనమే మరణము (1) గృహస్థుని మనశ్శాంతినాశనము, మా ర్కండేయునకు చిరంజీవిత్వమును, సావిత్రికి నాథుని ప్రాణమును, స్వప్రయత్నముచేతనే లభించెను.

తే॥గీ॥ తనకు తానెల్లప్పుడు ధీరత్వమునుచేత ॥
నెఱచి తే స్వరాజ్యకాంక్షలు నెఱవేఱు ॥
విడిచి తే ధైర్యమున్మృతిరావునివ్వనకు ॥
నిశ్చితార్థంబు వదలక నిర్వహింపు ॥

పరియత్నించిన సత్కార్యములుగా ఫలించునవి గనుక సత్కార్యములను సాధించుట పవిత్రాత్ముల లక్షణము. దీనికి భగవద్గీత సాక్ష్యము;—

శ్లో॥ ఉద్ధరేదాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్ ॥
ఆత్మైవహ్యాత్మనోబంధు రాత్మైవరిపురాత్మనః ॥

తా॥ తన్నుతానే ఉద్ధరించుకొనవలయును. తన్ను తాను చెఱచు కొనరాదు. తనకు తానే బంధువు. తనకు తానే శత్రువు అని చెప్పబడినది కావున తనశ్రేయస్సును తానే యభివృద్ధిచేసికొనవలయును *

సంకల్పశక్తి.

మనస్సు ప్రకృతికి సంబంధించినది. ప్రకృతియందు ఆత్మ యొక్క జ్ఞానభావ ప్రతిబింబమే మనస్సు. ఆ ప్రతిబింబము ...

(I) If poverty discouragement anger, selfishness and ignorance, live in one man, (Then) his name is sluggard S. S

* ప్రయత్నముచేత నన్నిటిని సాధింపగలను. ... ముందు తీసారి ... తో ...

The first time I studied the phylosophy, I found it very difficult, the second time I found it something difficult, the third time I found it no difficult. S. S.

దగులుటవలన తత్ప్రతిభావము చెలుసు ప్పమైన మనస్సున మార్పుల ను గలుగజేయును. అట్లు మార్పుకలుగ ... నూతనభావము. అదనర కే మనస్సునుండిన భావముతో గలసి, రెంటియొక్క సమ్మే ళనభావము సిద్ధమగును. దీనికే సంకల్పమని పేరు. ఇట్టి సంకల్ప తరంగములు మనస్సున నాటుకొని దానియొక్క స్వరూపమున మా ర్పులు కలుగజేయుచుండును. ఈ సంకల్పశక్తి సర్వకార్యకర ణాభిప్రాయములకు మూలమై యున్నది.

సంకల్పమే పునర్జన్మకారణము.

ఇట్లు జీవితకాలమంతయు చిత్రవిచిత్ర గతులనుండునట్టి సంక ల్పము, అంత్యకాలమునందే విధముగానుండునో ఆ విధముగానే మ రుజన్మము కలుగుచున్నదని విశదమగుచున్నది (1)

శ్రీభగవద్గీత.

శ్లో॥ అంత్యకాలేచ మామేవ స్మరన్ముక్త్వా కళేబరం ।
యః ప్రయాతిసమద్భావం యాతినాస్త్యత్రసంశయః ॥

తా॥ ఎవ్వడు మరణకాలమందుగూడ నన్నే స్మరించుచు శరీరము
ను విడుచుచున్నాడో వాడు నా స్వరూపమును పొందుచు
న్నాడు. ఇందుకు ఎంతమాత్రమును సందేహములేదు.

శ్లో॥ యంయంవాపిస్మరన్భావం త్యజంత్యంతేకళేబరం ।
తంతమేవైతికౌంతేయ సదాతద్భావభావితః ॥

తా॥ కౌంతేయా! మనుజులు అంత్యకాలమునందు ఏ యే వస్తు

(I) Only the memory of feelings endures beyond the grave. For at the last it is the strong vital impress, that speeds the heavenly message and the pure earth affections indent themselves, most deeply on the soul.—Edward E. Purintow. N. R.

వును స్మరించి శరీరమును విడుచుచున్నారో వారు ఆయాస్వ రూపములనే బొందుచున్నారు.

అని భగవద్వాక్యము కలదు. కావున ఎప్పుడును సత్సంక ల్పమేకలిగి యుండవలయును.

"ప్రాణప్రయాణసమయే కఫవాతపిత్తైః। కంఠావరోధనవిధౌ స్మరణంకుతస్తే" అనగా ప్రాణోత్క్రమణ సమయమునందు భగవన్నామ స్మరణ (సత్సంకల్పము) కలుగదు కావున మొదటినుండియు దాని నభ్యాసముచేయవలెను. (సత్సంకల్పము సద్గతికి మూలము)

జడభరతుడు.

పూర్వము జడభరతుండను మహాత్ముడు (రాజు) బహుకాలము రాజ్యభారంబుచేసి, పిమ్మట రాజ్యంబును ధనంబును యథా హారంబుగ తన పుత్రులకు బంచియిచ్చి, సకలసంపద్భరితంబగు గృహమును విడిచి, సాలగ్రామంబులకు నివాసంబగు, గండకీతీరంబున నున్న పులహాశ్రమంబు జేరి, తపోనిరతుండై విషయాభిలాషలవదలి శమాది షట్కసంపత్తిగలవాడై, పరతత్త్వానుసంధానపరుండై, సద్వ్రతంబుధరించియుండి యొకనాడొక (హరిణి) జింకపిల్ల, మృతజననియై పలవరించుటనుజూచి మిక్కిలిజాలిజెంది, యా హరిణపోతంబును దన యాశ్రమంబున నుంచుకొని మిగుల ప్రీతిపూర్వ లాలనంబు సేయుచు పోషించుచుండెను. ఇట్లు కొంతకాలంబునకు క్రమక్రమంబున దానియందలి యనురాగ మధికముకాగా, నతనికి తపస్సు ఈశ్వరారాధన మొదలగు విహితకర్మంబులన్నియు సన్నగించి, యతనిహృదయారవిందంబున నెలకొని యున్న భగవదాకార మంతర్థానమై యచ్చోట జింకపిల్లయొక్క బింబము స్థిరంబుగ నిలిచె. ఇట్లుండ కొంతకాలంబునకు భరతునకు అంత్యకాలము సంప్రాప్తంబై

యశమత్కారి . . . . న సయితమా హరిణస్మరణ జేయుచు దేహమును విడచి, తాన "రెండవజన్మమున జింకయై" బుట్టి పూర్వా కృత సుకృతవిశేషంబున "పూర్వజ్ఞానంబుకలవాడై" తన మృగజన్మ కారణం బెఱింగి మిక్కిలి వ్యథజెంది,—

ఉ॥ రాజులు ప్రస్తుతింపఁగ, రాజసమానుడనైతనూరాజులన్ ॥
రాజుల జేసి తాపసులు, రాజఋషీంద్రుడటంచుబల్కగా ॥
దేజమునొందియీహరిణ, దేహమునందలి ప్రీతిఁ జేసినా ॥
యోజసెడంగనేజెడితి, యోగిజనంబులలోన బేలనై ॥

అని చింతించి, మృగదేహత్యాగావసరంబు నిరీక్షించుచు సంగంబువి డిచి మౌనియగుచు తృణాహారుండై చక్రతీర్థంబుగట్టున కొంతకా లంబుండి యీ హరిణశరీరంబువిడచి, మరుజన్మంబున బ్రాహ్మణుండై పుట్టి, తీవ్రతపోనిష్ఠుడై ముక్తిఁ జెందె కావున అంత్యకాల సంకల్ప ము (స్మరణ) పునర్జన్మ కారణమగును *

గ్రామ వాసము.

ఈశ్వరసృష్టియందు చెప్ప నలవికాని కొండలు, బండలు, గు ట్టలు, మిట్టలు, వనములు, కనములు, పక్షులు, వృక్షములు, వంకలు, డొంకలు, పల్లెలు, పట్టణములు మొదలగు ననేక విచిత్రములున్నవి; అందు సంసారులు గ్రామములయందును, పట్టణములయందును వసిం చుచుందురు. అట్లు వసించుటలో గ్రామవాసము సుఖమా? పట్ట ణవాసము సుఖమా? అను విషయమును వివరించునెడ,—పట్టణ వాసులు గ్రామవాసమందలి తొందరల నెఱుఁగక, పట్టణవాసముకం

---

* సత్సంకల్పములను వాడుకజేయు వారి మనస్సు దుస్సంకల్పములను నిరాకరిం చును. ఎడతెగని యభ్యాసముచేత సంకల్పశక్తి వృద్ధియగును.

కే గ్రామవాసము శ్రేష్టమని వచించెదగు. ఇది యనుభవము కేలి యభిప్రాయము.

అంతరి కష్టసుఖములు

విచారించు నెడల గ్రామవాసమున రెండు సుఖములు గలవు. (కొన్ని గ్రామములవద్ద) విశ్రాంతికనుకూలించు, గుట్టలు చెట్లు గలవు. రెండవది జనసమ్మర్దము కొంత తక్కువగానుండును. ఇఁక కష్టములను విచారించిన నవి యనేకముగా నుండును.

1 విద్యావంతుడా, అధికుడా, అల్పుడా, పూర్వసేవ్యుడా, కాడా యను విషయమును ఏమాత్రమును గమనింపనంతటి యోగ్యతలేనియ వివేకులే విశేషముగానుందురు.

2. "కుగ్రామవాసః కులహీనసేవా" యను పెద్దలవాక్య మబద్ధముకాదు. కేవల రజస్తమోగుణగ్రస్తు లనేకులుండుటవలన నాగరికతగలవారికి వారిపొత్తు యేమాత్రమును పొసగదు.

3. శుష్కకలహములు, అల్పతస్కరములు, దుర్భాషలు, కోళ్ళ వ్యాజ్యములు, అల్పవిషయములకై కొట్లు-తిట్లు విశేషించి యుండును.

4. కొందఱు స్త్రీలు "నా రెమ్మలవలె" నడిచిపడిసినిలిచి దుర్భాషలాడుటయు, తద్వారా పురుషు లాకర్షింపఁబడి నోకరు తాకుట చే పిడిగ్రుద్దులు, అర్ధచంద్రప్రయోగములు, అర్జునవాద్యములు, ఘోరముగాకలిసి ఫాల్గుణమాస పౌర్ణిమ వలె నుండును.

5. గ్రామముమగుటవలన వారుచేయు అమ్మవార్ల యుత్సవములకు రమ్మని నిర్బంధపరచుటయు, అచ్చట ఘోరమైన జీవహత్యలు నడచునుగాన మేమురామని దయావంతులెవ్వరైన చెప్పినయెడల దా

దానినేమాత్రమునుగ్రహించక మీకుఁ“పదిమంది కావలెనా వలదా”
యని యప్పుడే పంచాయతులు కట్టుబాట్లు జేతురు.

6. చీమ చిట్టుమన్నను, దోమ దొట్టుమన్నను దానికప్పు
డే పంచాయతి జరుగుటయు, సత్కాలక్షేపమునకు సయితము నె
డమివ్వక మాటిమాటికి పిలుచుచు తొందఱబెట్టుచుందురు.

7. పారమార్థికచింతన కలనైనను లేని మూర్ఖశిఖామణు
లుచేయు దుష్కార్యములకంతయు దోడుపడవలెనని నిర్బంధించుట
యు అందులకొప్పకపోయిన లేనిపోని యిక్కట్లు బెట్టుటయుకలదు.

8. కుగ్రామమున నెవడైన నొక ఘాతకుడు ప్రసిద్ధిగానుం
డును. వాని మూలమున సజ్జనులకు పదేపదే కష్టములు సంభ
వించును.

9. గ్రామపారిశుధ్యము నేమాత్రమును గమనించక (ఆరో
గ్యశాస్త్రమునుగురించి యేమైనను కొన్ని విషయములను చెప్పుటకు
ప్రక్రమించిన) అవిద్యాంధకారమగ్నులందరును గొల్లున నవ్వుచు,
మా తాత ముత్తాతల కాలమునుండి లేని ఈవింతలెక్కడివప్పా
యని పరిహాసింతురు.

10. ధనమిచ్చినను పదార్థములేవియు దొరకవు ఒక్కొక
సమయమున బంధు మిత్రులుగాని మరి గొప్పవారెవరైనగాని వచ్చి
నప్పుడు కాసుకూడ చేయని అల్పపదార్థములును (బండ్లు) ను
దొరకక గొప్పకష్టము సంభవించును. పల్లెయందు పదికష్టములు
అను లోకోక్తి వ్యర్థముకాదు *

---

* పట్టణవాసులుకొందఱు భ్రమించి పల్లెటూళ్ళకువచ్చి మిక్కిలి శ్రమజెంది మ
రల పట్టణవాసమునకే వెళ్ళుచున్నారు. నాగరికతగల గొప్పవారికి గ్రామవాసము
పొసగదు.

పట్టణవాసము.

నాగరికతగల గొప్పవారనేకులును, వర్తకులు, ఉద్యోగస్థులు, విద్వాంసులు, కవులు, గాయకులు, పౌరాణికులు, [illegible], విద్యావతులగు యువతులు, పాఠశాలలు, న్యాయస్థానములు, సత్సంగమందిరములు, ప్రార్థనాసమాజములు, మరి యనేక సాధనములు విశేషించియుండుటవలన పట్టణవాసము [illegible] మంచిదేయగును* పల్లెటూళ్ళవారివలె పట్టణవాసులు (సాధారణముగా) మాటిమాటికిని న్యాయస్థానములకు వచ్చరు. [illegible] కలుగు దండన ఖండన లప్పుడప్పుడు చూచుచుండుటచే పట్టణవాసులకు భయభక్తులు కలుగుటకు కారణము గలదు.—[illegible] గుఱ్ఱము నాకాలు త్రొక్కెనను [illegible] కుండునటుల పట్టణవాసులుండరు. పట్టణవాసులు‡ సాధారణముగా నేదైన నొక వృత్తియందు చేరియుండువారగుటచే [illegible] కార్యములయందు నిరతులైయుందురు. "[illegible] పట్టణ[illegible]" అని కన్నడభాషయందొక లోకోక్తి కలదు. అంతమాత్రమున [illegible]

---

* 'పల్లెటూళ్ళయందుగల కష్టములుకొన్ని పట్టణములయందుగూడ [illegible] తన్నివారణోపాయములు పెక్కులుగలవు

† సోమరులు పట్టణములందును కొంత యుండవచ్చునుగాని [illegible]

‡ పల్లెటిగ్రామములలో కాపురము చేయుచు మాధ్యమిక [illegible] లకు దాసులయి, యల్పపుసిరిం బ్రకటించుకొను వెంగలులని [illegible]............ (సుదర్శని)

పల్లెటూళ్ళయందుండువారిలో ననేకులయందీ దురభిమానము [illegible]ండుట నిశ్చయము. సుదర్శనిపత్రికాధిపతిగారి లోకానుభవమెంతయు [illegible] యున్నది. (గ్రంథకర్త)

ములున్నను గుణావగుణములు విశేషించి యుండును. (పండితులు ఈట్టిద యను నింకను చక్కగా విశదీకరింపవలెగాక)

వనవాసము.

"ఏకో వాసః పట్టణే వా వనే వా" అని పండితోక్తికలదు ||

(అర్థము) పట్టణమందైనను పట్టణముపైనను (ఒక చోట) వసించవలెన ను అని కొందరును; పట్టణమందు వసించినను వనమందు వసించి నను అంతయు నొకటే (భేదములేదు) అని కొందఱు ను చెప్పుచున్నారు. ఐహికసుఖములను త్యజించి పారమా ర్థికానందమును గోరువారు వనమున వసింతురు.

కం|| జనులెల్లను సేవింపగ

దినములు ... ఫల ... , దినగు ... |

... నున్న ...

వనములలోనున్న ..., ... || (భాగవతము)

అను సద్వాక్యప్రకారము మనోనిగ్రహముగలవారు ఎచ్చో టనున్నను చింతలేదు. చపలచిత్తులు ఎచ్చటనున్నను ప్రమాదమే కలుగును. మహాత్ములకు వనవాసము పరమానందదాయకము గా నుండును ... ... మెలగుటకంటె వనవాసమే శ్రేష్ఠమని పెద్దలు వచింతురు.

నిత్యానుష్ఠానక్రమము.

శ్లో|| ముక్తసంప్రష్టమువలె ... నంతరం ||

గుదప్రక్షాళనం ... ముఖప్రక్షాళనంతరం ||

(గుణవంతులు ...) లోకమునం దున్నవారు మొదట పూజ ... మున్నది. అశుద్ధమును మొదట శుద్ధిచేసి కదా పిదప ముఖప్రక్షాళనము చేయుదురు:—ఇట్లుండ లోకమున

ఖల దౌర్జన్యమునకు భయపడి వారిని పూజింపవలసియున్నది. కే నిబంధపురస్కారమని పేరు * ఏదైన నొక కార్యసాధనలు, లేక భయపడియో అపాత్రులను పురస్కరించవలసియున్నది.

౨౭ గుణగ్రహణము.

"హంసోయథాక్షీరమివాంబుమిశ్రం" అను వాక్యమనను సరించి, ఎచ్చోట సుగుణముగలదో దానినే గ్రహించవలయును. "యథాధేనుసహస్రేషు వత్సోవిందతిమాతరం" అనగా "వేయి ఆవులమధ్యనుండు తనతల్లినే వత్సముకనిపెట్టునట్లు" వేయి మందిమధ్యనుండు నొక గుణవంతునే గ్రహించవలెను. గుణగ్రహణముచేయక వేషములజూచి భ్రమించుట నిష్ప్రయోజనము.

శ్లో॥ గుణేషుక్రియతాంయత్నః । కిమాటోపైఃప్రయోజనం ॥
విక్రీయాంతేనఘంటాభిః । గావఃక్షీరవివర్జితాః ॥

తా॥ గుణగ్రహణమునకై ప్రయత్నము చేయబడునుగాని వేషములతో ప్రయోజనములేదు. పాలులేనిగోవులు గంటలచే నలంకరింపఁబడినను ప్రయోజనములేదుగదా? యని పెద్దలయభిప్రాయము.

మూర్ఖుల పట్టుదలలు.

ఎద్దును తిద్దవచ్చును, మొద్దును తిద్దవచ్చును మూర్ఖుని తిద్దుట కష్టతరము. "తానుమునిగినదే గంగ తానువలచినదే రంభ"

---

* సాధారణముగా నిప్పుడిట్టి పురస్కారములే విశేషించి లోకమున జరుగుచున్నది.

Those who speak against the great do not usually speak from morality but from envy.

అనగా గొప్పవారినిఁ బురస్కరింపక దిరస్కరించువారు తమ యసూయాగుణముచే నట్లుచేయుదురేకాని గొప్పవారిగుణము ననుసరించికాదు.

యని సాధించుచు పెద్దలవాక్యమును పాటింపని మూర్ఖుల పట్టుదలలు నివారింపఁదగినవి కావు.

దీనినే భర్తృహరి తన నీతిశతకమునందు;—

శ్లో॥ శక్యోవారయితుం జలేనహుతభుక్ । ఛత్రేణసూర్యాతపో ॥ నాగేంద్రోనిశితాంకుశేన సమదోదండేన గోగార్దభౌ ॥ వ్యాధిర్భేషజ సంగ్రహైశ్చ వివిధైర్మంత్రప్రయోగైర్విషం ॥ సర్వశ్యౌషధమస్తిశాస్త్రవిహితంమూర్ఖస్యనాస్త్యౌషధం ॥

తా॥ జలముచేత నగ్నినివారింపవచ్చును; గొడుగుచేత ఎండను వారింపవచ్చును; అంకుశముచేత మదపుటేనుగను వారింపవచ్చును; దండము* చేత గోవును గర్దభమును వారింపవచ్చును; ఔషధములచేత వ్యాధినివారింపవచ్చును; మంత్రములచేతవిషమును వారింపవచ్చును. ఇట్లు శాస్త్రమునందన్నిటికిని ఔషధములు చెప్పబడియున్నదిగాని "మూర్ఖునకు" ఔషధము ఏ శాస్త్రమందును చెప్పబడియుండలేదు అని వచించెను. మూర్ఖుల పట్టుదలలు వారించుట కష్టసాధ్యము కావున వారితో మైత్రి సజ్జనులకు పొసగదు.

నిష్కారణ శత్రువులు.

శ్లో॥ మృగమీనసజ్జనానాం। తృణజలసంతోషవిహితవృత్తీనాం ॥ లుబ్ధకధీవరపిశునా నిష్కారణ వైరిణోజగతి ॥

---

* "దండం దశగుణంభవేత్" అని పండితోక్తి

శ్లో॥ విశ్వామిత్రాహిపశ్వాదీన్ వారయేదప్పుకర్దమే ।
అంధీతమస్యవార్ధక్యే దండం దశగుణంభవేత్ ॥

శత్రువులు, కుక్కలు పాములు, శత్రువులు, పశ్వాదులు అనువాటి బాధనివారించుటకును; నీళ్ళు, బురద, గ్రుడ్డితనము, చీకటి, ముదిమి అను వాటియందును (దండము) 10 విధములుగా ఉపయోగించును.

తా॥ కసువుతిని జీవించునట్టి మృగములకు ....లును, జలముచే బ్రదుకు మత్స్యములకు బెస్తలును, సంతుష్టచిత్తులగు సజ్జను లకు దుర్జనులును జగమునందు కారణములేని శత్రువులు. (అనగా దుర్జనులెప్పుడును సజ్జనులను చెఱుచుటకై ప్రయ త్నించుచుందురు కావున .... మైత్రిచేయరాదు)

సరళప్రవర్తనము.

"ఉదారచరితానాంతువసుధైవకుటుంబకం" దైవభక్తి, ధర్మ బుద్ధి, కార్యనిర్వాహకత్వము, అనూనదీనవత్సలత, ...నక్షమ, నిరంతరసచ్చింత మొదలగు సద్గుణపుంజరంజితులగు ఉదారచారిత్రు లకు విశ్వమంతయు స్వకుటుంబమేయగును. ఒరుల కష్టములను భావించి, శక్తికొలది వారికి సహాయముచేయుచు ఆపత్కాలమున ధైర్యము విడనాడక, సంపత్కాలమున విఱ్ఱవీగక కలిమిలేములయం దు సమబుద్ధికలిగి కపటమాయోపాయములను కలనైన దలంచక దేశకాలపాత్రతలనెఱింగి ప్రవర్తించు నిర్మలాత్ముల సన్మార్గ సదభిప్రా యములకు "సరళప్రవర్తన" మని పేరు.

మహనీయచారిత్రులైన మాంధాత, రఘు, శిభి, హరిశ్చంద్ర, రంతిదేవాదులీమార్గమునే యనుసరించి శాశ్వతకీర్తి గాంచి నిత్యా నందవైభవమును కొల్లలాడిరి * సరళప్రవర్తనము సర్వలోక భద్రము

సత్సాంగత్యము.

మహనీయుల ప్రాపునాశ్రయించి యచేతన వస్తువులు సయి తము పూజార్హములగుచున్నవి ప్రాణతుల్యులైన బంధువులున రథగజతురగాది చతురంగబలమును గొప్పరాజ్యాధికారమును స్వర్గా దిభోగములును మరియనేక సంపదలును లభింపవచ్చునుగాని సాధ

* Noble men are rarely found ine th. world. S S.

సాంగత్యము లభించుట బహుదుర్లభమని పెద్దలు వచించియున్నారు. అట్టి సాధుసాంగత్యమువలన లభింపని దేదియునులేదు.

శ్లో॥ కల్పద్రుమః కల్పితమేవసూతే ॥
సాకామధుక్కామితమేవదోగ్ధి ॥
చింతామణి శ్చింతితమేవదత్తే ॥
సతాంహి సంగస్సకలం ప్రసూతే ॥

కల్పవృక్షము సంకల్పించిన దానినే యొసగును. కామధేనువు కోరినదానినే యిచ్చును చింతామణి తలంచిన దానినే యొసంగును;—సత్పురుషుల సాంగత్యము సమస్తమును కలుగజేయుచున్నది కావున నీసంసార సాగరమును తరింపగోరువారికి సాధుసాంగత్యము 'తెప్ప' వంటిది.

శ్లో॥ సత్సంగత్వే నిస్సంగత్వం । నిస్సంగత్వే నిర్మోహత్వం॥
నిర్మోహత్వే నిశ్చలతత్వం । నిశ్చలతత్వే జీవన్ముక్తిః॥భజ॥ *
(శ్రీ శంకరాచార్యులు)

---

* సత్పురుషుల సాంగత్యమువలన సత్ప్రవర్తనము పట్టుపడును; దుస్సాంగత్యము వలన దుఃఖము కలుగును; అన్నిటికిని సాంగత్యమే కారణము.

Let a man enter upon any evil course and at once he will find himself, by the law of his nature in the company of those who have adopted the same course. Let him enter upon any good course and by the same law. He will become associated with the doers of that good.

(The light of reason)



ఓమ్.

శ్రీసుజ్ఞానచంద్రోదయము—౨వ కళ.



భయములేనివారెవరు.

మొదట భయమనగా నెట్టిదో విచారించునెడల, అజ్ఞానమే భయమని పెద్దలవాక్యమువలన విశదమగుచున్నది;—అట్టి అజ్ఞానాంధకారమును సుజ్ఞానముచే నివారించుకొని యుండువారే భయములేనివారు.

భయసంకులపంకమునకు జ్ఞానులు సూర్యునివంటివారు.

శ్లో॥ భోగేరోగభయం కులేచ్యుతిభయం విత్తేనృపాలాద్భయం॥
మానేదైన్యభయం బలేరిపుభయం రూపేజరాయాభయం॥
శాస్త్రేవాదభయం తపేంద్రియభయం కాయేకృతాంతాద్భ
యం॥సర్వంవస్తుభయాన్వితం భువినృణాం జ్ఞానీసదానిర్భయః॥

ఎల్లప్పుడును సుఖభోగములనుభవించువారికి వ్యాధివలనిభయము; సత్కులమందుఁబుట్టినవారికి ఆచారలోపమగునను భయము; ధనవంతులకు రాజులవలనను తస్కరులవలనను భయము; గౌరవముగలవారికెప్పుడు దైన్యముకలుగునోయను భయము; బలవంతులకు శత్రుభయము; సౌందర్యవంతులకు ముదిమివచ్చునని భయము; విద్యావంతులకు ఇతరపండితులవలని భయము; తాపసులకు ఇంద్రి

ఇట్టి సద్విద్య స్త్రీలకు అవశ్యకమా కాదా యనుట్లను విచారింప;—

గీ॥ విద్యవలననుదొలుతనువినయమబ్బు ।
వినయమున సర్వగుణములు వెలయుచుండు ।
వానిచే తనుపతిభక్తి పాదుకొనును ।
గావునను సుందరులువిద్యగరపవలయు ॥ (అ. స.)

అను సద్వాక్యప్రకారము స్త్రీలు విద్యనేర్చుట యావశ్యకము. అట్లైన నిప్పుడు కొందరు విద్యనేర్చిన స్త్రీలు దుష్ప్రవర్తకురాండ్రై యుండలేదా యనియు, విద్యలేనివారలు పతిభక్తి కలిగియుండలేదా యనియు కొందరు వాదింపవచ్చునుగాని; ఇంతమాత్రముచేతనే తక్కినవారెవ్వరును చదువవలసినదిలేదా?

(నీతిశాస్త్రమునందు) తెల్లవారలేచిన వెంటనే దంతధావన ముఖప్రక్షాళనాదులు చేయనివారు ఇతర విషయములందు విష్ణువుతో సమానులైనను వార్లను నేను పరిత్యజించెదనని, శ్రీదేవి వచించెనని యున్నది. ఇప్పుడు మనము చూచునట్లు సేకులు 12 ఘంటలవఱకును పండ్లుతోమకనేయుండువారు కలరు. అట్టివారలు మహదైశ్వర్యవంతులుగా నున్నారు. ప్రాతస్నానములు చేయుచు బహు పరిశుద్ధులుగా నుండువారు కేవలము దరిద్రులై యున్నారు. ఇంత మాత్రముచేత మెవరును ముఖముకడుగవలసినదే లేదనవచ్చునా కావున యేవో అపూర్వములుగానుండు విషయములను అన్నిటికి చేకొనరాదు.

స్త్రీలు నయ, వినయ, సౌజన్యాది సుగుణవతులు కావలసి యడల విద్యనేర్చియే తీరవలెను. మరియును (విద్యార్థులు శృంగార జావళీలు, బిల్హణీయము, సారంగధర చరిత్రము, తారా

శాంకవిజయము, వైజయంతీ విలాసము, శృంగార క్రీడలు మొదలగు విరాగులను సయితము సరాగులనుగా చేయు గ్రంథములను 'స్త్రీ' పురుషులెవ్వరును చదువరాదు.

గొప్ప నీతులను పాతివ్రత్య ధర్మములను బోధించెడి అనసూయ, శాకుంతలా సంవాదము, సత్యాద్రౌపది సంవాదము, పద్మావతీ చరిత్రము, దమయంతీ, సీత, ప్రభృతి సాధ్వీమణుల చరిత్రములు, నీతికథావల్లరి మొదలగు సద్గ్రంథములను పఠించుట. గొప్పవారిచే వచింపఁబడు ఉపన్యాసముల వినుట. స్త్రీ పురుషుల కత్యంత శ్రేయస్కరము. విద్యావంతులనేకులు దుర్మార్గముననే యున్నారు కదా యనగా, నది వారిగర్వము.

దీపము ప్రకాశముకలది. అట్టి దీపమువలన ననేకులు అంధకారమువలని బాధలను తొలగించుకొని సుఖముగానుందురు. మరికొందరు గర్వించి దానిచే తమ వస్త్రములనే కాల్చుకొందురు. అందుచేత నెవరికిని దీపమే కూడదనవచ్చునా; అట్లనుట యవివేకముదప్ప వేరుకాదు. మఱికొందఱు స్త్రీలకు విద్యయెందుకు ? వారలకు పురుషుల సేవవలననే ముక్తి కలుగునని వచించెదరు. పురుషసేవ అనగా పతిసేవ, శ్రేష్ఠంబనుట నిజమే యైనను, విద్యలేని స్త్రీలు సాధారణముగా మూఢవిశ్వాసములకు లోనై పతిభక్తియందసూయ కలవారై యుందురనియు, విద్యనేర్చిన స్త్రీలు అట్టి మూఢనమ్మకలను పాటింపక పతియందసమాన ప్రేమ కలిగియుందురనియు, నాగరికత గలవారి యభిప్రాయము.

ఒకవేళ స్త్రీలకు విద్యయనావశ్యకమే యైనయెడల పరమవిజ్ఞానసంపన్నులైన శ్రీరామానుజాచార్యాది మహానుభావులు స్త్రీలకుగూడ పంచసంస్కారాదులు కొన్నిటని నియమించియుండుటెం

దుకో;—గౌరీపంచాక్షరీ, లక్ష్మీ స్తవము, మొదలగు ననేకమంత్రము లను చక్రాంకితాధులను యెందుకు నియమించిరో తెలియకున్నది. విద్యలేని స్త్రీలకు ఇవన్నియు నెట్లు తెలియబోవును * అనేక వ్రతములు మంత్రములు స్త్రీలకొఱకు విధించియుండగా, స్త్రీ విద్య కూడదనుట యెట్టిమాట. విద్యలేనివారికి మంత్ర మెట్లురాగలదు. లేక ఇప్పటివారివలె గ్రుడ్డిపాటము చేయుటయని అర్థమా? పూర్వీకులు గ్రుడ్డిపాఠముచేయు నుద్దేశము యెంతమాత్రమును కలిగియుండలేదు "యోర్థవిత్సకలంభద్రమశ్నుతే" అర్థము తెలిసికొనుట అత్యావశ్యకమని పండితోక్తి. మరియును, వృత్రుని తంత్రిగ్నమైన "త్వష్ట" ఇంద్రుని చంపునట్టి పుత్రునిఁ జెందగోరి యాగముచేయుచు "ఇంద్రశత్రు" అను మంత్రమును అప్రయుక్తస్వరముగ నుచ్చరించినందువలన, ఆమంత్రము అర్థమున భేదపడి ఇంద్రునిఁ జంపునట్టి పుత్రుడు బుట్టుటకు మారుగా ఇంద్రునిచే వధింపఁబడునట్టి (వృత్రుడను) పుత్రుడు పుట్టెను (భాగవత శ్రీధరవ్యాఖ్యానము, ౬ స్కందము, ౯ అధ్యాయము, ౧౧వ శ్లోకము—) స్వర, వర్ణ, లుప్తమంత్రములు దోషావహములనియు; "యథేంద్రశత్రుస్స్వరతో ఉపరాధాత్"

(పాణినీశిక్ష—౫ ౨)

అని పాణినీ పతంజలి మొదలగు మహాత్ములు వచించియుండుటవలన, స్త్రీలకు మంత్రములెప్పుడు విధింపఁబడినవో అప్పుడు విద్య

* స్త్రీలు సర్వవైదిక కర్మములకును అర్హులగుటను గురించి, చిత్రదుర్గం హైస్కూలు హెడ్మాస్టరు R. రఘునాథరావుగారు స్త్రీసంస్కారప్రకాశిక యనగ్రంథమును శృతి స్మృతి వాక్యోదాహరణపూర్వకముగా కర్ణాటక భాషయందు ముద్రింపించియున్నారు. అయ్యది పఠనార్హముగానున్నది.

యత్యావశ్యకంబనుట నిర్వివాదాంశము *

మరియును విద్యలేనియడల మంత్రము చక్కగాపట్టదు కావున స్త్రీలకెప్పుడు కర్తలు విధింపఁబడినవో అప్పుడు విద్య అత్యావశ్యకమని తెలియవలెను. ఆ తత్తరణోపాయమునకు జ్ఞానసంపాదన అత్యావశ్యకము. శ్రీ తులసీదాసులు కాశియందుండగా వారి మాతాపితృవులిర్వురును గంగాతీరమునందకస్మాత్తుగా గతింపగా, నతండు మదివగచి తమలో ఆహా! నా తండ్రిగారు చాలా కాలము నుండి గొప్ప తపస్సుచేసుకొనుచుండిరి కావున, వారికి పరమపదము లభించుట మిక్కిలి సులభము కాని, మా తల్లిగారు పుత్రవాత్సల్యమున మైమరచి పరలోకసాధనమునకు మార్గమును వెదకికొనక పోవుటచేత మా తల్లిగారివిషయమున మాత్రము నేను చింతించెదను. అని వచించినట్లు శ్రీమహాభక్తవిజయమున చెప్పబడినది. మగడు చేసిన పుణ్యమున సగము భార్యకు కలుగుననియు; భార్యచేసిన పుణ్యము మగునికి రాదనియు; భార్యచేసినపాపము మాత్రమే భర్తకు వచ్చుననియు చెప్పుచుండు లోకోక్తిప్రకారము ఆత్మారాము నిపుణ్యము అతని సతికెందుకు కలుగలేదు. తులసీదాసులంతటి

* పాశ్చాత్య స్త్రీలు విద్యావంతులగుటవలన యాదేశము సకలసంతదలచే శోభిల్లుచున్నది.

Her Highness the Begum (మహారాణి) of Bhopal at a meeting of the Ladies Club at Bhopal on 29—1—1912 says.........Just now I only wish to say this, that the great qualities of the western nations their expanding wealth and their swift progress in all the walks of life are all due to the women of those countries being well educated and to the training they imparte to their children etc. etc.

జ్ఞానసంపన్నులు నాతండ్రి విషయమై కోరదవలేదు. నా తల్లి విషయమై మాత్రమే యోచన అని చెప్పుటచూడ "తండ్రిఫలము తండ్రిదే తల్లిఫలము తల్లిదే" అని గదా అర్థమగుచున్నది. అట్లుండ భార్యచేయుపాపము మాత్రమే భర్తకు వచ్చుననుట యెట్టిధర్మమో తెలియకున్నది. మరియును సావిత్రీదేవి పుణ్యముచే మగడు బ్ర కెనగా, భార్యపుణ్యము భర్తకు లేదనుట సాహసము; ఇంతకంటె విచిత్రోక్తులు వచించువారును కలరు. గజభక్షకులకు గారెలో లెక్కా? పిదప తులసీదాసులు గంగాదేవింజూచి లోకపావనీ, నీ ర్భములో ప్రవేసించిన నాతల్లిని గురించి త్రికరణశుద్ధిగా, నేనిదివర చేసిన తపమునంతను ధారవోసెదను. దయచేసి నిరాటంకముగ నాతల్లికి నాతండ్రిగతి లభించున ట్లనుగ్రహింపవలెను అని ప్రార్థిం పగా;—గంగాదేవి (యమృత్యురాలై తులసీదాసవర్యా) నీతల్లి నీతండ్రిగతి కలుగుటకు నీ విదివరకు చేసిన తపస్సు చాలదు. గన బండ్రెండేడ్లు కష్టపడి యట్టి తపస్సుచేసిన, నిస్సంశయముగా నీతల్లి సద్గతి కలుగునని. ఆహా! ఇచ్చట యెటువంటి సత్యమార్గమ గంగాదేవి బోధించినది. ఆత్మజ్ఞానమును ఈశ్వర విచారమును యవివేకులు చెప్పునట్లు, భాగీరథి యెన్నటికైన చెప్పునా ; ప పావనియైన గంగయందుమునుంగువారికి మలినములన్నియు తొల భగవద్జిజ్ఞాసకు మార్గమేర్పడుట సహజము. సద్గతికి ఆత్మజ్ఞాన వశ్యకమనుటను భాగీరథి చక్కగా వచించెను. దీని చే స్త్రీపుర లెవ్వరైనను సుజ్ఞానవంతులై యుండవలెనని తేల్లమగుచున్న అట్టి సుజ్ఞానము కలుగవలసినయెడల "విద్య" అత్యావశ్యకము.

కొన్ని కారణాంతరములవలన గురుకులవాసము చేత మొదలగు కార్యములు, కష్టముగాభావించి కాలాంతరమున

విడిచిపెట్టి, విద్యావిహీనులగుచు వచ్చిరి. అట్లు పురుషులే విద్యా విహీనులైయుండుటచే, స్త్రీవిద్య యడుగంటుచు వచ్చెనుగాని యిటీవలి గొప్పవారిచే నది యభివృద్ధిచెందుచున్నది.

స్త్రీ విద్యావంతురాలైన యడల గృహకృత్యముయొక్క బాధనష్టము లామెకు దెలియును. సంసారమందలి యనేక భారముల నామెకొప్పజెప్పి, పురుషుడు కొంత విశ్రాంతిఁ జెందవచ్చును. ఇంట తల్లి విద్యావంతురాలైన యడల బిడ్డలందరును, అవలీలగా విద్యావంతులగుదురు. తన భర్తకెంత ఆదాయము, ప్రతినెలను యంతఖర్చగుచున్నది. అది మితమా అమితమా అను యిత్యాది విషయములను గమనించుటేగాక, భర్తయొక్క ఆదాయమునకు మించిన శెలవును కలుగకుండ గృహకృత్య విషయములను జాగ్రత పరచుకొనుట కలుగును. ధవునికి హితురాలివలె సర్వదా గృహమును భూతలస్వర్గముగా చేయుచుండును. మన యనుభవమునందు విద్యలేని స్త్రీలనేకులు అప్పుడప్పుడు భావిలోపడుట మొదలగు దుష్కార్యము లాచరించుదురేకాని, విద్యావతులు యెన్నటికిని అట్లు చేయరు.

శ్లో॥ పితా రక్షతి బాల్యేచ । భర్తా రక్షతి యౌవ్వనే ॥
రక్షంతువార్ధికే పుత్రా । న స్త్రీ స్వాతంత్ర్యమర్హసి ॥

అనగా బాల్యమున తండ్రియు, యౌవ్వనమున భర్తయు, ముదిమిని పుత్రులును, రక్షింతురు కావున స్త్రీలకు స్వాతంత్రమే లేదనియు, స్వాతంత్రములేనప్పుడు విద్యయెందుకనియు కొందఱు వచింతురు. బాల్యమున తండ్రియు, ప్రాయమున భర్తయు, ముదిమిని పుత్రులును రక్షింపవలసినది సహజమేకాని, విద్యకును దీనికిని యేమాత్రమును సంబంధములేదు. అనగా, నిట్లు వాదించువారి యభి

ప్రాయ మీరీతిగా నుండవచ్చును. విద్యనేర్చుకొన్నవారందరును యేదైన నొక యుద్యోగముచేసి ధనమార్జింపవలెనని యు,ద్రవ్యార్జన కొఱకే విద్యనేర్చుకొనవలెననియు నుండవచ్చును; ఇట్టి యభిప్రాయము మిక్కిలిపొరబాటు. విద్యనేర్చుకొనుట సదసద్వివేకమునకేగాని కేవల ద్రవ్యార్జనమునకేగాదు; అట్లుగాక ద్రవ్యార్జనమునకే విద్యనేర్చుటావశ్యకమేని లోకమునంగల (గొప్ప)ధనవంతులెవ్వరును, విద్య నేర్చుకొనవలసిన యవసరమే యుండదు;—అదియట్లుకాదు.

విద్యనేర్చుకొనుట ఆత్మసాఫల్యకారణంబగు సదసద్వివేక జ్ఞానముకొఱకేయని గ్రహించవలయును. అట్టివిద్య స్త్రీలు నేర్చుకొనదగునా కూడదా? స్త్రీవిద్య పూర్వాచారమా, నవీనాచారమా, అను మొదలగు విషయములను వివరించుట ముఖ్యము. విద్యనేర్చిన స్త్రీలయందు అప్రతీకాశపాతివ్రత్యము, అనవరతసంతోషము, అనూనదీనవత్సలత, నిశ్ఛిద్రసత్కార్యాచరణము, నిరుపమానదైవ భక్తి, నిరంతరసచ్చింత, అనమానక్షమ మొదలగు సుగుణములొకటి నిమించి మరియొకటి శోభించుచుండును *

వేదకాలమునందు స్త్రీలు పరమోన్నతవిద్యావినయ వివేకసంపన్నులై, తమబిడ్డలకు తామే స్వయముగా విద్యలునేర్పుచుండిరేకాని, యిప్పటి తల్లులవలె 9 నెలలుమోసి కనెడు తమ బిడ్డలకు విద్యనేర్పక ఈర్ష్య, అసూయ, స్వార్థపరత్వము మొదలగు దుర్గుణములు నేర్పుచుండలేదని విశదమగుచున్నది. ఇప్పటివారలు తమకు పుత్రసంతానము కలుగవలెనని కోరుచుండునట్లే, అప్పటివారు పుత్రీ

* విద్యనేరువని స్త్రీలలో కొందరియందిట్టి సుగుణములున్నవిగాని యందుచే విద్యయనవసరంబనుట పొసగదు.

సంతానము మిక్కిలిగా కోరుచుండిరి; ఇప్పటి స్త్రీ పురుషులు సత్య విద్యావిహీనులగుటవలన తమకు కన్యనిచ్చిన అత్తమామలు భావ మరదులు మొదలగువారియెడల లేశమైనను విశ్వాసములేక, వివాహమైన రెండవనాడే వారితో కలహము చేయుట, తొందరపెట్టుట మొదలగు దుష్కార్యాచరణముల యందలవాటుపడియుండుట చేతను, కొందఱత్తమామలు తమకూతుళ్లు రజస్వలలై యుక్తరాండ్రుగానున్నను నగలుపెట్టలేదని, విందులుచేయలేదని, వరసలు నడుపలేదని యనేక నిరర్థకకారణముల జెప్పుచు, కుమారికలను తమయింటనే నిలుపుకొనుటచేతను, అత్తమామలందల్లునకును అల్లునియందత్తమామలకును విశ్వాసములేక, ప్రేమ స్వప్నతుల్యమైయున్నది. కొందఱి మతమున స్త్రీలు జనించుటే నిరర్థకమని యుండగా నిక స్త్రీలకు విద్యకూడదనుటకే మాశ్చర్యము.

విద్యలేనందువలన స్త్రీలుసయితము తను పుట్టినింటియందు కొంచమయినను ప్రేమలేక, అనేకులు పుట్టినింటి ద్రవ్యమును తస్కరించుట మొదలగు దుష్కార్యములకు వెనుదీయక యపఖ్యాతికి లోబడియున్నారు.

స్త్రీలు విద్యావంతులై యుందురేని ఇట్టి యవివేకములు యేమాత్రమును కలుకవు;—కావున లోకానుభవమునందు స్త్రీలకు విద్యయావశ్యకంబని యేర్పడినది. నిష్పక్షపాతముగా వివరించునెడల " గుణాఃపూజాస్థానం గుణిషు నచలింగం నచవయః " అనగా సద్గుణములే పూజనీయములుకాని వయస్సును (లింగము) అనగా స్త్రీపురుషభేదములు పూజనీయములు కావనియు మహాకవి "భవభూతి " వచించెను; కావున భోధకులు నిష్పక్షపాతులుగా నుండవలయును.

పూర్వకాలమునందలి పురుషులు యిప్పటివారివలె తమభార్యలను పాకమునకును విషయసుఖమునకును మాత్రమే యుపయోగించెడు ప్రతిమలవలె భావింపక, నిజార్ధాంగినులుగా భావించుచుండిరి గాన, తమ భార్యలడుగుచుండిన సంశయములను నివర్తిచేయుచు జ్ఞానబోధ చేయుచుండిరి. పురాణములందు వర్ణింపఁబడిన సీత, రేణుక, దమయంతి, ద్రౌపది, కౌసల్య, సుమిత్ర, చంద్రమతి, బృంద, భానుమతి, చంద్రముఖి, సోమలత మొదలగు స్త్రీల చరిత్రములు అనేకులకు తెలిసియున్నదికాని ఇటీవలివారలగు భవాని, అహల్యాబాయి, వీరమతి, రామాబాయి, ప్రేమదేవి, దుర్గావతి, మహాలక్ష్మి, భగవతీదేవి, సంయుక్త, జగన్మోహిని, పద్మిని, కృపాబాయి, మొల్ల, వెంగమాంబ, రుద్రమదేవి, విమల, గౌరావతి, కమలావతి, సత్యవతి, కృష్ణాకుమారి, సరసవాణి, ధనలక్ష్మి, వనలత, జనాబాయి, మోహనాంగి, విద్యాధరి, రూపమంజరి, కళావతి, సుభద్ర, ముక్తాబాయి మొదలగువారు విద్యనేర్చియుండిరనుట నెఱింగినవారు స్త్రీవిద్య పరమావశ్యకమని యొప్పుకొనకపోరు.

విద్యావిహీనులగు స్త్రీలు తమ యవివేకముచే నానావిధములను పలువురితో కలహము గావించుచు, తద్వారా తమ పతులను గూడ బయటికీడ్చుచు, అపూర్వస్నేహములను గూడ చెరచివేయుదురు. విద్యలేనందుచే మూఢమతులై పెట్టివిశ్వాసములకులోనై తమ బిడ్డలను మాటిమాటికి తిట్టుట, కొట్టుట, పిల్లి కుక్కలపై విషబెట్టి దుర్భాషలాడుట, పతినిందసేయుట మొదలగు వృత్తులచే గృహముల నరణ్యములుగా జేసికొందురు. మరియు విద్యలేని స్త్రీలు మాటకుముందు వాపీకూప ప్రవేశము చేయుదుమని పత

లను బెదరించుటయు అల్లే పనుటయు సంభవించుచున్నదనుట నిర్వి వాదాంశముగదా ? *

పునస్సంధానము.

ప్రజావృద్ధికి కారణముగానుండు పునస్సంధానముయొక్క స్థితి గతులను ఏమాత్రమును విచారింపక అందును వయోవిచారమును బొత్తిగా పాటింపక రజోదర్శనమైనంతటనే నిషేకకర్తకు అర్హత్వము సిద్ధించునని యూహించుట మిక్కిలి పొరబాటు; ఈవిషయమున శాస్త్రప్రమాణము లసంఖ్యాతములుగానున్నను, దేహారోగ్యమునకావశ్యకమైన వైద్యశాస్త్రమునందుగల నియమములను విచారించునెడల,—

శ్లో॥ ఊనషోడశవర్షాయా మప్రాప్తః పంచవింశతిం ॥ యద్యాధత్తేపుమాన్‌గర్భం । కుక్షిస్థఃసవిపద్యతే ॥ జాతోవానచిరం జీవేజ్జీవేద్వాదుర్బలేంద్రియః ॥ తస్మాదత్యంతబాలాయాం । గర్భాదానంనకారయేత్ ॥ (సుశ్రుతశారీరము. అ. 10)

తా॥ పదియారేండ్లకు తక్కువ వయస్సుగల స్త్రీయందు, ఇరువదియయిదేండ్లకు తక్కువ వయస్సుగల పురుషుడు గర్భాదానముఁ జేసెనేని ఆ గర్భము నిలువదు. ఒకవేళ నిలిచి (శిశువు) పుట్టినను చిరకాలము జీవింపదు. జీవించినను దుర్బ

---

* More rare than gold many times purified by fire a learned wife satisfies her husband's desire.

కం॥ హితసతిగుణవతివిద్యా
వతి నిర్మలవర్తనానుమతి యగుయువతీ ।
పతికగ్గ బెభాగ్యవంతులు
క్షితినెందునుగానరారు శ్రీవరలక్ష్మీ ॥ (శ్రీవరలక్ష్మీశతకము)

లేంద్రియములుగలదిగా నుండును. కాబట్టి మిక్కిలి బాల్యావస్థయందలి స్త్రీయందు గర్భస్థాపనము జేయఁదగదు అని ధన్వంతరి మహాముని నిషేధించి యున్నాడు.

స్నేహావస్తువులను సేవించుటవలనను, విందులు-ఉత్సవములు మొదలగువాని విజృంభణమువలనను; ఒకవేళ బాల్యమందే రజస్వల యయినను పునస్సంధానమునకు అర్హతకలుగదు. లోకోపకార పరాయణులైన సజ్జను లీవిషయమును గమనించుట యావశ్యకము*

---

* Says Fowler—At what age it should develop itself ; it may be difficult to say but certainly not till from the 18th to the 20th year.

సంతానోత్పత్తికిఁ దగిన కామమే వయస్సునందుత్పత్తియగునని వచింపనలవిగాదు. అయినను 18 మొదలు ఇరువది సంవత్సరములలో బక్వమగునని పౌలరను పాశ్చాత్య పండితుడు వచించినాడు.

ఆ॥వె॥ తామసించిచేయ దగదెట్టికార్యంబు ।
వేగిరింపనదియ విషమమగును ॥
పచ్చికాయదెచ్చి పడవేయఫలమౌనె ।
విశ్వదాభిరామ వినరవేమ ॥

అనుటవలన బహుతామసింపకను మిక్కిలి త్వరపడకను చక్కగాయోచించి ఏకార్యముఁగాని చేయవలయును. వయోసామ్యములు పాటింపక చేయు వివాహములు దాంపత్యబంధములను భంగపరచుననియు, అయుక్తవివాహముల నాపివేసినయెడల నిట్టి యనర్థపరంపరలన్నియును తుదముట్టుననియు పండితాభిప్రాయము.

కం॥ వృద్ధునకుతరుణియమృతము
వృద్ధుడుతరుణికిని ఘోరవిషమూహింపన్ ।
వృద్ధుప తరుణుం డమృతము
వృద్ధయుతరుణునకుఘోర విషమూహింపన్ ॥ (అ. స. ర.)

Marriage of the unfit experts advocate divorce of the insane. Thousands tied to incurables.' TheNews of the world.30—10—1910

స్త్రీ స్వాతంత్ర్యము.

ఈ విషయమనేకుల వాదప్రతివాదములకు లోబడియున్నది. కున మూలపురుషులైన ఋషులును; హారిశ్చంద్ర, శ్రీరామ, ధర్మ రాజాది పూతచారిత్రులును స్త్రీలకు స్వాతంత్ర్య మొసగియుండిర యు, తమతో సమానముగా జూచుచుండిరనియు కొందఱు వాసిం చెదరు. మరికొందఱట్లుగాక స్త్రీలకు స్వాతంత్ర్యమిచ్చుట తగదని యు "న స్త్రీస్వాతంత్ర్యమర్హతి" అనుటవలన స్త్రీలు స్వతంత్రా ర్హలే కారనియు వచించెదరు. విదేశ స్త్రీలు * సంపూర్ణస్వా తంత్ర్యముకలిగి యుండుటచే వారు మహోన్నత స్థితియందున్నారు గావున భారతదేశ స్త్రీలకును స్వాతంత్ర్య మొసఁగుట ధర్మమని కొందఱు వచించెదరు. ఎవరేమి వచించినను విద్యావతులును న్మార్గగామినులునగు సాధ్వీమణులకు యథోచిత స్వాతంత్ర్య మి చ్చుటవలన మేలుకలుగును.

విద్యావిహీనులై యుక్తాయుక్త వివేచనలేక మృగప్రాయులై రించు యువతులకు స్వతంత్రమిచ్చుటవలన కీడుకలుగును.

కం॥ కసుగాయగఱచి చూచిన
మసలకదనవగరుగాక మధురంబగునా ।
పసగఁ బగుయువతులుండఁగ
పసిబాలులబొందువాడు పశువురసుమతీ ॥ (నీతిశతకము)

(సనస్సంధానము) అను నీవిషయము శ్రీ శివానందులచే చెప్పఁబడిన యుపన్యాసము.

* H. Spencer, suspects, that the claims of women, have ready been pushed beyond the normal limits. When we see- he ys in, "America" that a lady wanting a seat, stares at a gentleman occupying one untill he surrenders it and then takes it without thanking him we know the boiling point has reached. etc.

(శ్రీ సావిత్రి. 1904 మే)

శ్లో॥ రూపసంపన్నమగ్రామ్యం । ప్రేమప్రాయంప్రియంవదం ॥
కులీనమనుకూలంచ । కళత్రంకేనలభ్యతే ॥

తా॥ సంపూర్ణ సౌందర్యముగలదియు, నాగరికతగలదియు, విస్తరమగు ప్రేమగలదియు, ప్రియముగా బలుకునదియు, గొప్పకులమందు బుట్టినదియు, అనుకూలవతియునగు భార్య యెచటలభించును. అనగా భాగ్యవంతులకేగాక యన్యులకు లభింపదనుట.

స్త్రీలయినను, పురుషులయినను, శ్రీమంతులయినను, బీదలయినను, కులీనులయినను, కులహీనులయినను, విద్వాంసులయినను విధుషీమణులైనను, యెవ్వరైనను, యెట్టివారైనను సూక్ష్మగ్రాహ్యముకలవారు అన్నిస్వతంత్రములకును దగియుందురు.

విద్య; వివేకము.

'విత్' అను ధాతువునుండి 'విద్య' యను వాక్యము పుట్టెననియు, విద్యయనగా జ్ఞానము, ప్రకాశము, సత్తు అని పలువిదర్థములు గల ప్రధాన విషయమనియు, వివేకమనగా యుక్తాయుక్త విచారమనియు సుజ్ఞులు వచించెదరు. విద్యావివేకములు రెండును కలిసినఁగాని సాఫల్యము కలుగనేరదు.

విద్యలనేకవిధంబులు:—

అరువదినాలుగు విద్యలు.

శ్లో॥ ఇతిహాసాగమాశ్చైవ కావ్యాలంకారనాటకం ॥
గాయకత్వం కవిత్వంచ కామశాస్త్రం దురోదరం ॥
దేశభాషాలిపిజ్ఞానం లిపికర్మచవాచకం ॥
సర్వాణిచావధానాని స్వరశాస్త్రంచశాకునం ॥
సాముద్రికంరత్నశాస్త్రం రథాశ్వగజకౌశలం ॥

మల్లశాస్త్రింసూదకర్మం భూరుహానాంచదోహదం ॥
గంధవాదోధాతువాదో ఖనివాదోరసస్యచ ॥
జాలవాదాగ్నిసంస్తంభో ఖడ్గస్తంభోజలస్యచ ॥
వాచిస్తంభోవయస్తంభో వశ్యాకర్షణమోహనం ॥
విద్వేషణోచ్చాటనంచ మారణంకాలవంచనం ॥
పరకాయప్రవేశశ్చ పాదుకాసిద్ధిరేవచ ॥
వాక్సిద్ధిఘుటికాసిద్ధి రైంద్రజాలికమేవచ ॥
అంజనంపరదష్టిస్తు వంచనంస్వాగవంచనం ॥
మణిమంత్రౌషధాదీనాం సిద్ధయశ్చోరకర్మచ ॥
చిత్రాశ్మలోహమృద్దారు వేణుచర్మాంబరక్రియా ॥
అదృశ్యకరణందండకరణం మృగయావిధిః ॥
వాణిజ్యంపాశుపాల్యంచ కృషిరాహావకర్మచ ॥
లావకుక్కుటమేషాది యుద్ధకారకకౌశలం ॥
చతుష్షష్టికళాస్త్వేతా కలావిద్భిఃప్రకీర్తితాః ॥

ను విద్యలు అరువదినాలుగు గలవు.

సద్విద్య.

ఇట్లు విద్యలు అరువదినాలుగున్నను, అందు సద్విద్యయని యు దుర్విద్యయనియు రెండువిధములు కలవు.

శ్లో॥ శ్లోకార్థేనప్రవక్ష్యామి యదుక్తంగ్రంథకోటిభిః ॥
పరోపకారఃపుణ్యాయపాపాయపరపీడనం ॥

తా॥ కోటి గ్రంథములలోని సారాంశమును అర్థశ్లోకముచేత చెప్పుచున్నాను; పరులకుపకారముచేయుట పుణ్యముకొఱకు, పరులకపకారముచేయుట పాపముకొఱకు అని యొక విద్వాంసుడు వచించెను

కావున పరులకు హింసకలుగజేయనిదై, భగవత్కటాక్షమునకు సాధ
నమై, పెద్దలుమెచ్చునట్టి దేదికలదో దానికి సద్విద్యయని పేరు.

మహదాశ్రయము.

లోకమున మనుజులు పొందవలసిన "సౌభాగ్యములన్ని
కంటె" సాధుసాంగత్యము సర్వోత్కృష్టమైనది. పాపప్రాచుర్య
ముచే మతిచెడి మందబుద్ధులై, యుక్తాయుక్త వివేచనలేక పలు
కలబోవుచుండు మహాపాతకులు సయితము సాధువుల సత్కటా
మాత్రమున పవిత్రులగుదురనుట నిర్వివాదాంశము.

శ్లో॥ కీటోపిసుమనస్సంగా దారోహతిసతాంశిరః ॥
అశ్మాపియాతి దేవత్వం మహద్భిస్సుప్రతిష్ఠితః ॥

తా॥ కీటంబును పుష్పముయొక్క సాంగత్యమువలన సత్పురుష
యొక్క శిరంబు నెక్కుచున్నది; శిలయు పెద్దలచే ప్రతిష్ఠి
పఁబడినదై దేవత్వమును పొందుచున్నది *

దుర్విద్య.

ఇతరులకు హానికలుగజేయునదియై, భగవద్భాగవతుల
మ్మతము కలుగచేయునదియై, రాక్షస పిశాచ మార్గముననుసరిం
నదియై, సర్వజనగర్హితమై, పాపసంబంధము కలదై భీతికర
దేదో దానికి దుర్విద్యయని పేరు.

---

* Much good may be derived by associating with pious and much also from reading books written by sadhus. A. B

"హీనాశ్రయంనకర్తవ్యం। కర్తవ్యంమహదాశ్రయం" — హీనాశ్రయ
మ్మును చేయరాదు. మహదాశ్రయమే చేయవలయును

హెచ్చరిక.

శ్లో॥ యథాఖరశ్చందనభారవాహీ । భారస్యవాహీనతుచందనస్య॥
ఏవంహి శాస్త్రాణి బహూన్యధీత్యా । సారం త్యజానం ఖర వద్భవేత్సః ॥

తా॥ గర్దభములు గంధపుచెక్కలను మోసికొని పోయినను భారముమోచుటెంతో అంతేగాని, చందనముయొక్క పరిమళ స్వారస్యము దానికిఁ దెలియనట్లు, అనేక శాస్త్రములజదివినను వినయ వివేకములులేని పండితులు నిష్ప్రయోజకులు. అట్టి సాంగత్యముచేయరాదు.

అట్లు దయాదాక్షిణ్యాది సుగుణములులేనివారు విద్యావంతులైనను వారి సాంగత్యము చేయరాదు. అట్లుగాక వారితోజేరు వారికి ప్రమాదవశమున కీడుకలుగును. యెట్లనగా;—

శ్లో॥ దుర్జనః పరిహర్తవ్యోవిద్య యాలంకృతోపిసన్ ॥
మణినాభూషితస్సర్పః కిమసౌనభయంకరః ॥

తా॥ విద్యావంతుడైనను దుర్జనుని సాంగత్యము చేయరాదు. వారిని దూరముగా పరిత్యజించవలెను; యెందుకనగా, పాము తలయందు ప్రకాశమానంబైన రత్నమున్నను దానివద్దకెవ్వరును జేరరుగదా ?

శ్లో॥ శకటంపంచహస్తేషు దశహస్తేషువాజినః ।
గజంహస్తసహస్రేషు దుష్టందూరేణవర్జయేత్ ॥

అను పండితోక్తిననుసరించి దుష్టులను దూరముగా వర్జించవలయును.

స్వాభావశత్రువులు.

ఏ కారణమునులేక స్వాభావికముగనే విరోధముచేయువారు కొందఱుకలరు. వారెవ్వరనగా;—

శ్లో॥ దుర్జనంసుజనం ద్వేష్టి, ధార్మికంచాప్యధార్మికః ॥
రూపవంతమరూపోపి, దుర్బలోబలవత్తరం ॥
యకర్మికర్మిణం ద్వేష్టి, ధనవంవంచనిర్ధనః ॥
నిర్గుణోగుణవంతంచ, తేతస్యాత్కలిలక్షణం ॥

తా॥ సుజనులను దుర్జనులు, ధర్మాత్ములను అధర్మపరులు, రూపవంతులను కురూపులు, బలవంతులను బలహీనులు, కర్మశ్రద్ధగలవారిని దురాచారులు, ధనవంతులను దరిద్రులు, గుణవంతులను దుర్జనులు నిష్కారణముగా ద్వేషించుట స్వాభావికమైన కలిలక్షణముగానున్నది. *

సహగమనము.

లోకమున పురుషునకు పరమమిత్రునివంటిది భార్య. దీనినే భారతమున "భార్యాశ్రేష్ఠతమస్సఖా" యని చెప్పఁబడియున్నది. "నగృహంగృహమిత్యాహు ర్గృహిణీగృహముచ్యతే" ఇల్లు, ఇల్లు కాదు, భార్యయే ఇల్లు అనియు "ధర్మగ్రహణే ధర్మగృహిణి" (అనగా) ధర్మసంపాదనకు ధర్మాత్మురాలైన భార్య యుండవలెననియు, ధర్మశాస్త్రములు నేనోళ్ళచాటుచున్నవి.

"అర్ధంభార్యామనుష్యస్య" అని భారతప్రమాణము స్త్రీ, పురుషుని శరీరమందర్ధమని తాత్పర్యము † ఇట్లు స్త్రీపురుష

* "త్యజదుర్జనసంసర్గం భజసాధుసమాగమం" అని పెద్దలు వచించియున్నారు

† శివుడు పార్వతిని తన దేహమందర్ధముగా గ్రహించి, అర్ధనారీశ్వరుడనఁ డుచున్నాడు. విష్ణువు లక్ష్మిని ధరించియుఁ, బ్రహ్మ సరస్వతిని ధరించియు, స్త్రీ పురుషుల దేహమందర్ధమనుటనే సూచించుచున్నారు.

పతియందెడతెగని ప్రేమగలవారై, ప్రాణమాన ధనములన్నియు నతడేయ నమ్మి తదన్యమెరుఁగకనుండు నారీరత్నములు సహగమనమునకు నుచితము వే దీయరు.

లిద్దరును యావజ్జీవపర్యంత మొకరికొకరు కష్ట సుఖములయందు తోడునీడైయుండి కాలక్రమమున నొకరు గతింప మరియొకరీలోకమునఁ బ్రతికియుండుట మిక్కిలి కష్టతరము *

కావున పురుషునియందనన్యభక్తిగల స్త్రీ సహగమనమూలముగనైన పురుషునితోఁ జేరవలయునని కొందఱియభిప్రాయము. "సహగమనము" వేదోక్తము కాదనియు, పురాణగాథలతోఁ జేరినదగుటచే ప్రక్షిప్తముగ నుండవచ్చుననియు, పురాణగాథను శరణ్యముగా నుంచుకొని యనేక యనాథ స్త్రీల ప్రాణాపహరణమునకుఁ దోడ్పడుట నాగరికతగల పురుషపుంగవులకు ధర్మము కాదనియు, ప్రాయశ్చిత్త హేమాద్రి యందీ సహగమనమునకుఁ బురాణోక్త ఫలమే వచింపఁబడియున్నదనియు పండితప్రకాండులయభిప్రాయము.

---

* పురుషుడు సూర్యునివంటివాడనియు, స్త్రీ తత్కిరణముల వంటిదనియు, సూర్యాస్తమానముతోనే | (సూర్య) కిరణములు మరుగుపడునట్లు; పురుషుడు గతించినతోడనే యుత్తమ స్త్రీ యైనది భర్తయొక్క చితిపైపరుండి ప్రాణత్యాగముగావించుకొని లోకాంతరమున నతనితో గలియుట ఉత్తమ స్త్రీ లక్షణమనియు, దీనికే "సహగమనము"పేరు చెల్లుననియు, కొందఱు శాస్త్రకారుల యభిప్రాయము.

పురుషుడు గతించినంతమాత్రమున 'స్త్రీ' యతని చితిపైఁ బరుండి బలాత్కారముగా ప్రాణత్యాగముగావించుకొనుట ధర్మముకాదనియు; అది, ఆత్మహత్యకంటే ఘోరతరకార్యమనియు; విగతభర్తృకయగు స్త్రీ సహగమనముచేయుటకు మారుగా, ప్రాణముతోనుండి ఆ జన్మమును బ్రహ్మచర్యనిష్ఠ నలుపుచు, భక్తియోగముసాధించితరించుట ధర్మమనియు, సుజ్ఞులు మరికొందఱు వచించెదరు. మరియు నీసహగమనకర్మ ముత్తరదేశమున నెలకొనియున్నది. దక్షిణదేశమున దీనికిఁ బ్రాబల్యము కానరాదు.

ప్రస్తుతము మన దేశమునుఁబాలించెడి బ్రిటీష్ప్రభుత్వమువారీ సహగమన (Sati) కర్మము నాపివేసి యనేక స్త్రీల నకాలమృత్యువు నాటినుండి దప్పించిరి.

(శ్రీ శివానందులు)

అంతటి పతివ్రతయగుటయే నిజమేని భర్త్రాగ్రేచర చక్రవర్తియని ప్రసిద్ధిఁగాంచిన శ్రీ జయదేవులభార్యయు, పతివ్రతాశిరోమణియు నైన పద్మావతీ దేవివలె భర్తృమరణము కర్ణతాడితమయిన తోడనే యసువులందు్యజించవలెను. అట్లుగాక చితిపైఁబరుండి బలాత్కారముగఁ బ్రాణత్యాగముచేసికొనుట ఆత్మహత్యయే కాని సహగమనము కాదని యోఘునిగుల యభిప్రాయము *

---

* ఈ సహగమనాచారము రాజపుత్రులవలన ప్రబలెననియు, యుద్ధమున పురుషులు జచ్చిరనువార్త రాజపుత్ర స్త్రీలు విన్నవెంటనే చితిపేర్చించి దానికిఁజిచ్చుముట్టించి యా ప్రజ్వలాగ్నియందుఁబడి చచ్చుటయు (లేక) తమ కపజయముకలుగునని తోచినవెంటనే రసపుత్రవీరులు తమ స్త్రీలనందరిని నతికి వైచి జోహారుచేయుటయు, పిదప తామందరొక్క పెట్టున దండధరులవలె యుద్దండంబుగా భండనంబు నకేగుటయు వారి యాచారము. ఇది విశేషించి సహగమన కర్మమును బురికొల్పుచు వచ్చెనని కొందఱియభిప్రాయము.

The Sati was a merciless habit. It was born from Puranas. (పురాణములు) EnCouraged by the Johar (జోహారు) of Rajaputs. reached its Zenith devoured numberless Hindu women and was for bidden by the gracious look of our ber ign British Government

S. S.

సహగమనముచేసిన పక్షమున నేడుజన్మములనుఱకును నతడే పురుషుడగునని ప్రీతిత ఉత్తరదేశ స్త్రీలు కొందఱిప్పటికిని అకస్మాత్తుగా సహగమనమునకు ద్యమించుచున్నారు.



ఓమ్.

శ్రీ సుజ్ఞానచంద్రోదయము—౬వ కళ.



ఇప్పుడు చేయు పాపమున కెప్పుడు దండన.

లోకమునఁ గొందఱు పరమసాధుమార్గమవలంభించి ఒరుల కెగ్గు సేయక స్వధర్మానుష్ఠానపరులై, సర్వత్ర సమదర్శనముకలవారై యున్నను అట్టివారు మిక్కిలి కష్టములపాల్పడి అహన్యహన కాలక్షేపము చేయుచు రిక్తులైయుండుటయు, సదా దుష్కార్యములొనరించుచు పరహింసాపరాయణులైయుండు పాపకర్ములు సర్వవిధములసుఖము గలవారై యే తొందరయునులేక నుండుటయు కలదుగదా? దీనికే కారణము పుణ్యాత్ములు దుఃఖించుటయు, పాపకర్ములు సుఖించుటయు మిక్కిలి యన్యాయముగదా? యని విచారముచేయుట ప్రస్తుతకర్తవ్యాంశము. ఈ విషయమున జన్మాంతర కర్మఫల విచారిం చేసినఁగాని సత్యార్థ మేర్పడదు. "ఏనయేన శరీరేణ యద్యత్కర్మకరోతియః । తేనతేన శరీరేణ తత్తత్ఫలముపాశ్నుతే" ఎవడెవడు యేదేది మొదటచేయునో దానినే మరల ననుభవించును.

ఒకడు ఈజన్మమునందు దుష్కర్మాచరణము చేయుచుండినను మితిలేని సుఖములనుభవించుచున్న యెడల వాడు పూర్వజన్మమందు బహుపుణ్యకార్యములు చేసినవాడనియు, తత్ఫలానుభవమిప్పుడు జెందుచున్నాడనియు, ఆ పుణ్యఫలానుభవకాలము తీరునంతదనుక వానికేయాపదయు సంభవింపదనియు గ్రహింపవలెను. ఈ విష

థ్యమునే భారత రామాయణాది గ్రంథములు బోధించుచున్నవి. సీతాన్వేషణాతురతచే అంజనేయమూర్తి లంకయందుఁ బ్రవేశించి (జానకీదేవిని) వెదకుచు, తన్మధ్య రాక్షసరాజైన రావణుని గృహమునకుఁజని, యచ్చటి వైభవమునుజూచి మిక్కిలి యాశ్చర్యముగల వాడై, తనలో ఆహా ! వీని రూపమేమి ధైర్య బలతేజంబులేమి, సర్వలక్షణ సమన్వితుండైన యీ దనుజపుంగవుని శ్రీరాములెట్లు జయించగలరని* కొంతవడి యోచించుచుండ నతని మనస్సునకిట్లు దోచెను. ఈ దనుజుడు ప్రకృతమున నెన్ని దుష్కార్యములు చేయుచుండినను వీని కత్తికెదురులెకున్నది. పుణ్యఫలమనుభవించునప్పుడు పాపఫలమనుభవమునకు రాజాలదు. పుణ్యఫలము నశించినవెంటనే పాపఫలమగు ఘోర దుఃఖములను పొందుననుటకేమాత్రమును సందియములేదు † (అని నిశ్చయించెను)

పురాకృత సుకృతఫలముననుభవించు కాలమునందు యెవడెట్టి దుష్కార్యము చేయుచుండినను నది నిరాటంకముగా చెల్లు

---

* అహో రూపమహో ధైర్య మహో సత్త్వమహోద్యుతిః । అహో రాక్షసరాజస్య సర్వలక్షణయుక్తతా ॥ (రా)

† నతుధర్మోపసంహార మాధర్మఫలసంయుతం । తదేవఫలమన్వేతి ధర్మశ్చాధర్మనాశనః । ప్రాప్తంధర్మఫలంతావత్ భవతా నాత్రసంశయః । ఫలమప్యాప్యధర్మస్య క్షిప్రమేవప్రపత్స్యసే ॥

తా॥ ధర్మఫలానుభవసమయమందు ధర్మఫలము తలచూపదు. ధర్మఫలమే అనుభవమునకు వచ్చుచుండును. ఒకవేళ ధర్మఫలము అధర్మఫలమును నాశముచేయగలదు కాని అధర్మఫలము ధర్మఫలమును నాశమొనరింపజాలదు. (ఓ రావణా) నీవు (ప్రకృతమున) ధర్మఫలమగు సౌఖ్యములను అపార వైభవములను పొందుచున్నావు. అందుకు సంశయములేదు. అధర్మఫలమగు దుఃఖములను త్వరలోనే పొందెదవు.

చుండును. అందువలన దుష్కర్మరతులప్పటికి తప్పించుకొని తిరుగునట్లగుపడినను, వారు చేసిన దుష్కార్యఫలము ముందు అనుభవించియే తీరవలెను; కావున నిప్పుడుచేయు పాపమున కిప్పుడే దండనకలుగదు. కాలాంతరమున ప్రాప్తించును *

కాలము వ్యత్యాసమైనప్పుడు గడ్డిపోచసహితము వెరపించును.

జయముండుదాక భయములేదని లోకోక్తి. కాలగతి యనుకూలముగా నుండునపుడు ప్రేలునదెల్ల ప్రియవచనములే యగుచుండును. అట్టి కాలము విపరీతముగా దిరిగినప్పుడు గడ్డిపోచను గన్నను భయపడవలసివచ్చును.

రావణుడు సామాన్యుడా? బ్రహ్మకులసంభూతుడు; కుబేరునకనుజుడు; మహా బలశాలియైన కుంభకర్ణునకగ్రజుడు; ప్రబలుడైన ఇంద్రజిత్తునకుం దండ్రి; పది శిరంబులును, ఇరువది బాహువులును గలవాడు సముద్రమధ్యమందు గృహముగలవాడు; కామచరుడు; మితిలేని వైభవముల ననుభవించినవాడు; అట్టి లోకవిద్రావణుండైనరావణుండు సయితము కాలగతివక్రమైనందున పెక్కుడుములం జెంది పుత్ర మిత్ర భ్రాతృవర్గముతో సమూలముగా నశించెను† మదాంధులై తాముచేయు కార్యములన్నియు చెల్లుచున్నవని, కండకావరమున ఒడలుమరచి దిరుగుచుండువారును, కాలాంతరమున తత్ఫల

* కొన్ని వేళలందుమాత్రము (దైవికముగా) దుష్కర్మములకు వెంటనే దండన ప్రాప్తమగుటయుగలదు

† అప్సుప్లవంతేపాషాణా మానుషాఘ్నంతిరాక్షసాన్ ।
కపయఃకర్మకుర్వంతి కాలస్యకుటిలాగతిః ॥

తా॥ జలమునందు రాళ్ళు తేలుచున్నవి. మానవులు రక్కసుల నుక్కడంచుచున్నారు. కోతులు పనులుచేయుచున్నవి. కాలగతి వక్రమైనది. (అని రావణుడువచించెను)

మనుభవింతురనుట కిసుమంతైన సందేహముండదు. నూరు గోవులను భక్షించిన వ్యాఘ్రి మొకవేటగాని దెబ్బచె గూలక మానదుగదా ?

రాజదండన జెందినవారికి యమదండనగలదా ?

తప్పుచేసినవారికి ఇహమున రాజ*దండనయు పరమునయమదండనయు లభించునని కొన్ని గ్రంథములు చెప్పుచున్నవి. ఇహమున రాజదండనజెందినవారికి పరమున యమదండనలేదని కొన్ని ప్రమాణములు గానవచ్చుచున్నవి.

భారతయుద్ధాంతమున శ్రీకృష్ణాదులులేని యొక రాత్రికాలమున, ద్రోణపుత్రుండగు అశ్వత్థామ పాండవశిబిరముం బ్రవేశించి నిర్ధయుండై, ద్రౌపదీపుత్రులగు ఉపపాండవులాదిగాగల యనేకులన సంహరించి తన పగదీర్చుకొని వెడలిపోయినపిదప, పాండవుల కావిష యముదెలిసి మితిలేని దుఃఖసాగరమున మునింగి శ్రీకృష్ణమూర్తిచే నివారింపంబడి యా దుఃఖమును పట్టజాలక కోపోద్దీపితులై యశ్వత్థామను జంప నిశ్చయించి, యరణ్యమున కేగి యతనింగిస్పట్టి సంహరిపబోగా;—శ్రీకృష్ణభగవానులిట్లనిరి. అయ్యా ! ఇతడు మహపాపి; ఇతనింజంపవలసినదే ధర్మము. అయినను ఇతడు గురుపుత్రుడు కావున జంపదగదు. అట్లుజంపుటకు మారుగా నితని శిరోరత్నము నూడదీసుకొనినం జాలును. అదియు మరణతుల్యమే యగును అట్లుగూడ దండించకవిడుచుట ధర్మముకాదు. యెందుకనగా, పాత్రులిహమున రాజదండనమందకపోయినచో పరమున యమం

* రాజభిర్ధృతదండాస్తు కృత్వాపాపానిమానవాః ।
నిర్మలాః స్వర్గమాయాంతి సంతస్సుకృతినో యథా ॥

తా॥ పుణ్యాత్ములు స్వర్గమునకుంబోవునట్లు పాపము (తప్పు) చేసినవారు రాజదం
డనొందుటచే పరిశుద్ధులగుదురని తాత్పర్యము

డనదప్పక కలుగును* అని వచించిన భగవానుని వాక్యమువలన రాజదండనమందిన వారికి యమదండన లేదని విశదమగుచున్నది.

ఇహమున తప్పుచేసిన వారలనేకులు కూటసాక్ష్యములు బల్కించి రాజదండనఁ దప్పించుకొన్నను యమదండన తప్పిపోజాల దనుట నిశ్చయము.

దయ్యములు.

(మరణాంతరము)

పంచభూతములచే నిర్మింపఁబడినదగుటవలన మానవదేహము పాంచభౌతికమనఁబడుచున్నది. అట్టి మానవశరీరము పంచేంద్రియములు†తో గూడియున్నది. జీవుడు దేహేంద్రియములకంటె అతీతుడు‡ మనస్సు; ఈ రెంటికిని మధ్యస్థము. దేహేంద్రియాదు

---

* (సంస్కృత భాగవతమున మిక్కిలి విశదముగా నున్నది)

ఉ॥ మారుపడంగ లేనియస, మర్థులసుప్త్రులన స్త్రీనవిద్యలం॥
చేరనిపిన్న పాపలవ, ధించెనిషిద్ధమునందుఁగ్రూరుఁడై ॥
పాలుఁడెవీడుపాతకుడు, ప్రాణభయంబున వెచ్చనూల్చుచుం ॥
బారెడివీనిఁగావకుకృపామతినర్జునపాపవర్జనా ॥

చ॥ వెఱచినవాని దైన్యమున వెందులునొందినవాని నిద్రమై ॥
మఱచినవాని సౌఖ్యమున మద్యముద్రావినవాని భగ్నుడై ॥
పఱచినవాని సాధుజడభావము వానిని గావుమంచువా ॥
చఱచినవానిఁ గామినుల జంపుటధర్మము గాదుఫల్గునా ॥

"రాజదండమున సత్కల్యాణుడౌన్" (శ్రీ మహాభాగవతము)

† కర్మేంద్రియములు 5 జ్ఞానేంద్రియములు 5 చేరగా దశేంద్రియములయినను సమష్టియందు పంచేంద్రియములనియే వాడుక

‡ నాదేహము, నాకన్నులు, నాతల అను వ్యవహారహేతువునుబట్టి జూచినను ఆత్మ దేహేంద్రియాతీతుడని వ్యక్తమగుచున్నది

లకు గోచరమగు విషయములు మనస్సున స్ఫురించును. మనను చేత గ్రహింపఁబడిన విషయము జీవునిచేత నెఱుఁగఁబడును. మనస్సు విషయాంతరములయందు ప్రవేశించి యుండునపు డింద్రియముల చేత విషయములు గ్రహింపఁబడుచుండినను, నవి మనస్సునకుఁ దోచవు. ఒకని మనస్సు ఇతరత్ర వెళ్ళియుండునపుడు అనఁగా, నితరవిషయము లందు మగ్నమైయుండునపుడు వానితో మన మేమి చెప్పినను వాని యెదుట మన మేమి చేసినను విషయవిముఖుఁడైన యతఁడు వానినెఱిఁగితి మని తనకేమియు తెలియదని చెప్పును. అట్లగుటవలన మనస్సింద్రియ ప్రధానమైనదని పరిగణింపవలసెను. "మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః" అని సుజ్ఞులు వచించిరి. మనుష్యుని నరకమునఁ గూలద్రోయుటకును, లేక స్వర్గమునఁ జేర్చుటకును మనస్సే కారణభూతము. అన్నమయ, ప్రాణమయ; మనోమయ; విజ్ఞానమయ, ఆనందమయములను పంచకోశాత్మకమైన దేహము అన్నమయకోశమనియు, ప్రాణమయకోశమనియు రెండువిధములుగా వ్యవహరింపఁబడుచున్నది.

అవసానకాలమున జీవుఁడు అన్నమయకోశమును విడిచి* ప్రాణమయకోశము (శరీరము)తో వెలువడును. అట్లు వెలువడినను జన్మమాదిగా బహుకాలము రెంటను సంబంధించియుండిన సాంగత్యకారణముచేత నా రెంటికింగల యన్యోన్యాకర్షణశక్తివలన జీవుఁడు మృతకళేబరమువిడచిచనలేక దానితో ప్రేతభూతుఁడగుఁగాని అది యచ్చట భస్మముకాఁగా, అంతటితో ప్రాణమయకోశము జీర్ణించుటవలన జీవుఁడు వేఱొకశరీరము† ధరించి, పితృలోకమునఁ

* అన్నమయకోశమే స్థూలశరీరము. † యాతనాశరీరము

‡ పితృలోకము వేఱు ప్రేతలోకము వేఱు అని కొందఱి మతము

(ప్రేతలోకము) ప్రవేశించి‡ [illegible] తాను పాపముచేసియుం
డిన నచ్చట [illegible] పుణ్యముచేసియుండిన నిరు
పాధికముగ [illegible] నెలగును. మర్త్యలోకమునుండి లోకాంత
రములకు [illegible] కొంతసహాయము కావలసియుండును. ఆ
సహాయము [illegible] చేయఁబడు ఊర్ధ్వక్రియలు మృతకళేబర
మగ్నిదగ్ధ[illegible] * [illegible] జీవునకుఁ గలిగెడి
తాపము. [illegible] చేయఁబడు కర్మముచేఁ
దీరును. [illegible] చేయుటవలన† [illegible] ప్రేతజన్మ
ము [illegible] తప్పఁబడియున్నది. ఇట్లు ప్రేత
జన్మ[illegible] (పాపకారణమైన) (భయంకర)మశ్చర్య
లనుబట్టి [illegible] ప్రసిద్ధి వందియున్నది. నికృ
ష్ట[illegible] సాధు
వులకు [illegible] పాపసంబంధములగు [illegible]
లచే‡

* [illegible] కాలక్రమున జీ
ర్ణించిన[illegible] (ప్రేతలోక[illegible]) ప్రవేశించుననె [illegible]
([illegible])

† [illegible] ప్రేతలోక[illegible] ([illegible])

‡ [illegible] ప్రేతలోక[illegible] యమ
నియమ[illegible] కొండలకు
యత్రి[illegible] లోకము
పీడించుట[illegible] పాములు, తేళ్ళు పులులు, పిడుగులు [illegible]

లోకమునకు కొంతహాని కలిగినను కలుగవచ్చును (1) దయ్యములను జూచితిమనువారును, జూచినవారు చెప్పగా వింటిమి అనువారును కలరు కాని, కోరెడివారికి దయ్యములను చూపించువారిని గానము. (భూలోకమునం [illegible] ఇతరులను బాధపెట్టుచుండిన దురాత్ములను పరలోకమున దండించక, వారికి ప్రేతజన్మముల నొసంగి, మరల భూలోకవాసులను హింసించుటకై బంపుట నిజమని నమ్ముటకంటే యవివేకమింకేమికలదు. చెప్పిన మాటలన్నిటిని యొప్పుకొనెడివారు దక్క విచారపరులీ విషయమునొప్పుకొనరు) (శ్రీ శివానందులు) *

దలగునవన్నియు లోకమును పీడింపవేకదా? ఇట్టివన్నియు నుండగా దయ్యములెందుకుండరాదు. దయ్యములున్ననేమి? మరి యెవ్వియున్ననేమి? కష్టసుఖములు కర్మానుసారములే గదాయని కొందఱును; దయ్యములు దయ్యములని యెందుకు భ్రాంతిచెందెదరు. అదంతయు దేహమునందలి వాతపిత్తముల వికారమని కొందఱును పలుతెరంగుల వచించెదరు.

ఇట్లెందరెన్ని విధములుగా చెప్పినను వారివారి పాపకర్మమే వారిని దయ్యముగాను, మరి యనేకవిధములుగానుబట్టి పీడించుననుటయే ముఖ్య [illegible]

(1) శ్రీ శివానందులు

* దయ్యముపట్టుట=దయ్యముపట్టుట హిందువులప నూతనవిషయమనిగాని, ఆశ్చర్యమైన విషయమనిగాని కాన్పించకున్నను; ఒక క్రయిస్తవ యిరోపియనుడీ విషయములో పూర్ణ నమ్మకముకలిగియుండుట అత్యాశ్చర్యముగ నున్నది. ఇటీవల సికంద్రాబాదులో నొక స్త్రీకి అపుడపుడు దయ్యముపట్టుచు, మర్కటమువలె లాఘవముతో వృక్షములనెక్కుచు, వెంట్రుకలు విరియబోసుకొని వీధులవెంబడి తిరుగుచు, కొన్ని సమయములందు దిగంబరముగ దేవాలయములలో ప్రవేశించుచు, భవిష్యత్తును న్నుసంభవించగల విడుములను గూర్చియు చెప్పుచున్నది. ఈమె అమానుష స్త్రీయని మాధులుతలంచుచు అశ్చెరువొందియున్నారు. (హిందూసుందరి అక్టోబరు 1908)

ఇంతవఱకును కర్మవిచారమునను సరించి చెప్పఁబడియె; కర్మ [illegible] వఱకును సత్కర్మమునకు బద్ధులై శాస్త్రిమర్యాద నతిక్రమింపక నడచుకొనవలెను.

వివిధజాతులలో శవవిసర్జనాచారములు.

కొన్ని దేశములవారు శవములను బట్టబయలుఁ విడుతురు. ఒక్కచోట స్థిరముగా కాపురముండక ఊరూర తిరుగుచుండువారు దేహి ప్రాణములను విడిచిన చోటనే శవమును విడచి, తమబసను వరియొకచోటకు మార్చుకొందరు. ఒకతెగ వారు శవమును [illegible] గొనిపోయి మృగముల పాలుచేతురు గినీ దేశములో ని [illegible] లు శవములను సముద్రములో పారవైతురు. కుక్కలనోటబడినవారికి పరలోకమందు మంచికుక్కలు దొరకగలవని "కమ్చాడాలు" నొకతెగవారు నమ్ముదురు. గాన్రున శవములను తిననిమిత్తమువారు కుక్కలను బెంచియుంతురు. మహోమిలో మొలుపుతీఁచే చంపఁబడినవారిని ముక్కలుముక్కలుగా తరిగి పురోహితులు తినిరెయుట.

కొందరు శవములను పాతిపెట్టెదరు. పాతిపెట్టుటలో భేదములు కలవు. ఇందులో సూక్ష్మమయినది శవముపైని రాళ్ళురప్పలు పడవైచి మృగముల కందకుండచేయుట. కొన్ని తెగలవారు బాలురప్రక్కను పిల్లులను పాతిపెట్టెదరు. ఆదారినిపోవువారి దేహములందు పిల్లలయాత్మలు చొచ్చునని వారికి భ్రమకలదు. కొన్ని జాతులవారు స్త్రీలను పాతిపెట్టి పురుషులకు లేప్యములనువ్రాసి నిలుపయుంతురు లేనిచో ఎండగట్టుదురు. కాల్మక్కలను వారిలో శవములను బహిర్దేశమున పారవేయుట, పాతుట, కాల్చుట మొదలగు అన్నివిధములైన ఆచారములును కలవు. పురోహితునకు తోచినప్రకారము చేతురు. బొంగోలనువారు స్త్రీలను దక్షిణముఖముగాను పురుషులను నుత్తరముఖముగా పాతిపెట్టెదరు.

చనిపోయినవారినిగూర్చి దుఃఖము వెలిబుచ్చుటలో అనేక దేశములయందు అనేక ఆచారములు కలవు. న్యూజీలండువారు దేహమంతటను పచ్చబొట్టులు పొడిపించుకొని గాయములు పెట్టుకొందురు. హవాయి దేశీయులు పళ్లూడగొట్టుకొందురు. మరికొందరు చెవిగోసుకొందురు. తమరాజుచచ్చెనా పెట్టియెత్తినట్లుగా నటించి యెన్నివికారములైయిన జేతురు.

దేహమునుండి విముక్తియయిన ఆత్మ దేహముతో నశింపక [illegible]

అన్ని జాతులలోను కొందఱు కాకున్న కొందరయినను నమ్మినవారుందురు. గనుక ఆ యాత్మ యొక్కస్థితిని విడచి వేరొకస్థితిని పొందబోవుమార్గమున దానిని సంతోషపరచు కొఱకు జరుపవలసిన యాచారములు కొన్ని కలవు. కొందరు చనిపోయినవానితో పాటుగా వాని భార్యలను, నౌకర్లను, గుఱ్ఱములను, ధనమును, ఆయుధములను, వాయిద్యవిశేషములను, భోజనసామగ్రిని పాతిపెట్టెదరు. దారిలో దీపమునకుగాను చెకుముకిరాయి ఉక్కుముక్క పాతిపెట్టెదరు. గ్రీన్లాండువారు పిల్లలను పాతి పెట్టినపుడు వారికి దారిచూపి సహాయ్యము చేయునన్న యాశతో కుక్కలను పాతి పెట్టెదరు. స్వర్గద్వారముకడ నడ్డుకలుగకుండ నొకచీటిని రుష్యావారు శవముల చేతులలోనుంతురు. కొంతకాలముక్రిందట వేల్సుదేశములో పాపభక్షకులనువారుం డిరి. వీరు శవములపైనుంచిన రొట్టెలను తిని వాని పాపములను తమపైవేసికొనిరి.

చనిపోయినవారు దయ్యములయివచ్చి పీడకొని బాధించునన్న భయముగలిగి ఐగుప్తీయులు శవములను గిరగిరత్రిప్పుదురు. అట్లు త్రిప్పుటవలన వెనుకకువచ్చుట కాతనికి సరియయినమార్గము తెలియకుండునని దుర్భ్రమ. ఆస్ట్రేలియాలో కొండ జాతివారు శవముల గోళ్ళను తీసివేయుదురు. గోళ్ళుంచినచో సమాధులను పెకలిం చుకొని శవములుపైకి వచ్చునన్న భయము వారికి కలదు. (ఆ. ప్ర. 22-5-1912)

శ్రాద్ధవిచారము.

శ్రాద్ధవిచారమునుగురించి ఈవరకే కొంత వ్రాయబడినది. ఇఁక శ్రాద్ధమనగానేమో ? దానిఁ జేయుటెందుకో? తత్ఫలాఫల ములెట్టివో తెలిసికొనుట మిక్కిలి యావశ్యకము.

శ్రద్ధ యను పదమునుండి పుట్టినదగుటవలన శ్రద్ధాపూర్వక ముగ (పితృవుల) నుద్దేశించి చేయఁబడు కర్మ శ్రాద్ధమనఁబడును. స్థూలశరీరమును విడనాడిన పితృవుల (జీవుల) సహాయార్థమై దృశ్యప్రపంచమునందుండు (మృతులవంశము) వారు చేయు ఉత్తరక్రియాదులన్నిటికిని శ్రాద్ధమను పేరు చెల్లుచున్నది. మహామేధావులైన ఋషివులోత్తములీ శ్రాద్ధకర్మమును లోకోపకారార్థమై విధించియున్నారు. ఈ కర్మ మిక్కిలి యావశ్యకంబని విధించి

యుండుటవలన, నేడాదికొకసారిగ్గానైనను పితృస్మరణ తత్పూజాభాగ్య మనేకులకబ్బుచున్నది. అట్టి శ్రాద్ధము మిక్కిలి పరామరికతో జేరదగియున్నది.

శ్లో॥ దేశేకాలేచపాత్రేచ శ్రద్ధయావిధినాచయత్ ।
పితౄనుద్దిశ్యవిప్రేభ్యో దానంశ్రాద్ధముదాహృతం ॥
(బ్రహ్మాండపురాణము)

తా॥ పితృవులనుద్దేశించి శాస్త్రోక్తవిధులకనుసారముగ శ్రద్ధతో తగిన కాలదేశములననుసరించి, సత్పాత్రులైన బ్రాహ్మణుల కిచ్చు దానములు శ్రాద్ధమనఁబడును.

ఒక సంవత్సరము గడచినపిదప జీవులు పితృలోకమునకేగుదురు * అచ్చట వారు సుఖముగానుండవలసినయెడల వారికి కొంత సహాయము కావలసియుండును. అట్టి సహాయమే పుత్రాదులచే జేయఁబడు శ్రాద్ధాది షోడశ కర్మలు. ఈ యర్థమే గరుడపురాణమున;——

శ్లో॥ దత్తైరషోడశభి శ్రాద్ధైః పితృభిస్సహమోదతే ।
పితుఃపుత్రేణకర్తవ్యం సపిండీకరణంసదా ॥

తా॥ షోడశశ్రాద్ధకర్మవలన జీవుడు పితృవులతో సంతోషముగానుండుటకు సహాయమేపడుచున్నది, కావున పుత్రుడు

* వర్షంయావత్ ఖగశ్రేష్ఠ । మార్గేగచ్ఛతి మానవః ॥
తతఃపితృగణైస్సార్ధం । పితృలోకంసగచ్ఛతి ॥

తా॥ ఓఖగశ్రేష్ఠ ! ఒకసంవత్సరము వఱకును(జీవులు)మార్గమునసుందురు. పిదప పితృలోకమునకుఁజని పితృవులతో వసించుచుందురు. (గరుడపురాణము)

తంద్రికొఱక్కై సపిండీకరణాది కర్మములను తప్పక చేయవల

యును †

నిరుపాధికములును జీవహింసకానివియునైన పదార్థములతో

శ్రాద్ధము చేయవలయును. (అని శ్రీకృష్ణభగవానులు గరుడునకు

పదేశించిరి)

"కుర్యాదహరహః శ్రాద్ధ మన్నాద్యేనోదకేనచ ।
పయోమూలఫలైర్వాపి పితృభ్యః ప్రీతిమావహన్ ॥"

(మను స్మృతి 3వ అధ్యా)

తా॥ అన్నాదులతో గాని, జలముతో గాని, పాలతో గాని, కందమూలఫలాదులతో గాని శ్రాద్ధముచేయవలయును.

అట్లుచేయు శ్రాద్ధమునందు సత్పాత్రులగు బ్రహ్మవేత్తలను

భుజింపఁజేయవలయును.

"జ్ఞానోత్కృష్టయ దేయాని కవ్యానిచహవీంషిచ" జ్ఞానవృ

ద్ధుఁడగు విద్వాంసునకు హవ్యకవ్యములనొసంగవలెను.

(మను స్మృతి 3వ అ)

ఇటుల శ్రద్ధాయుక్తముగ పితృకర్మములాచరించువారికి "పి

తృరూపోజనార్దన" యనుటచే సర్వపితృవులకును ప్రథపితృవగు భగవం

---

† ఇప్పటి కాలమున కొందఱు పితృవులయు, పూజ్యులయు, ఉపచారిత్రములను వ్రాసియు, ఛాయాబింబము (Photograph పోటోగ్రాపు) లను దీసియు, అను దినమును వారిని స్మరించుచుండగా, మరికొందఱ దెందుచేతనో (గాని) శ్రాద్ధములెందు కనియు, చచ్చినవారితో మనకేమి సంబంధమనియు, దుర్వివాదమున గోడగట్టుచుండుట, మిక్కిలి విషాదకరముగానుండ మరికొందఱు పాశ్చాత్యవిద్యావంతులు శ్రాద్ధములనే బొత్తిగా విడిచియున్నారనువార్త కర్ణతాడితమాయినతోడనే మిక్కిలి వింతను కలిగించుచున్నది

తుడు సంతసించును. భగవంతుడు సంతృప్తుడగుటవలన సర్వాభీష్టములును చేకూరును.

శ్లో॥ ఆయుఃప్రజాంధనంవిద్యాం స్వర్గంమోక్షంసుఖానిచ ।
ప్రయచ్ఛంతితథారాజ్యం ప్రీతాన్నౄణాంపితామహాః ॥

ప్రీతులగు పితృదేవతలు నరులకనంత సౌఖ్యములొసంగుదురని తాత్పర్యము. ఎదియట్లయినను సత్పాత్రుల కన్నమిడుట, పెద్దలను బొగడుట వారయందు విశ్వాసము కలిగియుండుట యెల్లవారికిని శ్రేయస్కరము. ఈ గుణములన్నియును శ్రాద్ధకర్మమందబ్బును గావున, నిది యవశ్యాచరణీయమని పెద్దలచే పరిగణింపఁబడి యున్నది.

జీవన్మృతులు.

బ్రతికియున్నంతకాలము ఎడతెగని దారిద్ర్యమనుభవించుచు, తీరని రోగముచే పీడింపఁబడువారును, కడుపు కూటికై యెప్పుడును నీచుల యిండ్లయందు పనులుచేయువారును, ఆడుదాని† మరుగున జీవించువారును, అనృతవాక్యములాడి పరులకొంపలు దీయించువారును, కృతఘ్నులును, ఆడుదానికి వెఱచి అతిథుల నభ్యాగతుల నాదరింపనివారును, ఆశ్రితులకుపకారము సేయనివారును, నిష్కారణముగా ద్వేషించువారును, ఉపకారస్మృతిలేనివారును, విశ్వాసఘాతకులును, రజస్తమోగుణప్రధానులును, భక్తులను దూషించు

---

† ఉత్తమంస్వార్జితంవిత్తం । మధ్యమంపితరార్జితం ॥
అధమంభ్రాతృవిత్తంచ । స్త్రీవిత్తమధమాధమం॥ (నీతివాక్యము)

(తాను సంపాదించిన ధనముచే జీవించుట ఉత్తమము; తండ్రిద్వార లభించిన ధనము మధ్యమము; అన్నదమ్ములద్వార జీవనముచేయుట అధమము; స్త్రీధనము అధమాధమము)

వారును మరియు నిట్టి దుష్కర్మరతులందరును జీవన్మృతులు (అనగా బ్రతికియున్నను చచ్చినవారేయగుదురు)

మృతజీవులు.

"పరోపకారాయ సతాంవిభూతయః" అను వాక్యప్రకారము పరోపకారార్థమై చెరువులు, బావులు, గుంటలు మొదలైన జలాధారములు గలుగజేసినవారును; తోటలు, గుళ్ళు గోపురములు, సత్రములు చావళ్ళు నిర్మించినవారును; అగ్రహారములు మొదలగు శాశ్వత ధర్మములు చేసినవారును; నీతిదప్పనివారును, సద్విద్యాధికులును, కృతియొనర్చినవారును, కృతినందినవారును, సత్పుత్రులను గన్నవారును, సత్యవాచాదురంధరులును, శాంతసద్గుణ భూషితులును, నిరతాన్నదానము చేసినవారును, భూతదయ పశ్చాత్తాప (ములను) సద్వ్రతమును ధరించి జీవకోట్ల నాదరించినవారును, మరియు నిట్టి సత్కార్యముల ననారిగాజేసిన మహనీయులును మృతజీవులు (అనగా చచ్చియు బ్రదికియున్నవారే యగుదురు) *

అపుత్రస్య గతిర్నాస్తి.

పుత్రులు లేనివారికి గతులు లేవనియు, రాజాధిరాజులెందరో పుత్రభాగ్యమునకై నాగప్రతిష్ఠలు, అశ్వత్థ ప్రదక్షిణాలు, గోభూహిరణ్య దానములు మొదలగు ననేక దానధర్మములు చేసిరనియు, నారచీరలు ధరించి అరణ్యమున తపముచేసిరనియు పురాణాదులయందు వర్ణింపఁబడియున్నది. ఐహికానందమునకును మరణానంతరము తిలోదకాది ఉత్తరక్రియల నాచరించుటకును పుత్రులు ముఖ్యమని కర్మకాండవలన విశదమగుచున్నది.

---

* అర్థాగృహేనివర్తంతే స్మశానేమిత్రబాంధవః । సుకృతందుష్కృతంచైవ గచ్ఛంతమనుగచ్ఛతి ॥ తస్మాత్ జాగ్రత జాగ్రతః ॥ (నీతివచనము)

అది నిజమా.

కర్మశరీరధారులగు మానవులకు కర్మకాండయందు వచింపఁబడినవాక్యములు ప్రమాణములైనను, ఆ వాక్యములు సర్వత్ర చెల్ల దని పండితాభిప్రాయము.

"శబ్దేందుశేఖరఃపుత్రో మంజూషా పుత్రికన్యకా" విఖ్యాత వైయ్యాకరణకే సరియగు "నాగోజీభట్టు" నకు బుత్రపుత్రికా వియోగము సంభవింపగా, నశ్వర దేహధారులగు పుత్ర పుత్రికలు పోయినను దన గ్రంథరూపములయిన పుత్ర పుత్రికలు శాశ్వతముగా నుందురని యా విద్వాంసుడు సమాధానముచేసికొనియెను *

పుత్రుడెవరు.

మన మూలపురుషులైన మహాఋషులు వచించిన వాక్యములు వారిచే వచింపఁబడిన పుత్రునకును, ఇప్పటి పుత్రవిషయికాభిప్రాయమునకును యెంతో వ్యత్యాసముగలదు. వేదాధ్యయన సంపన్నులని జగద్విఖ్యాతిగాంచిన యప్పటివారి విషయమై యోచించునెడ, శిశువు జనించగానే పుత్రోత్సవానందమును జెందక నామహానీయులు తమ పుత్రులను వేదాధ్యయన సంపన్నులునుగా జేసి పిదప తమ సంబంధమైన వ్యాపారములు వారియందారోపించుచుండిరి.

"త్వంబ్రహ్మాత్వం, యజ్ఞ స్త్వం లోకఇతి సపుత్రః" అనగా తండ్రి తన పుత్రుని చేరబిలచి (నాయనా) నీవు బ్రహ్మవు, యజ్ఞస్వరూపుడవు, లోకస్వరూపుండవు అని పలుకగా, నతండదివఱకే వేదా

* (ఈ విషయము సుప్రసిద్ధచరిత్ర గ్రంథకారులును విజ్ఞాన చంద్రికామండలి సంపాదకులునునగు శ్రీయుత కే. వి. లక్ష్మణరావు ఎం.ఏ. గారి జేష్ఠసోదరియు,విధుషీమణియు, పరమసాధ్వియుతల్లియు, కీర్తిశేషురాలునునైన శ్రీమతి భండారు అచ్చమాంబగారిచేర చింపఁబడియుండు "అబలాసచ్చరిత్రరత్నమాల" నుండి గైకొనఁబడియె)

ద్యయనసంపన్నుండగుటచే;—"ప్రత్యాహోహం, బ్రహ్మాహం, యజ్ఞోహం; లోకయితి" నేను బ్రహ్మను, యజ్ఞస్వరూపుడను, లోకస్వరూపుండను అని బదులువచింపగా, తండ్రి యదివఱకు తనచే జేయబడినవియు,ప్రారంభింపబడినవియునగు సమస్తకర్మలను పూర్తిగావించు కర్తృత్వమును పుత్రునియందారోపించగా, పిదప పుత్రుడా కర్మముల నన్నిటిని పూర్తిగావించి పుత్రత్వమును సార్థకపఱచు ననునీమొదలగు విషయములు పనిషద్వాక్యములు. ఈకాలమున నీయభిప్రాయమే స్వప్నతుల్యమైనది; ఇట్లుండగా, అపుత్రస్యగతిర్నాస్తియను వాక్యము సర్వత్ర వాడదగినదికాదనియు, అట్లువాడుట అసమంజసమనియు సుజ్ఞులు వచింతురు * అట్లు పుత్రులుకలవారికే సద్గతి తక్కినవారికి ముక్తిలేదనుమాట సర్వత్రచెల్లునేని భీష్ములు, ఆంజనేయులు మున్నగు మహనీయుల విషయమై యేమి చెప్పవలెనో యూహింపనలవిగాకున్నది. మహనీయులు మఱికొందఱు పుత్రశబ్దార్థము వివరించుచు "పున్నామ్నోనరకాత్త్రాతా పుత్రయిత్యభిధీయతే" 'పుత్' అను నరకమునుండి బాధలేకుండ తండ్రిని రక్షించువాడు పుత్రుడనంబడును† ఒక పరమహంస (యోగ) సమాధినిష్ఠుడైయుండ నమ్మహాత్ముని స్థితినెఱుంగని యొక గృహస్థు (అతనిజూచి) యోగివరా! మీరేల సకాలంబున సంధ్యావందనము చేయరు అని యడుగగా నతండు;—

శ్లో॥ మృతామోహమయీమాతా జాతోబోధమయస్సుతః।
సూతకద్వయసంప్రాప్తౌ కథంసంధ్యాముపాస్మహే॥

ఓ గృహస్థుడా! అజ్ఞానమనియెడు తల్లిచచ్చినది; సుజ్ఞానమనెడి పుత్రడుపుట్టినాడు. ఇట్లు సూతకము (మృతాశౌచము) పురుడు (జాత

* శ్రీ శివానందులవాక్యము. † స్మృతివచనము

శౌచము) లు రెండును సంభవించియుండగా సంధ్యావందనము చేయుట కెట్లగును అని వచించెనని వాసిష్ఠోపాఖ్యానమున వివరింపఁబడియున్నది. ఇందువలన పుత్రశబ్దార్థము జ్ఞానమని దెలియువచ్చుచున్నది. గనుక పుత్రుడనగా 'జ్ఞానము' జ్ఞానవంతులే పుత్రవంతులు; జ్ఞానహీనులే అపుత్రవంతులు కావున "అపుత్రస్యగతిర్నాస్తి" అనగా, జ్ఞానహీనులకు గతిలేదని పెద్దలు వక్కాణించిరి * ఇట్టి పుత్రుని బొందుటకై ప్రయత్నించుట శ్రేయస్కరము.

కవిత్వము.

కం॥ ధర్మములలోనను త్తమ
ధర్మము కావ్యమునిజంబుధరనెవ్వనికా (
ధర్మచేతనుగలుగును
ధర్మనువసియించు నెక్కుదైవతయుగముల్ ॥

అని అప్పకవి తన ఛందశాస్త్రమున వచించెను; కవులు లోకమునకు ప్రాణమువంటివారు.

చ॥ కవికమలాసనుండు త్రిజగత్పతిశుక్రుడుశూలపాణియుఁ ॥
కవులనన్సరే కవులుగారే పరాశరబాదరాయణుల్ ॥

బృహస్పతిదు బుసగురుతేము 'కవులే' యని యొకవిద్వాంసుడు వచించెను.

వాల్మీక వ్యాసాది మహాకవులు, రామాయణ భారతాది గ్రంధములను వ్రాసియుండగనే గదా ఇప్పటివారికా విషయములు దెలియుచున్నవి.

---

* ఆత్మస్వరూపము తెలియుంగులే జ్ఞానము. అది మరచియుండుటే అజ్ఞానము అనగా మృత్యువగుగాను. "ప్రమాదం వై మృత్యుమహంబ్రవీమి" స్వస్వరూపమును మరచియుండుటే మృత్యువని శ్రీశంకరులు వచించిరి.

తే॥గీ॥ రామకథలోన కపులువారాశిగట్టి ॥
రనుచువాల్మీకిచెప్పంగ నఖిలజనులు ॥
నేనువనుచు నెఱింగిరిచెప్పకున్న ॥
నదియునొకపాగదీవి యటంచ్రుగాదె ॥

కపులు సముద్రమునకు సేతువగట్టిరని వాల్మీకియనుకవి చెప్పి [illegible] సదా 'సేతున' యని యనేకులు దర్శించుచున్నారు. అతడు చెప్పకుండిన యెడల నదియొక దీవిగట్టుయని భావించియుందురు కావున కవులు పూజనీయులు, వారికవిత్వము జ్ఞానదాయకము.

సుకవులు.

సత్యము, ధర్మము, శాంతము, భూతదయ, భగవద్భక్తి, సన్మార్గము మొదలగు సద్విషయములను బోధించు "కవిత్వము చేయువారు" సుకవులు.

కుకవులు.

నీతిబాహ్యములైన కామక్రోధాదులను; శృంగారమును గొప్పగావర్ణించు కథలను, వ్యంగ్యార్థములను, నాస్తికవిచా ములనుగురించి కవిత్వముచేయువారు కుకవులు.

నవరసములు.

శృంగారరసము, వీరరసము, కరుణారసము, అద్భుతరస హాస్యరసము, భయానకరసము, రౌద్రరసము బీభత్సరసము, శాం రసము అను నీతొమ్మిదిరసములను సందర్భానుసారముగా ప్రవే [illegible] వ్రాయగలవారు మహాకవులు. అట్టి కవిత్వము శ్రవణా నాహ్లాదము.

గ్రంధములయందంకితము వేయుటడంభమా.

గ్రంధములయందంకితము వేయుట డంభముకాదు. అట్లనుట దురభిప్రాయము; ఇది గ్రంధకర్తల సత్కీర్తినిజూచి యోర్వజాలక, యిాకేవిధమానను గ్రంధకర్తలను దూషించుటకు వీలులేకలేనిపోని కుట్రలుచేయుచు, యిట్టి దురభిప్రాయగ్రస్తులై యఘసంకులపంకమునఁబడుటకు మార్గము. అట్లంకితము వేయక విడచిపెట్టిన గ్రంధమునకు గౌరవమబ్బదు; వ్యాపకము కలుగదు. లోకములో నొకనికొక బిడ్డపుట్టును; జాతకముౘ్రాయుటలో ఇట్టివారిపుత్రుడు యిట్టివాడు అని వ్రాయకపోయిన నాబిడ్డ యెవరిబిడ్డయనివేరు ? ఒకవేళ ఆబిడ్డ పురోవృద్ధికి నిదర్శనము లెక్కడనుండి కలుగును; కావున వివరములు వ్రాసియే తీరవలెనుకదా ? అట్లే గ్రంధకర్త పేరులేనిదే శోభింపదు అట్లంకితము వేయుట డంభమేయైయుండినయెడల శ్రీవాల్మీక, వ్యాస, పరాశరాదులును; శ్రీకబీర్దాస, జయదేవ, పురంద, తులసీదాసులాదిగాగల వారును; శ్రీపోతనామాత్య రామదాసాదులును; శ్రీశంకరాచార్య, రామానుజాచార్య, మద్వాచార్యులాదిగాగల మహానుభావులందరును ఆమార్గము నవలభించియుండరుగదా ?

ఆవిషయమట్లుండని; బిడ్డలులేనివారు సంతానవంతులఁజూచి దుఃఖించుట సహజము. (కుంతీదేవి గర్భమున ధర్మరాజుబుట్టగా గాంధారి కడుపుగ్రుద్దుకొన్న విషయము సర్వజన విదితమేగదా ?) గ్రంధరచనాకౌశలము లేనివారు గ్రంధకర్తలజూచి దుఃఖించుట స్వభావముగనే యున్నది.

ఇదివరకేయుండు గ్రంథములు చాలవా.

మహనీయులు వ్రాసియుంచిన గ్రంథము లనేకము లుండగా వాట్లను జదివిన చాలదా? ఇప్పుడు నూతనగ్రంథ మెందు కనుచుండువారు కొందఱున్నారు.

మహనీయులు కట్టించినట్టి దేవాలయములు [illegible] లేకనుండగా మరల నూతనముగ నెట్టి కట్టడముల నెందుకు కట్టుదురు. మరియును మహనీయులు వ్రాసియుంచిన గ్రంథములు [illegible] ముగ్గురు జనులచేతనే [illegible] చున్నది. లోకమున [illegible] సంతులైన పుత్రులు జనించియున్నారు, [illegible] సంతోషించి యాబిడ్డలను పోషించుట చాలదా? [illegible] కాదు; ఇతరులబిడ్డ [illegible], [illegible] పుట్టినగాని తృప్తిపడరు. [illegible] బిడ్డలు [illegible] తమబిడ్డలను [illegible] తమబిడ్డలను [illegible] జి పోషించుటకుగాదా? అట్లే గ్రంథములు వ్రాసియుంచి [illegible] న పూర్వపురాజులు, విద్యావంతులు, ధనవంతులు, [illegible] వద్ద గ్రంథములు [illegible] గ్రంథములుగా [illegible] న్యాయము నొసంగి [illegible] దీనికి శ్రీరామాయణ మహాభారత [illegible] యితరుల గ్రంథములను [illegible] యగునా? ఇదంతయు ఓర్వలేనివారి యభిప్రాయము; గావున యితరులబిడ్డలను [illegible] తమబిడ్డలను పోషించునటులనే యితరుల గ్రంథములను [illegible] స్వగ్రంథలను పోషించుచుండుట సుజనలక్షణము.

ఓర్వలేనితనమనగానేమి.

ఆ॥ వె॥ జనులు మేలుగోరి, సంచరించుట మేలు ॥
ధనుజనులనువిర్ధ, నుండునైన ॥
పరులకీర్తిజూచి, భరియింపలేనివా ॥
రుండనేమిభూమి, నుండకేమి ॥

లోకములో జనులకనేక గుణలోపములుండును; లోపము లేని మనుజులెక్కడనోగాని యన్నిచోట్లను గానరారు. అట్టిలోపములలో ముఖ్యమైనదియు పండితపామరులాదిగాగల యాబాలగోపాలమునంతయు దన వశమునవర్తింపజేయునదియునగు దుర్గుణ మొక్కటికలదు. అదియే "ఓర్వలేనితనము" అనగా యితరుల క్షేమమునుజూచి యోర్వలేకుండుట. ఈ దుర్గుణముచే బద్ధులై పండిత పామరులనేకులు కుజనులై (తరువాత కుమతులై) తుట్టతుదకు (జన ద్రోహులై) లోకకంటకులగుదురు. పరుల మేలునుజూచి యోర్వలేక కన్నీరుమున్నీరుగా దుఃఖించువారు కొందఱును; అయ్యో ఊరంద రూ గుండ్రాళ్ళవలెనుండగా నాబిడ్డకే జ్వరమురావలెనా యనుచు కొందరు దుఃఖింతురు. ప్రక్కయింటప్రాయి మండుచున్న తన యింటిప్రాయిలో నిళ్ళుబోసి వారింటను యిట్లే కానిమ్మనువారు కొందఱు; ఇట్లనేకరీతుల మండిపడుచుండుటయే ఓర్వలేనితనము. దీనినుండి విముక్తించెదమంగాని పారమార్థికచింత లభింపదు

మండూకములు రాజునుకోరుట.

ఒకానొక తటాకమునందు వాసముచేయుచుండిన కప్పలు కొన్ని యొకనాడు సభచేసి తామట్లుండుట సరికాదనియు, తమకొక రాజును యేర్పఱచుకొనుట మంచిదనియు దలచి "అంగారకుని" గురించి ప్రార్థింప నతండొక ప్రమానిదుంపను తటాకమునవైచి

యదియే రాజు అని చెప్పగా, కప్పలు సంతోషించి దినక్రమమున యాదుంపవద్దకుచేరుచు దానిపైఁబడుచు అది యచేతనమై యుండు టఁగాంచి యలక్ష్యభావము జెంది, మరలనాకప్పలన్నియు నొకచోట గూడి తమరాజుపయోగము లేదనియు, వేరొక జీవముగల రాజు కావలెననియు నిశ్చయించి మరల అంగారకుని వేఁడుకొనగా, నతం డాకప్పల గర్వమునకుగోపించి, యొకబలిసిన కొంగను వాటికి రాజుగాబంప, నాబకము తన సంపూర్ణాధికారమును చెల్లించుచు, దినప్రతి పదియిరువది కప్పలను దిననారంభింప మండూకములు మిక్కిలి వ్యథఁజెంది యారాజు తమకక్కరలేదని యంగారకునితో మొరబెట్టనతండు «మీరేవిషయమును సుఖమని కోరితిరో దానినే దండనగ ననుభవింపుడు" అని యానతిచ్చెనని (1) చిన్ననాడేదో యొక పుస్తకమున చదివినదిప్పుడు స్ఫురించుటఁ జేసి యిచ్చట జేర్చితిని.

అనగా నిరుపాధికముగానుండు శాస్త్రివాక్యములనువిడచి గొప్ప శాస్త్రివిదులు (ఆచరింపసాధ్యముకాని) గొప్పసిధులను కోరు ట సమంజసముకాదను విషయము నీకథ చక్కగా బోధించుచున్నది.

---

(1) What you wanted as a reward keep as a punishment.
(From a reader)



ఓమ్.

శ్రీ సుజ్ఞానచంద్రోదయము—౧౦వ కళ.



గానము.

నిత్యానందనిలయుండగు భగవంతునిచే సృజింపంబడిన ఎనుబదినాలుగులక్షల జీవరాసులలో మానవులగ్రగణ్యులు. ఆత్మతరణోపాయ తత్సాధనములు మనుజులకేగాని యితరజీవులకులేదు. ఆత్మతరణోపాయమునకు సాధనము సుజ్ఞానము; జ్ఞానమునకు మనస్థైర్యము కలుగవలయును. "మనఏవమనుష్యాణాం కారణం బంధమోక్షయోః" (అని స్మృతివచనము) మనస్సే సర్వమునకుఁ గారణము; అది యింద్రియచేష్టల ననుసరించుచుండును. (అనగా) కండ్లు దేనిని చూచిన దానివెంటజనును. చెవులు దేనినివిన్న దానినే యనుసరించును. ఇట్లు చంచలస్వభావముతో గూడియుండుట వలన దాని చంచలత్వమునువారించి యొక స్థాయియందు నిలుపుటకై యార్యులు పరమానందకరమైన గానవిద్యను ప్రచురించిరి.

నాదోపాసన.

అట్టి గానము (1) హృదయకమలమునుండి జనించు నాదము వలన బుట్టుచున్నది.

శ్లో॥ నాదేనవ్యజ్యతేవర్ణః పదంవర్ణాత్పదాద్వచః ।
వచసోవ్యవహారోయం నాదాధీనమతోజగత్ ॥

(I) Metton says it(గానము)melts the rocks

నాదమువలన అక్షరములును, అక్షరములవలన పదములును, పదములవలన లోకవ్యవహారమును గలుగుచున్నది కావున, నాద శబ్దము సంగీతపర్యాయపదముగా శాస్త్రములందు వాడుటనుబట్టి లోకములన్నియు సంగీతంబువంబుట్టి వృద్ధిజెంది నాదమయములై యొప్పుచున్నవని పెద్దలు చెప్పుచున్నారు

అనుపమాన సంగీతవిద్యా విశారదుండును విఖ్యాతి జెందిన త్యాగరాజు *

బేగడరాగము — ఆదితాళము.

నాదోపాసనచే శంకర। నారాయణ విధులు వెలసిరి ॥ ఓమనసా
[పల్లవి

వేదోద్ధరులు వేదాతీతులు। విశ్వమెల్లనిండియుండేవారలు॥ అ॥

చరణము॥ మంత్రాత్ములు యంత్ర। తంత్రాత్ములు మహిమ, మంత్రములెన్నోగలవారలు॥ తంత్రీలయస్వర। రాగవినోదులు త్యాగహృత్సాంతనివాసులు ॥నా॥

శంకర, నారాయణ, బ్రహ్మలు వేదంబులనుద్ధరించిన మహానుభావులు వేదాతీతులై ముక్తికాంతాదగ్ననానందమయులైన వారలు, మంత్రాత్ములు, యంత్ర తంత్రాది మహిమోన్నతులు; తంత్రి, తాళ, రాగవినోదులు మొదలగు మహానుభావులందఱును, నాదోపాసనచే ప్రపంచమును తరించిరి. (అని నాదోపాసన మును నేర్పోగాడిరి)

ప్రణవమే సంగీతము.

సకలలోకోత్పత్తికి గారణభూతంబైన 'ఓం' అను ప్రణవము అ, ఉ, మ, అను త్రివర్ణములున్నవి;—

---

* త్యాగయ్యగారని కూడ వాడుకకలదు. ఈ మహనీయుడు రామభక్తాగ్రేసరుడు.

శ్లో॥ ఓంకారంనాదరూపంచ । ఓంకారంమంత్రరూపకం ।
ఓంకారంవ్యాప్తసర్వత్ర । ఓంకారంగోప్యమానసం ॥

తా॥ ఓంకారమే నాదరూపము, ఓంకారమే మంత్రరూపము, ఓంకారమే సర్వవ్యాపకము, ఓంకారమే మనోగోప్యము (సర్వము నోంకారమే యగును)

శ్లో॥ ఓంకారప్రభవా వేదాః । ఓంకారప్రభవస్స్వరాః ।
ఓంకారప్రభవాస్సర్వం । త్రైలోక్యంసచరాచరం ॥

తా॥ వేదములు, స్వరములు త్రిలోకములు, చరాచరములు మొదలగు సర్వమును ఓంకారమువలననేబుట్టినవి.

ఇట్టి 'ఓం' అను ప్రణవమందుగల అ కారము ఋగ్వేదము; ఉ కారము యజుర్వేదము; మ కారము సామవేదము. అ కారము నాదము, ఉ కారము బిందువు, మ కారము కళ. అ కారము బ్రహ్మ, ఉ కారము విష్ణువు, మ కారము శివుడు. ఇట్లు ఓంకారమను ప్రణవమే సంగీతమునకు మూలాధారము.

ఐహిక వ్యాపారములం త్యజించి యరణ్యములకేగి ఘోరతపం బాచరించు మహర్షులు 'ఓం' అను ప్రణవోపాసన (అనగా నాదోపాసన) చే తరింతురు. అట్టి ప్రణవము భవరోగమునకు ఔషధము. అట్టి యౌషధమును మహాత్ములు శ్రద్ధతో స్వీకరింతురు. వట్టి యౌషధమును స్వీకరించుట కసహ్యముజెందు మందమతులకా యౌషధమును మార్గముగానూర్చి, తేనె లేక చక్కెర మొదలగు వాటితో నిచ్చునట్లు, 'ప్రణవ' మహాత్మ్యమెఱుంగక సంసారపాశములోజిక్కి శ్లేష్మములో దగులుకొన్న ఈగలవలె మిడుకరించెడి అజ్ఞానులకు ఓంకారసముజ్జృంభణమగు గానమే భవతారకంబగు బ్రహ్మవిద్యగానున్నది.

దీని సహాయముచేత చంచలంబగుచిత్తమును క్రమేణ సాధింపవచ్చును; కావున ప్రణవవిజృంభణమే సంగీతము. సంగీతమునకు జన్మస్థానము ప్రణవము. ఈరెంటికిని కేవల సంబంధముకలదు.

రాగములు.

అట్టి ప్రణవసముజ్జృంభణమున స, రి, గ, మ, ప, ద, ని, అను సప్తస్వరములు జనించి షడ్జమ, ఋషభ, గాంధార, మధ్యమ, పంచమ, దైవత, నిషాధములను; శృతి, స్థాయీ, భావముల ననుసరించి రాగోత్పత్తియయ్యెను. అట్లు జనించిన రాగములనేకములుగానున్నను అందు ముఖ్యమై ఆధునికులచే విశేషముగా వాడబడురాగములు ముప్పదిరెండు.

శంకరాభరణ, ధన్యాసి, కల్యాణి, రామక్రియ, భూపాళి, వసంత, నాటీ, కాంభోజి, ఘూర్జరి, భైరవి, గుండక్రియ, బిలహరి, బంగాళి, పదమంజరి, మేఘరంజని, దేవగాంధారి, కురంజి, శ్రీ, గౌళ, సింధు, దేశాక్షురి, వరాళి, సావేరి, మంగళకౌశికి, నారాయణి, అఠాణ, ఆరభి, తోడి, మధ్యమావతి, కేదారగౌళ, హిందూస్థాని, అను 32 రాగములు *

సంగీత సహాయోపకరణములు

సంగీతమునకు సహాయముగా వాద్యము లనేకములున్నను అందుముఖ్యములై యిప్పుడు ప్రచారమందుండునవి వీణ, ఫిడేలు (పిటీలు) తుంబుర, మృదంగము మొదలగునవి† ముఖ్యాంగములు.

---

* ఇంకను అనేక రాగములు వాడుకయందున్నను ఈకాలమున హిందూస్థానియే విశేషించియున్నది.

† సారంగము. వేణునాదము, జలతరంగిణి, మోర్సింగ్, పియానా, హార్మోనియం, పిల్లనగోవి, బ్యాండువాద్యములను నెన్నియోకల్లవు

గానవైఖరి.

గానము రాగరూపమై తాళము (లయ) ననుసరించి యుండును. తాళము ఏడువిధములు.

శ్లో॥ ధృవమఠ్యౌరూపకశ్చ జంపోత్రిపుటఏవచ ।
అటతాళైకతాళాచ సప్తతాళాః ప్రకీర్తితాః ॥

ధృవము, మఠ్యము, రూపకము, జంపె, త్రిపుట, అట, ఏక తాళము అని ఏడువిధములు. ఇట్లు శృతి, లయ, రాగ, స్థాయిలననుసరించి సంగీతము ఈశ్వరస్తోత్రమునకానందదాయకంబుగా సనాతనాచారమై "శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగా నరసంఘణిః" అను పండిత వాక్యానుసరణి ఆబాలగోపాలంబులకును తిర్యగ్జంతువులకును పరమానందదాయకంబైన సంగీతము సర్వజన సమాధరణీయమైయున్నది.

నృత్యవిద్య.

ఇట్లు పరమానందకరంబైన సంగీతవిద్యకు దోడుగా నృత్యము (అనగా నాట్యము) భరతాది మునులచే ప్రచురింపఁబడెను. ఈ నృత్యవిద్య త్రిమూర్తులు, దేవతలు, గంధర్వులు, మానవులు మొదలగువారిచే ననుష్ఠింపఁబడుచున్నది.

పంచచామరము.

జయత్వదభ్రవిభ్రమభ్రమద్భుజంగమస్ఫుర ॥
ద్ధగద్ధగద్వినిర్గమత్కరాళబాలహవ్యవాట్ ॥
ధిమిద్ధిమిద్ధిమిధ్వనన్మృదంగతుంగమంగళ ॥
ధ్వనిక్రమప్రవర్తితప్రచండతాండవశ్శివః ॥

శివుడుద్ధత నృత్యము చేసెనని విశదమగుచున్నది; మరియు, శివుడు నాట్యమాడెననియు, విష్ణువు మద్దెలవాయించెననియు పురాణములయందు తెలియవచ్చుచున్నది.

దేవదాసీవిచారము.

ఇట్టి పవిత్రమైన భరతవిద్య;— మహాదేవ, నందికేశ్వర నారద, కోహాళ, మతంగ, శుక్ర, గౌతమ, భరతోపాధ్యాయ గాలవ, ఆదిశేష, కాశ్యప, కాత్యాయను, ఆంజనేయు, జైమిని రావణ, అర్జునాది మహనీయులచే నభివృద్ధిచేయబడి, శుద్ధప్రవర్త ముగల నాకీమణులచే భగవత్పూజా సమయములయందును, ఉత్స కాలములయందును జరుపబడుచుండెను. అట్టి పవిత్రచరిత్రులై యా నాకీమణులకు దేవదాసీలను నామము చెల్లుచుండెను.

ఇప్పటివారు.

అట్లు దేవాలయములయందును, ఇతర స్థలములయందు పూజాకాలమున హారతి మొదలగు కార్యములకు దేవదాసీ నియమించియుండినందున నాయాచారమే నేటివరకును చెల్లుచు ది; కాని ఇప్పటివారినడత కేవల విచారకరముగానున్నది వారిచే భగవత్కైంకర్యములు చేయించుట తగదని పండితులు దయూహించుచున్నారు *

* మైసూరు రాజ్యమున దేవాలయములయందు వేశ్యలచే భగవత్కైంకర్య చేయించు ఆచారమాపివేయబడినదని (మామిత్రులవలన) వింటిమి.

శాస్త్రప్రకారము దేవాలయములలో దేవదాసీలుండవలసినదనియు, దే యన భగవద్దాసురాలగు బ్రహ్మచర్య స్త్రీయనియు, దేవదాసి సర్వజనులకును త సమానురాలనియు, దేవదాసీనులు దేవళములు అలికి ... ... పూలుక వచ్చిన భక్తులకు అన్నపానములందించుట, దేవళమందే నివసించుట, భగవతీ లు పాడుట యిత్యాది పనులు చేయుచుండవలయుననియు; ఇప్పటి భోగము దేవాలయములయందు ప్రవేశించినచో దేవునికి పునః ప్రతిష్ఠ కావలసినదనియు, తులు తీర్మానించినందున, తిరువాన్కూరు మహారాజుగారు తమ రాజ్యమందలి లయములలో నాకరీలయందున్న భోగమువాండ్లనందరిని తీసివేయించిరి. (1)

(హిందూసుందరిపత్రిక. ఆగష్టు

వేశ్యాకాంతలు.

అమూల్యమయిన గానవిద్య పాతివ్రత్యమునకు పరమశత్రువులైన వేశ్యలపాలగుటచే, దానియందలి పారమార్థికభావము పూర్తిగా చెడియున్నది. గాన నృత్య* ములు రెండును వేశ్యలవలలో

శ్లో॥ అపూజ్యాయత్రపూజ్యంతే పూజ్యాయత్రావమానితః ।
తత్రత్రయం ప్రవిశంతి వ్యాధిదుర్భిక్షతస్కరాః ॥

ఎచ్చట అపూజ్యులను పూజించుటయు, పూజ్యులను [illegible] కలదో అచ్చట వ్యాధి, దుర్భిక్షము, తస్కరభాద యును కలిగియుండును.

(1) వేశ్యావివాహము:— ది 9-3-12 తారీఖున గుంటూరు కాపురస్థురాలగు జవ్వంగుల కామాక్షమ్మయను వేశ్యాంగన తనకుమార్తెయైన నాగరత్నము యనె చిన్నదానిని నీచమగు వ్యభిచారవృత్తినుండి మాన్పింపదలచి, గుంటూరుజిల్లా పొన్నూరుకాపురస్థుడు పినపాల నాగభూషణముగారి భావమరది పార్థసారధియను చిన్నవానికిన్ని యాతీరునసె సదరుజిల్లా చేబ్రోలు కాపురస్థుడు తీగెల నరసింహ్వము తనకుమార్తెయైన వరలక్ష్మిని పొన్నూరు కాపురస్థురాలు పినపాల రాజలక్ష్మి కుమారుడు శ్రీరాముడను చిన్నవానికిన్ని యిచ్చి పాణిగ్రహణమహోత్సవములు గావించుటచే కేవలము వ్యభిచారమే వృత్తిగాగల యీ వేశ్యాకులజులు ఇప్పుడిప్పుడు తమ [illegible] పములను గ్రహించి మిగుల హేయమైన తమవృత్తులనుండి తొలగి యిట్టివివాహములు తమలో తాము గావించుకొనుట [illegible] కొంతయు మిగుల సంతోషముగా యుండుటంబట్టి తమబాలికలుచాలక మిగుచిక్కిలి యితరకులజుల పసిపాపలను వెతకిదెచ్చి వ్యభిచారవృత్తికై పెంచెడి [illegible] పైన యుదాహరింపబడిన రెండువివాహములను తలచియైన మిగులసిగ్గుజెంది బుద్ధికలిగి తనుదురాచారాభిమానమునుండి దూరులై స్వకులమునకు వన్నెగలిగింతురని నెమ్మనంబున నమ్ముచున్నాడను.

బాబు పి. యస్- నౌషర్ వాంజి.

3—4—1912 (ఆంధ్రపత్రిక)

---

* గీతప్రధానం ప్రవదంతినృత్యం । నృత్యప్రధానం ప్రవదంతి [illegible]ం ॥

(కోహళాచార్య

తా॥ నృత్యము గీతమును. వాద్యము నృత్యమును అనుసరించియుండును

జిక్కియున్నది. (నైజమైన) నృపుమందును స్త్రీలు నాతిమణులు నృత్య గీతాదులను నేర్చుకొని (సహజమైన) అభినయములతో నేత్రశ్రోత్రానందము కలుగజేయుటచే పురుషులు పరవశులై భూలోకమే స్వర్గలోకమని తృప్తి జెందుచుందురు. అట్టి గానవిద్యకిం దోడుగా నిప్పటి వేశ్యాకాంతలు హేయమైన వ్యభిచారవృత్తి ననుసరించియుండుటచే వారి గౌరవమునకు హానిసంభవించియున్నది.

శ్లో॥ జాత్యంధాయచదుర్ముఖాయచ జరాజీర్ణాఖిలాంగాయచ ।
గ్రామీణాయచ దుష్కులాయచగళత్కుష్ఠాభిభూతాయచ ॥
యచ్ఛంతీషుమనోహరం నిజవపుర్లక్ష్మీలవశ్రద్ధయా ॥
పణ్యస్త్రీషువివేకకల్పలతికాశస్త్రీషురజ్యేతకః ॥ (భర్తృహరి)

తా॥ పుట్టుగ్రుడ్డివానికిని, ముఖము వికృతముగా నుండువానికిని, ముసలివానికిని, జడునకును, కులహీనునకును, కుష్ఠరోగికిని, ద్రవ్యమున కాశించి తమ సుందరశరీరములను ఒప్పగించుచు, వివేకమను కల్పవృక్షమునకు కత్తులవలెనుండు వేశ్యాస్త్రీలను* ఎవ్వఁడు కోరునని దూషించుచున్నాడు.

పాతివ్రత్యమునకు మూలబంధమైన వివాహకార్యములకు వారిని బిలిపించుట హేయమను అభిప్రాయమున పండితులనేకు లేకీభవించియున్నారు.

శ్లో॥ దర్శనాచ్చిత్తవైకల్యం । స్పర్శనాత్తుధనక్షయః ॥
సంభోగాత్కిల్బిషంపణ్యా । స్త్రీణాంప్రత్యక్షరాక్షసాం ॥

తా॥ పణ్యస్త్రీలను చూచుటచే చిత్తచాంచల్యమును, తాకుటచే ధనక్షయమును, సంభోగముచేత పాపమును వచ్చుటవలన వారాంగ

* వారియందును యోగ్యముగానుండువారు లేరా? యని కొందఱు వాదించిరి. యోగ్యతగలవారెచ్చటను గౌరవమునొందుచునేయున్నారు.

నలు ప్రత్యక్ష రక్షస్సులనుగా జెప్పబడియున్నది. వారి సహవాస ముచేసిన పిమ్మట సన్మార్గమునకు మరలుట దుర్లభము.

" అంగారసదృశీనారీ ఘృతకుంభసమఃపుమాన్ " అనగా స్త్రీలు అగ్నివంటివారు, పురుషులు నేయివంటివారు; అగ్ని చెంతనుండు నేయి కరుగక మానదని సుజ్ఞులయభిప్రాయము.

శ్లో॥ విశ్వామిత్రపరాశరప్రభృతయో వాతాంబుపర్ణాశనా ॥
స్తేపి స్త్రీముఖపంకజం సులలితం దృష్ట్వైవ మోహంగతాః ॥
శాల్యన్నంసఘృతంపయోదధియుతం భుంజంతియేమానవా ॥
స్తేషామింద్రియనిగ్రహోయదిభవేద్వింధ్యఃప్లవేత్సాగరే ॥

తా॥ గాలిని ఆకులలములను తిని కాలముగడుపుచుండిన, విశ్వామిత్రుడు పరాశరుడు మొదలయిన మహర్షులు సయితము స్త్రీముఖపద్మమును చూచినప్పుడు మోహపరవశులగుచుండగా; నేయి, పాలు, పెరుగులతో వరి యన్నముదిను సంసారులకే ఇంద్రియనిగ్రహము కలిగినయడల వింధ్యపర్వతము నీటదేలవలసినదేయని భర్తృహరి వచించెను.

ఈ యర్థమునే తత్వకోవిదులైన శ్రీవేదవ్యాసులు "బలవానింద్రియగ్రామో విద్వాంసమపికర్షతి" అనగా ఇంద్రియములు బలవంతమైనవి. అవి విద్వాంసులనైనను తమవైపునకు యీడ్చునని వచించిరి. మహనీయులపాడే యిట్లుండగా, ముక్కిడిమానవులగతి ఏమి ? కావున వేశ్యాకాంతలసహవాసము చేయకుండుటొకటే దీనికి సదుపాయము. అట్లుగాక చిత్తమేమాత్రమైనను వారి జేరెనేని మరల వశమగుట దుర్లభము.

శ్లో॥ కామినీకాయకాంతారే । కుచపర్వతదుర్గమే ॥
మాసంచరమనఃపాంథ । తత్రాస్తేస్మరతస్కరః ॥

వేశ్యయొక్క శరీరమనెడి యరణ్యంబున మనస్సనెడి పాంథుని సంచరించునటులఁజేయకుము. ఏందుకనగా, నాయరణ్యమున స్తనములనెడి పర్వతదుర్గములయందు మన్మథుడనెడి చోరుడుపొంచియుండునుగాన, తెలివికలిగిప్రవర్తించవలెనని యొకవిద్వాంసుడు వచించెను.

తే॥గీ॥ ఒకనితోఁగూడిభాషించు నొక్కనరుని ॥
జూచునువిలాససంపద సొంపుగులుక ॥
మరియు నొక్కనిదలచును మనసులోన ॥
గూర్చుప్రియుఁడెవ్వఁడోముద్దుగుమ్మలకును ॥

అని మరియు;—

శ్లో॥ ఏతాహసంతిచరుదంతిచ విత్తహేతోః ॥
విశ్వాసయంతిపురుషం నతువిశ్వసంతి ॥
తస్మాన్నరేణ కులశీలసమన్వితేన ॥
వేశ్యాశ్మశానసుమనాఇవ వర్జనీయాః ॥

తా॥ (వేశ్యలు) ధనమునిమిత్తమయి నవ్వుదురు, ఏడ్తురు, నమ్మింతురు; తాము వారిని నమ్మరు; కాబట్టి కులశీలముగలవారు వేశ్యలను శ్మశానమందలి పుష్పములవలె విడువవలయును.

శ్లో॥ కశ్చుంబతికులపురుషో వేశ్యాధరపల్లవంమనోజ్ఞమపి ॥
చారభట చోర చేటక విట నట నిష్ఠీవనశరావమ్ ॥

తా॥ ఎంతమనోహరమయినను దూతలకును, భటులకును, దొంగలకును, దాసీకాండ్రకును, విటులకును, నటులకును తమ్మ ఉమియుపాత్ర (పీకుదాని) వంటిదయిన వేశ్యాధరమ

* వారి యోగ్యతగలవారెవ్వరైను దెవడు పానముచేయునని దూషించియున్నారు.

వేశ్యామాతలు.

ఇట్లు పెద్దలచే దూషింపఁబడిన వేశ్యాకాంతలను మోహాంధకారమగ్నులయిన పురుషులు విడువజాలక వారివలలోఁ జిక్కికొని యుండఁగా, వారితల్లులు (వేశ్యమాతలు) ఘటనాఘటన చమత్కార సామర్థ్యసమేతు రాండ్రగుటవలన, తమవిన్నాణపుమాటలచే విటులనుమోసపుచ్చి, పెక్కుమిషలచే వారి ధనమునెల్ల కొల్లకొట్టుచు ఆస్త్రీయుం [illegible]ను విటులను అల్లునివరుసతోఁ ఇంద్రుఁడు చంద్రుఁడని ముఖస్తుతి చేయుచు, అగ్గిలేకనే విటులనుదహింపఁజేయుచు ఆ స్త్రీము గిసిన* వెంటనే తిరస్కారభావము జూపించుచు తుదకు నిర్దాక్షిణ్యముగా దిట్టుచు, క్రొత్తగా [illegible]చే మొదటివానికర్ధచంద్రప్రయోగములు చేయించుట మొదలగు నానావిధహింసలచే విటులను నొప్పించెడి [illegible]శ్యమాతలకంటే యమకింకరులు వేఱెక్కడనున్నారని† అనుభవజ్ఞులనేకులు పలుమారు వచించియున్నారు. ఈహింసలనేకముగా జెందినయొక కవి;—

గీ॥ తనకునేమిత్రవిఁతలకెత్తిరమరుపి ॥
యుర్విమనుజులేమియొసగరైరి ॥
వింగివారసతులనిర్మాతృకలజేసి ॥
పుడమిమాతృభూతములసృజించె ॥

ఆ బ్రహ్మదేవునకు దేవతలేమి మోపియంపిరి, మనుజులేమి యియ్యక పోయిరి. దేవలోకమున వేశ్యలకు తల్లులులేక జేసి భూమియందా భూతములను సృష్టించెను అని బ్రహ్మనునిందించెను. (ఈవిషయమెట్లు

* ఈ విషయము నే పామరులుసయితము గ్రామ్యభాషయందు యాలపదముగా జెప్పుదురు

† విటులపాలిటి యమదూత వేశ్యమాత ॥

న్న ను) వేశ్యామాతలవలని బాధలు దుస్సహమని బోధపడుచున్నది. కావున వివేకముగలిగి ప్రవర్తించుట సర్వజనులకును శ్రేయస్కరము.

వేశ్యలు నవరసభరితులు.

విటజనోచ్ఛిష్టములచే జీవించెడి వెలయాండ్రను నవరసభరితులని కొందఱు వర్ణించుచుండుటఁజూచి; విటులయెడల శృంగార రసమును, బిడ్డలయందు వీరరసమును, దూతికలయందు కరుణారసమును, విటుల బంధువులయందు రౌద్రరసమును, పతివ్రతలయందు హాస్యరసమును, కామోన్మత్తులయం దద్భుతరసమును, ధనవంతులుకాని విటులయందు భీభత్సరసమును, సచ్చరిత్రులయందు భయానకరసమును, సువర్ణమునుజూడగా శాంతరసమును గలిగి వర్తించెడి వారకాంతలు నవరసభరితులనుటకేమి సందేహముగలదని శ్రీ శివానందులోకనాడానతిచ్చిరి *

* సూళెసుంకదనాయి । మిండజూలునాయి ॥
నూళోరతాయొందుముదినాయి ॥
అవరప్పహాశ్యాదనాయెంద సర్వజ్ఞ ॥ (సర్వజ్ఞమూర్తివచనము)

కం॥ కాముకుడుదనిసివిడిచిన
కోమలిసుఖిపొందుగోరిగూడుటయెల్లన్ ।
ప్రేమమునచెఱకుపిప్పికు ॥
చీమలువెసమూగినట్లుసిద్ధముసుమతీ ॥ (నీతిశతకము

నీతివాక్యములు —

సీ॥ తనసతిబాసిసంతతిలేనిదొక్కటి ॥
తనబంధుహితవిరోధంబురెండు ॥
కైవల్యపదవిసంఘటనలేనిదిమూడు ॥
నలువురిలోహేళనంబునాల్గు ॥
తనదుదేహపటుత్వముదప్పుటయునైదు ॥
[illegible] ॥

సత్కాలక్షేపము.

శ్లో॥ ప్రారంభకీర్తనే జాతే నామ్మృదంగతానకే ।
హారితేభ్యసేచ తస్మిన్ శ్రీ నేవకీబాలా ॥

అనగా, ఏచోటున భగవన్నామసంకీర్తనము చేయదలంచి తంబూరము లేక మృదంగముయొక్క ధ్వనిని మొదటజేయుదురో యాధ్వనిని వినిన తోడనే దేవకీసుతుండైన గోపాలకృష్ణమూర్తి యచ్చటఁబ్రవేశించి తాండవమాడుచుండును. అట్లా పురాణపురుషుడు నృత్యము చేయుచుండగా బాలికనువుగా భక్తిప్రపత్తులతో భగవన్నామసంకీర్తనచేయుచు, కరతాళములువేయుచు, ఆనందలహరియందు మగ్నులైయుండవలయును. ఇట్లు సాధువులతోగూడి సంకీర్తనము చేయుచుండుటవలన నానాటికి సద్భావమతిశయించి ముక్తిమార్గమేర్పడును. దీనికి సత్కాలక్షేపమని పేరు.

డాంభికులు.

ఇట్టి సత్కాలక్షేపమునకువేరుగా కొందఱు సంగీతమునకారంభింపగానే పారసులిత్తో ఒక హిందూస్థానీ, జావడీ సెలవియ్యావలెను అని యొకరును; మోహాన రాగములో నొక శృంగారజావడీ

పలుగోగముల భాసపడినటంచుటఏడు ॥
చేజిడ్డువదలుటచే సెనిమిది ॥
గీ॥ యనగనీయష్టకష్టముల్గలుగువారి ॥
కామినీజనసంగతిగలిగ నేని ॥
[illegible] భువనమోంజనవిలాస ॥
బుధజనోల్లాసచిరుతిరుపురనివాస ॥
కం॥ పులిపాలు తెచ్చియిచ్చిన
నల్లనిపె గానుం డింగోసి యాగ చేసిపిడినట్లు ।
నలపొడుగున్నను యుంబోసిన
వెలయాలికిగూర్మిలేదు, పినరాసుమతీ ॥

సెలవియ్యవలెనని యొకరును; నాటకం మట్లు పాడవలెనని యొకరు
ను; సరసాంగిదయజూడవే యను దరువు పాడవలెనని యొకరును;
కందముచెప్పవలెనని యొకరును నానావిధముల కోరుచు తుదకు భగ
వన్నామసంకీర్తనమే లేక మంగళముపాడుడని త్వరపెట్టి(మధురాహార
తాంబూల చందనాదులను కొదవలేక స్వీకరించు) యెవ్వరియిండ్లకు
వారు వెళ్లుట, ఇట్టివారీతరగతిం జేరినవారు.

కేవలకుక్షింభరులు.

"రాగరంగతాళమాన ఏతో హోటాచి సాధనం" అని శ్రీ
తుకారాం స్వామివారి వచనము.

గీ॥ రాగములు తాళములు బహురమ్యముగను ॥
సరసనేర్చుటమిక్కిలిసభలలోని ॥
వారిచేతనుమెప్పులు వడయుకొఱకె ॥
జీవికేవిధఫలమునుజిక్కదందు ॥

అని యొకభక్తుడు వచించెను. భక్తి జ్ఞాన వైరాగ్యాదులతోగూడని
యుత్తసంగీతము ముక్తిసాధనము కాజాలదు; నాదబ్రహ్మోపాసకుం
డును, భక్తాగ్రేసరుండునునైన త్యాగరాజార్యుడీ యర్థమునే బోధిం
చెను.

రాగము — ధన్యాసి, ఆదితాళము.

సంగీతజ్ఞానముభక్తివినా । సన్మార్గముగలదే మనసా ॥ ప ॥
భృంగిననటేశసమీరఘటజమా।తంగనారదాదులుపాసించు॥అ॥ప॥

అనగా భక్తిలేని సంగీతజ్ఞానము వ్యర్థమనియు; భృంగి,నటేశ
నారదాదులందఱును భక్తిపూర్వకంబుగ గానముచేసి తరించిరని
యు అర్థము, కావున భగవద్భక్తిలేని గాయకులు కేవలకుక్షింభరు
లని పెద్దలు వచింతురు.

గాయకులుమత్తులనుట.

శ్లో॥ నాహంవసామివైకుంఠే । నయోగిహృదయార్ణవే ॥
మద్భక్తాయత్రగాయంతి । తత్రతిష్ఠామినారదా ॥

ఒకానొకనాడు నారదులు వైకుంఠమునకుంజని భగవానుని దర్శించి, దండప్రణామంబులాచరించి యో భక్తవత్సలా! నీకు నెల వెయ్యదియని యడుగగా, నారదా ? నేను వైకుంఠమందుగాని యో గుల హృదయాబ్జమునగాని యుండను; నాభక్తులు నన్నెచ్చట కీర్తింతు రో అచ్చట నేను వసించియుందునని లక్ష్మీకాంతుడు వచించెనట కావున, సంగీతము భగవంతుని స్మరించుటకై బుట్టెను. అందుకు మారుగా పాఠకులుకొందఱు:—

రాగము, తోడి—ఆదితాళము (పల్లవి)

రావేనాయింకరాంగి । నవయౌవనకుచకచశోభిత ॥రా॥

అని తలత్రిప్పుచు చేతులుచాచుచు పాడుటకారంభించి అదిగో తాళ మువోయినది, శృతిపొందలేదు, ముక్తాయింపు సరిగా పడలేదు అని కోపించి యొకరినొకరు తిట్టుచు, తుదకు తిట్లుముదిరి యొకరినొకరి కొట్టుకారంభించి జుట్లుపట్టుకొని మల్లయుద్ధమునకు పక్రమింప "యజ మానః పశుః" అని యాయింటి యజమానుడు తెల్లబోయి కార్య భంగమాయెనని చింతిల్లుచుండ తుదకు వారిని సమాధానపఱచుటే విశ్వప్రయత్నముకాగా, నెట్లో సమాధానపరచి యెవ్వరియిండ్లకు వారుబోవుట తటస్థించును. ఇట్టి ప్రమాదములను గురించియే శ్లో" తస్మాత్ గాయకస్యమత్తస్య" అనగా సంగీతమున భగవన్నామ సంకీర్తనముదప్ప యితరము కూడదనియు, అట్లు స్వేచ్ఛానుసార ముగా బాడు గాయకులుమత్తులనియు పెద్దలువచించియున్నారు.

భగవన్నామ సంకీర్తనము.

(సాత్త్వికమార్గము)

భగవంతునియొక్క దివ్యమహిమను కొనియాడుటకు సంకీర్తనమని పేరు. అట్టి భగవన్నామ సంకీర్తనమునుపయోగించి యువ్యక్తి పరిశోన్నతర సాధనముగా కొంతవఱకును వివరించుట యత్యంతా వశ్యకము.

ప్ర॥ తుంబుర, తాళ, మృదంగాది వాద్యములతోఁ గూడిన యాడంబరముగా గానము చేయుట భక్తియగునా, లేక వాద్యరహితముగా కేవల నామస్మరణ చేయుట భక్తియగునా?

ఉ॥ సిద్ధిఁజెందిన యోగీశ్వరులు అప్రయత్నముగా చిత్తైకాగ్ర్య స్థితిని గావించుకొందురు; చిత్తపరిపక్వములేని తక్కినవారలు బాహ్యసాధనా సహాయమువలన చిత్తమును స్వస్థపఱచుకొనవలసియుండును. సంగీతముతోఁగూడా వాద్యముల సహాయమును కలిగిన నది ఈశ్వరస్మరణమున కానందదాయకముగా నుండును; అంతేకాని, వాద్యాడంబరమే భక్తికాదు. కొందఱు ఔషధమును శ్రద్ధతో స్వీకరింతురు; మఱికొందఱట్లు కాక చక్కెరతోనో లేక తేనెతోనో కలిపి స్వీకరింతురు; ఎట్లైనను ఔషధసేవకదా ముఖ్యము. అట్లే భవరోగపీడితులమగు మనము ఈశ్వరధ్యానము చేయుటయే ముఖ్యము.

సామాన్యముగా నట్టి ధ్యానమునకు తోడుగా వాద్యము సహాయము గావించుకొన్నయెడల చిత్తమునకు మార్గమును (అనగ

గీత-వాద్యముల యింపునచేరి కొంతవఱకు నిశ్చలముగానుండును;

శ్లో॥ విష్ణోఃకథాసంచగానంచ నటనంచ విశేషితః ॥

అను పండితోక్తి ననుసరించి యెట్లైనను ధ్యానింపవచ్చును.

శ్లో॥ నాహంవసామివైకుంఠే నయోగిహృదయార్ణవే ।
మద్భక్తాయత్రగాయంతి తత్రతిష్ఠామినారదా ॥

అనగా లోకనాథుఁడు భగవన్నామ సంకీర్తనానందపరవశులైన శ్రీనారదులు వైకుంఠమునకేగి విష్ణుమూర్తిని దర్శించి, దండప్రణామంబు లాచరించి దేవాదిదేవా! నీచరిత్రములను వర్ణింప నావంటివారికి తరమగునా? అప్రమేయా! బహుదినములనుండి నిన్నడుగవలసిన విషయమొక్కటి = ఇందిరాహృదయానందా! నీవెచ్చటనుందువు. నీకు నివాసస్థలమెద్ది యని యడుగగా, గోవిందుడానందముతో నేను వైకుంఠమునందుండను, యోగులహృదయార్ణవంబులందుండను నా భక్తులెచ్చట నన్ను గీర్తింతురో నారదా! అచ్చోటనేనుందు నని సెలవిచ్చెనని పెద్దలు చెప్పగా వినుచున్నాము. మరియును నారదాది మహానుభావులును, గంధర్వాదిసేవకులును నిరంతర భగవన్నామ స్మరణానందపరవశులై వీణాపాణులై యుందురని పెద్దలవలన మనము వినుచున్నాముగదా; కావున యితరసన్మార్గములవలనే భగవద్భజన సయితము ఈశ్వరానుగ్రహకరంబనియే పండితాభిప్రాయము. దానినే మనము వరింపవలసినది.

ప్ర॥ కేవల భగవన్నామసంకీర్తనమే మోక్షప్రదమా?

ఉ॥ కేవల ఔషధసేవనము వ్యాధినివారణకు గారణమయినను, అపథ్యముచేసినవారికి వ్యాధియెట్లుపరిహరింపదో ఆలాగుననే

కేవల భగవన్నామసంకీర్తనము నిర్మలమే యైనను కీర్తిం చెడివారి ప్రవర్తన బాగుండనిదే (అపథ్యముచేయు రోగికి ఆరోగ్యము లభింపనట్లు) ఈశ్వరకటాక్షము లభింపదు. "శీలంపరంభూషణం" అని సన్మార్గగమనమావశ్యకము. యెం దుకనగా, ఒక్క సన్మార్గమునాశ్రయించియే సర్వమును క్రమ ముదప్పక జరుగుచున్నవి.

లోకమున వేదాంతులు, మౌనులు, భక్తులు, రామాయణాది సద్గ్రంథ పారాయణపరాయణులు, నిరతాన్నదాన ప్రధాతలు, వాపీ కూప—తటాక—వన నిక్షేపప్రయుక్త గ్రంథనిర్మాణ కౌతూహలులు, దివ్యకళత్ర దాస దాసీజనాద్యష్టైశ్వర్య శోభితులు, సుగాతన యంత్రతం త్రినిర్మాణాద్యనంత మహిమాన్వితులు, కాషాయవస్త్ర కమండలు విభూతిరుద్రాక్ష తులసీమాలా త్రిపుండ్రోర్ధ్వ పుండ్రధారులు, [illegible] చింపనలవికాని మహా కార్యకరణదక్షులగువారు లెక్కలేనంత యున్నారు గదా;—ఇట్టి యన్ని సంపదలచే భూషింపబడువారైనను అన్నిటికంటె శ్రేష్ఠమైనదియు, పరమభాగవతసమ్మతమైనదియు, లోకోత్తరమైన దియు, గరుడ—గంధర్వ, కిన్నర—కింపురుష, సిద్ధ, విద్యాధర, యక్ష—రాక్షస, నవకోటిల బ్రహ్మాదులకును అవశ్యాచరణీయంబును, భగవ త్కృపకు పాత్రముచు నగు భూషణము సన్మార్గము దప్ప వేఱుకాదు. శాంతము, సత్యము మొదలగు సుగుణములన్నియు సన్మార్గముయొక్క ముఖ్యాంగములు. ఇదియే భూషణములకన్నిటికిని మేలైనభూషణము. దీనిని ధరించుటచేతనే:—

బలిచక్రవర్తి శ్రీవిష్ణుదేవుని తనవాకిట కావలియుండఁ గాంచెను.

పాల్గుణుడు పరమదుర్లభమయిన 'పాశుపత' మునొందెను.

మార్కండేయుడు చిరంజీవియయ్యెను.

చారెడటుకులనొసంగి కుచేలుడు పరమార్థములనందెను.

ఋష్యశృంగుడు ఘోరక్షామమును వారించెను.

సావిత్రీ దేవి పతినిబ్రతికించుకొనెను.

దమయంతీ దేవి కిరాతుని భస్మముగావించెను.

చంద్రమతి దావాగ్నినిఁ జల్లార్చెను.

సీతామహాదేవి ప్రజ్వలాగ్నిలో దుమికెను.

బృంద విష్ణుమాయం దెలునుకొనెను.

అనసూయ నారదునినాతిగావించియు, ఉక్కు సెనగల నుడికించియు, త్రిమూర్తులను బిడ్డలనుగా జేసియు ప్రకాశించెను.

పార్వతి శివార్ధాంగియయ్యెను.

లక్ష్మి విష్ణువక్షస్థల నివాసియయ్యెను.

అరుంధతి మహాత్ముడైన వసిష్ఠునకు సతియై ఖ్యాతిఁగాంచెను.

మరియు నట్టి సద్భూషణమును రక్షించుటయందు కొంచెమేమఱుట వలనః—

విశ్వామిత్రుడు గొప్పతపంబులఁ గోలుపోయెను.

అహల్య లోకాపవాదమునకుఁ గుఱియయ్యెను;

నహుషుఁ డధ్వరభ్రష్టుఁడయ్యెను;

ద్రౌపది ఋషికనుకూలించు ఫలమును చెట్టున నిల్పఁజాలక పోయెను.

తార నిరంతర లోకాపవాదమునకుఁ గుఱియయ్యెను.

రేణుకా దేవి యిసుకకొసుండను చేయజాలక ఖిన్నయయ్యెను.

చిత్రకేతుఁడు రాక్షసుండయ్యెను.

కీచకాదులు వధింపఁబడిరి.

సైంధవుఁడు పరాభవింపఁబడెను

మరియు యనేకులనేక కష్టములఁ జెందిరి. గురుసాన్నిధ్యము లైన యెట్టికార్యములను సాధింపవలసినను, మోక్షము నపేక్షించినను, సన్మార్గమే ముఖ్యమార్గము. అదియే భక్తి, అదియే ముక్తికి రాజబాట.



ఓమ్

శ్రీ సుజ్ఞానచంద్రోదయము—౧౧వ కళ.



దత్తాపహారము.

ఈశ్వరసృష్టియందు సమస్త జంతువులును తమ కేర్పాటు చేయఁబడిన నియమములకు లోబడి వర్తించుచున్నవి; భూమియందు వేయఁబడిన బీజములు క్రమముగ నంకురించి పెరిగి పెద్దవియై పుష్పఫలాదుల నొసంగుచున్నవి. గోవులు తృణాదులను భక్షించి యమితరుచ్యమైన క్షీరము నొసంగుచున్నవి. సూర్యచంద్రులు తమ సంచారము చేత సంవత్సర, ఋతు, మాస, దినములను గలిగించుచున్నారు. ఏయే వృక్షములయం దాయాఫలములే ఫలించుచున్నవి. స్వభావముచేత నేజంతువుగాని, వృక్షముగాని మేరమీరి వర్తించునట్లు గానరాదు. అరటిచెట్టున మామిడికాయలు కాయవు; గోవులు పులిపిల్లలను ఈనవు; ఇట్లు (మృగాది) తిర్యగ్జంతువులును, వృక్షాది యుద్భిజ్జములును, తమ స్వధర్మముల నతిక్రమింపకుండగా మానవులు మాత్రము స్వేచ్ఛగా వర్తించుట ధర్మము కాదు * ఒక పదార్థము నొకరికిచ్చి మరల దానికొఱకు కాంక్షించుటకు "దత్తాపహారమని" పేరు.

దత్తాపహారమునకంటె మించినపాపము వేఱొద్దియును లేదు. మన పూర్వీకులైన యార్యులు ఘోరశస్త్రాస్త్రములకైన వెఱువరు గాని, దత్తాపహారమన్న మిక్కిలి భయపడుదురు. ఇచ్చిన సొమ్ము

* ధర్మంచర, సత్యంవద యని వేదము శాసించుచున్నది

న కాపించి సుగ్రీవులున్ను తమకున్నూ కోట్లదండాలు పంపబడెను. అట్టి కోట్లదండాలను నిన్న మోపిన పండ్లుగా నుండెను వానర శ్రేష్ఠుడు. పూర్వ్వము శ్రీరామచంద్రుడు రావణసంహారము గావించిన పిమ్మట లంకను జూడవచ్చి బయలుదేరినప్పుడు కోటవాకిటనుండిన యొక జాతి పచ్చనుబ్బాడి యున్నదానిని యున్నని సమాప్యమున దీసుకొని వచ్చిన జాగువంతునకు సమర్పించి, చెరువనుచూచి పడియున్న జాంబవంతు డాపియున్నమును గ్రహించి కరమును మోపించెను;—

శ్లో॥ ఇంద్రాదిర్వ్యాధి మహాంభ ప్రాగ్వ్యామోహం పంచాననం పద్మజం ॥
సంధూర్తాద్యగిరం శివం సతతగిరం లక్ష్మీత్రివిక్రమంగిరం ॥
శైలేంద్ర [illegible] హాహా [illegible] రామం వసద్వ్యాగ్రహం ॥
జానేసర్వ్యాయుతం [illegible] శ్రీరామ [illegible] ॥

ఇంద్రుడు సహస్రాక్షుడుం కాలేయుండుపాపుడు సముద్రము మాఫంపబడక యుండుపాపుడు బ్రహ్మకపు తలలుండుడుటయు, సముద్రమున శుద్ధజలము లేకుండుటయు, శివునకు విషపానము చేయవలసియుండుటయు, లక్ష్మీపతి [illegible] ముగా నుండుటయు, కామధేనువు గుర్రములకును [illegible] లుండుటయు, మన్మథుడనంగుడుకాక యుండుటయును నేను కని విని యెరుగను గాని, ఇప్పుడు సాక్ష్యము గాపించి వచ్చి సహోదరును గాపించిన వాడవని [illegible] గాక నేనుంగను; రాఘవా! లంకాపురము కు విభీషణునికిచ్చి సుగ్రీవుని పట్టాభిషేకించుట విహితము కాదని పలుకగా, శ్రీరామచంద్రుడాతని కట్టు [illegible] [illegible] [illegible] ఇంతయేల మహాభారత [illegible] [illegible] [illegible]

మూర్తియనియు, సర్వస్వమును హరించునుగాన నట్టిదానముచే యఁదగదనియు, మరియావిషయమున బొంకవచ్చుననియు నెంత బోధించినను శుక్రునిమాటవినక బలిరాజు.—

మ॥ నిరయంబైన నిబంధమైనఁ ధరణీ, నిర్మూలనంబైన దు ॥
ర్మరణంబైనకులాంతమైననిజముల్, రానిమ్ముకానిమ్ముపో ॥
హరుఁడైనన్ హరియైననీరజభవుం, డభ్యాగతుండైననా ॥
దిరుగన్నేరదునాదుజిహ్వవినుమా, ధీవర్యవేయేటికిన్ ॥

అని వచించిన బలిచక్రవర్తికంటే నితరదృష్టాంతములెందుకు; దత్తాపహారము చేసినయెడల, నృగు మహారాజు బహుకాలము ఊసరవెల్లియై [illegible] తుదకు శ్రీకృష్ణమూర్తివలన శాపవిముక్తిఁగాంచెను. దత్తాపహారమునకు [illegible]యుండుట వివేకిలక్షణము*

వైశ్యులు; వేదోక్తము.

ఆసేతు శీతాచల మధ్యస్థితంబగు హిందూదేశమునఁగల జన వర్గములలో ఉపజాతులెన్నియో యున్నను ముఖ్యముగా బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులను చాతుర్వర్ణస్థులును వీరిచే పరమపవిత్రంబని పూజింపఁబడుచున్న గోగణంబులను, హింసించి భక్షించుట (త్రవుట) మొదలగు దురాచారములకొడిగట్టి యుండుటచే చండాలురనఁబరగు (పంచములను) వారును, అనగా నైదుజాతుల వారు సాధారణముగా నీదేశమందున్నారు.

* కం॥ ఇచ్చినదానినిఁగోరెడి
తుచ్ఛునకిహమందుఁజూడ దొలఁగునుయశమా ।
తుచ్ఛుఁడుజమునిపురంబున
హెచ్చగుభావలనుజెందు నిదెనిజమార్యా ॥ (ఆర్యాశతకము)

ఇట్లుండ నిప్పుడు కోమట్లనంబడువారు వైశ్యులు గారను నొక సిద్ధాంతమునంకురించి తద్ద్వారా బుధదూషణ మొదలగు పాపకార్యములకాకరమైన అసూయజనాంగమున జనించియున్నది. 'గదగ్' మొదలగు గొప్పస్థలములయందు సభలుజరిగి ఇప్పటి కోమట్లే 'వైశ్యు'లని గొప్పపండితవరేణ్యులు తీర్మానించియున్నట్లు తెలియవచ్చుచున్నది. వైశ్యులనంబడు వీరికి కోమట్లు అను ప్రాకృతభాషా సంబంధమైన నామము నెందుకు కలిగెనని మా మిత్రులగు కొందఱు విద్వన్మణులతో యోచింప నాగ కోమటి యను నిప్పటినామము పామరజనవాచకమనియు, వైశ్యుల పూర్వికులు 'గోమతి' యను నదీతీరము సంబంధించిన వారగుటచే గోమతులను నామము కలిగెననియు. ఆనామము విద్యాగంధములేనివారి నోటంబడి కాలాంతరమున కోమటియని మారియున్నదనియు* ఇది పామరోక్తియనియు వచించిరి.

"మహాజనోయేన గతస్సపంథా" యనుటవలన, పెద్దలు చేసినొప్పిన దదియే శాస్త్రము. ఇక వేదోక్తమును గురించి యోచింప నిట్టియభిప్రాయము వారికెందుకు జనించెనో తెలియకున్నది. పురాణోక్తముగా కర్మములాచరించిన మోక్షము కలుగదనియో! లేక వేదోక్తముగా కర్మములాచరించుటవలన నొక యౌన్నత్యము కలుగుననియో మరెందుచేతనో ఇట్టి యభిప్రాయము జనించియు

---

* అనేక నామములిట్లే మారియున్నవి. చెన్నపట్టణమున (Hamelton) హ్యామల్టన్ అను నొక దొరగారొక కాలువను త్రవ్వించి ఆనకట్టుకట్టించిరనియు దానికి Hamelton's Channel లేక (Hamelton's Bridge) అను నామము పెట్టవలసినదానికి మారుగా (పామరజనాంగమున) అమట్టన్ బ్రిడ్జి యని వాడుకపడి తుదకదియే Barber's bridge (Channel) అని వాడబడుచున్నదనియు మా మిత్రులవలన వింటిమి.

న్నది. నిక్కమాలోచింప పురాణములు * బహు పురాతనములు గదా ?

శ్లో॥ పురాణంసర్వశాస్త్రాణాం । ప్రథమంబ్రహ్మణా స్మృతం ॥
అనంతరంతువక్త్రేభ్యో వేదా స్తస్యవినిర్గతాః ॥ (మత్స్య పు)
బ్రహ్మదేవుడు పురాణములను మొదట వక్కాణించి పిదప వేదము ను చెప్పెనని తాత్పర్యము.

పురాణోక్తకర్మములు నయితే మహాహతముగ జరుగుటకు వీలులేక సంసర్గదోషములు బాధించుచుండగా నిక వేదోక్తకర్మములు నిరభ్యంతరముగా నడచుట (కేవల) దుస్తరము.

"స్వభావనియతంకర్మ కుర్వాన్నాప్నోతికిల్బిషమ్" భగవద్గీత అ ౧౮.
స్వభావనియమిత కర్మమునాచరించువాడు కిల్బిషముపొంద డు అని తాత్పర్యము

శ్లో॥ అష్టాదశపురాణేషు వ్యాసస్యవచనద్వయం ॥
పరోపకారఃపుణ్యాయ పాపాయపరపీడనమ్ ॥
(శ్రీమహాభారత శాంతిపర్వము)

పదునెనిమిది పురాణములయందలి వ్యాసభగవానులవాక్యము రెండు అదేమన పరోపకారమే పుణ్యము; పరపీడనమే పాపము కర్మములు పురాణోక్తముగ నాచరించినను, వేదోక్తముగ నాచరించినను "సంకల్పము" ముక్తి కావలెననుట అట్టిముక్తి సన్మార్గమునకు వశము; అది భూతదయ పశ్చాత్తాపమహాపముగా నున్నది. ఇదియే ముఖ్యసారాంశము. "......సంధ్యానుష్ఠానములను పురా

* కొన్ని ప్రక్షిప్తభాగములుండుటవలన కొన్నిచోట్లయందు పూర్వాపరవిరుద్ధములుగానున్నవి

జోక్తముగ జరుప మనము అశక్తులమైయుంటె వేదోక్తము మనకేల? కాల్చినా తేక మొత్తుకోనా" పురాణోక్తప్రకారముగ అనుష్ఠానములను దీర్చుచుండిన తద్ద్వారా మనము మోక్షసామ్రాజ్యమును బొందనచ్చును *

(చెన్నపురి వైశ్యులు వేదోక్తక్రియలు సి. బి. కే గుప్త.
శశిరేఖ 1911 సం॥ జూలై 13 తేది

దానము.

దానమనగా ఈవి, పరోపకారార్థమై యిచ్చునట్టిదనగ ధన-ధాన్య సంబంధమైన ఈవికి దానమని పేరు. ధనము స్థిరంబు కాక, చోట నిలువదు; ఇట్లొక చోటను నిలుకడ చెందని యస్థిరమై సంపద లభించియుండు సమయమున;—

కం॥ దానము భోగము నాశము ।
పూనికననిమూడుగతులు భువిధనమునకున్ ॥

దానము, భోగము, నాశము అని ధనమునకు మూడుమార్గములే యున్నవి, నిరర్థకములైన భోగ నాశములపాల్పడనీయక ఆర్జించిన ధనమును, దానముచేయుటచే సార్థకపరచుటయే వివేకులక్షణము

* ఈ విషయమునుగురించి వచ్చింపబడిన యభిప్రాయము మాది లేదు కాని, ఈ సారాంశము గ్రంథాంతర్గతముగా నున్నందువల్ల ధనవ్యయాల్ని యెప్పుడుపాఠకులకు తెలిసినట్లుగానుండునని యిచ్చట చేర్చబడినది.

ఆ॥వె॥ వేదపారగుండైన వేదశాస్త్రివిదుడైన ॥
నరపురాణములనుగరచియున్న ॥
జ్ఞానికానివానికర్మంబుపోలగదు ॥
విశ్వదాభిరామవినరవేమ ॥ (మహాయోగి వేమన)

శ్లో॥ దానేనశత్రూన్ జయతి, వ్యాధిర్దానేననశ్యతి, దానేనలభ్యతే విద్యా। దానేనయువతీజనః ॥ ధర్మార్థకామమోక్షాణాం సాధనం పరమం స్మృతం ॥

తా॥ దానమువలన శత్రుజయము సిద్ధించును. రోగములు శాంతి బొందును. విద్యాలాభము కలుగును. కల్యాణకార్యములు వర్ధిల్లు; ధర్మార్థ కామమోక్షములను పురుషార్థములకది పరమసాధనమై యొప్పుచుండును.

అనేక జన్మములనుండి ప్రవ్యాప్తినమువలననే సంతుష్టినొందుచున్న లుబ్ధాగ్రేసర చక్రవర్తులకు దాతృత్వబుద్ధి సులభముగ పట్టువడదు. సంపద శాశ్వతముకాదను 'సత్యార్థము' ను చక్కగా విచారించినవారికి మాత్రమే దానముచేయవలయునను బుద్ధి పుట్టును. ఇచ్చుట ఋణవిమోచనమునకు కారణము; పుచ్చుకొనుట ఋణగ్రస్తులగుటకు కారణము. ఐహిక బంధమునుండి దొలఁగి మోక్షము జెందవలెనను సదభిప్రాయముగల ముముక్షువులగువారు పరిగ్రహమును బొత్తిగా వదలి క్రమక్రమముగ దానముచేయుటకు ప్రక్రమింపవలయును. "దానమేవగృహస్థానాం" అని చెప్పబడియున్నది కావున గృహస్థులకు దానమే సద్గతికి మూలము (1)

శ్రుతి॥ దానంయజ్ఞానాంవరూథం.........దానేనద్విషంతోమిత్రాభవంతి; దానేసర్వంప్రతిష్ఠితం; తస్మాద్దానం పరమంవదంతి॥

(తైత్తిరియోపనిషత్)

---

(1) Prayer carries us half way to God, Fasting brings us to the door of his palace and alms procures us admission K. O. E. Abdulaziz.

అన్ని యజ్ఞములలో దానము శ్రేష్ఠమైనది......—దానముచేత శత్రువులను జయింపవచ్చును. దానముయొక్క ఆధారము వలననే జగత్తు నిలిచియున్నది; కావున దానము సర్వోత్తమమైనది.* ఆగామిజన్మమున దానముచేయని దాతలను ఆజన్మమున దరిద్రులుగ ప్రాప్తించుటయు, పరద్రవ్యాపహరణములను పాపకార్యముల చేయుటయు; తద్వారా నరకబాధ ననుభవించుటయు మరల దరిద్రులగుటయు సంభవించును.

దానములెన్ని.

గోదానము, భూదానము, తిలాదానము, హిరణ్యదానము, ఘృతదానము, వస్త్రదానము, ధాన్యదానము, గుడదానము, లవణదానము ఇట్లు పదివిధములని కొందఱును; కన్యాదానము, ఛత్రదానము, గజదానము, అశ్వదానము, శయ్యాదానము, సింహాసనదానము, గృహదానము, పుస్తకదానము, పాత్రదానము, సాలగ్రామదానము, వాహనదానము, అన్నదానము, విద్యాదానము, కృష్ణాదానము, లోహదానము, ధనదానము అను పదునారును షో దానములని కొందఱును వచించెదరు. ఇవిగాక దానము లనేకములుగా నుండును.

* శ్లో॥ అన్నదానం [illegible] । [illegible] ॥
[illegible] । [illegible] ॥

శ్లో॥ కర్ణస్త్వచం శిబిర్మాంసం జీవం జీమూతవాహనః ॥
దదౌ దధీచిరస్థీని నాస్త్యదేయం మహాత్మనాం ॥

తా॥ కర్ణుడు తన శరీరముయొక్క చర్మమును (కవచమును) శిబిచక్రవర్తి తన మాంసమును, ఇంద్రుడు జలమును, దధీచిమహాముని ఎముకలను ఇటు లిచ్చిరి కావున, గొప్పవారికి ఈయరాని పదార్థములేమియు అనగా ఏ లేదనుట.

దానవిచారము.

శ్లో॥ తపఃపరంకృతయుగే । త్రేతాయాం జ్ఞానముచ్యతే ॥
ద్వాపరే యజ్ఞమేవాహు । ర్దానమేవ కలౌయుగే ॥

(మనుస్మృతి)

కృతయుగంబునఁ దపంబును, త్రేతాయుగంబున జ్ఞానంబును ద్వాపరయుగంబున యజ్ఞంబును, కలియుగంబున దానమును మోక్షమునకు సులభోపాయములు.

గోవుచంపి చెప్పులు దానముచేయుటయు, (త్రోవలుగొట్టి వారి సేవలుచేయుటయు) దానము కాజాలదు. ఇట్లు అన్యాయమార్గమునందార్జించిన ధనము దానార్హముకాదని పెద్దలు వచింతురు 1.

దుర్దానము.

దుర్మార్గమున సంపాదించిన ధనము దానార్హము కాదనియు, అట్టి ధనమును దానమూలమున పుచ్చుకొనువారు సయితము తత్సంబంధమువలన పాపముజెందుదురనియు పెద్దలు వచింతురు 2. ఎట్టి కష్టకాలము సంభవించియున్నను దుర్మార్గులవద్ద దానము పుచ్చుకొనరాదు.

శ్లో॥ నద్రవ్యాణామభిజ్ఞాయ విధింధర్మ్యంప్రతిగ్రహే ॥
ప్రాజ్ఞఃప్రతిగ్రహంకుర్యాదవసీదన్నపిక్షుధా ॥ (మనుస్మృతి)

1. The man who says he will give Rupees 4 as alms in case he gets Rupees, 104 in the theft he is going to Commit; is not giving alms, That man who accumulates a heap of money by all dishonest means and then erects a chattram (సత్రము) and feeds 1000 persons a day with a view to enter Heaven direct is also in the same predicament. N. R.

2. Money earned by unjust means ought not to be received as alms, because the receiver becomes participator in the offence already Committed. N. R

ధర్మయుక్తముగ సంపాదించిన దానము [illegible] సత్పాత్రులవల యును. ఋత్వుచే నిరసించియున్నను [illegible] (సత్పాత్రుల ధన ముగాని అన్నముగాని) సత్పాత్ర దానము. [illegible] స్మృతి ఖం డితముగా చాటుచున్నది.

సుష్క ర్మముచే నార్జించి [illegible] టమేలు *

శ్లో॥ న్యాయాగతేన ద్రవ్యేణ [illegible] ॥ (శ్రీమహాభా.

సత్కార్యము లేవి చేసినను న్యాయమార్గమున సంపాదించి ద్రవ్యముతో జేయవలయును.

శ్లో॥ అన్యాయోపార్జితైర్ద్రవ్యైః | [illegible] ॥

[illegible] ॥ ([illegible] స్మృ

అన్యాయముచే సంపాదించిన ద్రవ్యముతో [illegible] మైన కర్మచేయుచుండు [illegible] ముగు బొందజాలరని తాత్పర్యము.

పాత్రత.

శ్లో॥ దానంచవిధినాదేయం | [illegible] ॥

న్యాయాగతంధనం [illegible] | [illegible] ॥

సంరక్ష్యం యత్నమాస్థాయ | [illegible] ॥

(శ్రీమహాభారత

---

* [illegible] ॥ ... [illegible] గడుగుటకంటె [illegible] యుండుట మేలు ([illegible]) దానముచేయుటకంటె సుష్కర్మనము విడిచి [illegible] మేలు)

దానము విధిననుసరించి దేశకాల పాత్రములెఱింగి చేయవలయు; మరియు ధర్మమునకొఱకు న్యాయముచేత సంపాదించి న్యాయముచేతనే వృద్ధిపఱచి దానిచే ధర్మముచేయవలయును. సత్పాత్రదానముచే మంచిపదవి లభించును. దుర్జనులకు దానమిచ్చుటచే నరకప్రాప్తియగును; భగవద్భక్తునకు దానమిచ్చినయెడల నతడద్దానిని సత్కార్యమునకై వినియోగించును. చెప్తవానికి దానమిచ్చిన నాతడా ధనము చే కొంటువలలుగొని యనేక మత్స్యములఁబట్టి జీవహింసగావించును. ఇటులనే యనేకులనేక దుష్కర్మములాచరింతురు గాన, దానము సత్పాత్రునకే యియ్యవలయును. అట్లగుటచే దాత పరలోకసుఖమునొందును.

శ్రద్ధ.

దానముచేయువారధిక శ్రద్ధాభక్తులుకలిగి యుండవలయును. దానమిచ్చుటకు శక్తిలేకున్నను దయావంతులై యుండవలెను. దానము లేకను దయ పూజనీయమేకాని, దయలేనిదానము పూజనీయము కాదు 1. సర్వము బ్రహ్మమయమనెడు జ్ఞానముతో దానము చేయవలయును.

"శ్రద్ధయా దేయం, అశ్రద్ధయాఽదేయం, శ్రియా దేయం, హ్రియా దేయం, భియా దేయం, సంవిదా దేయం" అని శ్రుతిశాసించు

---

1. Mercy without alms, is acceptable but alms without mercy bears no value. Therefore the giving of a cup of water with mercy is greater than the giving of a million pounds without it. N. R

ఆ॥ వె॥ చిత్తశుద్ధి కలిగిచేసినపుణ్యంబు ॥
కొంచమైననదియు కొదువకాదు ॥
విత్తనంబుమఱ్ఱి వృక్షంబునకు నెంత ॥
విశ్వదాభిరామ వినుర వేమ ॥

చున్నది. శ్రద్ధతో దానము జేయవలయును; అశ్రద్ధతో జేయఁ
దగదు; సంపదతో (అనగా దారాళబుద్ధితో) దానము చేయవల
యును. యాచకుని యోగ్యతయెంత అధికముగనుండునో యని లజ్జతో
దానముచేయవలయును. భయము (వినయము) తో దానముచే
యవలయును. "సంవిదా దేయం" అనగా జ్ఞానముకలిగి దానము
చేయవలయును.

కాలము.

కాలధర్మమెఱింగి దానముచేయవలయును;—

శ్లో॥ దాతవ్యమితియద్దానం । దీయతేనుపకారిణే ॥
దేశే కాలేచపాత్రేచ । తద్దానంసాత్వికం స్మృతం॥ (భగవద్గీత

దానము చేయుట నాకు ధర్మమని యెంచి, దేశ కాల పా
త్రంబులను గనిపెట్టి ప్రత్యుపకారముఁ జేయుశక్తి లేనివానికి ఇయ్యబడు దా
నము సాత్వికదానమనంబడును. దుర్భిక్షకాలమున అన్నదానమును
సుభిక్షకాలమున ధనదానమును, హేమంతకాలమున వస్త్రదా
నమును, వసంతకాలమున శీతోదకాది మధురాహార దానమును చేయు
ట కాలమునకుఁ దగియుండును. "ధర్మమాచరింపఁదగు మృత్యు
దలబట్టి ఈడ్వబడినవానిబోలె" అనుటవలన ఎప్పుడు దలఁచినప్పు
ఎప్పుడు యుక్తపరిగ్రహీత దొరికినప్పుడే దానముచేయవలయు
కర్తుడు వామహస్తముతో దానముచేసుననియు, దక్షిణము చంచల
భావము కలదియగుటవలన నడుమచేతినుండి కుడిచేతికి వచ్చునంతలో
నేరీతిగా మారునోయను ధర్మసూక్ష్మము నెఱింగి యుక్తిగా చేసినని
పెద్దలు వచించెదరు; కావున దానమునకు యోగ్యులగు దాత ప
క్షీంతలు చేరుటయే సకాలము.

శాశ్వతదానము.

పుచ్చుకొనువారికి అల్పదానము లొసఁగుటకంటెను చిరకాలానుభవనీయమగు పదార్థము నొసంగుట శ్లాఘనీయము. ధనధాన్యాదుల నిచ్చుటకంటె విద్యాదానము శ్రేష్ఠము.

శ్లో॥ సర్వేషామేవదానానాం బ్రహ్మదానం పరం స్మృతం ॥

సమస్త దానములలో బ్రహ్మదానము శ్రేష్ఠము. (అనగా) ఎవడుగాని బ్రహ్మజ్ఞానమును దానుసంపాదించి ఇతరుల కుపదేశించెనేని లోకమునకత్యంత మేలుచేసినవాడగును. మరియు భగవదనుగ్రహమునకుఁ బాత్రుడగును *

గుప్తదానము.

ఫలాభిలాషతోఁ జేయు కర్మములకంటె ఈశ్వరప్రీతిగా జేయు నిష్కామ కర్మములెట్లు శ్రేష్ఠములో అట్లే ప్రతిఫలాభిలాషతో చేయు డాంభిక దానములకంటె గుప్తదానముత్తమము.

తా॥ ఆకాశరాజను భూపాలుండొక్కడు డంభమునకై బంగారుపువ్వులఁ జేయించి స్వామినర్చించుటయు, నాడు ముక్కోటిఏకాదశి గావున యడవిలో బోయవాడొకఁడు మిగుల భక్తిగలవాడై, మంటిపూవు పుష్పములచేసి భగవంతుని పూజింప మరునాడు అర్చకులతోఁగూడి యారాజు దేవాలయపు తలుపులుదెఱచి జూడ (బోయవాడర్చించిన) మంటిపుష్పములు భగవంతుని సన్నిధియం

---

* యద్దదాసివిశిష్టేభ్యో యచ్చాశ్నాసిదినేదినే।
తత్తేవిత్తమహంమన్యే శేషంకస్యాపిరక్షసి॥

తా॥ ఏ ధనమును యోగ్యులకు దానముచేయుదువో, దేనిని ప్రతిదినము అనుభవింతువో అదియే నీధనమగును; మిగిలినది నీదికాదు దానిని నీవు కాపాడుచున్నావు. (నీతివాక్యము)

దును, బంగారు పుష్పములు చాలాదూరమునను బడియుండుట జూచి రాజు మిగుల విషాదంబు జెందిసట్లు శ్రీవేంకటాచల మాహాత్మ్యమునందు వచింపబడియున్నది; కావున దానము గుప్తముగ నుండుట మంచిదని పెద్దలు వచించిరి *

ప్రకటదానము.

ఇట్లు దానము గోప్యముగా జేయదగినదనను డంభము కొఱకుగాక జనులు సత్ప్రవర్తనము గలవారగు చుండవలయునను సదుద్దేశముతోను భవిష్యత్కాలపువారికి మార్గదర్శకముగా నుండవలయునను సంకల్పముతోను చేయుబడుచున్న ప్రకటదానము సయితము ఈశ్వరప్రీతికరములే యగును. మన పూర్వికులు తాము చేసిన దాన ధర్మ పరోపకారాది సకలకార్యములను శిలాశాసన స్తంభశాసన రూపముగను గ్రంథరూపముగను ప్రకటించియున్నందున గదా ? ఇప్పటివారా మార్గమునను సరించుట కవకాశము కలిగె. పూర్వికులు కొన్నిసమయములందు గుప్తముగను, మరికొన్ని సమయములందు ప్రకటముగను దానధర్మములాచరించినారు.

సర్వజ్ఞుండైన శ్రీరామమూర్తి సగరముననది తీరమునందగ్రహారములు గట్టించి బ్రాహ్మణోత్తములకొసంగి తామ్రశాసనము స్వహస్తముతో;—

శ్లో॥ మద్వంశజాః పరమహీపతివంశజావా ॥
యేభూమిపాస్సతతమిర్మలధర్మచిత్తాః ॥
మద్ధర్మమేవసతతం పరిపాలయంతి ॥
తత్పాదపద్మయుగళం శిరసానమామి ॥

అని ప్రకాశముగా ధర్మమాచరించుటేల ? అనామధేయన

---

* "గుప్తాముక్తి, ప్రకటోభక్తిః" యని కొందరు వచించెదరు

దానముచేయుట అసమంజసమనికదా సర్వజ్ఞుఁడగు శ్రీరాముడట్లు చేసెను

లోకమున రామనాథపురము, కృష్ణరాజపురము, శ్యామరాజపేట, భాగీరథీపురము మొదలగు పేళ్ళుగల గ్రామములును; కమలాసత్రము, సుందరాబాయి సత్రము అను సత్రములును; రామయ్యభావి, కృష్ణరావు చెరువు మొదలగు పేర్లుగల వాపీ-కూప-తటాకాదులును, ప్రతిష్ఠలమునందును చిరకాలమునుండియు మన భరతఖండమున నెగడుచున్నవిగదా? ఇవన్నియు డంబమునకని చెప్పనగునా? కొందఱు సత్రముల గట్టించుటయు, రాళ్ళపై స్తంభములపై శాసనములు వేయించుటయు కలదుకదా? అవియును డంబమేయగునా? మరికొందఱు స్వామియుత్సవములకై మ్రానితో, లోహముతో, శిలలతో రథములుచేయించుటయు, కొందఱు ధనవంతులు రథమును అలంకరించుటకై వస్త్రములుకొని యిచ్చుటయు కలదు కదా, అదియునుడంబమేనా? ఇట్లు యోచించినయడల లోకమంతయు డంబమే.

"కరతలభిక్షస్తరుతలవాసః" అనగా చేతులతో భిక్షమెత్తుటయు, చెట్లక్రింద పండుకొనుటయు, నారచీరలు ధరించుటయు విధియైయుండ, సంసారులు సంగవర్జితులాదిగాగల వారలనేకులు పీతాంబరముల ధరించుట, కలాపత్ శాలులను మహమల్ బట్టలను దివ్యాభరణములను ధరించుట డంబమేకదా?

ఈశ్వరుడిచ్చిన చేతులు-కాళ్ళు చక్కగా నుండగా అశ్వారోహణ,గజారోహణ, రథారోహణాదు లాచరించుట డంబమేకదా?

గుప్తపూజలుండగా అనంత, సరస్వతీ, లక్ష్మీవ్రతములయందు, బ్యాండువాద్యములు మొదలగు మహాడాడంబరముతో ఘట్టిగా

కూతలు బెట్టుచు పూజించుట డంబమే కదా;—కావున విపరీతసంభావనలకు దారి పట్టిన సన్న్యాసి వికటమే యగును; ఈ సన్న్యాసి యెట్లు లోకపూజ్యములో దానము చేసినవారి పట్టి వారిని ప్రకటించకుండ (సంగతమా సనీయుక్తమైన) సజ్జనాచారమే యగును.

ఇతరులచే మెప్పొందవలెనను దురభిప్రాయము మొక్కటి లేక యుండిన చాలును.

దానము ప్రకటముగా చేయుటవలన నిక ముందునకెలుగబోవు వారు నయితేను దానధర్మములు చేయవలెనను సదభిప్రాయము నవలంభించుటకు హేతువుగా నుండును.

పూర్వకాలపువారి నామములుగాని, వారి మహాకార్యముల ప్రకటించు చారిత్రములుగాని లేకయుండిన నిప్పటివారలు వ పాపియులై యుండవలసిన దేగదా? కావున విపరీతాభిప్రాయమునకు లోబడక వివేకముకలిగి నడుచుకొనుట శ్రేయస్కరము.

భిక్షాటనము.

పూర్వజన్మములందు నొకడు గేమడిగినను నాస్తి నాస్తి (లేదు లేదు) అని చెప్పిన కారణమువలన నాస్తియను ఈ రెండక్షరము లిప్పుడు దేహి దేహి (ఇమ్ము ఇమ్ము) అని మారుచున్నది. అట్లు పూర్వజన్మమున దానధర్మాది సత్కార్యము లాచరింపని యజ్ఞానులైన దోషమే ఈజన్మమున భిక్షమెత్తునట్లు చేసినది. అట్లగుటచే ఈజన్మమందైనను తెలివికలిగి దానధర్మాది సత్కార్యములాచరించి దుర్భర దారిద్ర్యమును తొలగించునట్టి భిక్షాటనమును బోగొట్టుటయే వివేకలక్షణము.

అష్టకష్టములు.

శ్లో॥ ఋణం యాచక నాస్తిక్యం । జరాభార దరిద్రతః ॥
రోగేచ భుక్తశేషంచ । అష్టకష్టప్రకీర్తితాః ॥

విశేషమైన అప్పులబాధలో చిక్కుట, యాచనము, నాస్తిక్యము, ముదిమి, దారిద్ర్యము, రోగము, భుక్తశేషము అను నీ యెనిమిదియు అష్టకష్టములని చెప్పబడియున్నది.

యాచకుల దురవస్థ.

శ్లో॥ దేహస్మృగింపవక్త్రం । దీనావాగ్గద్గదస్వరః ॥
మరణే యానిచిన్హాని । తానిచిన్హాని యాచకే ॥

తా॥ (ఒకరిని యాచింపఁబోగా) యాచకునకు వణుకు, ముఖము వివర్ణమగుట, దీనవాక్కులు, గద్గదస్వరము, ఇట్టి మరణచిన్హములన్నియు కలుగును.

ఆశ ముందుకు నెట్టును; లజ్జ వెనుకకులాగును. ఈ రెంటి నడుమ యాచకుల మనస్సు డోలాంధోళనము చేయుచుండును. ఎదివఱకు ఒకరిని యాచింపకుండుదురో అదివఱకే గౌరవము నిలిచి యుండును.

"తృణాదపిలఘుస్తూల । స్తూలాదపిచయాచకః" గడ్డికంటె చులకనైనది దూది; దూదికంటె చులకనైనవాడు యాచకుడు.

కావున దృఢగాత్రులిట్టి నీచమైన యాచకవృత్తి నవలంభించుట మాని స్వతంత్రజీవనము చేయుట శ్రేయస్కరము.

భిక్షార్హులెవరు.

రోగపీడితులైన అనాథలును, చేతులు కాళ్ళు కండ్లు మొదలగు ప్రధానాంగములు స్వాధీనములేని వికలాంగులును, (స్వార్థ దురభిమానములఁ త్యజించి లోకోపకారార్థమై పాటుపడువారును భిక్షము

నకహాలు)‡ దేశ,కాల, పాత్రతల నెఱింగి అన్న, వస్త్ర దానములు చేయుట శ్రేయస్కరము. ఇట్టివారికి† ద్రవ్యమిచ్చుటవలన హాని సంభవించును.

వేషధారులు.

దేశ, కాల, పాత్రతల నెఱింగి దానమియ్యవలెనని శ్రుతి స్మృతులుద్ఘోషించుచుండగా, మన భరతఖండమున* వేషధారులనేకులు భిక్షుకవృత్తినాశ్రయించి జనులను బహువిధములఁ బీడించుచున్నారు. ఎచ్చటజూచినను కుక్షింబరులైన నిరర్థకులే నిండియున్నారు. లండన్ మొదలగు విదేశములు కొన్నిటియందు భిక్షుకవృత్తినిగురించి రాజ

‡ భిక్షమనగా అన్నము పెట్టుట. పైన వివరించియుండువారికి అన్నదానము వస్త్రదానము తప్ప యితరదానము లనావశ్యకములు.

† రోగులకు, వికలాంగులకు, వృద్ధులకు,

Koran Sura 9 says—Alms aro to be distributod only unto th poor and the needy

బీదలకును కష్టదశనుండువారికి దప్ప యితరులకు భిక్షమియ్యఁగదు

The Bible says.—children old men and the blind are the pr per persons to receive alms

* No other country is so full of Sannyasis, and Sadhus, and Fak as India. The life of a tramp is easy in this count Every thief is likely to get alms, if he apperas as a Sanny (సన్యాసి) forthe people are mightily afraid of being cursed he is turned out without alms. Many idlers, not caring earn a honest living by industry, put on the garb o Sannyasi, and easily maintain themselves. Among th there are really a very few who have truly relinguished worldly desires and subdued their passions The majority them are simply professional beggars, thieves, and bad cl acters, Such people do not deserve our support.

(N. R.)

శాసనము లేకపోడియుండుటేగాక, అనాథ శరణాలయములు స్థాపించి తదవార్జీతాలనందరిని నచ్చట పోషించుట మొదలగు యుక్తకార్యములు నెలకొనియున్నవి; కాని భగతఖండమున మాత్రము నూటికి 99 మంది వేషధారులైన కపట సూచకులే నిండియున్నారు.

కరటక దమనక విద్యలు.

సన్యాసులు, బైరాగులు, మాంత్రికులు సోదెగాండ్రు, దేవతాప్రసన్నముగలవారు, భూతవైద్యులు, భవిష్యత్కాల ఫలము తెలుపువారు, బంగారుచేయువారు, అంజనమువేయువారు, భూమియందుగల ద్రవ్యమును కనిపెట్టువారు, తీసియిచ్చువారు, వస్త్రాలను మార్చువారు, ఇట్లు నానావిధ భయంకరనృత్యములచే పామర ప్రపంచమును పెడదారులబెట్టు పెంకివిద్యలయందే తృప్తిచెందు మానవరూప రాక్షసులై చరించు కుత్సితులు కరటక దమనక విద్యలచే నాకనింకందుచే జీవింపగలరు.

బంగారమునకై గాసించి భంగ్యాకుకొని సూరార్లు పోగొట్టుకొని యొందరు మిడుకరించుచుండలేదు ?

దొంగలనేకులిపుడు బిచ్చగాండ్రుగాను, సన్యాసులుగాను, యోగులుగాను మాయవేషములతో పగలంతయు నటించి రాత్రులయందు కన్నములువేయుచున్నారు. పుణ్యమునకుబోతే పాపమెదురుకాగలదు గాన మాయసన్యాసులయెడ జాగరూకతతో మెలగవలెను. (హిందూనుండి పీలూను జూలై 1908)

దారిద్ర్యమనగా కడుపు కూటికిసైతము లేకుండుటయని భావము.

What did poverty mean; it was not that men, deprived of luxuries. It was not that men deprived even of the comforts of existence It was that they had not enough to purchase the barest necessities of life for themselves and their children (The meaning of poverty) (Lloyed George) The Hindu—[illegible]—1—1912

పిశాచములవలెను భయమునచే భగాత్[illegible]రుంచి ఏబదులు మూర్ఖ [illegible] నోట [illegible] [illegible]గుంరు [illegible]రెండవదులేక గండ్రకీనగ లేకున్నను [illegible] చేసి [illegible] సొందువార తగ్గ [illegible] రెండవ లేరు,

పారమార్థిక [illegible] [illegible] [illegible]మంతయు నిర్మిత [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చేసియుము.

అ॥ [illegible] భాష* | [illegible] [illegible], [illegible] ॥
[illegible] [illegible], [illegible] ॥
[illegible], [illegible] ॥
[illegible], [illegible] ॥ ([illegible])

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ధనముగని పట్టి [illegible] [illegible] [illegible] [illegible] సంచాం గముకు అనువదిగ[illegible] [illegible] [illegible] ఇట్టి [illegible] [illegible] తమకు ఆశ లే[illegible], ఇతర[illegible] [illegible] [illegible] చేసి దమనియు వచించుటను [illegible] [illegible]. అయ్యో [illegible]! అట్లు సహాయము చేయుటకు మారుగా "[illegible]" [illegible] పేరు బెట్టి ఇంటగల సగలను కొంత [illegible] [illegible] వెళ్ళు[illegible] వీరి సహాయము.

కొండనాలుక [illegible] [illegible]బెట్టగా ఉన్న నాలుక[illegible] ఊడిపోయె నన్నట్లు, ఇట్టి మాయధారుల [illegible] [illegible] పీడింపబడ

---

* భాష = ఇది ముందు కాగలది

ఉన్న గోవ్నను గూడ పోగొట్టుకొనువారి యవివేకమునకే మన నవ్వును*

దైన్య భిక్షము.

శ్లో॥ అభిగమ్య కృతే దానం । త్రేతాస్వాహూయదీయతే ॥
ద్వాపరే యాచమానేన । సేవయాదీయతే కలౌ॥ (పరాశరః)

కృతయుగమున యాచకులను వెదకి వెదకి దానమిచ్చుచుండిరనియు, త్రేతాయుగమున కనుగొనిన వారికి మాత్రమే దానమిచ్చుచుండిరనియు, ద్వాపరయుగమున అడిగిన వారికి మాత్రమే దానమిచ్చుచుండిరనియు, కలియుగమున సదా తమ్ముకని పట్టుకొనియుండి తమ యిష్టప్రకారము [illegible] మొదలగు పరిచర్యలయం గు [illegible] దానమిచ్చుట కలదనియు తాత్పర్యము.

[illegible] భక్తులు పూజించుటకు మారుగా మిక్కిలి దైన్యమునొంది [illegible] మాత్రము (దానము) భిక్షము [illegible] విశేషముగా ప్రబలియున్నది.—"అరయ దైన్యము [illegible] కపటస్తుతికి తగుదు కలియుగంబు" అని [illegible].

ఉగడి భిక్షము.

శ్లో॥ అభిగమ్యోత్తమం దానం । ఆహూయైవతు మధ్యమం ॥
అధమం యాచమానాయ । సేవాదానం తు నిష్ఫలం ॥
(పరాశరః

[illegible] దానము శ్రేష్ఠమనియు, గన్పడినవారికి మాత్రమే [illegible] మధ్యమమనియు, యాచించినపిమ్మట ఇచ్చుట అ[illegible]

* [illegible] చేయుటచే ప్రాణ్యములక్షీంమసేగాని రాసుల రాసులుగా [illegible]. మా ధ్యానమే దీనికిం గారణము

మమనియు, సేవచేయించుకొని యిచ్చుట నిష్ఫలమనియు తాత్పర్యము. ఇటుల సేవచేయించుకొని యిచ్చుటే నిష్ఫలమైయుండగా, దాతను అదలించి బెదరించి దానము పుచ్చుకొనువాడుక యొకటి కలదు. దానికి దగడీభిక్షుమని పేరు. అనగా ఓరీ నన్నెరుగవా? రేపు మీయింటజరుగు శుభకార్యమున వస్త్రదానము నాకే యియ్యవలెను; లేనియడల నిన్నీయూరున నిలువనీయను; అని యిత్యాదిగా దౌర్జన్యముచూపి భిక్షము (దానము) తీసుకొను నవీన దురాచారమొకటి యచ్చటచ్చట ప్రబలియున్నది*

విదేశీయుల దానములు.

మాహాత్మ్యదేవతకు దాసులై చరించు వారనేకులీ భరతఖండమున ద్రవ్యమును సద్వినియోగముచేయక కాళమ్మ, గంగమ్మ జాతరలని పేరుపెట్టి నూరార్లు వ్యయపరచుచు నిర్దయులై మేషకుక్కుటాదులను దేవతలకు బలియిచ్చుట గొప్పతనముగా భావించుచున్నారు. దానధర్మములకొక గుడ్డి గవ్వనైనను నీయరు. అమెరికాలోని 'ఆంద్రుకార్నిజీ' యను కోటీశ్వరుడు పుస్తకభండారములకు 85 లక్షలపౌనులు, శాస్త్రపాఠశాలకు 15 లక్షల పౌనులు, 20 లక్షలు విద్యాశాలలకు, 50 లక్షలు పించినీదారుల ఫండుకు, 10 లక్షలు అన్నదానములకు, 30 లక్షలు స్కాటిషు శాస్త్రవిద్యానిధులకు 3 లక్షలు దేవస్థానములకు, 4 లక్షలు చిత్రశాలలకు, యిట్లు 300 లక్షల పౌనులు దానముచేసియున్నాడట. మనదేశస్థులు ఈరూపమైన దానములు చేయుటకుపక్రమింతురు గాక†

* పేరు క్షేమకారి, చేయునది షికారి; చిక్కకున్న బికారి, అడుగుటకు సాహుకారి. ఊరకున్న ముష్కరి, దీనివారించు శ్రీహరి (శ్రీ శివానందుల వాక్యము)

† మనదేశమునందట్టి దానములు చేయుట కెప్పుడుపక్రమింతురో అప్పుడుగదా దేశము బాగుపడును

ఓమ్.

శ్రీసుజ్ఞానచంద్రోదయము—౧౨వ కళ.



యుగాంతర కాలభేదవిచారము.

యుగము పేరు.	కాలప్రమాణము.	అవతారములు.	మానవులఆయుష్కాలము	ప్రాణముంరుస్థితి.	ధర్మము.
కృతయుగము.	17,2[illegible],000.	మత్స్య, కూర్మ, వరాహ, నారసింహావతారములు.	[illegible]0,000.	అస్థిగతము.	నాలుగుపాదములు.
త్రేతాయుగము.	12,9[illegible],000.	వామనభృగురామ, రఘురామావతారములు.	[illegible],500.	మాంసగతము.	మూడుపాదములు.
ద్వాపరయుగము.	8,64,000.	బలరామ, బౌద్ధావతారములు.	1000.	రక్తగతము.	రెండుపాదములు.
కలియుగము.	4,32,000	కల్క్యవతారము.	100.	అన్నగతము.	ఒకపాదము.

ఈ నాలుగు యుగములు [illegible] నొక మహాయుగ మనఁబడును* [illegible] (గుంపములు) [illegible] చెప్పఁబడియున్నది. [illegible] [illegible] గలిగియున్నారు. [illegible] [illegible] దట్టి [illegible] ప్రకార [illegible] [illegible]

* [illegible] [illegible] కలి యుగములు (4) [illegible] [illegible] [illegible] 12 [illegible] బ్రహ్మ [illegible] [illegible] 100 [illegible] బ్రహ్మ [illegible] 1000 [illegible] సంహార కాలము. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] (లోకము [illegible]) [illegible] [illegible] [illegible]

(కాలమానము) [illegible] 6 [illegible] 60 [illegible] లు ఒకగడియ; 7½ గడియలు [illegible] 8 [illegible] [illegible] 15 [illegible] [illegible] (4½ [illegible]) [illegible] ఒకదినము) [illegible] రెండు అయనములు ఒకసంవత్సరము; (4½ సంవత్సరము [illegible]) [illegible] కాలమానము గణితము [illegible] (2½ [illegible] కాలము)

విషయమును చాలవఱకును మన గ్రంథములు ఏకీభవించుట లేదనుట గ్రంథపాఠకులకుఁ దెలిసిన విషయమేయగును*

కాల ప్రభావము.

యెనుబదినాలుగులక్షల జీవరాసులలో నొక్కొక జీవియు తానే శ్రేష్ఠమనియు, తక్కినవి యల్పములనియు దలచుకొని దురభిమానము జెందుచుండుట మిక్కిలి శోచనీయముకదా? అనంతమైన కాలచక్రమున నొక జీవియొక్క జీవనకాల మెంత పరిమితిగలదో నెఱుఁగుట కెవ్వరి చేనగును. [illegible]ులగు భిషగ్వర్యులు ఇతరుల చావు-పుట్టుకలను శుభాశుభములను గుర్తించి చెప్పచుండిన జ్యోతిష్యులు, వేదాంతులు, యుద్ధవీరులు, రాజాధిరాజులు, చక్రవర్తులు, మనువులు, సురులు, అసురులు, ఇంద్రులు, బ్రహ్మర్షులు,

---

* The declaration of time in (Hindu) Puranas, will never agree with each other, unless false insertions are put out, one says Rama gloriously reigned the kingdom for 10,000 years, and the other says 11,000 years.

అని రెవరెండ్ క్రైస్తవగారు (బజారున) ఉపన్యాసకాలమున వచించిరి. ఇందులకు [illegible] గారికి హిందూపురాణములయందుగల యగౌరవభావము దప్ప వేఱుకాదు. హిందువుల పురాణములందు వచింపఁబడియుండు దైవతముల నధిక్షేపించు క్రైస్తవుల ప్రసంగమునుగురించి శ్రీరాజారామమోహనరాయుల వారిట్లు వ్రాసియున్నారు.

" With a view to prove the errors of the Poorans, and tuntras. You say that the Poorans represent God as possessed of various names and forms, as possessed of a wife and children and as subject to the senses and to the discharge of bodily functions; from which it follows that there are many Gods, that they are subject to sensual pleasure and the ominipresence of God, cannot be maintained.

(అయోధ్యాది మహాస్థలములు) కాలవశమున గతించియు చిదిం
మయ్యి పోయెను. ఆహా! కాలగతి నెఱుంగ నవరితరము†

ముఖ్యతాత్పర్యము:—

పురాణతంత్రాధులయందు దోషాన్వేషణముచేయు తలంపు
తో (మిషనేరీలు) (మీరు) పురాణములయందు దేవుడు వివిధమ
లైన నామరూపములను, సతీసుతులను గలిగి ఇంద్రియలోలుడై శా
రక (సంబంధ) కార్యములకు లోనై నట్లును, పలువురు భగవంతు

I therefore humbly ask the missionary gentlemen Wheth
or not they call Jesus Christ who is possessed of the human fo
also the wholy ghost who is possessed of the dove shape the ve
God.

1. And whether they do not consider that Jesus Christ
very God received impressions by the external organs, eyes
etc. And operated by means of the active organs, hands and e
and whether or not they consider him as subject to all the hun
passions, was he angry or not, 2. was his mind affected or
3 Did he experience any sufferings or pain, 4 and did he
eat and drink, 5 Did he not live a long time with his
mother, brothers and relatives, 6 was he not born, 7 and
he not die. 8 And did not the wholly ghost who is the very
in the form of a dove remove from one place to another. And
he not beget Jesus Christ by his intercourse with a woman.
If they acknowledge all this then they cannat find fault
Pooranas

† కాలోస్మిలోకక్షయకృత్ ॥ (శ్రీభగవద్గీత) కాలము భగవత్స్వర
నుటను గుర్తెరుంగని సోమరులు "కొంకటు" తమకు ప్రొద్దుగడచుటే కష్టమని
రు వచించెదరు. విద్వాంసులకు కాలముయొక్క మూల్యము చక్కగా తెలి

What we call time enough is proved little enough.
అని యొక పండితుడు వచించెను.

కలరనియు, వారికి కామక్రోధములు కలవనియు, సర్వవ్యాపకమునకు భంగమువచ్చుచున్నదనియు పల్కి పురాణములను నిందించెదరు. ఘనులైన మిషనేరీల కీక్రింది ప్రశ్నలను వినయపూర్వకముగా వేయుచున్నాను.

(1) మనుష్యశరీరమునుధరించిన క్రీస్తును పావురపక్షిరూపును ధరించిన పరిశుద్ధాత్మయును సరియైన భగవంతుడగుదురా కారా? (2) భగవంతుడేయైన క్రీస్తు నేత్రాది జ్ఞానేంద్రియముల మూలముగా విషయములను గ్రహించెనని మీరు యోచింపరా? హస్తాదికరణేంద్రియముల మూలముగా కర్మచేసెనని మీరు తలంతురా? లేదా? అతడు కోపమును వహింపలేదా? (3) అతని మనస్సు కలతజెందినదా లేదా? అతడె దేనియనుభవమునుగాని బాధనుగాని పొందెనా? అతండు తినలేదా? త్రాగలేదా? తల్లి తమ్ములు, బంధువులు మొదలగువారితో నతడు చిరకాలము జీవింపలేదా? (6) అతడు పుట్టలేదా? గిట్టలేదా? భగవంతుఁడేయైన పరిశుద్ధాత్మ పావురపు రూపునంది యొకచోటనుండి వేరొకచోటికి సంచరింపలేదా? (10) ఒక స్త్రీతో సంపర్కము కలిగించుకొని యాతడు క్రీస్తును గనలేదా? వీటినన్నిటిని నొప్పుకొను క్రైస్తవులు ఇఁక పురాణములయందు దోషాన్వేషణమెట్లు చేయగలరు.

(శ్రీరాజరామ మోహనరాయుల వచనము)

పరమత సహిష్ణుతలేనికతన, రంధ్రాన్వేషణ బుద్ధిపొడముచున్నది; కావున సర్వమతములవారును (తమమతము గొప్పదనుతలంపుగలిగియున్నను) ఇతరమతములయందు సహిష్ణుత గలిగియుండుట శ్రేయస్కరము.

గడియారములు.

మహామేధావులైన మన యార్యులు జ్యోతిశ్శాస్త్రమును చక్కగా నభ్యసించి కాలచక్రగతుల ననుసరించి పాదచ్ఛాయారీతిగా కాలనిర్ణయముచేయుట కనుకూలించునటుల గణితవిధానము లేర్పఱచి లోకమునకు మిక్కిలి మేలుకలుగజేసి మెప్పొందిరి. ఇటీవల నూతనకార్యకరణ దక్షులైన పశ్చాత్య ప్రముఖులు తమ విద్యాబలముచేత ననేక యంత్ర-తంత్రముల నిర్మించి కాలచక్రములు (అనగా) గడియారములను బహువిచిత్రముగా సిద్ధపరచి, సర్వజనానుకూలముగా ధరలేర్పఱచి, యనాయాసముగా కాలనిర్ణయము చేసికొను నట్లనుగ్రహించి [illegible]లేకాక, భవిష్యత్కాలమునారి కనుకూలకరములగు ననేక ఘనకార్యములను కనిపెట్టుచు కొందఱును తత్ప్రయత్నవంతులై తమబుద్ధిని వినియోగించుచుండువారు కొంద ఱునునై యున్నారు*

ఈశ్వర నిర్మిత కార్యములు.

మానవులే పాటివారైనను, ఎంత గొప్పకార్యములుచేసినను ఎన్ని నూతన యంత్రములు గనిపెట్టినను ఈశ్వరునిచే నిర్మింపఁబడి

---

* సర్వసంపదల కాలవాలమైన అమెరికా (పాతాళ) దేశమునందు ఎడిసన్ అను మహామేధావి మాట్లాడు యంత్రములు, ఆట్లాడుయంత్రములు మరి యనేక తంత్రములను నిర్మించియుండుట జగద్విదితమేగదా? అతడు కనిపెట్టు ప్రతియంత్రమువలన నతనికి కోట్లకొలది ద్రవ్యము లభించుచున్నది.

ఫౌంటెన్ పెన్ అను లేఖిణివలనను, ఫోనోగ్రాఫ్, గ్రామఫోన్ [illegible] [illegible]ములవలనను నతనికి విశేష ద్రవ్యము లభించినదని నుడువుచున్నారు, ఇతడు చే యుండు మహాకార్యములు వర్తమాన భవిష్యత్కాలము వారికి [illegible]దాయకములై యతని కీర్తి యాచంద్ర తారాంతముగా నుండుననుట నిర్వివాదాంశము:- భారతీయులిట్టి సదుద్యములకు పక్రమించు భాగ్యమును ఈశ్వరుడు ప్రసాదించుగా

వాట్లయెదుట (మానవనిర్మిత) కార్యములు స్వల్పములుగా దోచున నుట; భగవన్మహిమానుభవము గలవారికె తెలుక.

ఈశ్వర నిర్మితకార్యములు సర్వకాల సర్వావస్థలయందును భిన్నములేక యుండును; మానవనిర్మితము లట్లుగాక భిన్నములుగా నుండును. దైవనిర్మితములు స్వాభావికములై ఇతరులచే చక్కబెట నివై తమతమ కృత్యములను యెట్టికొరతయునులేక నిర్వర్తించుచుం డును; మానవ నిర్మితమట్లుగాక మాటిమాటికిని మరమ్మతు(సవరణ) నపేక్షించునవిధాయై తదనుభవముగల విద్యావంతులచేదక్క నితరులచే చక్కబడనివై యుండును; కావున దైవనిర్మితములు సర్వజనులకును సులభసాధ్యములుగా నుండును.

కుగ్రామ గడియారములు

దైవనిర్మిత కార్యములను గురించి కొంత యోచించుట పర మావశ్యకము. నూతన యంత్రనిర్మాణ విద్యాధికులగు పాశ్చిమా త్యులచే నిర్మింపఁబడిన (కాలదర్శన యంత్రములు) గడియారములు విశేషముగా ప్రబలియున్నను, వాటి యుపయోగాంశముల నెఱుఁ గని కుగ్రామవాసులకు కుక్కుటములే గడియారములుగానున్నవి† అప్పుడప్పుడు (Key) (మొరనుత్రిప్పుట) మొదలగు నిర్ణీతకార్య ములను చేయకపోవుటచే గడియారము లొకవేళ కాలక్రమము తప్పినను 'కోళ్ళు' మాత్ర మెన్నటికిని వ్యత్యాసములేక కాలక్రమ ము దప్పక ప్రతి 'జామ' యందును గూయుచుండును. Railway time (రైల్వే టైం) అని కొందఱును Office time ఆఫీసు టైం అని కొందఱును గడియారములను వివిధములుగా (కాలసూచనాంశము లను)మార్చుకొనియుండుట కలదు కాని, కుగ్రామ గడియారములకట్టి

† కుగ్రామమున కుక్కుటమే గడియారము. (కుక్కుటము = కోడి)

మార్పులులేక సర్వదా యొక్కరీతినే యుండును* అటుల కాల క్రమముదప్పక పాలుమాలికలేక, వస్తుభేదములేక నుండు గడియారములను ప్రసాదించిన సర్వేశ్వరుని యెడల మనమెంతయుఁ గృతజ్ఞులై యుండవలెను.

జంతువులభాష.

మనుజులవలెనే యితరజంతువులు సయితము స్వకీయ భాషలచే మాట్లాడుననియు, తమతమ స్థితిగతుల నొకటితో నొకటి చెప్పునంతటి సువ్యక్తమైన మార్గము కలదనియు విద్వాంసులు కొందఱు వచింతురు; అది యబద్ధమనియు, వాటిభాష యవ్యక్తమనియు ఏదో యొకటిరెండు 'సంజ్ఞ'లు దప్ప విశేషాంశము లెఱుఁగవనియు జిహ్వేంద్రియ సువ్యక్తసంపత్తి జంతువులకు లేదనియు మరికొందఱు వచించెదరు.

పూర్వకాలపు రాజులు కొందఱు మృగాదులభాష నెఱింగియుండిరని తెలియవచ్చుచున్నది. కేకయదేశపు రాజైన అశ్వపతి† జంతుభాష నెఱుఁగియుండెననియు, అతడొకనాడు భార్యాసమేతుడై హంసతూలికాతల్పమునఁ బరుండియుండగా రెండు చీమలతని పడుకవద్ద పోవుచు విసనకఱ్ఱ యడ్డపడగా ముందునడచుటకులేక శ్రమజెందుచుండ, నందొకచీమ కోపించి యీ విసనకఱ్ఱనెత్తి యావలబాఱవేయరాదా ? యని యింకొకచీమతో చెప్పగా, తద్భాష నెఱిగిన రాజా పిపీలికముయొక్క పిష్టభాషణమునకు నవ్వుచుండ నాతని

* జామకోకతూరి కూయుచుండుట సర్వజనవిదితమేగదా ? అట్లు కూయునప్పుడె కొక్కెలను విదలించుటనుబట్టి గడియలనుగూడ లెక్కపెట్టునిచ్చునని మహనీయులైన శ్రీ శివానందు లొకనాడు ప్రస్తావవశమున నచించియుండిరి. జంతుశాస్త్రానుభవముగల పండితులీ విషయముయొక్క నిజస్థితి నెఱుఁగుదురు.

† అశ్వపతి దశరథుని బంధువు

భార్య యతడట్లు నగుటకుఁ గారణమడుగ నతఁడు* కారణాంతరము వలన చెప్పక నూఱకుండగా, నతనిభార్య యీవిషయమును చెప్పవలెనని తొందఱబెట్టి తానావిషయమును చెప్పినయడల తనతల పగులునని కల రహస్యమెఱుఁగించినను వినక మగఁడు చచ్చినను చావని తానా రహస్యమెఱుఁగవలెనని పట్టుబట్టినందున నతండు చేయునది లేక సేవకులకాజ్ఞాపించి స్మశానమున చితి పేర్పించి దానిపై గూర్చుండియే భార్యకా విషయమును జెప్పునట్లొడంబరిచి యందఱును స్మశానమునకు బోవుచుండగా; మార్గమధ్యమున నొకచోట కొన్ని మేకలు మేయుచుండి యందొక యాడుమేక మగమేకతో నాథా! అల్లదిగో యీ పాడుపాత్రయందు చక్కని గరిక మొలచియున్నది; నేను గర్భిణియగుటచే నాకు దానిపై మిక్కిలి యాసగానున్నది. తామెట్లైననా పచ్చికను నాకు దెచ్చియ్యక తీరదు; అని వచింప నామేషేశ్వరుడా స్థలమునుజూచి మరలివచ్చి యది యసాధ్యము దాని జోలికి పోయినయడల ప్రాణహానియగునని యంత సమాధానపరచినను ఆడుమేక వినక యొకేపట్టుబట్టగా మగమేకకోపించి;—

తే॥గీ॥ పట్టువిడువును నేనశ్వ, పతినిగాను ॥
ఆడుదానికిలోబడి యాత్మహత్య ॥
మనకొడంబడెనీరాజు, మంధుడగుట ॥
నశ్వపతికంగనలు లేరె, విశ్వమందు ॥

అని వచించుటయు, రాజేంద్రుడా మేకపలుకులువిని తెలివిదెచ్చుకొని భార్యపట్టుదలను వారించుటయు మొదలగు కథావిశేష

---

* జంతువులభాష రాజెఱింగినను ఇతరులతో చెప్పగూడదనియు, అట్లు చెప్పిన వానినిశిరము సహస్ర శకలములై పోవుననియు ప్రతీతి.

ములు గలవు; కొందరీక విషయమున కాసించి ఈకథ సంగ్రహముగా నిచ్చుట పొందుపఱుపబడెను.

ఈ కథవలన పూర్వకాలపువారు కొందఱు తిర్యగ్జంతువుల భాష నెఱిఁగియుండిరనుట విశదమగుచున్నది; భారతాది గ్రంథము లయందును, విక్రమార్కుని కథలయందును జంతుభాష కలదనుటకు దృష్టాంతములు కలవు *

కపటనాటకము.

ఈకొండలు, ఈయేఱులు, ఈసముద్రములు, ఈసూర్యుడు, ఈచంద్రుడు, ఈనక్షత్రకోటి, ఈవృక్షసముదాయము, ఈజంతుసంతానము, ఈవాయువు, ఈపాషాణకోటి, ఈచిత్రవిచిత్రములు, ఆహా! యోచించిచూడగా నూటికినూటికిని నూతనవింతలు పుట్టుచున్నవి. వీటినన్నిటిని సూక్ష్మసంవీక్షణముచేత చూడగా ఇవియిట్లుండుటకు కారణమేమి? వీనికిని నాకునుగల సంబంధమేమి? నేనీ ప్రపంచమున బుట్టుటకుఁ గారణమేమి? ఈ చరాచరవస్తు ప్రపంచము వింతలువింతలుగా నున్నది; ఇవి యెందుండి వచ్చినవి ఎందుకొఱకు; దీనికి తుదయెయ్యది. "అస్తి తే జాయతే వర్ధతే పరిణమతే అపక్షీయతే వినశ్యతే" అనగా ఉండుట, పుట్టుట, పెరుగుట, వర్ధిల్లుట, కృశించుట, చచ్చుట అను షడ్భావవికారము

*Mostly Hindu Puranas(పురాణములు)explain that animals, birds ar[illegible] etc. can talk plainly and that they have some language On ma[illegible] occasions I examined some horses and dogs in many ways fo[illegible] long time. If trained, they understand all that we say but can[illegible] talk plainly or appropriately. After all I conclude that there m[illegible] not be any perfect language as they are not created with a ton[illegible] like men. This point is yet to be considered by personal examin[illegible] of them.

S. S.

జెందుచుండినను ఒకప్పుడ త్యానందదాయకముగా నుండుట అనగా, (పాఠాంతరమున)బాల్యదశయందు జంతువులజ్ఞానయుతంబైనను చూడ్కికి మిగుల రమణీయముగా నుండుట అనగా పిల్లతనమున గాడిదపిల్లకూడ బాగుండునని లోకోక్తి; కావున నిట్లు పరమానందదాయకముగా నొకవేళ యుండినను మరొకప్పుడు ఝుంఝూమారుతములు వీచుటయు, అగ్నిపర్వతములు పగిలి ప్రవహించుటయు, ఉల్కాపతనములు కల్గుటయు, ఆశనిపాతము లంబరవీదినుండి జారుటయు, దేశము క్షోభజెందుటయు, తీవ్రములైన యెండలచే క్షామడామరములు ప్రాప్తించుటయు, జీడపీడలు వ్యాధులు సంభవించుటయు మొదలగు కారణములచే భయంకరముగా నుండును. ఇట్టి లోకప్రకృతినిజూడ జూడ మహానాటకమువలె నున్నది. ఇట్టి నాటకమునకు సూత్రధారి యొకడుండవలెనుగదా ? ఆ సూత్రధారి క్రూరుడా! చంచలుడా! లేక స్థిరశాసనముగలవాడా ! దయామయుడా ! లేక మరెట్టి గుణములుగలవాడు, అను నీమొదలగు విషయములను యోచించగా మానవబుద్ధికి చక్కని జ్ఞానమంకురించును; అనగా ఈ నాటక సంక్షోభమున నేనుగూడ చిక్కువడితినే ఇందు నే ప్రయోగింపవలసిన పాత్రమెయ్యది ; నాటక మాడునంతకాలమును నేను రాజువేషముదాల్చి సింహాసనముపై గూర్చున్నను నావలెనె వేషధారులైన యితరులందరును నన్నుగొల్చినను నాటకానంతరమున నాయథాప్రకారస్థితి అనగా; వర్తకముచేయుటో, దున్నుటో, సేవకావృత్తిచేయుటో, మూటలమోయుటో మరియేవిధాయకకృత్యమో చేసియే తీరవలెను గదా ? అట్లే ఈప్రపంచనాటకము ముగిసిన వెనుక మరలబుట్టుటో నరకమనుభవించుటో సంభవించునుగదా ? పిమ్మట నాగతియేమి ? ఈ అంధకారమునుండి

నన్నుతరింపచేయుగల కాంతిని నేనెట్లు కనుగొందును. దీనికి సాధ నమేమి అని యోచించువాడే మనుజుడు. ఛీ! ఛీ! మనుజుడు కాదు. మనుజరూపమందుండెడి మహాత్ముడు, అట్టి మహాత్ముని సేవవలన (తత్కారుణ్యప్రసాదముచేత) బ్రహ్మాండ మిట్టిదని తెలియ గలడు. అనగా బ్రహ్మాండసృష్టి యొకేకాలమున బుట్టినదని చెప్ప టకును సాధ్యముకాదు. బ్రహ్మాండము బ్రహ్మాధీనము, అట్టి బ్రహ్మ ము స్త్రీపున్నపుంసకాదులని గాని, దేవతిర్యఙ్మనుష్యస్థావరములని కాని, భిన్నభావములేక దిగ్దేశ కాలవ్యవస్థలులేక నుండును. భాగవ మున గజేంద్రుడు వచించినట్లు;

కం॥ లోకంబులులోకేశులు
లోకస్థులు తెగినతుదినలోకంబులపెం ।
జీకటికవ్వల నెవ్వడు
నేకాకృతి వెలుగునతని, నేసేవింతున్ ॥

అనగా దృశ్యప్రపంచమునందలి 14 లోకములు ; లోకవాసు లు, లోకాధిపతులు మొదలగు సర్వులును నశించినను పిదపగలపెంజీ కటి, అనగా గాఢాంధకారమున అఖండజ్యోతిరూపముగా వెలుగు చుండు దివ్యప్రకాశమే బ్రహ్మమని స్పష్టమగుచున్నది.

ఇట్టి ఏకోబ్రహ్మము సకలాంతర్యామియై బ్రహ్మాండమును శా సించుచున్నాడనియును, అతని శాసనములచేత నే;

శ్లో॥ భయాదస్యాగ్నిస్తపతి, భయాత్తపతిసూర్యః, భయాదింద్ర
శ్చవాయుశ్చ, మృత్యుర్ధావతి పంచమః ॥

అనగా ఆ బ్రహ్మముయొక్క భయముచేత అగ్ని ప్రజ్వరిల్లుచున్నది సూర్యుడు దయాస్తమయముల నొందుచున్నాడు; వాయువు వీచు చున్నాడు; ఇంద్రుడును మృత్యుదేవత (మృత్యుకాలశాసనాధి కార

వేత్తయగు యముడును) తమతమ కార్యముల నిర్వర్తింపుచున్నారు. దీనికే కపటనాటకమని పేరు.

ఇట్టి కపటనాటకమునుతరించి బ్రహ్మానందమందుటే ముఖ్యసాధనమని పెద్దలువచించిరి. అదియే తెలివి; అట్టి తెలివిలేకపోవుటే అజ్ఞానము; అజ్ఞానమే మృత్యువు; ఇదియందరును జ్ఞప్తియందుంచుకొనవలసిన విషయము.

మరణవిచారము.

అజ్ఞానమే మృత్యువని మహనీయులనేకులు వచించిరి. అట్లు పెద్దలు వచించిన విషయములను సాధ్యమైనంతవరకును యోచించి చూడగా, మృత్యువు కాలమృత్యువనియు, అకాలమృత్యువనియు, రెండువిధములు. అట్టి కాలమునుగురించి యోచింపగా;

శ్లో॥ కాలస్సృజతిభూతాని । కాలస్సంహరతేప్రజాః ॥ ఇత్యాదిః॥

అనగా కాలము సర్వభూతంబుల సృష్టించునదిగను, ప్రజలను సంహారంబు చేయునదిగను, నిదురజెందునటుల జేయునదిగను, మేలుకొలుపునదిగను నుండును, కావున కాలము నతిక్రమించుట కెవ్వరికిని సాధ్యముకాదు.

మరియును దేవతలు, అసురులు, సర్పములు, రాజులు, సకలజంతువులు కాలవశముచే నాశనముజెందెదరు.

మరియును;—

శ్లో॥ మానుషశ్శతజీవీచ పురావేదేషుభాషితం ।
వికర్మణః ప్రభావేన శీఘ్రకాలేవినశ్యతి ॥

అనగా మనుజులకు శతాయువని వేదవాక్యమున్నను పాపకర్మప్రభావముచే జనులకు శీఘ్రకాలంబున నాశనము కలుగుచున్నది.

మరియును;—

శ్లో॥ కాలేపానీయమశనం కాలేభీజంతువాపయేత్ ।
కాలేకర్మసముద్దిష్టం విపరీతేవిపర్యయః ॥

అనగా జలపానము, ఆహారము, భీజావాపనము మొదలగు సమస్త కర్మలను సకాలంబునందు జేయవలెను. మరియు సకారణ సయుక్తికముగా నుండవలెను.—మానవులు అట్లుగాక అయుక్తముగా మితిమీరి సంచరించుపక్షమున మృత్యువు సంభవించును.

శ్లో॥ ఏకోత్తరంమృత్యు, శతంబ్రువతే, వేదవేదినః ।
తత్రైకఃకాలసంయుక్త శ్శేషాస్త్వాగంతవస్మృతాః ॥

అనగా మృత్యువులు 101 యనియు, అందు వొక్కటిమాత్రము (వక్కటి) కాలమృత్యువనియు, తక్కినవి ఆగంతుక మృత్యువులనియు పెద్దలు వచింతురు.

మరియును;—

శ్లో॥ యోయస్మిన్స్రియతేకశ్చిద్విద్ధశ్శరశతైరపి ॥

అనగా అకాలంబున శతబాణంబులచే వేధించినను మరణము కలుగదు. అని వచింఛిన మునులు దీర్ఘాలోచనచేసి మరల యిట్లని వచించిరి.

శ్లో॥ యథావర్షమకాలేషు యథాపుష్పంయథాఫలం ।
యథాస్యాద్దీపనిర్వాప మకాలేమరణంతథా ॥

యెట్లు అకాలమున వర్షించుట, పుష్పించుట, ఫలించుట, దివజ్యోతి అనగా దీపము అకస్మాత్తుగా ఆరిపోవుట కలుగునో ఆచందంబున మనుజులకు అకాలమరణము సంభవించును. అని వచించి

మరియును అట్టి అకాలమృత్యువునకు కారకులెవరనగా;—

శ్లో॥ జలమగ్నిర్విషంశస్త్రం స్త్రియో రాచకులానిచ ।
అకాలమృత్యవోహ్యేతే తేభ్యోబిభ్యతిపండితాః ॥

అనగా జలము, అగ్ని, విషము, ఆయుధంబులు, స్త్రీలు, రాజులు, వీరలు అకాలమృత్యువులకు కారణభూతులు; విద్వాంసులుగూడ వీరలకు భయపడుచుందురు; కావున నిట్టి యకాలమృత్యువునకు కారణములఁ దెలిసికొని విద్వాంసులు వర్తింతురు. అట్లుగాక, ఆయుష్యముండగా భయమేమియని చరించునెడల తప్పక నపాయము సిద్ధించునని కొందరి యభిప్రాయము. యెట్లనగా;—

శ్లో॥ అస్తమేతియథావాతా ద్దీపస్తైలాదిసంయుతః ।
నిర్వాతారక్షణాద్దేహి తథైవాగంతుమృత్యుభిః ॥

సంపూర్ణ తైలంబుతోగూడి దీపము అతిప్రకాశమానముగా వెలుఁగుచుండినను, గాలి బలముగా కొట్టిన ఆరిపోవునట్లు పూర్ణాయువున్నదని తలంచినను అవివేకముచే (అనగా ఆత్మజ్ఞానము తెలిసికొనకపోవుటచే) అకాలమృత్యువు నెదురింపజాలక ప్రాణులు నశించెదరు. (దీనికి వైద్యశాస్త్రవేత్తలు మణిమంత్రౌషదాదులఁ బ్రయోగించెదరు) కావున నిట్లు మహనీయులచే వచింపఁబడియుండు విషయములను చక్కగా యోచించునెడల అకాలమృత్యువు చంపునని తెలియవచ్చుచున్నది.

అయినను శ్రీమహాభారతమునుబట్టి యోచించునెడల సర్పదష్టుడైన పరీక్షిన్మహారాజును బ్రతుకింపబోవుచుండిన కశ్యపుడు తక్షకునితో సంవాదముజరిపి, తుదకు తనదివ్యదృష్టితోజూచి యతనికాయుష్యము లేనందువలన మరలిపోయెను అనియున్నది. దీనిఁబట్టి యోచింపగా, ఆయువు సంపూర్ణముగా నుండునెడల అపమృత్యువులను శాంతులచే నివారింపవచ్చునని దోచుచున్నది.

శ్రీరామాయణమునుబట్టి యోచింపగా, శ్రీసీతాదేవి రావణుడు తన్ను నరకుటకైవచ్చి మరల కొందరిచే నివారింపఁబడిపోయినపిదప, అకాలమృత్యువు చంపజాలదు అని వచించినట్లు రామాయణమున వివరింపఁబడియున్నదని కొందఱు వచించెదరు†

ఇట్లు విద్వాంసు లనేకరీతుల వచించియున్నారు కాని, మహనీయులగు వ్యాసభగవానులు మొదలగు ఋషివర్యులనేకులు "అకాలమృత్యుహరణం సర్వవ్యాధినివారణం సమస్తదురితోపశమనం శ్రీపాదోదకంశుభం" అని పలుతావుల వచించియుండుట వలన అకాలమృత్యువు కలదనియు, అది యవివేకుల సంభవమనియు, భగవద్భాగవత పాదోదక తత్కటాక్షాదులచే (దానికి) నివారణోపాయములనియు విశదమగుచున్నది. "జ్ఞానీసదానిర్భయం" అనుటవలన సుజ్ఞానులుదక్క తక్కినవారందరును మృత్యువునకు లోబడక తప్పదు*

† కన్నడ రామాయణము

* Pleasure pomp and wealth may be obtained; And every wa luxuriously supplied; But suddenly without a moment's warni Death comes and hurls the Monarch from his throne; His cro and sceptre scattering in the dust- He who is satisfied with eartl joys; can never know the blessedness of Heaven; His soul m still be dark.
S. S.

కపటనాటకమున బిక్కరీని మిడికరించుటే అజ్ఞానము, అనఁడు మృత్యు



ఓమ్.

శ్రీ సుజ్ఞానచంద్రోదయము—౧౩వ కళ.



లోకరహస్యము.

"గతానుగతికోలోకో నాలోకః పారమార్థికః" లోకరహస్యము దుర్గ్రాహ్యము; ఇదివరకు గతించిన తాతలు, ముత్తాతలు, రాజులు, విద్వాంసులు, కవులు, వైద్యులు, జ్యోస్యులు, మాంత్రికులు, ధీరులు, శూరులు, ఉదారులు మొదలగు మానవులును; పశు-పక్షి, క్రిమి-కీట, మత్స్య, మకర, మండూక, మర్కట, మార్జాల, శరభ, శార్దూల, సర్ప, గజ, గండభేరుండాది జీవరాసులును ఎచ్చటికేగను;—

శ్లో॥ యావత్పవనోనివసతి దేహే॥
తావత్పృచ్ఛతి కుశలంగేహే॥
గతవతివాయౌ దేహాపాయే॥
భార్యాబిభ్యతి తస్మిన్కాయే॥ భజ॥ (శ్రీ శంకరాచార్యః)

ఎంతకాలము దేహమున వాయుసంచారముండునో అంతకాలము కుశలప్రశ్న చేయుటయు, వాయుసంచారము నిలిచినవెంటనే కౌంగిట జేర్చుకొనుచుండిన భార్యసయితము (మృతకళేభరమునుచూచి) భయపడుటయు కలదుగదాయని తాత్పర్యము. ఇట్లు లోకమున ప్రతినిత్యమును జరుగుచున్నదిగదా! దీని రహస్యమేమి? ఈలోకమున బుట్టినదెందుకు చేయవలసినదేమి? మరల యెచ్చటికేగవలెను అను

యిత్యాది లోకరహస్యమును విచారించి తెలుసుకొనుటయే వివేకి లక్షణము. దీనికంటే ఆశ్చర్య మింకేమికలదు.

ఆశ్చర్యమెద్ది.

శ్రీమహాభారతారణ్య పర్వమున, యక్షధర్మరాజ సంవాదమున, లోకమున పరమాశ్చర్యకరమైనదెద్ది యని యక్షుఁడడుగగా;

శ్లో॥ అహన్యహనిభూతాని । గచ్ఛంతీహయమాలయే ॥
శేషాఃస్థిరత్వమిచ్ఛంతి । కిమాశ్చర్యమతఃపరం ॥

ప్రతినిత్యము భూతములుచచ్చుచు యమసన్నిధి కేగుచున్నవి; చావగా మిగిలియున్నవారు చచ్చెడివారినిజూచి (అయ్యో! పోయెనే యని యాశ్చర్యపడి) తాము స్థిరముగానుండునట్లు తలచుచున్నారు అదియే పరమాశ్చర్యము, అంతకంటే ఆశ్చర్యము మరియొకటిలేదు అని ధర్మజుడు వచించెను; కావున నిట్టి లోకరహస్యము నెఱుఁగక గొఱ్ఱెయొకటి కాలుజాఱి నీటఁబడి ప్రవాహమున కొట్టుకొని పోవుచుండగా, తక్కిన గొఱ్ఱెలు యేమాత్రమును విచారింపక, ఆగొఱ్ఱెయెచ్చటనో పచ్చికమేయుట కేగెనను యూహతో యొకటివెంట నొకటిగా నీటిబడి నశించునట్లు; రహస్యార్థమునెఱుఁగక లోకులు భయపడి యెవరెవరేయే దుష్కార్యములొనరించిన తానును వావలె నుండకోరుట అవివేకిలక్షణము.

లోకవర్తనము దుష్కరము.

లోకులు నటించునట్లంతయు నటించుట కెవ్వరికిని సాధ్యముగాదు. ఏ విధముగానున్నను అదియునొక వక్రగుణముగా నెంచబడును.

శా॥ హ్రీరమ్యుంజడుగాగ సువ్రతునిమాయింగా శుచిందంబిగా ॥
శూరున్నిర్దయుగా మునిన్విమతిగా శ్రోత్రప్రియాలాపుని ॥
స్సారుంగా బలవంతుగర్వితునిగా సద్వక్తవాచాలుగా॥ గ్రూ.
రుం డెన్నసుధీగుణంబుదురితా [illegible]గా జేయుతక్ ॥

లజ్జావంతుని [illegible]డనియు, వ్రతానుష్ఠానవంతుని మాయకాడనియు, శుచిభూతుని దాంభికుడనియు, శూరుని నిర్దయుడనియు, మౌన వ్రతుని వివేకహీనుడనియు, వాచాలత్వముకలవానిని వదరుపోతని యు, బలవంతుని గర్వియనియు, ఇట్లెన్నోవిధంబులుగా సజ్జనులను దుర్జనులు దూషించు[illegible] కావున నిట్టి నిందలకై జడిసికొనక సత్కాలక్షేపము చేయుచుండుటే వివేకిలక్షణము.

ఏది సత్కాలక్షేపము.

శ్లో॥ కాలక్షేపోనకర్తవ్యం.కర్తవ్యంరామకీర్తనం ॥
యమస్యకరుణంనాస్తి క్షీణమాయుర్దినేదినే ॥
కలికల్మషచిత్తానాం పాపద్రవ్యోపజీవినాం ॥
విధిక్రియావిహీనానాం గతిశ్శ్రీరామతారకం ॥

కాలక్షేపమునకై ఏదైననొక కార్యముచేయవలయును; కార్యము చేయవలయును ? పాపములు నశించునట్టి తారకనామ ర్తన (కార్యము) చేయువలయును. ఎందుకనగా యమునికి కరుణ లేదు; ఆయువు దినేదినే క్షీణించుచున్నది. కలియుగముగాన ఎల్లెడ లను కల్మషచిత్తులే ప్రబలము. అన్యాయార్జిత ద్రవ్యముచేత ఉదర పోషణచేయుచుండుచున్నది. ఇట్టివారికిగతి శ్రీరామనామ సంకీర్త నమునకు వేరులేదని పెద్దలు వచించియున్నారు.

రామాయణ సారసంగ్రహము.

శ్రీ రామశబ్దమే ముఖ్యార్థముగా నుండుటంబట్టి రామాయణ మత్యంత పవిత్రతగాంచినది. మనకందరకు భగవంతుండగు శ్రీరాముని లీలావిశేషములును, భరతుని భ్రాతృభక్తియు, లక్ష్మణుని వినయవిధేయతలును, సుమిత్రాదేవియొక్క పాతివ్రత్యలక్షణములును, కౌసల్యయొక్క పుత్రవాత్సల్యము, విశ్వామిత్రుని మహిమయు, జనకుని వైరాగ్యమును, జగన్మాతయగు సీతయొక్క సుగుణగణంబును వసిష్ఠుని నిర్మలప్రభావమును, గుహుని విశ్వాసమును, విభీషణుని వివేకమును, శరణాగత రక్షణమును వాల్మీకిచే చక్కగా వర్ణింపబడియున్నవి. దశరథుని వర్ణించు విధమును "వాల్మీకి" మహాముని అనుదినమును సంసారమున సంభవించు సుఖదుఃఖములను విపులముగా సూచించి విఖ్యాతిగాంచెను.

ఇట్టి శ్రీరామాయణమునందు లెక్కకుమించిన నీతులు చక్కగా చెప్పంబడినవి. అర్థసహితముగా శ్రీ రామాయణమును పఠించు వారికీ నీతులన్నియు పట్టుపడును.

రామశబ్దార్థము.

రామశబ్దమునకు 'మనోహరము' అని అర్థము. చిత్త వైకల్యమును హరించెడి నిత్య, నిర్వికార, నిరంజనంబగు అఖండ పూర్ణతత్త్వము. "రమతీతి రామః" జ్ఞానులు నిత్యానందమున రమించుట వలన రాముడనెడి పేరుగలదు.

సర్వవ్యాపియు, సర్వాధారభూతుడును, నిర్వికల్పుడును, శుద్ధుడును, సుఖదాతయు, ధర్మస్వరూపుడును అగు శ్రీరా స్మరింపని హృదయము శూన్యస్మశానము. రాముడుపరబ్రహ్మము సర్వజ్ఞుడు. జీవుడు (ఆత్మ) మితజ్ఞుడు. రాముడు నను స్వత

గుణపరిపూర్ణుఁడు; జీవుఁడు తత్ప్రతిపాదమున కాకరుఁడు; ఆత్మ పరమాత్మకనన్యశేషులు; ఆత్మపరమాత్మల యైక్యభావమే ఆత్మారామత్వము. తెలిసిగల మహానుభావుల స్మృతినందుకు సార్థకముగా ఆత్మారామత్వము నొందగలుగుదురు. అట్లుండుటయే మోక్షసాధనము.

శ్లో॥ రమంతే యోగినోనంతే । నిత్యానందే చిదాత్మని ॥
ఇతి రామపదేనాసౌ । పరబ్రహ్మాభిధీయతే ॥

(రామ॥ తా॥ ఉపనిషత్)

సత్యజ్ఞానానంద నిత్యనిర్మల నిరాకార పరబ్రహ్మస్వరూపమును బ్రహ్మజ్ఞానులు తమ యందే ఆత్మస్వరూపముగా నెఱింగి సదా అట్టి నిజస్వరూపమగు ఆత్మయందే రమించుచున్నారుగాన రాముడని పేరు కలిగెను*

అధ్యాత్మరామాయణము.

శ్రీమదానందకరమగు మోక్షమను అయోధ్యాపట్టణమందు పరబ్రహ్మమును నివసించుచుండెను. అతని కిచ్చాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తులను మువ్వురు భార్యలు గలరు; వారిలో జ్ఞానశక్తియను కౌసల్యకు ఆత్మయను రాముఁడుద్భవించి అవ్యక్తమను బాల్యావస్థచే నిజరూపమును మఱచి, అజ్ఞానమయుఁడగు జీవాత్మయే తానని భ్రమించి దేహేంద్రియములు ప్రపంచమను మిథ్యాద్రి యనురాగముంచి, శ్రవణమను వసిష్ఠునిచే తెలుపఁగలిగి, వైరాగ్యమను లక్ష్మణునిగూడి మననమను విశ్వామిత్రుని వెంటఁజని పంచమహాపాతకములను పర్వతములనుగడచి, జ్ఞానమను బాణముచే నావరణమను తాటకినిఁజంపి, ఇచ్ఛయను మారీచుని సముద్రమున బడవేసి, వికారములను సుబాహాది రక్కసులను ద్రుంచి, దురాచారమను రాతినిదన్ని సదాచార

* రామశబ్దమున పంచాక్షరీ, అష్టాక్షరీ, మంత్రములంతర్భూతములైయున్నవి.

మను అహల్యనుగాంచి, ఏకాంతమును మిథిలానగరము చేరి, శాంత
మను జనకునిజూచి, అసూయయను శివచాపముదుంచి, ఆనందమ
ను జానకినిచేబట్టి, మదమను పరశురాముని గర్వమడంచి, మోక్షమ
ను అయోధ్య ప్రవేశించి, తాను జీవుడుగావసించి జీవత్వరహితమ
ను పట్టాభిషేకంబుం జెంద ప్రయత్నింప క్రియాశక్తియను కైకవలన
చపలత్వమను విఘ్నము సంభవింప, బ్రహ్మమను దశరథునిం బా
మోక్షమను సాకేతపురమువిడిచి, ఆనందమను జానకియు వైర
గ్యమను లక్ష్మణుడును వెంబడింప, చిత్తమను సరయూనదిదాటి
బుద్ధియను గుహునిసత్కారమునువడసి, తపస్సను చిత్రకూటమును
నిలిచి, మనస్సనెడి కాకాసురుని గర్వంబడంచి, ఏకత్వమను అ
త్ర్య నాశ్రయించి, ధైర్యమను అస్త్రమును పరిగ్రహించి, కామ
మను శూర్పణఖను విరూపినిగాజేసి, ఆగామికర్మములను ఖ
రదూషణాదులంగొట్టి, ఇచ్ఛయను మారీచుడు మాయాముచేత
రాజసమను రావణుడు దంభమను సన్యాసియై ఆనందమ
సీత నెత్తుకొనిపోవ, ఆత్మయను రాముడు విజృంభించి, ఇచ్ఛయ
మారీచుని సంహరించి, ఆనందమను సీతను గానక, (దుఃఖించి) వై
గ్యమను సౌమిత్రి వెంటనడువ, విక్షేపమను అగస్త్యమునింగని
వివేకమను జటాయువుచే విమలత్వమను సద్గతినొందించి, చింతయ
కబంధునిపోనడచి, సంతోషమను శబరినిగాంచి, మనోభావన
పూజగైకొని, నిదిధ్యాసమను ఆంజనేయునిచే సఖ్యము చేసి, భ
మను వాలినిగొట్టి, నిర్భయమును సుగ్రీవునిచేబట్టి, నిదిధ్యాస
కపీంద్రుని ప్రోత్సాహపరచ (సత్వము) మోహమను జలధిదాటి
లోభమను లంకాపట్టణంబుఁజొచ్చి, దుర్వాసనలను రక్కసులనుగూడ
ఆనందమనుసీతను గనిపట్టి, సంకల్పమను అశోకవనమును నష్టప

అజ్ఞానమను జంబుమాలిని నిర్మూలముజేసి, సంశయమను అక్షయకు మారుని శిక్షించి, విపరీతమను ఇంద్రజిత్తును విదళించి, భ్రమయ ను పాశమును బ్రవేశించి, రాజసమను రావణుని ధిక్కరించి, మాన మను మహాగ్నిని ప్రజ్వలింపఁజేసి, దుఃఖమను లంకను దగ్ధముచేసి, మోహమను సముద్రమును దాటి, ఆత్ముడను రామునకు ఆనందమ ను సీత వృత్తాంతంబెరుంగింప నతడు మోహమను సాగరమును భంగ పెట్టి నిశ్చలత్వమను సేతువఁగట్టి సత్యమను విభీషణునాదరించి, విప రీతమను యింద్రజిత్తునెదరించి సందేహమను నాగపాశములోజిక్కి సద్విచారమను గరుడునివలన ముక్తిజెంది, తామసమను కుంభకర్ణుని వధించి, భ్రమయను నస్త్రముచే వైరాగ్యమను లక్ష్మణుడు మూ ర్ఛిల్లగా, నిధిధ్యాసమను కపీంద్రుని ప్రేరేపించి, నిష్ఠయను సంజీ వపర్వతమును దెప్పించి వైరాగ్యమను లక్ష్మణుని మూర్ఛ తేర్చి, విపరీతమను ఇంద్రజిత్తునుఖండించి, సంచితమను మూలబలమును సాధనమను మోహనాస్త్రముచే పాడుచేసి, గాంభీర్యమను ధను స్సుగొని రాజసమను రావణునియెదిరించి, జ్ఞానమను దివ్యభాణము సంధించి, అహంకారమను అమృతకలశమును భేదించి ఇంద్రియ ములను పదితలలును గూల్చి, మానమను అగ్నినుండి వెలువడిన ఆనందమను సీతనంగీకరించి,బ్రహ్మమను దశరథుని వీక్షించి, మోక్షమ ను అయోధ్యాపురముజేరి, జీవత్వనివృత్తియను పట్టాభిషేకమును పొంది, బ్రహ్మమను దశరథుజేతానయి, కేవల బ్రహ్మసాక్షాత్కార మను రాజ్యాధిపత్యమును వహించెనుకి ఇదియే పరమగోప్యంబైన రామాయణముయొక్క అంతరార్థము. ఇదియే వేదాంతము, ఇదియే అధ్యాత్మజ్ఞానము; ఇదియే జీవన్ముక్తి మార్గము, ఇదియే మోక్షము.

రామాయణాంతరార్థము.

శతయోజనపరిమిత సముద్రమే అహంకారమమకారరూపమగు సంసార సముద్రము. లంకాపట్టణమే దేహము. అందు సీతాదేవియే జీవాత్మ. రాముడే పరమాత్మ. పాపరూపమాన్యముచే జీవుడను సీత రాజసమను రావణునిచే చెరబెట్టబడి కొంతకాలము దుఃఖించి, అంజనేయుడను బుద్ధిచే రాముడను పరమాత్మ విచారమొంది కొంతతృప్తిజెంది, తన కష్టసుఖములను రాముడను పరమాత్మబుద్ధియను ఆంజనేయుని ముఖమున నెఱింగింప, పరమాత్మయగు రాముడు లంకయను శరీరమున ప్రవేశించి, రాజసమను రావణుని దుంచి, జీవాత్మయను సీతను స్వాంశమునఁ జేర్చుకొని, అయోధ్యయను మోక్షమున వెలసెను. ఇది రామాయణమునకును దేహమునకునుగల నిరూపణాంతరార్థము.

The year 1863 will always be to me dear and blessed for in I was privileged to read for the first time the great sacred poe of India. The divine Ramayana.

When this poem was first sung Brahma was ravished with Gods geniuses all beings from birds to serpents men and h Anchorites exclaimed. "Oh the sweet poem which we wo always gladly hear. Oh enrapturing song, How it imite nature! How clearly we see this long history! It lives under very eyes............ .....He who reads Ramayana is absolved fr all his sins...............Every thing is narrow in the west....... Let me glance at the side of High Asia towards the deep or ....It is not a mere poem. It is a kind of Bible wh with the sacred traditions, contains nature, society, the Arts, Indian Scenery, vegetation, Animals and &c.,

In which all things love each other and sing together.

A common melody emerges. This is the Ramayana.

(Jules Michelet)

(the French historian in his Bible of Humanity;)

(extract from Miss. Annie Besant's, in Defence of Hinduism

అని శ్రీరామాయణముయొక్క మహిమను పాశ్చాత్యులందు పండితప్రవరు వేనోళ్ళచాటియున్నారు

ఓమ్.

శ్రీసుజ్ఞానచంద్రోదయము—౧౪వ కళ.



ధనము.

వనితా, పృథివీ, కనకము లను నీ మూడాశలు సర్వజనులను విడువక పీడించుచున్నవి. అందు వనితా—పృథివులను రెంటియాశ విడిచినను విడువవనగునుగాని, కనకము నందుగల దురాశ విడనాడుట మిక్కిలి దుర్లభము.

వృద్ధులు, నపుంసకులు మొదలగు కొందఱు వనితా చాపల్యములేక యుండవచ్చును. మఱికొందఱు పృథివీ కాంక్షలేక యుండవచ్చును కాని బాలులు, వృద్ధులు, నపుంసకులు, మూకాంధ, జడ, బధిరులాదిగాగల సర్వజనులును కాంచన కాంక్షకులోబడియుందురు.

శ్లో॥ యస్యాస్తివిత్తంసనరః కులీనస్సచపండిత స్సశ్రుతవాన్గుణజ్ఞః । సఏవవక్తా సచదర్శనీయ స్సర్వేగుణాః కాంచనమాశ్రయంతి ॥

ఏ మనుజునకు ద్రవ్యముగలదో ఆమనుజుడే కులశ్రేష్ఠుడు, అధికుడు, ఆగ్యుడు, బుద్ధిమంతుడు, ధన్యుడు, నేపరి, మరి నానాగుణములు కలవాడు అనగా సర్వగుణములు కాంచనము నాశ్రయించి యుండును*

---

* క॥ ధనముగలవాడుమాలగ ॥
దనరినజుట్టమోయటంచు; దలచివివాహం ॥
బునుజేతురురాజైనను ॥
ధనహీనునిబంచమునిగదలతురుగాదే ॥

శ్లో॥ ముంముభిస్తుమత రామ చేతన స్తన్మంత్రాణి ధనం, ధనం, ధనం ॥
ఇత్థమేవ నినదః ప్రవర్తతే కింపునస్తవ జనస్య చేతనః ॥

తా॥ ముంముభి (భేరి) బొత్తిగా నచేతనమైనది. (దానిని నయుకులము కొంతకదలించిన) ధనం, ధనం, ధనం అని ధ్వని వెడలుచున్నది. ఇంక సచేతనుండగు మనుజుని ధనమునుగోరుట మహాశ్చర్యము.

శ్లో॥ ధన మార్జయ కాకుత్స్థ ధనమూలమిదంజగత్ ॥

(వాసిష్ఠము

ఓ రామా! జగంబంతయు ధనమూలముగనున్నది; కావున నీవు ధనము నార్జింపుము* అని శ్రీరాముని వసిష్ఠుడు బోధించెను.

ధనార్జన కేగదా మనుజులు దినము ప్రవృత్తిమార్గము నాశ్రయించుచున్నారు. ధనకాంక్ష లేనివారికి ప్రవృత్తిమార్గము(1) ధనముకొరకే గదా ఆభాగ్యవంతులు సమస్తము చేయుచున్నారు. ఇట్లు లోకవ్యాపారమునకు ముఖ్యమైన ధనార్జనము గృహమునకు కాని మూడ నెవరికైనను. ధనహీనులకు లోకము కష్టతరముగానుండును.

* Money is a good thing of which every man should try to see enough to avoid dependence upon others either for his bread or opinions. (Getting on in the world)

(1) (Money)........How many young spirits we see prematu depressed by this want...............How many manners, temp peculiarities, may be interpreted by it. How many people are or proud or unsociable from the secret irritation of want of m How many bright intellig nces are diverted, from their hi development from the same cause.— (Getting on in the worl

ఆ॥వె॥ ఇహముసాధింపను హేమవిద్యయెవిద్య ॥
పరముసాధింపను బ్రహ్మవిద్య ॥
అని మహాయోగి వేమనగారు వచించిరి.

ధనమదాంధులు.

శ్లో॥ బధిరయతికర్ణవివరం, వాచంమూకయతి, నయనమంధయతి॥
వికృతయతిగాత్రయష్టిం సంపద్రోగోఽయమద్భుతోరాజన్॥
తా॥ ఓ రాజా ! ఐశ్వర్యమను రోగము చెవులను వినుపింపకుండ చేయును, నోటమాటరాక చేయును, కనులను చూడకుండ చేయును, శరీరమును వికారముగా జేయును. అన్నిరోగ ములకంటెను 'సంపద' యను రోగము పరమాశ్చర్యకరమైన దని యొక విద్వాంసుడు వచించెను.

"అర్థాతురాణాం నగురుర్నబంధుః" అనగా విశేష ధనాశ గలవారికి గురువు, దైవము అను విశ్వాసముండదు. ఎట్టి నీచకా ర్యమునందైనను ప్రవేశించి ధనార్జనచేయుటే ముఖ్యమని యభిప్రా యపడుదురు.

"యథాగ్నిద్రువముష్ణత్వం అనిలేచలనంయథా, యథాశశి నీశీతత్వం, తథైశ్వర్యేద్రువంమదం" అగ్నియందు వేడిమియు, వాయు వునందు చలనమును, చంద్రునియందు శైత్యమును యెట్లు స్వాభావి కములో ఐశ్వర్యమునందు 'మదము' ను అట్లే నిండియుండును.

సంపదచే రాగమును, దానిచే ద్వేషమును, దానిచే కామ మును, అట్లే క్రోధమును, ఆపై లోభమును, వెనువెంటనే మో హమును, అటుపై మదమును కలుగును.

లోకమున రూప, లక్షణ వయో, విద్యా, వివేకములను సులక్షణములనంతగా పాటింపక ధనమునే విశేషముగా ప్రీతించెదరు.

శ్లో॥ జాతిర్యాతు రసాతలం గుణగణః తత్రాప్యధో గచ్ఛతాం ॥
శీలం శైలతటాత్పతత్వభిజనః సందహ్యతాం వహ్నినా ॥
శౌర్యే వైరిణి వజ్రమాశు నిపతత్వర్థోస్తు నః కేవలం ॥
యేనైకేన వినా గుణాస్తృణలవప్రాయాః సమస్తా ఇమే ॥
(భర్తృహరి)

జాతి చెడినను, గుణగణము నశించినను, [illegible] నను, శీలము చెడిపోయినను, [illegible] చింతలేదుగాని అర్థమ మాత్రము [illegible]. ([illegible]) ఒక్క [illegible] తక్కిన సుగుణములన్నియును తృణప్రాయములు * [illegible] లును అర్థమునే కోరుచున్నారు †

షట్పిశాచగ్రస్తులు.

ధనమను పిశాచము ఆరు [illegible] చే మానవులను బం[illegible] చుచున్నది. [illegible] లను బంధించి బధిరునిగా జేయుచున్నది. [illegible] వాక్బంధనగావించి మూగవానినిగా జేయుచున్నది. [illegible] మైనను జూడనీక కనులను మూసివేసి అంధునిగా జేయుచున్న వారి యోగ్యతను పాలింపనీయక మనస్సును [illegible]

* We care for neither gentleness nor virtues, nor charac nor nobility, nor valour but we care for only wealth without good qualities; the trivial gold seems omnipotent. N R

† ధనవంతం, శ్రీమంతం, గుణవంతం, కులవంతం, [illegible] వంతం (అని [illegible])

“ [illegible] ” అని [illegible] ¶

¶ Menander says:—Riches are blind and render men who set their affections upon them

నిగ్రహము జేయుచున్నది. వారికి వందనమాచరింపనీయక చేతులను బంధించి కరహీనునిగా జేయుచున్నది. వారికిఁ బ్రత్యుత్థానాది మర్యాదలు సేయనీక కాళ్ళనుబంధించి వేయుచున్నది. ఆ! హా!!. ఇట్లు ధనపిశాచగ్రస్తులగుట వలననే ధనికులు పరతంత్రులై చీకాకు పడుచుందురు †

అష్టమదములు.

ఐశ్వర్యమదముచే కన్నుమిన్నెఱుఁగక గర్వించి తిరుగుచుండు వారలెందరికి సన్న్యాసము చేతురేని వారికిప్పుడుగదా అధ్యాత్మతత్త్వాభిలాష జనించును. వాతపిత్తశ్లేష్మాదులచే నిండియుండు దేహమును శాశ్వతంబని నెలఁచియుండుటేమి వెఱ్ఱితనము? మత్తమాతంగములవలె మదించి తిరుగువారి కాత్మారాము డగుపడుట దుర్లభము.

[illegible] జన్మించినాను; నాకు సాటిఎవరు అని మదించిపలుకుట కులమదము. నేను సదాచార సంపన్నుండనని గర్వించుట ఆచారమదము. నేను మిక్కిలి శ్రీమంతుఁడనని గర్వించుట ధనమదము. నావంటి సౌందర్యవంతులు వేరెక్కడను లేరని గర్వించుట రూపమదము. నేను మిక్కిలి బలవంతుడనని గర్వించుట యౌవనమదము. నేను సకల విద్యలునేర్చినానని గర్వించుట విద్యామదము. నేను దేశాధిపతి యని గర్వించుట రాజ్యమదము. నేను నిత్యము స్నాన, సంధ్యావందన, జపతప, దేవతార్చనలు చేయువాడనని, నీర్కావిదోవతులు, తులసీమాలలు, రుద్రాక్షహారములు, త్రిపుండ్రోర్ధ్వపుండ్రములు పెద్దపెద్దగా ధరించి మత్తశుండాలమువలె విఱ్ఱవీగుట తపోమదము. ఈయష్టమదంబులను విడచినఁగాని భగవత్కటాక్షము సిద్ధింపదు.

† Money makes many things and man makes nothing

ఐశ్వర్య మదమున గర్వించియే గదా ? ఇంద్రుఁడు దూర్వా సునిచే శపింపంబడెను.

దురాశ.

ఇటులఁ పారమార్థిక విచారమునకు శత్రుతుల్యమై మహ నర్థదాయకంబైన 'మదము' యెనిమిది విధములని ఈవరకే చెప్ప బడియున్నది. అట్టి యష్టమదంబులలో ఐశ్వర్యమదము తక్కిఁ యన్నిటికంటె బలవంతమైనది ; ఎట్టి నీచకార్యమందైననుఁ బ్ర శించి సాధుసజ్జనులు మెచ్చరను శంక లేక త్రిప్పటజెంది అసత్య, క టసాక్ష్య, చౌర్య, జీవహత్య, స్వామిద్రోహ, భాగద్రోహ, గు ద్రోహాది దుష్కార్యములకైనను పాల్పడి ధనార్జన చేయుచుం టకు ముఖ్యకారణము 'దురాశ'

శ్లో॥ జీర్యంతే జీర్యతః కేశాః । దంతాజీర్యంతిజీర్యతః ॥
చక్షుశ్శ్రోత్రేచజీర్యంతే । తృష్ణైకానిరుపద్రవా ॥

అనుటచే శిరస్సునందలి వెంట్రుకలు తెల్లబారినను, న యందలి దంతములుడుల్లినను, కండ్లు కానరాకపోయినను, చెవ వినకపోయినను మానవుల యాశకుమాత్రము జీర్ణదశరా తాత్పర్యము.

" నూరేండ్ల ముసలివానినిజూచి " తాతా తాము వృ యితిరి. ఇట్టికాలమున తమసేవచేయుట కొక్కరుండవలెను గ పెండ్లిచేసుకొనెదరా ? యని యడిగిన, నావృద్ధుఁడు సయి 'దురాశ' జెంది నాయనా ! 'నాకెవ్వరు పడుచునిత్తురు' అని చునేకాని, అయ్యో ! కాటికి కాళ్ళుసాచియుండునాకు పెండ్లిర కని యెంతమాత్రమును చెప్పనొల్లడు.

ఏమియులేనివానికొక రూపాయి దొరికిన నతఁడు దానితో తృప్తిఁజెందక నూరురూప్యములను గోరుచున్నాడు. నూరుగల వాడు వేయిని, వేయిగలవాడు లక్షను, లక్షగలవాడు రాజ్యమును, రాజ్యముగలవాడు సార్వభౌమత్వమును, చక్రవర్తి ఇంద్రత్వమును, ఇంద్రుడు బ్రహ్మత్వమును, బ్రహ్మ విష్ణుత్వమును, విష్ణు శివత్వమును ఇటుల కోరుచునేయుండు దురాశకు పారమెక్కడిది. "ఆశలనెడి తాళ్ళన మరగోయగజేసి పారవేయక కాని పరము లేదు" అని యొక జ్ఞానివచించెను; కావున 'దురాశా' పిశాచమునకు లోబడక మెలకు వతో వర్తించుటే వివేకిలక్షణము.

తృష్ణకు తృప్తియే శాంతి.

"వినాగ్నినాతృష్ణదహంతికాయం" గొప్ప వనములు, వృక్షములు, పొదరిండ్లు మొదలగునవి అగ్నిచేత ప్తంబై నశించుట సహజమైయుండగా, అగ్నిలేకనే మానవులను దహించివేయునది తృష్ణ (దురాశ) దక్క వేరేదియు గానరాదు. దీనికి శమనోపాయము తృప్తి. అనగా యధాలాభసంతోషము. దీనినే శ్రీ మహాభాగవతమునః—

కం|| వ్యాప్తింజెందకవగపక
ప్రాప్తంబగులేశమైనఁ బదివేలనుచుఁ |
దృప్తింజెందనిమనుజుడు
సప్తద్వీపములయందుఁ జక్కంబడునే ||

అని వివరించియున్నది.

శ్లో|| మూఢజహీహిధనాగమతృష్ణాం । కురుసద్బుద్ధిం మనసివితృష్ణాం ॥ యల్లభసేనిజకర్మోపాత్తం । విత్తంతేనవినోదయచిత్తం || భజ ||

మహాత్మా! ధనార్జనమును [illegible] [illegible] యత్నించుము; నిజమగు (సత్య-[illegible]) చే [illegible] [illegible] లభించునో [illegible] తృప్తి [illegible] [illegible] [illegible].

ప్రజ్వరాగ్నియం [illegible] [illegible] [illegible] అధికము గు [illegible] [illegible]; [illegible] [illegible] [illegible] 'సురాపా' యభివృద్ధి జెందును నేమనుచును. [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] గదా? [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] తృప్తి [illegible] దక్క మరొకయును వ్యాప్తికి [illegible] [illegible] * [illegible].

ధనవంతులు [illegible] [illegible] [illegible] చే [illegible] [illegible] [illegible], ఆ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible], [illegible] [illegible] [illegible]. ఇది [illegible] [illegible] ఇచ్చెదనన్నసొమ్ము వెంటనే యిచ్చివేయవలయును. [illegible] [illegible] చేయరాదు| [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

---

* Riches are not from abundance of worldly goods; but fr[om a] contented mind.

Happiness can then only be gained by a mechanical traini[ng] of the mind to reduce the force of the desire for wealth. -Conte[nt]ed mind is the one which is the possessor of real wealth. N

† శ్లో॥ రేఫపుమాంపుసహాప్రాణి ॥
మాంపు రేపురోతాయన ॥
ఇదగాఅగాఇస్తాను ॥
ఇత్యేతే జరుపు లమణం ॥ (అని పాపోస్తోత్త్రి)

త్రం తథైవచ '' యని యార్యోక్తి. సంకల్పించుట, చెప్పుట, చేతి తోఁ చూపించుట, దాఁచిపోవుట మొదలగు నన్నియు వాగ్దత్తమే యగును *

దారిద్ర్యమహిమ.

శ్లో॥ మాతానిందతినాభినందతి పితాభ్రాతానసంభాషతే ॥
భృత్యః కుప్యతినానుగచ్ఛతి సుతః కాంతాచనాలింగతే ॥
అర్థప్రార్థనశంకయానకురుతే హ్యాలాపమాత్రంసుహృత్ ॥
తస్మాదర్థముపార్జితప్రియసఖే అర్థేనసర్వేవశాః ॥

తా॥ లోకంబునఁ బురుషునకుఁ ద్రవ్యముండవలయును ; అట్టి ద్రవ్యములేని దరిద్రుని దురవస్థను చెప్పతరముగాదు ; ఎట్లన ధనహీనుని గన్నతల్లి నిందించును, తండ్రి తిరస్కరించి మాటలాడును. సోదరులు పలుకరింపరు. సేవకులు కోపించిచిరుగబడుదురు. బిడ్డలు చెప్పినమాటను చెవినిడక తిరస్కరించుచుందురు. అగ్నిసాక్షిగా పెండ్లియాడినభార్య సహితము ధవునియందసహ్యముజెంది యాలింగనాది సుఖం బులనీయదు. పరమాప్తుఁడగు మిత్రుఁడు సయితము ముఖము జూచిన నెక్కడ ద్రవ్యమునడుగునో యను శంకచే జూచినను జూడనివానివలె తప్పించుకొనిపోవును. ఇట్లు దరిద్ర దేవతా నుగ్రహముగల పురుషుని దురవస్థ వచింపనలవి కాకుండును.

---

* Think big, talk little, love much, laugh easily, work hard, give freely, pay cash, and be kind.

Do this and you smoke without injury. To you immortal soul,———

(The Herald of the Golden Age.)

" స్వజనాపిదరిద్రాణాం తత్క్షణాద్దుర్జనాయతే " దరిద్రులకు తమ బంధువులునయితము విరోధులేయగుదురని నీతివాక్యము.

హితోపదేశము.

కం॥ అప్పుగొని సేయువిభవము
ముప్పునఁబ్రాయంపుటాలు మూర్ఖుని తపముం ॥
దప్పెరుఁగనిన్నృపురాజ్యము
దెప్పరమిామీఁదఁగీడు దెచ్చుర సుమతీ ॥

తా॥ దారిద్ర్యము పీడించుచున్నను దురభిమానము మాత్రము విడ వక * భూములు, ఇండ్లు మొదలగువానిని కుదువబెట్టి అప్పులు చేసి వైభవం మొందెడివారు, ముసలికాలమున యౌవనస్త్రీని పెండ్లాడువారు, న్యాయాన్యాయములెఱుఁగని రాజు యొక్క రాజ్యమందుండువారు(వీరలు)రాను రాను మిక్కిలి కష్టపడుదురని తాత్పర్యము; కావున తనకు మించినకార్యములు జేయనుంకించరాదని పెద్దలు వచించియున్నారు.

లుబ్ధులు.

చ॥ అనఘులుబోధపూర్ణులు, మహాత్ములుభోగనిధానపూర్ణమహా ॥
ధనముఁ [illegible] గతిన్పృథులైపరమాద్భుతంబుగా ॥
మునుపునుబొందకిప్పుడును, ముట్టకనింకనుబెండ్లేక నై ॥
మ్మనముదోచుభోగములమానగజాలము మేమొకింతయుం
(భర్తృహ

* When a man is poor there is no use of his entertaining ambition to keep up the appearance of greater wealth than he sesses. It is better he leads a simple life. The violation of has ruined many a man. N. R.

ఔదార్య గుణాగ్రగణ్యులైన మహాత్ములు తమ విత్తమును దానధర్మములయందు వినియోగించి సార్థకజన్ములగుదురు. సంపాదించిన ద్రవ్యమును తామనుభవింపక దానధర్మములు చేయక పిశాచములమాడ్కి ద్రవ్యమును దాచిపెట్టి కాపలియుండు తుచ్ఛులకు లుబ్ధులని పేరు. లుబ్ధత్వము తక్కిన సుగుణములనన్నిటిని మూలవేయును. లోభికి వేరెందుచేతను వ్యాధి జనించుటంతగా లేదుగాని యెవరైననువచ్చి యాచించి రేని వారికప్పుడే తీరనివ్యాధి ప్రాప్తమగుచున్నది. బహుకాలము ఘోరతపంబాచరించుచుండు మునులకు సయితము లభింపని 'మౌన' ము లుబ్ధులకప్రయత్నముగా లభించును. ఎవరేమడుగుదురో ఎక్కడ ధనవ్యయ మేర్పడునో యని బంధు మిత్రులాదిగా నెవరితోను చక్కగా పలుకుట మాని వేసి మునివలె మౌనముగా నుందురు.

శ్లో॥ కృపణోధనలోభేన । స్వాంభార్యాంనాభిగచ్ఛతి ॥
అస్యాంయోజాయతేపుత్ర । స్సమేసిత్తంహరేదితి ॥

తా॥ లుబ్ధుడు ధనలోభముచే తనభార్యనైన పొందడట; యెందుకనగా, భార్యవలన పుత్రుడు కలిగినేని వాడు తన ధనమును హరించునను భయముచేతనని తాత్పర్యము. "లోభికి లోకమున మిత్రులేయరుదు" అని లోకోక్తి.

క౦॥ చీమలుపెట్టినపుట్టలు
పాములకిరువైనయట్లు పామరుడుదగన్ ।
హేమంబుగూడబెట్టిన
భూమీశులపాలుజేరు, భువిలోసుమతీ ॥

అని నీతిశతక వాక్యము; — కావున లుబ్ధాగ్రేసర చక్రవర్తులు తమ స్వానిద్రనుండి మేలుకొని దానధర్మవిచారము చేతురుగాక.

లోభముచే దుర్యోధనుడు నశించెను (1)

దాయభాగము.

శ్లో॥ చత్వారోవిత్తదాయాదా । ధర్మభూపాగ్నితస్కరః ॥
జ్యేష్ఠభ్రాతావమానేనా । త్రయఃకుప్యంతిసోదరః ॥

ద్రవ్యమును పంచుకొనుటకు నలుగురు దాయాదులు గలరు. వారిలో మొదటివాడు ధర్మము, రెండవవాడు రాజు; మూడవవాడగ్ని; నాలవవాడు తస్కరుడు, వివేకవంతులగు మానవులు మొదటివాని భాగమీయక ధర్మమును జ్యేష్ఠుని యవమానపర చినయెడల తక్కిన ముగ్గురు సోదరులు. తమయన్నకుం గలిగిన యవమానమునకు నాగ్రహముంజెంది (లుబ్ధుల) ధనమంతయు నపహరించుట నిశ్చయము.

“ తాననుభవింపనర్థము మానవపతిం జేరుకొంత । వరిభాగ తమౌ ”(నీతివాక్యము)

ధనముగలసమయమందే దానధర్మ పరోపకారాది సత్కార్యములు చేసి తరుణోపాయమునొందుటే వివేకులకుచితము *

(1)Misers admire wealth for itself and not for its use
లుబ్ధులు ధనమును మెచ్చువారేకాని దానిని సద్వినియోగము చేయువారుకారు

* He who enjoys wealth is the real possessor of the wealth ; he who distributes wealth for charitable purposes, is the real possessor of the eternal wealth and he who hides the wealth is the master of beggers. S. S.



ఓమ్.

శ్రీసుజ్ఞానచంద్రోదయము—౧౬వ కళ.



ఆరోగ్యము.

శ్లో॥ సర్వమన్యత్పరిత్యజ్య శరీరమనుపాలయేత్ ॥
తదభావే హి భావానాం సర్వాభావశ్శరీరిణాం ॥
నగరీనగరస్యేవ రథస్యేవరథీసదా ॥
స్వశరీరస్యమేధావీ కృత్యేష్వవహితోభవేత్ ॥
హితముభ్యః పరిఘ్నంతో నాకాలేకాలదృష్టినా ॥
సంజాయతేపరామన్నో బలోత్సాహేంద్రియాయుషం ॥

తా॥ మనుజులు సర్వకార్యంబుల నొకమూలవైచి (మొదట) శరీరంబును గాపాడుకొనవలయును. అట్లుగాక శరీరరక్షణంబును పేక్షచేసి రేని (మానవుల) శుభాశుభ కార్యములన్నియు నశించును, నగరాధిపతి నగరమును, రథికుడు రథమును గాపాడునట్లు వివేకియగువాడు శరీర సంరక్షణ విషయమునందు మిగుల జాగ్రతకలిగి యుండవలయును. ఇటుల శరీర సంరక్షణచేయుచుండువానికి అకాలమృత్యువు కలుగకుండుటయేగాక బలము, ఉత్సాహము, ఇంద్రియములు, ఆయువు ఇవి వృద్ధిఁజెందును*

---

* వైద్యామృతము.—

“ఎఱుఁగుమెల్లభాగ్యములను, నేరియధికమదియె దేహసౌఖ్యమంద్రుఘనులు.”

(నీ - ప్ర.)

ఆరోగ్యము.

ధైర్య, స్థైర్య, విద్యా, వినయ, వివేక, సుగుణాది మహాకార్యధురంధరులని ఖ్యాతివహించిన మనపూర్వులు సమస్త విద్యలయందును అసమాన పాండిత్యమువహించి యుండిరనుట నిర్వివాదాంశము. (వారి నిబంధనలు)

ఆరోగ్య సంరక్షణమునకు మన పూర్వులు తగుకట్టుబాటులను జేసియేయుండిరి. తెల్లవారుజామున మేలుకొనుట, స్నానముచేయుట, ఇల్లలుకుట, పాత్రలను శుభ్రపరచుట, ఇంటివద్ద తులసిచెట్లు పెంచుట మొదలగు నిబంధనలు ఆరోగ్య సంరక్షణమునకేగాక మరెందుకు.

1. ఉదయమున మేలుకొనుటచే దేహారోగ్యము చెడకయుండును.
2. స్నానముచేయుటచే కల్మషము వొలగి శరీరమున కుత్సాహము కలుగును.

దేహారోగ్యమత్యావశ్యకము. మలిన, భగ్న పదార్థములను స్వీకరింపకుండుట, నిర్మలారోగ్యమునకు ముఖ్య సాధనము. ఈ యుద్దేశముననే మన గ్రంథములును బోధించుచున్నవి.

శ్లో॥ ఉపానహౌ చ వాసశ్చ ॥
ధృతమన్యైర్న ధారయేత్ ॥
ఉపవీతమలంకారం ॥
స్రజంకరకమేవచ ॥— (మనుస్మృతి 4 అధ్యా.)

తా॥ పాదరక్షలు; వస్త్రము; ఉపవీతము; అలంకారము, పుష్పమాలికలు; కమండలము; ఇవి యొకరిచేనుపభుక్తములయ్యెనేని (అనగా మలినమైనేని) మరల వాటిని ధరించగూడదు.

3. ఇల్లలుకుటవలన కొన్ని దుర్వాయువులు చక్కబడి దుమ్ము లేకుండ నిలిచి మనోహరముగానుండును.

4. బట్టలను, పాత్రలను శుభ్రపరచి వాడుటవలన మిక్కిలి మేలు కలుగును.

5. ఇంటివద్ద తులసి మొదలగు చెట్లను పెంచుటవలన దుష్టవాసనలు మాయమై గాలి సుభ్రపడును.

ఇట్లనేక నిబంధనలేర్పరచియుండు మనపూర్వీకులు జగద్వంద్యులనుటకే సందేహముండజాలదు.

దేశముయొక్క భాగ్యములలో నారోగ్యభాగ్య మత్యంతావశ్యకమైనది. వ్యాధులు రాకుండ జేయుటయే మంచిదిగాని వచ్చిన వ్యాధులను కుదుర్చుకొనవచ్చునను తలంపు మంచిదికాదు* మంచి గాలి, చక్కగా పచనమైన ఆహారము సకాలనిద్ర, పరిశుభ్ర వస్త్రములు, మంచినీరు ఈ మొదలగునవి ఆరోగ్యమున కత్యంతావశ్యకములు.

"ఆరోగ్య" ముయొక్క ప్రాముఖ్యతనుగురించి భారతాది గ్రంథములయందనేక చోట్ల చెప్పబడియున్నది.

శ్రీమహాభారతారణ్యపర్వమునందు యక్ష, ధర్మనందన సంవాదమున —

శ్లో॥ లాభానాముత్తమం కిం స్యాత్ ॥ లాభములలో శ్రేష్ఠమైన లాభమెద్ది? అని యడిగిన యక్షునకు ;

శ్లో॥ లాభానాంశ్రేష్ఠమారోగ్యం ॥

---

* Preventtion is better than cure. Possesion of money is not richness but the possession of sound health is the real richness
S. S.

అనగా లాభములలో శ్రేష్ఠలాభము 'ఆరోగ్యము' (వ్యాధి బాధారహితముగానుండుట) అని ధర్మశాస్త్రములు వచించుచున్నవి; కావున ఆరోగ్యమును చక్కగా కాపాడుకొనవలయును.

రాత్రికాలమందు ఇంద్రియవ్యాపారములన్నియు ముడిగి యేవిధమైన వ్యాపారములేక చిత్తము లీనమునొందుటనే (నిద్ర) యనబడును. అట్లు లీనమొందిన చిత్తము బాహ్యేంద్రియ వ్యాపారములచే వికసించుట (అనగా మేల్కొనుట) జాగ్రతయనబడును. కృపాసముద్రుండగు భగవంతుని ధ్యానించుటకును, వేదాధ్యయనాది సత్కార్యములకును, నవీన విషయములనాలోచించుటకును, ప్రాతఃకాలమే శ్రేష్ఠము. అట్లు దేహవ్యాయామము మొదలగునవి ఆరోగ్యమునకు ప్రధానసాధనము. "ఆరోగ్యమే మహాభాగ్యము" ఎంతటి ధనవంతుడైనను ఆరోగ్యభాగ్యము లేనివాని జీవితమంతయు వ్యర్థము. ఐశ్వర్యమునకంటె ఆరోగ్యమే ప్రధానమైనది*

"శరీరమాద్యం ఖలు ధర్మసాధనం" అను నార్యోక్తి ప్రకారముగా ధర్మార్థకామమోక్షములను చతుర్విధ పురుషార్థములలో దేనిని సాధింపదలచినను దేహారోగ్యము కలిగియే తీరవలెను:

కం॥ ధనధాన్యమంతయున్నను
అనువుగ తన దేహమునకు నారోగ్యంబున్ ।
కనికరమునించు చిత్తము
ననుదినసంతసముగలుగు సతిసుతులుండున్ ॥

---

* There is a Greek distich which says "The best is health, th second is beauty and the third is to be rich with innocence." N. I
Health is not valued till sick comes. S. S.

అను నీతివాక్యప్రకారము ఐశ్వర్య మెంతేయున్నను ఆరోగ్యము, తృప్తి, ఇవికలవారు మాత్రమే సుఖింతురు.

ఆయుర్వేదము.

మానవుల యారోగ్యమును నిర్ణయించు స్థితిగతులును, పలు విధములయిన వ్యాధులును, తన్నివారణ మార్గములును మరి యనేకవిషయములును ఆయుర్వేదమున చెప్పఁబడియున్నవి.

ఋగ్యజుస్సామాధర్వములని వేదములు నాలుగు* ఋక్కనగా రెండుపాదములు గల మంత్రము; ఇవి ప్రధానముగా నుండుటచే ఋగ్వేదమనియు; అక్షరసంఖ్య పరిమితిలేక ఒకపాదముగల మంత్రము యజుస్సు, ఇట్టి మంత్రములు విశేషించియుండుటచే యజుర్వేదమనియు; ఛందోబద్ధమయి గానమునకు పయోగించు ఋక్కులు విశేషించిగలది సామవేదమనియు పేరు. అధర్వుఁడను పేరుగల బ్రహ్మ[illegible] తపఃప్రభావముచేత గ్రహింపఁబడి లోకమునందు ప్రచారమునకు [illegible]చే అధర్వవేదమను పేరు కలిగెను†

నాలుగు వేదములనుండియు నాలుగు ఉపవేదములు కలిగియున్నవి. అట్టి ఉపవేదములలో ఆయుర్వేదము సర్వతోముఖ్యమైయున్నది.

పురుషార్థసాధనములకు కారణైకంబైన "ఆరోగ్యభాగ్యము" ఆయుర్వేదాధీనమయి యున్నది. అట్టి ఆయుర్వేదమును కరుణాకరుండగు చతుర్ముఖుండు దక్షప్రజాపతికిని, దక్షుండశ్వినీదేవతలకును, అశ్వినీకులు ఇంద్రునికిని, పురందరుండాత్రేయాది మహర్షులకును,

* మొదట, కశ, యంగు వ్రాయబడియున్నది.

† గోపథ బ్రాహ్మణము; ౧. అ. ౪, సూ॥ ౫. వివరము; గా ననగు.

ఆత్రేయుడు అగ్నివేశాదులకును; ఇవ్విధమున ధన్వంతరి, చరక, సుశ్రుతాదిఋషి పారంపర్యముగ [illegible] నొందుచు వచ్చినది. ఇట్టి ఆయుర్వేదము శల్య, శాలాక్య, కాయ, భూత, కౌమారభృత్య, అగద, రసాయన, వాజీకరణ, తంత్రములని యెనిమిది విభాగములుగ విభజింపఁబడియున్నది*

షడ్రసములు.

మధురామ్ల, లవణ, కటు, తిక్త, కషాయములు; అనగా తీపు పులుసు, ఉప్పు, కారము, చేదు, వగరు అని యాఱు రసములు. అందు మధుర (తీపు) రసము వాతపిత్తములను హరించి శ్లేష్మమును వృద్ధిపరచును. ఆమ్లరసము (పులుసు) వాతమును హరించి శ్లేష్మపిత్తములను వృద్ధిపరచును. లవణరసము (ఉప్పు) వాతమును హరించి పిత్త శ్లేష్మములను వృద్ధిపరచును. కటు (కారము) వాతపిత్తముల నభివృద్ధిపరచి శ్లేష్మమును హరించును. తిక్తరసము (చేదు) వాతమును వృద్ధిచేసి పిత్తశ్లేష్మముల నణగించును. కషాయరసము (వగరు) వాతమును వృద్ధిచేసి శ్లేష్మపిత్తములను హరించును. ఇట్లు షడ్రసముల గుణములనెఱిఁగి సేవించుటవలన మేలు కలుగును†

* ఈ [illegible] గ్రంథములలో ప్రత్యేకముగా వ్రాయబడుచుండుటవలన నిచ్చట విశేషించి వ్రాయలేదు.

† బలాదిష్ఠాన మారోగ్యం ; బలం యత్నేన పాలయేత్ ‖ (వాగ్భటోక్తి)

శరీరమునకు [illegible] బలము కారణము. (కావున) అట్టి బలమును ప్రయత్నపూర్వకముగ కాపాడుకొనవలెను.

శ్లో॥ [illegible] ; చికిత్సా [illegible] ॥

[illegible] ॥ [illegible] ॥—([illegible]).

[illegible], [illegible]చే చికిత్స చేయుటవలన సకల వ్యాధులను నశించునుగా [illegible] ; అయినను తన జీవనార్థము ధనవంతులవద్దమాత్ర

జ్యోతిషము.

"నాభోక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి ॥ అవశ్యమనుభోక్తవ్యం కృతంకర్మశుభాశుభం" గతజన్మమున చేసిన శుభాశుభ కర్మఫల మీజన్మమందనుభవించియే తీరవలెను ; ఎంతకాలమైనను పూర్వకర్మ మనుభవింపక తీరదు అని యున్నను, పూర్వజన్మమందు (మనుజుడు) ఏరీతిగా నుండెననియు, ఈజన్మమునందే ఫలముకలుగుననియు, ఏయేకాలమందెట్లెట్లు జరుగుననియు, వాటివాటికేయే శాంతికర్మములు చేయవలెననియు, ప్రాణతుల్యమగు సంగతులను వివరముగా చెప్పునదిగాన జ్యోతిశ్శాస్త్ర మన్నిటికంటె ముఖ్యముగా నెన్నబడుచున్నది.

జ్యోతిష్కుల యభిప్రాయము.

పృథివ్యప్తేజోవాయురాకాశ ములను పంచభూతములచే మానవశరీర మేర్పడినదనియు, "ఆపో వా ఇదగ్ంసర్వం" అను శ్రుతివాక్యమున సమస్తవస్తువులు జలమందే పుట్టుచున్నవనియు, "ఆదిత్యాజ్జాయతే వృష్టిః, వృష్టేరన్నం తతః ప్రజాః" యనుటవలన జలము సూర్యునివలన పుట్టుచున్నది. దానిచేత నన్నముబుట్టుచున్నది. అన్నము ప్రాణకోటి కాధారము; కావున పాంచభౌతికంబైన జీవకోటికిని, పంచభూతములకు మూలస్థానంబైన సూర్యునకును విశేషసంబంధముకలదనియు వసిష్ఠ, నారద, పరాశర, వ్యాస, గర్గాదుల శాస్త్రము వేదాంగమనియు, వేదములకిది నేత్రస్వరూపమని వచించిరనియు తజ్ఞులు వచించెదరు

ద్రవ్యార్జనచేయుటలయందు.

చికిత్స చేయుటచే రోగి శరీరము వైద్యుని సొత్తగుచున్నది ; దానిని క్రయమిచ్చి పుచ్చుకొనని యెడల నతడు చేయు పుణ్యమంతయు వైద్యునిఁజెందుచున్నది:—

'జ్యోతి' యన వెలుతురు. వెలుతురు లేనియెడల లోకవ్యాపారమే జరుగదు. సృష్టిస్థితిలయములకెల్లను వెలుతురే ప్రధానము. దానికి సంబంధించిన శాస్త్రము కావున జ్యోతిశ్శాస్త్రమని ఋషులు వచించిరి.

జ్యోతిశ్శాస్త్రమున గణితము లేక సిద్ధాంతము, ఫలము, ప్రశ్నము, ముహూర్తము, శాంతి అను విషయములు వివరింపబడియున్నది.

ఈ శాస్త్రమున పూర్వకర్మ మిట్టిదని తెలుపుటచేత నిష్పాపను దానికి పరిహారము లేకరచుకొనుట, పశ్చాత్తాపపడి ఈశ్వరుని ప్రార్థించుట మొదలగు సత్సాధనములు కలుగుటగాన జ్యోతిశ్శాస్త్రము మోక్షప్రదంబని పెద్దలు వచింతురు.

ఈ కాలమున [illegible] వెంటనే భూమియా[illegible] [illegible]బుద్ధులు, కళింగ[illegible]యులు మొదలగు కొన్నిజాతి [illegible]సామ్రాజ్యములు వచ్చి పోవుటయు, [illegible]పోరాటములు మొదలగు కొన్నిటిని పూర్వమనమువారు మున కత్తరించిన నవి కట్టుపడుటయు, అమావాస్యనాట [illegible]మున నొట్టిన [illegible] [illegible] ఖగోళ భూగోళములకు విశేష సంబంధము గలదని తోచకమానదు†

---

† కం|| జ్యోతిర్గణ జగతికెల్లను ||
జ్యోతి[illegible] [illegible] ; సూర్యోదయ గాన ||
[illegible] ||
జ్యోతిశ్శాస్త్రము సకల శుభ [illegible]సంగుణ్ ||
(రవిస్తుతి.)

ఆ|| వె|| విప్రులెల్లగూడి వె[illegible] ||
సరసశాస్త్రములు ; చక్కగాను ||
[illegible]ముహూర్తమిడగ, ముండ[illegible] ||
విశ్వదాభిరామ వినురవేమ || (మహాయోగి వేమ[illegible]

వైద్య, జ్యోతిషాదుల ఏకీభావము.

శ్లో॥ వైద్యావదంతి కఫపిత్తమరుద్వికారాన్ ॥
జ్యోతిర్విదో గ్రహగతింపరివర్తయంతి ॥
భూతాభిషంగ ఇతి భూతవిదోవదంతి ॥
ప్రాచీనకర్మబలవన్మునయోవదంతి ॥

తా॥ వ్యాధిగ్రస్తునిఁజూచి వైద్యులు వాతపిత్త శ్లేష్మముల వికారమనియు, జ్యోతిశ్శాస్త్రజ్ఞులు సూర్యాదిగ్రహచార దోషమనియు, మంత్రశాస్త్రజ్ఞులు భూతబాధయనియు, మునీశ్వరులు పూర్వకర్మమనియు చెప్పుచున్నారు.

ఇట్లు వీరందరు వచించెడి సిద్ధాంతములన్నియు నిజమనియు "యాదృశీభావనాయత్ర తస్మాద్భావేన తాదృశీ" అనుటచే (నిరుపాధికమార్గమును) యెవరెవరెట్లెట్లు భావించిన వారివారికట్టి ఫలమే లభించునని పండితోక్తి.

దృష్టాంతము.

(1) ఒకనికి తలనొప్పి కలిగెను వాఁడు జ్యోతిష్కునికడకుఁబోయి మొరపెట్టుకొనగా నతఁడా రోగితో అయ్యా! నీకు గురు—సూర్యులు జన్మమందున్నారు కావున సూర్యజప నమస్కారములు చేయుమని వచించెను. అతఁడుచెప్పినట్లారోగి పరిశుద్ధుడై సూర్యమంత్రము జపించుచు శక్తికొలది పంద్రెండో లేక నూటయెనిమిదో నమస్కారములు చేసి, రాగికలశమందదివరకే నింపియుండిన వసంతమును కొంత పుచ్చుకొనగా నతనికి మస్తకశూలహరించి యారోగ్యమేర్పడెను.

దీని కారణము.

కర్పూరముయొక్క ఘ్రాణనాఘ్రాణించుటచే మెదడునాశ్రయిం

చియుండిన [illegible] [illegible] గట్టిపెట్టి యుంచిన [illegible] ప్రతీరేను. వసంతమును కాలం [illegible] యుండిన ప్రదోషము [illegible]. [illegible] రెండుకలవుగదా ? [illegible] ( ) [illegible] మును సూర్య [illegible] [illegible] తీరి నది. అని [illegible] భావించవచ్చును.

(2) ఆరోగ్య [illegible] సతోండు నాడీసకీటుల [illegible] ! [illegible] కావున [illegible] కాచి [illegible] వ్యాధి నివర్తించును అని [illegible].

[illegible]

[illegible] రెండున పరీభవించియున్న [illegible] కావున వారిని [illegible] [illegible] సేను. [illegible] సూర్య [illegible] ములను పొందు [illegible] ఆరోగ్యము [illegible].

(3) ఆరోగ్య [illegible] సతోండా [illegible] [illegible] వర్తి లుప్రాప [illegible] పూజచేయగా [illegible]

దీనికారణము.

మాంత్రికుడు ఓం, హ్రాం, హ్రీం అను మంత్రోచ్చారణ చేయుటచే సకలదోషములు నివర్తించెను ; మరియు నొక వస్త్రమును తైలములో ముంచి నిప్పంటించి ప్రజ్వలిల్లు సమయమున రోగిని చక్కగా చూడుమనుచు చెప్పి దానిపై కొంత నీరు వేయగా నది భగ్గునమండి యొకవిష వాసన (పొగ) జనించెను ; దాని నాఘ్రాణించుటచే త్రిదోషములు మారి వ్యాధి హెచ్చెను. మరియు నా మాంత్రికుడదివఱకే తనవద్దగల బలమైన మార్గమును నిప్పుయందు వైవ నా పొగ నాఘ్రాణించుటచే వ్యాధి తగ్గెను.

(4) ఆ రోగికి గ్రహములు జెప్పెడి సిద్ధాంతి వద్దకుజని మొరపెట్టుకొనగా నతండు గ్రహచారమును గణించి అయ్యా! నీవు పూర్వజన్మమున యమునానదీతీరమున నొక వైశ్యుడై పుట్టియుండి బీదసాదలను కూలివాండ్రచే మూటలు మోయించి వారికేమియు నీయక కష్టపెట్టియున్నందున తత్సంబంధమైన దోషముచేత నీజన్మమునందిట్లు మస్తకశూల సంభవించి యున్నదియు, తన్నివారణమునకై పావుసేరు ఆముదము తలకు రాచుకొని పది శేర్ల నువ్వుల నొక మూటగట్టి తలపైబెట్టుకొని సూర్యనారాయణ స్తోత్రము సేయుచు నొక ముహూర్తకాలము ఎండలో నిలువబడి యుండి బీదవానికి నొక ధర్మము దానమిచ్చి వేడి స్నానము చేసి హవిష్యాన్నము భుజించి రాత్రి యుపవాసము జేసిన వ్యాధి నివారణమగును అని వచింప నాతండట్లు సేయగా వ్యాధి నివర్తించెను.

దీనికారణము.

ఆ రోగి గ్రహదోషమని నమ్మిన సిద్ధాంతి వాక్యప్రకారము ఆముదము తలకు రాచుకొని కొంతవడి యెండలో నిలిచియుండినందున

ఉష్ణవాయువు మొదలగు దోషములు పోగొట్టి వ్యాధిలేకుండఁగను లేక [illegible] దేవతాకముగు నుప్పులు [illegible] వ్యాధిని [illegible]. లేక భగవద్భక్తునికి దానమిచ్చి యతని [illegible] వలన వ్యాధిని వారించుట. లేక [illegible] మంత్రము జేసినం దును సర్వజ్ఞుండైన సుమ్హర్తుని [illegible] నివారించి [illegible]ముగను. లేక సిద్ధాంతిగారి వాక్యమును మనఃపూర్వకముగా నమ్మినందున యోగమిచ్చినయెడ యతని వ్యాధిని హరించి యారోగ్యము [illegible]గను. ఇట్లనేకవిధములుగా భాసించినను [illegible] ముక్తి [illegible].

శ్లో॥ అమంత్రమక్షరంనాస్తి । నాస్తిమూలమనౌషధం ॥
అయోగ్యః పురుషోనాస్తి । యోజకస్తత్రదుర్లభః ॥

తా॥ మంత్రముగాని యక్షరములేదు ; ఔషధముగాని మూలిక లేదు ; [illegible] పురుషుండులేఁడు ; [illegible] [illegible] [illegible] లేనిగాని [illegible] [illegible]ములయం దు [illegible] [illegible] [illegible] యోగ్యములగు [illegible] యోగింపవలెను [illegible] [illegible] మాత్రము దుర్లభము.

శ్రీ. శ్రీ. శ్రీ.



శ్రీసుజ్ఞానచంద్రోదయము—౧౬వ కళ.



కృషి

జంతుకోటికంతటికిని జీవనాధారమును కలుగజేయునది కృషి. "కృషి సేవముహాశ్రేష్ఠం వినాద్దైన్యేనజీవనం" అనుటచే ఒకరులనాశ్రయించి ఏసుజానము శరీరమును మిక్కిలి సంకోచపరచుకొని తర్జన, భర్జన, గర్జనములు కోర్చుకొని కాలముగడుపుచుండు పరమనీచమైన యాచకవృత్తికంటె 'ఉత్తమంకృషిజీవనం' అను అభియుక్తిననుసరించి వ్యవసాయముచేసి జీవించుట పరమోత్తము. దీనినే నీతిశతకమునందు;—

కం॥ అడిగినజీతంబియ్యని
మిడిమేలపుదొరనుగొల్చి మిడుకుటకంటెన్ ॥
వడిగలయెద్దులగట్టుక
మడిదున్నుకబ్రతుకవచ్చు మహిలోసుమతీ ॥

అనగా చాకరిచేయించుకొని సరిగా జీతమియ్యని యజమానిని పరిశీలించుటకంటె రెండెద్దులు సంపాదించుకొని కృషిచేసి బ్రతుకుమేలని తాత్పర్యము. కృషియొక్కటే స్వాతంత్ర్యజీవనము. దీనియందువల్లనే దుర్భిక్షముండదు. "కృషితోనాస్తిదుర్భిక్షం, జపతోనాస్తిపాతకం, మౌనేనకలహంనాస్తి నాస్తిజాగరతోభయం" అనగా కృషిచేయువారికి దుర్భిక్షములేదు. జపముచేయువారికి

పాపములేదు. మౌనముగా నుండువారికి కలహములేదు. జాగ్ర తగా నుండువారికి భయములేదు అని నీతివాక్యము.

శ్లో॥ రామాద్యాచయమేదినీం ధనపతేర్బీజం బలాల్లాంగలం ॥
ప్రేతేశాన్మహిషం తవాస్తి వృషభం లోహం త్రిశూలం తథా ॥
రజ్జుస్సర్పవినాయకః కృషికరో! గౌరక్షుకష్టం న్మ్యహం ॥
భిక్షైతే బత కష్టమేవ కురు కృషిర్గౌరీవచం పాతునః ॥

ఓ నాథా! పరశురాముని వద్ద కొంత భూమిని యిప్పించుకొనుము; నీ స్నేహితుండగు కుభేరునివద్ద విత్తనసామగ్రి నిప్పించుకొనుము; యమునివద్ద నొక ఎనుబోతుకలదు దానిజతకు నీ వృషభమునుగట్టుము. త్రిశూలమును మడక (లోహము) గా నుపయోగించుము; సర్పమును మడకత్రాడుగా గట్టుము; వినాయకుడు సేద్యముచేయును. షణ్ముఖుడావుల మేపగలడు. ఇట్లన్ని సాధనములు గలిగియున్న విగాన సేద్యముచేయుము. సదా భిక్షుకవృత్తి బహుకష్ట తరము. దీనిని వినాయకుని తల్లి 'గౌరి' సాంబమూర్తితో వచించెనని యొక విద్వాంసుడు వర్ణించెను.

దీనివిషయమెట్లున్నను భిక్షుకవృత్తి పరమనీచమనియు, నిర భ్యంతరజీవనము 'కృషి' యని యిది చక్కగా బోధపడుచున్నది.

చీమ మొదలు మానవులవఱకును గల ప్రాణులన్నియు నేదోయొక విధమున కర్షకులనాశ్రయించియే జీవించుచున్నవి; కావున కడుపుకూటికై భిక్షుకవృత్తి మొదలగు నీచకార్యములఁ జేయుటకంటె 'కృషి' చే జీవించుట పరమోత్తమము.

కర్షకులకు వలయుసాధనములు.

వ్యవసాయదారునకు సామగ్రిసంపత్తి, సహాయసంపత్తి యివి రెండును ముఖ్యముగానుండవలెను. దీనినే శ్రీకృష్ణవిలాసమునందు;

శ్లో॥ ఏకాభార్యా త్రయఃపుత్రా । ద్వౌహలౌదశధేనవః ॥
మద్యరాష్ట్రింతుసుక్షేత్రం । దేహిమేమధుసూధనా ॥

ఓ శ్రీకృష్ణమూర్తీ ! (నీకు నాయందు కరుణగలదేని వ్యవసాయమునకై నాకీక్రింది సాధనములు నిమ్ము అని యొకరైతు ప్రార్థించెనని తాత్పర్యము)
ఏమనగా:—ఒకభార్య, ముగ్గురు పుత్రులు, రెండుహలములు (మడకలు) పదియావులు, మధ్యప్రదేశమున మంచిభూమి (ఇవిదయసేయమని తాత్పర్యము)*

బమెర పోతన

గొప్పవిద్వాంసుండైనను నీమహాత్ముడు మదాంధులగు ధనికులనాశ్రయించరాదను సదభిప్రాయముగలవాడై కృషిచే జీవించు

---

* ఒకభార్య—ఆహారపదార్థములు వేళవేళకు సమర్చిదెచ్చుటకు
ముగ్గురుపుత్రులు—ఇద్దరు సేద్యమునకు ఒకడు గోసంరక్షణమునకు
రెండుమడకలు—కృషిచక్రాగా సకాలమున జరుగుటకు
పదిగోవులు—నాలుగెద్దులు(2)మడకలకు,ఆరావులు యెరువు మొదలగువాటికి
మద్యప్రదేశమున మంచిభూమి— కషకునకెప్పుడును మద్యప్రదేశమున భూమి యుండవలెను. దీనినే సర్వజ్ఞమూర్తి కన్నడభాషయందు;
“ హాళ్ళాదహాలవాగి ఒళ్ళెవెరడెత్తాగి మెళ్ళగణ్ణోళుసాసెయాద ఆమనెగె బళ్ళహోన్నుతప్పదు సర్వజ్ఞ ” యనియు,
ఓణియహా(ఎల)లవాగి ఓడో వెరడెత్తాగి కాటిగెకణ్ణోళుసాసెయాద ఆమనె? కేడుతప్పదయ్యా సర్వజ్ఞ” అని వచించెను కావున మద్యరాష్ట్రిమందలి భూమియే శ్రేష్ఠము.

ఆరుకాళ్ళ బిస్యానిచ్చి అయ్యానీప్రసాదమని (పూటకూళ్ళయ్యను) ప్రార్థించుటకంటే అరపడిబిస్యాముతో తానే పాకముజేసి భుజించుట శ్రేష్ఠమని యొకలోకోక్తి; ఆవిధమున అనుదినము చాకరిచేసినను సరియైన జీతమివ్వని సాహుకారులను గొల్చుటకంటే హాలికవృత్తి పరమోత్తమము

చుండెను. ఇతని వాసస్థలము కడపమండలములోనున్న ఏకశిలా నగరము (ఒంటిమిట్ట) ఇతడు నియోగి బ్రాహ్మణుడు భక్తిరసముగా గ్రంథములు రచించిన ఆంధ్రకవులలో నితడగ్రగణ్యుడు. ఇట్టిపూతచారిత్రుడు కృషికర్మచే జీవనముచేయుచు నొకనాడు చేనుదున్నుచుండగా నితని భావమరదియు సకలవిద్యాసనాథుండగు శ్రీనాథుడు సపరివారముగావచ్చి* భావగారినిజూచి సంతోషించి కుశలప్రశ్నానంతరము, శ్రీనాథుడు పరిహాసమునకై భావా! హాలికులగుమీకుం గుశలమాయని యుల్లసమాడగా;—

ఉ॥ బాలరసాలసాలనవపల్లవకోమలకావ్యకన్యకం ॥
గూళలకిచ్చియప్పడుపుగూడుభుజించుటకంటె సత్కవుల్ ॥
హాలికులైననేమిగహనాంతరసీమలగందమూలకౌ ॥
ద్దాలికులైననేమినిజధారసుతోదరపోషణార్థమై ॥

అనగా కావ్యమను సత్కన్యకను దురాత్ములకిచ్చి యాకన్యచే వచ్చు కూడు దినుటకంటె సత్కవులు వ్యవసాయముచేతనైనను లేక నరణ్యమందు కందమూలములు భక్షించుటచేతనైనను జీవించుట శ్రేష్ఠమని తాత్పర్యము. అని ఇట్టుల వచింప శ్రీనాథుననుసన్ని భావా! వేడుకకైయాడినమాట లోకలెక్కా? యని సమాధానపరచి;

కం॥ కమ్మనిగ్రంథంబొక్కటి
ఇమ్ముగనేనృపతికైన గృతియిచ్చితినో ।
గొమ్మనియియ్యరె నెయ్యా
ల్లిమ్మహిదున్నంగనేల యిట్టిమహాత్ముల ॥

* శ్రీనాథుని పల్లకి ఎవరిచేతను మోయబడక తనంతటనడువననియు పోతన సత్యమునకుండినమడక ఎద్దులుగట్టక తనంతట దున్ననసియు ఇట్లాగే వింతలు పెద్దలచే వచింపబడియున్నవి.

అని హితముపచింప నందుకు పోతన సమ్మతింపలేదనియు వివరింపఁబడియున్నది. కొండొక విశేషమున కాశించి ఈకథ నిచ్చట పొందుపరచడమయ్యెను.

ఒకరిహక్కులేక స్వతంత్రముగాజీవించు నదుపాయము కృషికర్మ దక్క వేరుకాదని (దీనివలన) బోధపడుచున్నది*

వాణిజ్యము.

శ్లో॥ వాణిజ్యేవసతేలక్ష్మీ । తదర్థంకృషికర్మణి ॥
తదర్థం రాజసేవాయాం । భిక్షాయాంనైవనైవచ ॥

వాణిజ్యమున లక్ష్మీవసించును (అనగా వర్తకమున ధనము నిండియుండుననుట) కృషికర్మమున దానియందర్థమాత్ర లాభము; దానియందర్థము రాజసేవవలన లభించునుగాని భిక్షమునందేమి

---

* కృషికాధారము గోవులు,—
శ్రీకృష్ణమూర్తి గోసంరక్షణ జేసెను గదా ?

కం॥ గోనువులు బ్రదికె నేనిన్ ॥
మానదు ఘనమైన (పాఁడి మంపలగలుగున్॥
మానుగనుబాఁడి గలిగిన ॥
మానవులునుసురులు దనిసిమనుదురు పుత్రా ॥ (శ్రీమహాభాగవతము.)

ఇట్లు గోపాలన కృషికర్మము లెచ్చటజూచినను కొనియాడబడియున్నవి.

కం॥ విషతుల్యంబగుయాచక ॥
కృషికైజనుచేలలుబ్ధ ; కీటుల రొమ్ముదున్ ॥
దృషదీరసేలదున్నెడి ॥
కృషిసల్పుముదానగల్గు కీర్తిసుపుత్రా ॥ (హితబోధ.)

ఋగ్వేద సంహిత యందు వ్యవసాయమునకు సంబంధించిన సూక్తములనేకములు కలవు—

అనగా వ్యవసాయము వేదకాలమున సయితము ప్రబలముగా నుండెనని తాత్పర్యము.

యు లభింపదు. అనగా భిక్షుకవృత్తి ప్రయోజనము గాదనుట.

వాణిజ్యమువలననే లోకవ్యాపారము సరిగానుగా జరుగుచున్నది. అట్టి వాణిజ్యము స్వల్పలాభముతోగూడి ధర్మమార్గముగా నుండవలయుననుట మున్ముఖ్యోద్దేశము. అట్లుగాక నిష్పాదనేరులు "వాణిజ్యంద్రోహచింతన" మ్మని దృఢనిశ్చయులై అసత్యమునుపలుకుట వర్తకమున స్వభావధర్మమనుచు మాటకుమాటకు ఈశ్వరప్రమాణములు చేయుట మిక్కిలి శోచనీయము. ఇచ్చునప్పుడు వక్కలుసాక్షి తీయునప్పుడు తక్కెడిసాక్షి యని లోకోక్తి ప్రబలియున్నది.

బాలుగు చదివెడి ప్రారంభ పాఠములందే "అంగడివాడు తప్పాతూనికతూచున" ని యభ్యసింపఁబడుచున్నది. ఇట్టి యధర్మమును దొలగించి సత్యముగా వ్యాపారము చేయుటకై ప్రయత్నించుచుట శ్రేయస్కరము. పెద్దదాసులు, సంగనార్యులు, కృష్ణదాసు, పద్మనాభుడు మొదలగు మహనీయులవలె వర్తకము చేయు గుణవంతులు బుట్టినగదా ? భారతలక్ష్మి తన పూర్వవైభవమునొందును.
"సత్యమునకంటే నెక్కువధర్మము లేదు"

దుస్సహదుఃఖ చతుష్టయము.

శ్లో॥ సహస్రదుఃఖానిసహంతిధీరాః। చత్వారిదుఃఖాన్యతిదుస్సహాని
కృషీచనష్టా గృహిణీచదుష్టా । పుత్రోపిమూర్ఖో నుదరేవ్య
థాంచ ॥

ధీరులగు పురుషులు వేయిదుఃఖములైనను సహింతురుగాని నాలుగు దుఃఖములనుమాత్రము సహింపరు. కృషిచేసి నష్టపడుట భార్య దుష్టురాలగుట, పుత్రుడు నిరక్షరకుక్షియగుట, ఉదరము వ్యథగలుగుట అను నీ నాలుగుదుఃఖములను ధీరులే సహింపరనగా సామాన్యులగతి వేఱుగాచెప్ప నక్కఱలేదుగదా.

సుభాషితములు.

1. ఈశ్వరుడు కరుణాసముద్రుండు. ఏదికోరినవారి కది యొసంగును; ఏదియుఁ గోరనిసుజ్ఞానికి ముక్తియిచ్చును.

2. హృదయమే భూమి, వివేకమే మడక (నాగలి) ప్రయత్నమే యెద్దులు, శ్రద్ధయే మునికోల, ధర్మమే మేడి, మనస్సే నాగలిత్రాడు, సత్కార్యమే యెరువు, భక్తియే బీజము (విత్తనము) సత్యమే జలము (ఇట్లు పంటపెట్టగా) రాగద్వేషములనుచత్త మొలచును; దానిని సద్విచారముచే నాశముచేయగా 'నిత్యానంద' మను పంటఫలించును.

3. భార్యయను గొప్ప స్నేహితునితో బహుకాలము సుఖముగా నర్తించవలెనను నాగు సత్యమను మహావ్రతమును ధరించవలెను

4. బుద్ధి గగనమును ముట్టవచ్చును; ఐశ్వర్యమనంతముగా నుండవచ్చును; ఈరెంటికిని ముఖ్యాధారమైన శాంతము లేనియడల నవిరెండును వ్యర్థములగును.

5. కాలమెఱిఁగి మాటాడవలెను; అకాలికదుఃఖోపశమనవాక్యములు దుఃఖస్మరణకారకములు

6. గొప్పవారియందసూయగలవారు స్వాభావిక దుర్జనులుతప్ప ఇతరులుకారు.

7. సూర్యుడు జనుల పురస్కారతిరస్కారములను వీక్షింపక తనంతట ప్రకాశించునట్లు సాధువులితరుల దూషణభూషణల పాటింపక తమంతట వర్తింతురు.

8. ఉదారచారిత్రులకు విశ్వమంతయు స్వకుటుంబమేయగును.

9. క్రోధమును ప్రీతిచేతను, దోషమును గుణముచేతను, లోభమును త్యాగముచేతను, దుర్భిక్షమును కృపిచేతను, అసత్యమును సత్యముచేతను జయించవలెను.

10. హస్తశుద్ధి, వాక్శుద్ధి, గుహ్యశుద్ధి, నేత్రశుద్ధిగలవారెందుండినను భయములేదు.

11. విద్వాంసులనైనను "ఇంద్రియములు" దుర్గతికీడ్చును కావున సత్సాంగత్యము విడువకుండవలయును

12. కూపగ్రస్త మండూకములవలె తమకు తెలియనివి ప్రపంచమునందే లేదను దురభిమానులు భగవత్కటాక్షమునకు దూరులగుదురు.

13. యోచించిమాటాడుట మంచిది.

14. పాండిత్యమునకుఁదోడుగా సజ్జనత్వముండవలయును.

15. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్ళని సాధించుట మూర్ఖుని లక్షణము.

16. మనోవాక్కాయములను త్రికరణములును యేకీభవించుటయే నిర్మలత్వము.

17. నిర్మలత్వమనగా సత్కార్యములయందుగల నిష్కళంక భావము.

18. భూతదయలేని ఈశ్వరపూజ వ్యర్థము.

19. రాగద్వేషములను అంతశ్శత్రువులను మొదట జయించినవారికి బాహ్యశత్రువులభయము తనంతట తొలగిపోవును.

20. ఎంత లాభకరమైనను నీచవృత్తియందు ప్రవేశింపరాదు.

21. దుర్జనులు ఇతరుల సుగుణములనుగురించి యసూయపడుదురు. సజ్జనులు తమయందుగల కొన్ని దుర్గుణములకై వ్యథజెందుదురు. తనతప్పులను ఒప్పుకొని తిద్దుకొనువాడే ధన్యుడు.

22. నేనెక్కువయనియు తక్కినవారు తక్కువకులస్థులనియు గర్వపడరాదు.

23. వికలాంగులు, వృద్ధులు, అనాథలు వీరిని జూచినవెంటనే భగవంతునియందువలె భక్తిసలిపి రక్షించవలయును.

24. విద్య యొకపాలు, వినయము రెండుపాళ్ళు, వివేకముమూడుపాళ్ళు, విమర్శనాశక్తి 4 పాళ్ళు, విశ్వాసము 5 పాళ్ళు, ఇట్లు పంచలక్షణములుగలవాడే పండితుఁడనబడును.

25. నీచులు విఘ్నములకు భయపడి కార్యారంభమే చేయరు; మధ్యములు కార్యమారంభించి విఘ్నములకుభయపడి సుస్తిజెందుదురు; మాటిమాటికిని విఘ్నములు తటస్థించుచున్నను ఉత్తములు భయపడరు.

26. కొట్టినను, కాచినను, కరగించినను బంగారు కాంతిగుందనట్లు సాధువులు హింసింపంబడినను లోకోపకారమే చేతురు.

27. గాడుద గంధపుచెక్కల వేరికెలను మోసినను వాసననెఱుంగనట్లు దుర్జనులు శాస్త్రవేత్తలైనను దానిసారమెఱుంగరు.

28. అమూల్యరత్నమును శిరంబున ధరించియున్నను సర్పము వద్ద కెవ్వరును జేరనట్లు దుర్జనులు విద్యావంతులైనను వారివద్ద కెవ్వరునుఁబోరు.

29. నేనను దురభిమానమువిడిచినవారికి ముక్తి కరతలామలకము.

30. ఆశ అధికముగాను, ఆయుష్యము తక్కువగాను ప్రసాదించిన సృష్టికర్త చాతుర్యమును కొనియాడవలయును.

31. ముదిమి యనునది సత్పురుషులకు మొదట మనస్సునవ్యాపించి పిదప శరీరమునకు వచ్చును. దుర్జనులకది శరీరమునకు వచ్చునేగాని మనస్సున తోచనేతోచదు.

32. ఉపకారము చేసినవారికి ప్రత్యుపకారముచేయుటొక గొప్పకాదు. అపకారి కుపకారముచేయువారే సత్పురుషులు.

33. పిపీలికాది బ్రహ్మపర్యంతముగల జీవకోటియందును మనుష్యుల వలెనే ఇతరజంతువులున్నయితే సుఖపడదగినవి కాన్నవనే జంతువునుగాని హింసింపరాదు.

34. నిన్నితరులు ప్రీతించవలయునని నీవితరులను ప్రీతించుము.

35. మంచి వంటవాడు దొరకక మంచిపదార్థము మాత్రము దొరకుటవలన సుఖములేదు.

36. భార్య పతివ్రతగా నుండవలెనని యుండెడు పురుషుడు పత్నీవ్రతుడుగా నుండవలయును.

37. భోజునివంటి రాజు కలడేని కాళిదాసువంటికవి ఎంటనే దొరకును.

38. అప్పుచేసి పెండ్లియాడుటకంటె చెప్పునంగంట్రాగు నూరకుండుట మేలు.

39. రామరావణుల పరాక్రమము రామరావణులకే చెల్లును ధర్మప్రభావము ధాతకే చెల్లును.

40. కోపముగల సన్యాసి, దురాశగల యతి, భక్తిలేని పూజ, ప్రేమలేని స్నేహము తుదముట్టుటగదు.

✓ 41. రామదాసులకును కామదాసులకును గొప్ప భేదము.

42. చదివిన దుర్జనులకంటె చదువని సజ్జనులు మేలు.

43. దుర్జనులతోచేరుట సజ్జనులకు దోషము కాని సజ్జనులు దోషము కాదు. కోలనుపెంచి కొండచేసినను గులాబిసువాసన కాని తప్పుకాదు.

44. సద్గుణములుగల బూరెవంటి మనుష్యగింతో కస్తూరి కలిపిన వేయుమంది దుష్టులమధ్య నొకసజ్జనుడు ప్రకాశించును.

45. హింసచేయుటయందు ప్రీతిగలవానికి కంసునిగతి సంభవించును.

46. పారాయణము చేయుటకంటే పరులను హింసింపకుండుట మేలు.

47. పుణ్యము పూర్ణిమవంటిది. పాపము అమనసవంటిది. దేవుఁడు నిర్మలకాంతియుతుఁడు.

48. సంకటమువచ్చిన కాలమందే స్వామినిదలచుట. వాన వచ్చినప్పుడే భావిత్రవ్వుట లోకవాడుక.

49. సత్కార్యములు విరోధింపఁబడినను తుదకవి ఫలించియే తీరును.

50. వికటకవుల ప్రకటనము వక్రజనుల అక్రమమునకుఁ దోడుపడి దేశమునకు హానికలుగజేయును.

51. వేడిపాలుద్రావి నోరుకాల్చుకొనియున్న పిల్లలు పచ్చిపాలనుసయితము నమ్మనట్లు దుర్జనుల దుష్కృత్యముచే మనోవైకల్యమునొందియున్న పురుషులకు సజ్జనులయందును నమ్మకము కలుగదు.

52. లోకాభిరామాయణమున ; నాలుకకుండుధాటి భగవత్కథాపరిసంగమునసుండదు.

53. ఎంతటిసాధువైనను నీచులుండుచోట నతనికి గౌరవముకలుగదు. తనభార్యయెంత సౌందర్యవతియైనను కులటయగు పరాంగననే కోరుట నీచుని స్వభావముగదా ?

54. విద్వాంసులయొక్క పరిశ్రమ విద్వాంసులకే దెలియును ; గొప్పదియగు ప్రసవవేదన బిడ్డలుగన్నవారికి తెలుసునేగాని గొడ్రలికి తెలియదుగదా ?

55. ఎద్దును మొద్దునుఁ దిద్దవచ్చునుగాని మూర్ఖునిఁదిద్ద నెవరి తరము.

56. లోకమున కొందరు వయోవృద్ధులు, కొందరు తపోవృద్ధులు, మఱికొందరు జ్ఞానవృద్ధులు, వీరందరును ధనవృద్ధుని వంచగాయక తీరదు.

57. *సంపద్దేవతానుగ్రహము కలిగిన వెంటనే (మనుజులకు) బధిరాంధమూక దేవతల యనుగ్రహమును కలుగును.

58. మిక్కిలి స్థూలశరీరముగల ఏనుగు చిన్నదగు అంకుశమునకు వశమగునట్లు, గొప్పదగు అజ్ఞానాంధకారము కొంచమగు జ్ఞానతేజముచే నశించును.

59. చిలుకలుకట్టివేయబడి; కాకములు స్వేచ్ఛగా సంచరించుచున్నట్లు, గుణవంతులు కష్టపడుటయు గుణరహితులు సుఖపడుటయు లోకస్వభావము.

60. నీచులు తాము పూనిన కార్యములు ఫలింపనప్పుడు నాకోవముచే బీదసాదలను బహువిధముల హింసింతురు.

61. చేతనైనంత యుపకారముచేయుట దైవగుణము. చేతగానంత యుపకారముచేయుట రాక్షసగుణము.

62. పరోపకార, ధురీణత, ప్రసన్నభావము, శాంతస్వభావము ఇవిగలవాడే పరమసాధువనఁబడును.

63. కలహమునకుగారణము డంబము ; అది విడనాడినవారి కలహసంభవముండదు.

64. మలయపర్వతమునందుండువారు శ్రీగంధపుకట్టెలను వంటచెరుకులుగా నుపయోగించునట్లు ఎంతటిసాధువైనను విశేష పరిచయముగలచోట గౌరవింపబడడు.

65. పుణ్యకార్యములను జేయక తత్ఫలముకోరుటయు, పాప ఫలమును ధిక్కరించుచు పాపకార్యాచరణమునందే యుండుటయు లోకవాడుకగానున్నది.

66. చోరునికి చంద్రుడు శత్రువు, జారునకు సన్మిత్రుడు శత్రువు, లోభికి యాచకుడు శత్రువు, మూర్ఖునకు సుబోధ చేయువాడు శత్రువు, (ఇట్లు వీరు నిష్కారణ శత్రువులు)

67. ధనికునకు వినయముండదు, వినయముగలవానికి ధనముండదు; ఇవి రెండునుగలవానికి విద్యయుండదు అట్టి విద్యసహితముగలవాడు దైవాంశసంజనితుఁడు.

68. ఎచ్చోట సజ్జనులు బాధింపఁబడి దుర్జనులు పూజింపఁబడుదురో అచ్చోట భయంకర విపత్తు సంభవించును.

69. ఆపత్కాలమున ధైర్యమవలంబించుట సత్పురుషులలక్షణము.

70. ధనుర్విద్యానైపుణ్యముగల ధీరులు ఒకపదార్థమును రెండుగా చేయగలరు; రెంటిని యొకటిగాజేయు ధనుర్ధరుడు మన్మథుడొక్కడే కావున నతనిఁజయించువాడే తత్వవేత్త.

71, సద్గుణములే పూజనీయములుకాని వయస్సును లింగమును (స్త్రీపురుష భేదము) పూజనీయములుకావు.

72. ప్రస్తుత కష్టనష్టములు భవిష్యత్కాలపు సుఖసూచకములు.

73. మహాత్ముల జన్మములోకోద్ధరణమునకుగాని వేఱుకాదు.

74. సంపద, సరస్వతి, సత్యము, సత్సంతానము, సదనుగ్రహము సద్గుణము అను సీసకారసప్తక మొకచోటనుండుట దుర్లభము.

75. అనన్యవిశ్వాసముగలదే భార్య ; కార్యభారమునువహించి (తనకు) గీర్తిఁదెచ్చువాడే పుత్రుడు ; అనుపమాన విశ్వాసముగల

వాఁడే మిత్రుఁడు; ఇట్టివాఁడు నన్ను [illegible] [illegible] నేమి లాభము.

76. సర్వసృష్టి [illegible] [illegible] భయకంపితగాత్రుఁడు [illegible] [illegible].

77. దైవబలము లేనప్పుడు [illegible] [illegible] భయపెట్టును.

78. నేను నేనను [illegible] [illegible] (మనుజులకు) భగవద్దర్శనము [illegible].

79. [illegible] [illegible] [illegible] విద్యావంతులు [illegible] ప్రగల్భములు పలుకుచుందురు.

80. సత్పురుషుల సాంగత్యము [illegible] [illegible] సద్గతినొందుచున్నవి.

81. యముని [illegible] [illegible] [illegible] మునికంటె [illegible].

82. ధనవంతుఁడు [illegible] [illegible]; నిర్ధనుఁడు [illegible] [illegible]. [illegible] [illegible] కలిగినచో భగవంతుని [illegible].

83. సంపద కలిగినప్పుడు [illegible] [illegible] కలిగినప్పుడు [illegible] [illegible].

84. పండితులు [illegible] [illegible] [illegible] [illegible].

85. భగవంతుని మహాత్త్వమును, శక్తియు [illegible]

న్యాయమును, సర్వసమత్వమును మాటిమాటికి దలంచి యానందిం పనివాని జన్మము వ్యర్థము.

86. అజ్ఞానాంధకారబంధురమయిన ప్రపంచమను గుహనుండి బయలువెడలి యనిర్వాచ్య మహిమాన్వితుడైన ఈశ్వరుని సామీప్యమునొందుటకు నిర్మలప్రార్థన రాజబాటవంటిది.

87. భూతదయపశ్చాత్తాప, నీతి, నిర్మలత్వములులేని ఈశ్వర పూజ బూడిదయందువేల్చిన యాహుతులవలె వ్యర్థమగును.

88. పరులను హింసింపకుండుటయే జీవితముయొక్క పర మార్గము.

89. చంచలస్వభావముగల చిత్తమును; ఇంద్రియవ్యాపారములకు లోబడి తప్పుదారులు పట్టనియ్యక భగవద్గుణానుభవమునందే నిలుపుటకు సాధుసాంగత్య మత్యావశ్యకము.

90. పరమేశ్వరుడు మనకు ప్రసాదించియుండు సమస్తసాధనములను సమస్త శక్తులను సత్కార్యములయందు వినియోగించుట మంచిది.

91. పురుషుడింద్రియలోలుడై యవిపోవుదారినే దానును పోవుచుండిన మరలవానిని లోబరచుకొనుట కష్టము.

92. మహాకార్యనిర్వహణమునందు మనోబలధైర్యములుగల పురుషుల కీశ్వరసహాయ మవశ్యకముగాలభించును.

93. జారులకు కార్యారంభమునందును, త్రాగుబోతులకు కార్యానంతరమునందును ప్రజ్ఞయుండదు ; కాని దురాత్ముల కెప్పుడును ప్రజ్ఞయుండదు.

94. బీదలకు సహాయముచేయు ద్రవ్యము భగవంతునకు అప్పిచ్చుటవంటిది.

95. గొప్పవారి దురభిమానము తక్కువవారి యవివేకము ఇవి రెండును నశించినంగాని దేశమునకు క్షేమముకలుగదు.

96. ధనమదాంధులకు దయాదాక్షిణ్యములుకలుగుట దుర్లభము


97. అందరికంటెను గొప్పవాడుగానుండుగోరువాడు అందరికిని సేవకుడుగానుండవలెను

98. సర్వభూతములను తనవలెజూచి ప్రేమించువాడే బ్రహ్మవేత్త

99. వేయి గోవులమధ్యనుండు తల్లిని దూడ కనిపట్టునట్లు వేయి పురుషులమధ్యనుండు ధాతను ధర్మము కనిపట్టుచున్నది.

100. (శ్రీః)అనంతకల్యాణగుణ పరిపూర్ణుండగు భగవంతుఁడు ఆశ్రితులకు కల్పవృక్షమువంటివాడు.

ఓమ్ తత్సత్



ఓమ్.

శ్రీసుజ్ఞానచంద్రోదయము.

రెండవ కళకుఁ అనుబంధము.

మంత్రములు.

మంత్రములు పలువిధములుగనున్నవి. భూతభవిష్యద్వర్తమాన స్థితిగతుల నెఱిఁగిన ఋషికులోత్తములు లోకోపకారార్థమై పెక్కుమంత్రములను రచించియున్నారు. ఐహికాముష్మిక ఫలములలో దేనిని గోరిన నవియెల్లను సిద్ధించునని కొన్ని స్తోత్రరూప మంత్రముల తుదభాగములయందు విశదమగుచున్నది. నిత్యకర్మములగు గాయత్ర్యాదిమంత్రములు స్వరాక్షరనియమములతో నున్నవి. మరికొన్ని గానమున కనుకూలించువటుల పలువిధ వృత్తభేదములతో గూడియున్నవి. ధ్యేయమూర్తియనుగ్రహమునుఁ బొందుట కై మంత్రము లేర్పడినవని పెద్దలు చెప్పుదురు. "మననాత్త్రాయతే యస్మాత్ । తస్మాన్మంత్రః ప్రకీర్తితః ॥" అ॥ తన్ను మననముచేయువారినిఁ గాపాడునది కావున మంత్రమనబడును.

" మంత్రేనసాధ్యతేసర్వం తస్మాన్మంత్రంజపేత్సదా " యనిత్యాది వాక్యదృష్టాంతములవలన మంత్రములచే సాధ్యముకానిద్ధియును లేదని మరియనేకవిధములుగా మంత్రప్రభావములు ఘోషింపఁబడియున్నవి. దైవము మంత్రాధీనుఁడనియు మంత్రము మహాత్ములగు పెద్దల ,యధీనమనియు సర్వత్రచెప్పువాడుక కలిగియున్నది. పూర్వకాలమువారు మంత్రమహిమచే వానలుదెప్పించుటయు,

దేశారిష్టకరములగు క్షామఢామరముల పరిహరింపఁ జేయుటయు, చచ్చినవారినిఁ బ్రతికించుటయు, వేయేల కోరినవాటినెల్లను మంత్ర సహాయముచేతనే చేయుచుండిరని పూర్వగ్రంథాదులవలన విశద మగుచున్నది.

కొన్ని మంత్రములు గొప్పకట్టుదిట్టములకు లోబడియుండుటచే గాక వాని ప్రయోగోపసంహారములను చక్కఁగా సాధించిన వారిచే తనే చెప్పఁబడదగియున్నవనియు, ఏమాత్రమైన స్వర, వర్ణ, పదాక్ష రలోపము కలిగినయడల కర్తకు హానిసంభవించుటేగాక కార్యభం గమగును.

త్వష్టప్రజాపతి ఇంద్రునిఁజంపునట్టి ఇంద్రశత్రునగు పురుషుడు పుట్టవలయునను తలంపుతో "స్వాహేంద్రశత్రుర్వర్ధస్వ" అని హోమముచేసెను. 'శత్రు' వనునది షష్ఠీతత్పురుషము. తత్పురు షసమాసమునకంతమందు దాత్తస్వరముండవలయును. అనగా "ఇంద్రశత్రుః" అనియుండదగినది. అట్లుచ్చారణముచే యక "ఇంద్రశత్రుః" అని యుచ్చరింపఁబడెను. ఇది బహువ్రీహిస మాసస్వరము. ఇంద్రుడుచంపువాఁడు గలవాఁడెవఁడో వాడు అనిఅర్థము. అట్టి అపస్వరోచ్చారణ దోషముచేత హోమాగ్ని చల్లారెను; పిదప వృత్రాసురుడు జనించియు ఫలములేక ఇంద్రునిచేతఁ జచ్చెను అని యార్యులుచెప్పఁగా విందుముగదా ?

సక్రమముగా నభ్యసించిన ప్రాజ్ఞులచే నుచ్చరింపఁబడు మంత్ర ములవలన మిక్కిలి మేళ్లుకలుగును; అంగన్యాస, కరన్యాస, ప్రా ణాయామాదులు మంత్రమునకు ముఖ్యసాధనాంగములుగా నున్నవి.

మంత్రోచ్చారకుని చుట్టుపట్లనాశ్రయించియుండు కల్మషములనుఁ బారదోలి యాతని ఓజశ్శక్తిని కాపాడుటకివి ముఖ్యసాధనములు.

గానరూపముగానుండు మంత్రములకు తీవ్రముగ చిత్తమునాకర్షించుశక్తిగలదు. సాధారణముగా మనమనుదినము వినుచుండెడి గానమునందుండెడు మహిమఁజూడుడు.

శారీరవాద్యమున పున్నాగఁతోడిని వాయించినయడల పుట్టలయందుండు నాగములు తమంతటతామే బయటికిరాగలవు * శ్రీకృష్ణమురళీగానప్రభావవర్ణనమున నిది విశదముగాగలదు.

లోకమంతయు వాతావరణముతో గూడియున్నది. శబ్దముచ్చరించినవెంటనే నది గాలియందుచేరి సూక్ష్మరూపముతో నంతటనిండియుండు ధ్యేయమూర్తియొద్దఁ జేరును; లేక ధ్యేయమూర్తిగమనమును ధ్యానముచేయువాని వైపునకీడ్చును; అందువలన కోరినదేవతయొక్క యనుగ్రహము లభించును. తద్వారా సుఖముకలుగును కావున మంత్రమునందు మహిమకలదని విశదమగుచున్నది.

మంత్రములిప్పుడు ఫలించునా.

పూర్వకాలమునం దెవరెవరికేయే కోరికలు చేకూరవలసినను మంత్రపఠనములవలననే చేకూరుచుండెను ఇతరప్రయాసలక్కరలేకనే యొకచోట స్వస్థముగాకూర్చుండి నియతమార్గమున మంత్రోచ్చారణము చేసినంతట వారివారియభీష్టములు నెరవేరుచుండెను.

---

* మా మిత్రులగు ఉద్దనపల్లి కృష్ణప్పగారివద్ద నుండిన యొక పికీలు వాద్యకుడు వాద్యమును వాయింపగా సర్పము తనంతట బయటికివచ్చి మిక్కిలి యానందముతో ఫణమునెత్తియాడినదని శ్రీ దేవయ్యగారు తామీవిషయమును ప్రత్యక్షముగా జూచినట్లుగను చెప్పగావినియుంటిని:—

అదేమంత్రములే యిప్పుడునుగలవు. ఉపదేష్టలు, అనుష్ఠాతలు, వేనవేలుగలరు కాని సాంగముగా సాధించువారరుదు. ఇట్లు మంత్రిములమహిమ క్రియారూపమున గానరామిచే నిప్పుడనేకులకు మంత్రములందలి నమ్మకము తఱుగఁజొచ్చెను. ఇది మిక్కిలి శోచనీయము. అట్లనుటచే మంత్రమూర్తులు లేరని కాదు; ఇప్పుడును మహనీయులు కొందరుండకపోరు. అయినను వారిసంఖ్య వ్రేళ్ళమీదనే లెక్కపెట్టనచ్చును. అట్లుండినను వారిమహిమ ప్రకాశమొందుటకు వీలులేదు. ఇట్లుచెప్పగా వినుటేగాని వారియందంత మిట్టిదని తేటపడదు. సుగంధవస్తు వుండుచోట సువాసన యుండకపోదు. సువాసనలేని సుగంధపదార్థములు పనికిరావు*

మహిమలెట్టివి.

మహాత్ములుగాని, మహిమలుగాని, మరియేవిగాని లోకోపకారార్థము వినియోగింపదగినవేకాని దాచిపెట్టదగినవి కావు. క్షామఢామరములు వారించుటకో, ఆర్తులకష్టనివారణముకో, దుష్టనిగ్రహముకో మరియీలాటి యితరసత్కార్యములకో ఉపయోగపడవలెను. అంతేకాని కల్పిత క్షుద్రదేవతల బెదరింపులవలె కానుకలర్పింపనివారికి రోగాదులు కలుగజేయుదుమనియు, తమదుష్కార్యములకు దోహదపడనివారికి చిక్కులుదెచ్చి పెట్టుదుమనియు చెప్పెడి భీతులుబూతులు, తిట్లు జాలవిద్యలు మొదలగునవి మహిమలు కాజాలవు. తటాకముయొక్క అడుగుప్రదేశమునందుగల మన్ను చేదుగాన ఉప్పుగాను విషమయముగా నున్నయెడల సంతు నిలువయుండ

---

* Where there is smoke there is fire
అనగా మహిమలుండుచోట మహాత్ములుండుట స్వాభావిక నియమము.

నీళ్ళను చెడుగుణముకలవై, సస్యములకును త్రాగువారికిని హాని కలుగజేయును అట్లే దుష్టస్వభావముగలవారు హఠయోగాదులచే మహిమలు సంపాదించినను నవి రావణాదుల తపోమహిమలవలె లోకులకు హానికలిగించునవియై యుండును *

మంత్రోచ్చారకులెట్టివారుగా నుండవలెను.

వైరాగ్యము, భూతదయ, ఈశ్వరభక్తి, ఆస్తిక్యము, అక్రోధము మొదలగు సద్గుణపుంజరంజితులగు చిత్తస్థైర్యముగలవారిచే నుచ్చరింపఁబడు మంత్రములు మిక్కిలి ప్రభావముగలవిగానుండును. చిత్తశుద్ధి ప్రధానమేగాని వేషము ప్రధానముకాదు. ధ్యానేతరసమయములందు మనస్సు దేనిని ప్రేమించుచుండునో ధ్యానసమయమునందును దానిమీదనే పారుచుండును. కామతంత్రములందే కాలముగడపువాడు మంత్రపురశ్చరణజేయునేని వానిచిత్తమంతయు తదాకారముగా పరిణమించి తుదకు ధ్యేయవస్తువు సర్వాంగసుందరియగు స్త్రీరూపమునఁ గాన్పించుటచే వాడుభ్రమించి మతిచెడిపోవును. కావుననే «యద్భావంతద్భవతి» యని యుపనిషత్తులు చాటుచున్నవి. వేయేల ధ్యేయమూర్తులనగా వేరెచ్చటనో స్థూలదేహధారులు లేరు ; ఏకలవ్యుఁడను కిరాతునికి విలువిద్య నేర్పినవారెవరు ? ధ్యేయమూర్తియేగదా ! అతడు గురుభక్తి చేసినందున జగద్గురువును సమస్త గురుపరంపరలకు ప్రథమగురుపురుషుఁడయిన సుధీహృదయాంతర్వర్తియగు పరమాత్మయేగదా ? ముఖ్యముగాభక్తులు ఆత్మశుద్ధిగలవారై యుండవలెను.

---

* శ్లో॥ దుర్జనస్యవిశిష్టత్వం ; పరోపద్రవకారణం ॥
అనగా దుర్జనుల నేమవిష్ఠలు, పరోపద్రవకారకములుగా నుండుననుట.

శ్లో॥ ఉద్ధరేదాత్మనాత్మానాం ॥
నాత్మానమవసాదయేత్ ॥
ఆత్మైవహ్యాత్మనోబంధు ॥
రాత్మైవరిపురాత్మనః ॥ (శ్రీభగవద్గీత అ. ౬)

తన్ను తన మనస్సుచేతనే ఉద్ధరించుకొనవలెను. తన్ను తాను చెఱుపుకొనరాదు, తనకు తనమనస్సే బంధువు. తనమనస్సే శత్రువు అని యభిప్రాయము.

మంత్రము ఖడ్గమువంటిది అనుష్ఠాత యెట్లుపయోగించిన సట్లు పనిచేయును; అనుష్ఠాతయొక్క క్రియాశుద్ధి మంత్రము రెండును తోడుపడినంగాని లాభములేదు, అనుష్ఠాత క్రియాశుద్ధిగలవాడేని వానివాక్యములే అమోఘమంత్రములుగా పరిణమించును. క్రియాశుద్ధిలేనివానికి మంత్రములు ఫలింపవు. కేవల ద్రవ్యార్జనకొఱకు మంత్రసాయముకోఱుట వెఱ్ఱితనము. [illegible]భావముచే పరమాత్మయొక్క దివ్యమహిమలను బొగడుచు తనివిదీర యానందించుటయు, తద్విభూతియగు జీవకోట్లకు [illegible]గా సహాయము చేయుటయు, మంత్రముయొక్క ముఖ్యోద్దేశము. ఋక్కు-(అనగా) పరమాత్మను స్తుతించు మంత్రము. ఇవి అనాదిగానుండు మంత్రములు. [illegible] కల్పితములగు లంచమిచ్చి మంచమెక్కుటను సా[illegible] మంత్రములు నిరర్థక ప్రలాపములును కంఠశోషకములునునైయున్నవి. దిగ్దేశకాలవ్యవస్థలులేని పరమాత్మను స్తుతించుటకన్ని కాలములును తగినవేకాని, శుక్రవారము మంగళవారము అను నియమములేదు. నిత్యములని నైమిత్తికములని మంత్రములు రెండు విధములుగా నుండును. గాయత్ర్యాదులు నిత్యములు; తక్కినవి నైమిత్తికములు.

ధ్యేయమూర్తులెందఱు.

ఈశ్వరవిభూతియందు జనించిన జీవాత్మలు జ్ఞానవిహీనులై జచ్చిరేని వారందరును మరల బుట్టవలసినవారే యగుదురు. కాని జ్ఞానానందమయులైన పూతాత్ములందరును కాలాంతరమున స్థూలశరీరములువిడిచి పరమాత్మయందు గలియుదురనియు, మరియు లోకోపకారార్థసూక్ష్మశరీరధారులై వాయుమండలమున వర్తించుచు తమ్ముం ధ్యానించునట్టి భూలోకవాసులకు సహాయ సంరక్షణాలనిత్తురనియు, అట్టి ముక్తాత్మలే దేవతలనియు, పరమాత్మవస్తు వొక్కటేయనియు పరమాత్మకు సములును అధికులును లేరనియు పెద్దలవలన తెలియవచ్చుచున్నది.

జీవులు స్వతంత్రులా అస్వతంత్రులా.

జీవులు స్వతంత్రులుగాకుండిన కర్మఫలానుభవముండదు. మనము చూచుచుండగా లోకమునందు జీవులనేకులను దినమునుం బుట్టుచుగిట్టుచున్నారు. (ఆత్మనాశనములేనిదను విషయము వేరు)

కొందరు బాల్యముననే గతించుటయు, కొందరు యౌవనమునం గతించుటయు, మరికొందరు వార్ధిక్యమున సకాలమున గతించుటయు నిట్లనేక విధములుగా లోకక్రమము జరుగుచున్నదిగదా! దీని విచారమేమి? కారణమేమి? అందరు నొక్కవిధముననుండక పెక్కుగతుల ననుభవించుటేల యని యడిగినవెంటనే "వారివారి కర్మానుసారము" అని యొకబాలుడు సయితము జవాబుచెప్పంగలడు. అట్లైననాకర్మ నెక్కడినుండివచ్చెను. జన్మాంతర సంచితము నుండి, జన్మాంతరమున నెవ్వరుచేసిరి? ప్రస్తుతమనుభవించువారే; ఎట్లైనను తానుచేసినదే తాననుభవింపవలెనుగాక నితరులుచేసినది కాదుగదా?

ప్ర॥ భగవంతుఁడు సూత్రధారియనియు జీవులు ప్రతిమలవంటివా రనియు, సూత్రధారియాడించినట్లు బొమ్మలాడుననియు ప్రమాణములుండగా జీవులెట్లు స్వతంత్రులగుదురు.

ఉ॥ భగవంతుడు సూత్రదారియనియు, సృష్టివర్గము బొమ్మలనియు, సర్వమును ఈశ్వరార్పణముగావింపుచు కర్తృత్వము తమయందారోపించుకొనకనుండెడి ఆత్మవేత్తలు ప్రారబ్ధము ననుభవించుటఁదప్ప మరల వారేకర్మమునుచేయరు కావున వారియందీవిధి యన్వయించునుకాని యుక్తాయుక్త విచారములేక కర్మములుచేయుచుండువారు కర్మబద్ధులేయగుదురు.

ప్ర॥ తల్లితండ్రుల కర్మముచేతను అజాగ్రతచేతను బిడ్డలకు మంచిచెడ్డలు కలుగుచున్నవని కొన్నిప్రమాణములు కలవుగదా ?

ఉ॥ తల్లిదండ్రుల కర్మముచే బిడ్డలకు సుఖదుఃఖములు కలుగుచున్నవనుట న్యాయముకాదు ; కాని తల్లిదండ్రుల యజాగ్రతవలన శిశువులకంగవైకల్యాది శరీరసంబంధ న్యూనతలు కొన్ని కలుగుచున్నవనుట కనేకదృష్టాంతములు కలవు. బిడ్డలశరీరములు మాత్రము తల్లితండ్రులవలనఁ గలుగుచున్నవే కాని ఇచ్ఛాద్వేష, సుఖదుఃఖ, ఆయుః ప్రజ్ఞాప్రయత్నాదులు స్త్రీపున్నపుంసకత్వంబులు మొదలగునవి వారి పూర్వకర్మానుసారముగనే కలుగుచున్నవని యనేక ప్రమాణానుభవములున్నవి* బిడ్డలు అవ్యక్తములుగాను తెలివిలేకనుండు

* తదాకృతిర్భవేద్గర్భస్తత్పశ్యేత్స్వామినోముఖం ॥ (ఋతుస్నాతగైన) స్త్రీ యొవరిముఖము (జూచిన నట్టియాకృతియే గర్భమున కేర్పడును గావున పతిముఖమే జూచుట మంచిది.)

కొంతకాలమువరకును వారిని జాగరూకతగలిగి కాపాడవలసి నవిధి సంరక్షకులకుఁ జేరినది కావున ౧౨ ఏండ్లు (కొందరు ౮ ఏండ్లనిరి) వరకును వారుచేయు కొన్నికర్మముల గుణదోషములు తల్లితండ్రులకుఁ జేరునని పురాణాదులయందు మాండవ్యాదుల చారిత్రములవలన దెలియుచున్నది.

ప॥ అట్లైన దైవాదీనమనునదేమి ?

ఉ॥ “స్వమేవకర్మదైవాఖ్యం, విద్ధి దేహాంతరార్జితం, తస్మాత్పౌరుషమేవేహ, శ్రేష్ఠమాహు మనీషిణః॥”(మత్స్యపురాణము) దేహాంతరార్జితకర్మమే దైవమనఁబడును కావున పురుషప్రయత్నమే శ్రేష్ఠము. అనుటవలన కర్మమే దైవరూపముగానాడించుచున్నదనియు “ప్రతికూలంతథాదైవం పౌరుషేణవిహన్యతే” అనునదే పురాణమునఁజెప్పియుండు వాక్యమువలన పురుషప్రయత్నముచే ప్రతికూలమునుసయితమనకూలముగా జేసికొనవచ్చును. ఇందులకు సావిత్రీ మార్కండేయాదులు సాక్షిగానున్నారు. పూర్వజన్మకర్మములను

అదానాద్దోహదాశ్చస్యుగర్భేభ్రూణ్యాంగ్యాదయః॥ మాతుర్యద్విషయాలాభ స్తదార్తోజాయతేసుతః॥ గర్భిణి కోరిన వస్తువులనివ్వవలెను, లేనియెడల గర్భమునకు (శిశువునకు) అంగవైకల్యాదిదోషములు సంభవించును. మరియు గర్భిణికేవిషయమున కొరతకలుగునో శిశువునకాయార్తితప్పక కలుగును.

ఇచ్ఛాద్వేషస్సుఖందుఃఖంధర్మాధర్మౌచభావనా॥ ప్రయత్నోజ్ఞానమాయుశ్చ; ఇంద్రియాణ్యాత్మజాయతాః॥ తతఃకర్మానుసారేణభవేత్ స్త్రీపున్నపుంసకం॥

(పద్మపురాణాంతర్గత శివగీత.)

ఇచ్ఛాద్వేషాయుఃప్రజ్ఞాదులు స్త్రీపుం నపుంసకాదులు పూర్వజన్మకృత, సుకృత దుష్కృత పాప ఆర్తిసంభవంబులని తాత్పర్యము.

భవింపకతీరదు "శరీరారంభకం యత్ప్రారబ్ధం కర్మత న్న
తం । తద్భోగేనైవనష్టం స్యాన్నతుజ్ఞానేనవశ్యతి॥" (పద్మ,
శివగీత) జ్ఞానియైనను ప్రారబ్ధమును అనుభవింపవలెను కాని, అజ్ఞాని తద
నుభవకాలమునందే నవీనకర్మలు (ఆగామి) చేయుచుండును.
జ్ఞాని ప్రాప్తమును మాత్ర మనుభవించి తీర్చివేయును; అజ్ఞాని
యనుభవము ప్రమాదముగానుండును. జ్ఞాని యనుభవము
సూక్ష్మముగానుండును.

శా॥ ఏకాలంబున నేవయస్సున నగుం దే ప్రాణికే భోగముల్ ॥
యేకర్మసమాచరించవలెనో యేమేమి చేయునో ॥
నాకాలంబున నావయస్సున నగుం దాప్రాణికా భోగముల్ ॥
నాయాకర్మసమాచరించవలయుం దాప్రాణి తాజేయురా ॥

(అనుచిత్యాది వాక్యములు ప్రారబ్ధవిషయమునందే కాని
ఆగామియందు వ్యాపించవు.)

సారాంశము.

విద్యయేమి. వివేకమేమి. చదువుచున్నను కొందరు పెద్దల
రుగను, చదువనివారు కొందరు మంచివారుగను నున్నారు. ఇ
లయు దీర్ఘముగా యోచింపగా ఇవన్నియు పూర్వకర్మానుసా
విధములుగా సంభవించునట్టి ప్రారబ్ధదోషములవలననే యున్నవి.
కర్మములను భవించుటయందు స్వాతంత్ర్యము లేదనియు తచ్చా
త్రికరమైన సాధనసంపత్తి యుండుటవలన ప్రమాదములుగా పరిణామ
దనియు, అట్లగుట యెప్పటికిని (అనుభవముగా) గాని యెప్పటి
జరుగదనియు, జీవి ఆగామి కర్మాచరణమునందు స్వతంత్రుడని
ఫలానుభవమునందు పరతంత్రుడనియు భగవదర్పణమువలన ఈశ్వర
కటాక్షము లభించుననియు నెఱుంగవలెను.

ఈశ్వరుడొక్కడా లేక పెక్కులా ?

నిత్య, నిర్మల, సత్య, సనాతనంబగు పరమాత్మ (ఈశ్వరుడు) ఒక్కడేయని కొందఱును, అనేకులని కొందఱును, త్రిమూర్తులని కొందఱును, శక్తియని కొందఱును, సిద్ధాంతపరచుచు తదనుగుణములగు బహుగ్రంథములను విరచించియు విరచింపుచును నున్నారు. ఊర్ధ్వపుండ్రధారులకు విష్ణువు దేవుడనియు, త్రిపుండ్రధారులకు శివుఁడు దేవుడనియు అట్లే తదితరులగు సౌర, శాక్తేయ, గాణాపత్యాది మతాంతరులు పక్షపాతభూయిష్టములగు గ్రంథములను సిద్ధపరచియుండుటయు, మెచ్చుటజూచినను దేవతానిమోన్నత చూపక తిరస్కార పురస్కారములుఁ జేయుచుండుటయు ప్రత్యక్షసిద్ధమేకదా ?

వారి వారి హృదయాంతర్గతసంకల్పులై రవులుచుండు మతవైషమ్యసంజనితంబులగు కుత్సితాభిప్రాయము లంతటనే యంతమొందక నుద్రేకంపఁటంబట్టి యజ్ఞానవశమున నవి పుక్కిటిగాథలైపెరిగి తుదకు పురాణములందచ్చటచ్చట గ్రుచ్చఁబడి యోగదర్శన, వేదాంతదర్శన, శారీరకసూత్రాదియు గ్రంథకర్తయు, సత్యసంధుడును పరమతపోధనుండును నగు శ్రీవ్యాసమునీంద్ర కృత పురాణముల యథార్థస్థితి కొంతవఱకు మఱుగుబడియుండెననుట సత్యార్థగ్రహణపరాయణులగు విద్వాంసులెఱింగిన విషయమేయగును.

నీళ్లనుండి పాలును వేఱుపరచి తృప్తిగా పానముచేయు చాతుర్యము కలహంసలకుఁగాక కాకములకెట్లు లభింపగలదు. హంసలీ విషయమును కాకములతో చెప్పునెడ అట్టిచాతుర్యము తమకులేనందునవలన కాకులేమిజేయును ? క్షీరనీరములు రెండును పానయోగ్యములైనవే గావున వాటిని వేఱుపరుపరాదనియు, అట్లుగాక వేఱుపఱచుట ధర్మవిరోధమనియు హంసలకు వివేకముచాలదనియుఁ

పలు తెఱఁగుల పరిహాస్యము చేయుదు; ఇది కాకుల నీచస్వభావము.
ఇందుచేతనే: —

కం॥ అధికుండల్పునిఁ గూడిన
నధికుని దేతప్పుగాని, యల్పునిదప్పా।
కొలనుండి కొండకేగిన
కలహంసదె తప్పుగాని కాకిది తప్పా॥

అని పెద్దలువచించిరి. దీనినే అధికారినెఱిఁగి బోధింపవలెనని చెప్పిరి.

నీళ్ళనుండి పాలును వేరుపఱచు సహజసామర్థ్యము హంసల కున్నట్లే అసత్యమునుండి సత్యమును విడదీయు సూక్ష్మబుద్ధి పండితులకు గలదు.

బోధనాసౌలభ్యముకొఱకో మఱెందునకో ఋషిప్రోక్తములగు పూర్వగ్రంథములం దచ్చటచ్చటగల కొన్ని కథాభాగముల నొకప్రక్కనుంచి సత్యవాక్యామృతముఁ గ్రోలి యానందించియు,యానందింప నెంచియుండు భక్తప్రపంచముకొఱకై ప్రకటించియు కృతకృత్యులగుచుండు సజ్జనులఁజూచి విచారహీనులగు సోమరు లసూయఁ జెందుట కుఁగారణము. చిరకాలమునుండి వారినాశ్రయించియుండు మాహాత్మ్యముదప్ప వేరుకాదు. స్వార్థపరుల దురోధలకుఁజిక్కి ఇదమిత్థమని గ్రహింపనేరక మిడకరించుచుండు యిట్టివారునయితే మొకానొక కాలమున సత్యమిట్టిదని గ్రహింపకపోరు. ఈవిషయ మింతటితోనిలపి ప్రస్తుత విషయమును పక్రమింతము.

అటుల కొన్ని బోధనార్థమై పొందుపఱుపఁబడిన గాథలతో గూడియున్నను "నిజమెప్పుడును నిలకడమీదనే తేటపడు" నను లోకోక్తిచొప్పున నిర్మలమూర్తులగు ఋషులవాక్యములిట్టివని తేటపడకమానదు.

ఇది సత్యమిది యసత్యమని చెప్పగా విని సంతోషమొందక శివశివా రామరామా కలికాలమహిమయని అంగలార్చువారును పురాణములుబొత్తిగా కల్పితములని నాస్తికవాదముచేయువారును తమపారబాటులిట్టివని గ్రహించి సవరించుకొనక దురభిమాన పిశాచమునకు దాసులైయుండుట మిక్కిలి శోచనీయము. “ప్రమాదో ధీమతామపి” యనుటచే నెట్టిధీయుతులైన నొకొక్కవేళ పొరబడుట సహజమేకాని యదిప్రమాదయుతమని దెలిసినవెంటనే సవరించుకొనక పట్టువదలినయడల గౌరవముచెడునని దానినే సాధింపజూచుట మిక్కిలి దోషకరము. ఇందునకేకాబోలు “మూర్ఖస్యనాస్త్యౌషధం” అనగా మూర్ఖుని హఠరోగమునకు మందులేదుఅని భర్తృహరి వచించెను. వట్టియాగాత్యమెవరికైనఁ గారాదు.

ఇఁక దేవుఁడొక్కఁడా లేక పెక్కులాయనుటను విచారించునెడల, వేదమునందు కొన్నిచోట్ల ఏకేశ్వరప్రశంసయు* కొన్నిచోట్ల బహుదేవప్రశంసయుఁ గలదని† బుధవరేణ్యులు విశదీకరించి యున్నారు.

ఉపనిషత్తులు పెక్కుచోట్లయందు ఈశ్వరుఁడొక్కఁడే యని బోధించుచున్నవి‡ “ఏకమేవాద్వయంబ్రహ్మ (అధ్యాత్మోపనిషత్తు)

---

* ఋగ్వే॥ (మం ౧ - సూక్త ౧౬౪ మంత్ర ౩౯ ౪౬) అథర్వ - కాం ౧౩ అను ౪ మం ౧౬. (మొదలు) (ఏకేశ్వరప్రశంస)

† యజుర్వే॥ అ ౧౪ మం ౨౦ అథర్వ - కాం ౧౦ . అను ౪ మం ౨౩-౨౭. (బహుదేవప్రశంస)

‡ ఆర్య గ్రంథములందు ; ఏకేశ్వర ; తత్వము, విశదముగాగలదనుటను గురించి; విదేశీయపండితప్రకాండులు సయితము వేనోళ్ళఁగొగడియున్నారు,

The pure Hindu religion recognises and admits but one God.
(Jacolliot)

(President of the Court of justice ChandraNagore)

ఏకో దేవో బహుధా నివిష్టః (ముణ్డకోపనిషత్) ఏక మేవతత్స్వం బ్రహ్మ విభూతి నిర్వాణం (బృహదారణ్యకోపనిషత్) ఏక ఏవాద్వితీయః [illegible] (ఛాందోగ్యోపనిషత్) ఏకో వశీ సర్వభూతాంతరాత్మా (కఠోపనిషత్) ఇతి పురాణములయందుగూడ మీయర్థమునే సరిగా చెప్పి [illegible] నున్నవి.

"ఏకో వ్యాపీ సమస్తేషు [illegible] (విష్ణుపురాణము) ఏక సర్వజ్ఞస్సర్వకర్తా చ స [illegible] (గరుడపురాణము) ఏక [illegible] ద్వైతభగవాన్ (మత్స్యపురాణము) [illegible] (బ్రహ్మ ఏక మేవాద్వితీయకం (అగ్నిపురాణము) ఇట్లు [illegible] కేశ్వరవాదమును స్థిరీకరించుచున్నవి. [illegible]

దు బహుదేవప్రశంస [illegible] దేవతల్లా మ్యల [illegible] జగు పరమేశ్వరుడు [illegible] తత్త్వవిద్యావిశారదులగు [illegible] లగు దేవతలులోనగువారి [illegible] ములనొందుట [illegible]; [illegible] వ్యాపకుడగు భగవంతు [illegible]. [illegible] దేవయని [illegible].

Nothing really exists but the one eternal Omnipresent spirit was the dogma enunciated by ancient Hindu thinkers

(Monier Williams)

(శ్రుతి॥ తమీశ్వరాణాం పరమం మహేశ్వరం [illegible])

(శ్వేతాశ్వతరోపనిషత్)

అనగా ; ఈశ్వరుడు బ్రహ్మాదులకు మహేశ్వరుడు [illegible] (బ[illegible] మ[illegible]ము, అని యభిప్రాయము.

సాధారణముగానొక సత్పురుషుని జూచినప్పుడును, రాజాంగమువారితో సంభాషించునప్పుడును "దేవరవారికి వందనము దేవరకృప గలుగవలెను" అను నిత్యాదిగా వచించుట పూజ్యతను సూచించుట కేగాని వేరుకాదు కావున నెవరివిషయమున దేవశబ్దముపయోగించిన వారందరును సాక్షాత్పరమేశ్వరులనికాదు. వారు మనకంటే గొప్పవారేకాని పరమేశ్వరసమానులుకారు*

"మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః" అను జ్ఞానవచనానుసారము జీవమాత్రమంతయుఁ బరమేశ్వరాంశభూతమే యైనను సత్వగుణప్రధానులగు మహనీయులయందే ఈశ్వరాంశము హెచ్చుగానుండును. తక్కినవారందరును తదనుయాయులగు విశేషాంశగలవారనియు, పూజ్యులనియు, సర్వజనులచే పూజింపఁదగినవారొక్క ఈశ్వరుడేయనియు నమ్మియుండుట శ్రేయస్కరము; మఱియునిట్టి భావనిశ్చయముగలవారెల్లరును పరమాస్తికశిరోమణులగు ఆర్యవంశోద్ధారకులనఁదగినవారు. "సత్యమేవజయతినానృతం" (ముండకోపనిషత్తు)

గ్రంథచౌర్యము.

"విచిత్రా దేహసంపత్తి రీశ్వరాయనివేదితం" కరచరణాద్యవయవసమన్వితంబైన ఈ దేహము పరోపయోగకార్యములందే విని

---

* Both Vedic Hinduism and Puranic Hinduism recognise of Great God. (Romesh Chandrad

వైదిక, పౌరాణిక, ధర్మములు రెండును, ఒక్క ఈశ్వరునే సూచించున్నవని శ్రీ రమేశచంద్రదత్తుగారు నుడివిరి.

సమస్తప్రాచీన పూర్వగ్రంథములయందు సర్వమత సమన్వయార్థము, సుహృదులయభీష్టముచొప్పున నిమ్నోన్నత దేవతాంతరములు వ్యాసకృతములని వ్రాయఁబడియున్నది.

యోగించుటచేత సార్థకతనొందుచున్నదను సనాతనధర్మవాక్యము నాధారముగాఁగొని ధనవంతులు తమధనముచేతను, విద్యావంతులు తమ విద్యాముఖమునను రెండునులేనివారు కేవల దేహపరిశ్రమచే తను పరోపకారార్థము పాటుపడవలసినది ముఖ్యముగదా? మహనీయులనేకులీ విధముననేఁ బ్రవర్తించుచుండుటను మనమనుదినమును జూచుచున్నాముగదా? అటుల వారివారి యనుకూలానుసారము ప్రాణికోటికుపకారముచేయక చేయువారిని ప్రోత్సాహపరుపక నుండువారిజన్మము వ్యర్థముగదా?

ఆ॥ పెట్టిపోయలేని వట్టినరులు భూమి ॥
పుట్టనేమి వారు గిట్టనేమి ॥
పుట్టలోనిచెదలు పుట్టదాగిట్టదా ॥
విశ్వదాభిరామ వినరవేమ ॥

అని వేమనయోగి వచించెను

"నీచేతనగునేని (సత్కార్యములకు) సహాయము చేయుము లేనియెడల నూరకుండుము. ఎన్నటికిని కార్యభంగము చేయకుము" అని జగత్ప్రసిద్ధులగు శ్రీవివేకానందులు వచించిరి* కావున యెల్లవారును వారివారి చేతనైనంత పరోపకారమే చేయవలసినది కర్తవ్యము. ఇట్టి మహావాక్యములను నాధారముగాఁగొని ఈగ్రంథమును వ్రాయ మొదలుపెట్టితిని. ఇందుఁగాని యితరగ్రంథములందుఁగాని మరెందుఁ గాని యెవరినిగాని దూషించియుండలేదు. మరియట్టి యభిప్రాయము స్వప్నమందైనను స్ఫురించుటలేదు. గ్రంథములందు ప్రస్తావవశమున ధర్మాధర్మసత్యాసత్యములను పోల్చి చూపవలసినప్పుడు

---

* Help if you can if you cannot; fold your hands and standby an see things go on do not injure if you cannot help (Vivekananda

ధర్మవంతుల లక్షణమిట్టిదనియు అధర్మవంతుల గుణమిట్టిదనియు నిరూపింపఁబడియున్నవి. అవి యేమాత్రమును పరనిందయని భావింపరాదు. అట్లు ధర్మాధర్మముల నిరూపణములులేక గ్రంథములు వ్రాయుటకట్టి మహనీయులకును సాధ్యముకాదు. పదిమందిగూర్చుండియుండు సభలో ప్రసంగించువిషయ మందరికిని బాగుగా వినబడవలెననుయూహతో నచ్చటి కార్యదర్శులులేచి అయ్యా! కూతలు బెట్టకుఁడు సావధానముగా వినుఁడు అని చెప్పుట సహజముకదా ? అట్లు చెప్పకున్న విధిలేదుగదా ! మరికూతలగుబెట్లు ; గలభనాపుట్లకై యట్లుచెప్పినవారిని ధిక్కరించి మీరుమాత్రము మాట్లాడలేదా యని యడుగుట సమంజసమగునా? సభాసదులకొఱకట్లు మాట్లాడినది తప్ప (కార్యదర్శులు) వారి స్వప్రయోజనార్థ మెవరితోనైన మాట్లాడనారంభించిరేని యప్పుడు వారు శిక్షార్హులేయగుదురు కావున నిచ్చట యెవ్వరినిఁగాని దూషించియున్నట్లభిప్రాయపడరాదు. గ్రంథమువ్రాయుచుండగనే నన్నొకరిట్లాక్షేపించినందువలన నీవిజ్ఞాపనమువ్రాసి పిదప వారాక్షేపించిన యితరవిషయములను వ్రాయవలసిన యవసరము బ్రసక్తించెను. ఈగ్రంథము దాదాపుగా ముగిసివచ్చుచుండగా నొకశాస్త్రిలవారొకనాడు కార్యాంతరమునకై వచ్చియుండి వ్రాయబడుచుండిన యొకానొకభాగము నెత్తిచూచి నవ్విరి. (పిదప వారికిని నాకునుఁజరిగిన ప్రశ్నోత్తరములు)

ప్ర॥ ఎందుకాలాగున నవ్వితిరి.

ఉ॥ పింగళి; సూరనవాక్యములు జ్ఞప్తికొచ్చినవి.

ప్ర॥ ఏవాక్యములు ?

ఉ॥ "శబ్దగ్రాహులుకొందరు ఛాయాగ్రాహులుకొందరు అర్థగ్రాహులుకొందరు గ్రంథచ్చోరులెందరో మహాత్ముల్" అనునవి.

ప్ర॥ ఈగ్రంథమునందట్టి విషయము లెవ్విగలవు ?

ఉ॥ రామాయణాది గ్రంథములందలి శ్లోకములు చ్ఛటచ్ఛలు నెన్నియోగలవు.

ప్ర॥ గ్రంథచౌర్యమనగా నర్థమేమో తెలుసుకొంటిరా ?

ఉ॥ ఇతరుల గ్రంథములనుండి కథాభాగమును లేక ఇతరులు చెప్పినవాటినుండి కొంతభాగమును దీసి గ్రంథమునఁ జేర్చికొనుట.

ప్ర॥ ఇంతకాక మరేమి ?

ఉ॥ తానట్లర్థము చేయరాదు. ఇతరుల గ్రంథములందలి కథాభాగమునుఁ దీసికొనక, ఇతరులు చెప్పిన వాక్యములో కొంతభాగము దీసికొనక నూతనగ్రంథమునుఁ జేయుటకెంతటి కవి యీవరకుఁబుట్టియుండలేదు. అట్లు దీసికొనుట గ్రంథచౌర్యము కాఁజాలదు. తీసికొన్న శ్లోకము అథవా పద్యము గ్రంథాంతర్గతమో ; ఆగ్రంథము పేరు లేక నాకవి పేరు గాన్పక గ్రంథరచనవిషయమునందనేక గ్రంథాదులు తెలుపుచున్నను పనిపడిన నాగ్రంథకర్తలనుఁ బొగడక నంతేయు స్వయముకవిత్వమేమన యెవ్వరైనను చెప్పుకొన్నచో నది గ్రంథచౌర్యమగునుగా. ఏవిషయమునకే దృష్టాంతము; లేకనే ప్రమాణములనుగూర్చి బ నధో నాయాచోట్లయందు గ్రంథకర్తల గ్రంథము పేర్లు వ్రాయఁబడియున్నదిగదా ? ఇంకనీ గ్రంథమునఁ గ్రంథచౌర్యమేమున్నది ?

ప్ర॥ అచ్చటనొకటి ఇచ్చటనొకటి, లింగమేలానస రస, ఒక్కొటలో నారికేళము, గానుగింటి బెల్లము, గొల్లవారింటి నేయి, దేనికి భక్ష్యములు నైవేద్యము అన్నట్లున్నది.

ఉ॥ స్వామీ! తాముచెప్పినది వాస్తవము. అబద్ధమేమాత్రమును లేదు ; అంగడిరవ, తోట నారికేళము, గానుగ బెల్లము, గొల్లవారింటి నేయి ; మొదలగు సరకులన్నియు చేరినంగాని భక్ష్యములు కానేరవు. అట్టి ఒకొక్కచోట నొక్కొక్కటిగా నుండు తనిపదార్థములను కష్టపడి యొకచోటచేర్చి శ్రద్ధతో రసవంతముగావండి భగవంతునకు నివేదించి భోక్తలకు సమర్పించుటే పాకాధ్యక్షుని కర్తవ్యమునకు సార్థకత. రవ మొదలైన వానిని యొకచోట్లయుందే యుంచిన యడల క్షుత్పీడితులగు భోక్తలు మధ్యాహ్న వేళయందు తోటకుబోయి టెంకాయను అంగడిలో రవను కొని ఏమిచేయుగలరు? వారి యాకలితీరుటెట్లు; అన్నిటిని సమకూర్చుట కెంత కాలము పట్టును; అన్నియు సమకూర్చినను ఏయేపదార్థము నేయేపదార్థముతో చేర్చవలెనో, ఎంతెంత చేర్చవలెనో; మనస్సుసంయోజనమువరకిని తెలిసియుండునా! అందుకు లోకానుభవములేని పండితులైనగురువంటచేసినట్లే యగునుగదా? అట్లే పెక్కుచోట్లగల దృష్టాంతములను సమయోచితముగా సమకూర్చి యొకచోటరచి (కోరినవెంటనే భుజించుటకనుకూలముగానుండునట్లు సిద్ధమైయుండు భక్ష్యములవలె) యేయేవిషయమునుగురించిన సిద్ధాంతమాత్రమునకనే యుపపత్తి యుపరకవలె తేటగా తెలుపునట్లు బహుగ్రంథప్రయాసల కోర్చి సిద్ధపరచియుంచు గ్రంథములనుజూచి పరిహసించుటయు దృష్టాంతమటయు కృతఘ్నులు చేయుకార్యము ; సిద్ధముచేయబడిన పాకమునందే పదార్థమున్నకైన ముఖ్యా, తీపో చాలదని తోచుపక్షమున దానిందెలిపి యోగ్యతనుపొరింప

వచ్చును. రెండవనాటి [illegible] పాకము చేయునపుడు బాగుగా కితగలవారై యుందురు; అట్టి గ్రంథములను చదువ కొంత ఉన్నయెడల సుబోధకముగా [illegible] సంపద్గ్రాహి సంపాదించుకొనునట్లు చేసినయెడల విద్యార్థులు [illegible] సార్థకత జెందును. మీరు [illegible] వారి [illegible] ప్రశంసింపబడును. అట్లుగాక, [illegible] యుక్తి దోకట యని దూషింపనారంభించుటవలన [illegible] గ్రంథకర్తలకుఁ గొదవ కలుగుటయేగాని [illegible] ఎల్లడియగును; ఇందుకు [illegible].

ప్ర) నాబుద్ధికి సూచనకవిత్వము స్వతంత్రకవిత్వముగా తోచుచున్నది. ఒరులనుండి తీసికొన్నది కాదు. గదా?

ఉ॥ సూచనకాని యతనికంటె [illegible] నుండి విషయములు తీసికొనక తీరదుగదా! [illegible] సపాండవీయాదికథాభాగములనుండి [illegible] అందలి కథాభాగము, [illegible] [illegible] నిర్మించునో [illegible]; [illegible] గా సంయోజించుట, అర్థగాంభీర్యము గలుగునట్లు [illegible] నవి యోగవిధముక్కు [illegible] నిర్మింపఁబడినవేమున్నవి. [illegible] ములును, భావములును, [illegible] వేదవ్యాసులు, మహాకవి కాళిదాసు [illegible] శ్రీ [illegible] భావములను సంగ్రహించి [illegible]

* [illegible]

దక్షిణవారి విషయముచెప్పవలెనా ?

భగవద్గీత, శివగీత.

శాస్త్రిలవారూ ! ఇటులచూడుడు. భగవద్గీతయందు:—

శ్లో॥ యత్కరోషియదశ్నాసి ॥
యజ్జుహోషిదదాసియత్ ॥
యత్తపస్యసికౌంతేయ ॥
తత్కురుష్వమదర్పణం ॥ (భగ. అ ౯. శ్లో. ౨౭)

శివగీతయందు చూడుడు:—

శ్లో॥ యత్కరోషియదశ్నాసి ॥
యజ్జుహోషి దదాసియత్ ॥
యత్తపస్యసిరామత్వం ॥
తత్కురుష్వమదర్పణం ॥

మూఢవితరా ! ఈరెంటిలో నొకటి కౌంతేయా; యనియు, ఇంకొకటి రామత్వం అనియు, నొక్కపదము మార్చబడినదితప్ప ఒకటికొకటి నకలుప్రతి (Fair copy) యనుటకేమైన సంశయముగ లదా ? శబ్దాలంకార వైచిత్ర్యములను లలితపదములను పూర్వకవు లొకరినుండి యొకరు సంగ్రహించియుండెడి వైభవమును కొంత జూడుడు:—

భాస్కరరామాయణా రణ్యకాండమునను, ఆంధ్రభాగవత నవమస్కంధమునను, అత్ర్యాశ్రమ దండకారణ్య వర్ణనలంజూడుడు ఆంధ్రభారతారణ్య పర్వమునందును, ఆంధ్రభాగవత తృతీయస్కంద మునందును, కణ్వ, కర్దముల యాశ్రమవర్ణనల జూడుడు.—

ఇట్లే విష్ణుపురాణ, హరివంశప్రభృతి కావ్యములందును, స్కాందాది పురాణములయందును, ఇప్పటియాధునికుల గ్రంథము

లయందును కొంతసావధానముగాఁ బరిశీలించి చూతము. ఒకటి యందలి కథాభాగములు, అలంకారములు [illegible]ములు, రసపోషణములు, భావగాంభీర్యములు మొదలగునవి తక్కినవాటి యందునుఁ గానవచ్చుచున్నవి. "మహాగజాః [illegible] తేమగ కానాంతు కాగతిః" అన్నట్లు సురకవులు [illegible] యట్లుండగా మనము మాత్ర మొకుల గ్రంథములనుండి ప్రమాణములు సంగ్రహింపక దీరునా! ప్రమాణములు [illegible] రా? నేను చెప్పునదే ప్రమాణము, [illegible] వేదవాక్యము, దానిని మించిన ప్రమాణము లేదని [illegible] చేయు [illegible]. హేతువాదుల యెదుట [illegible]. "తాతా చార్యులు [illegible] గదా?" కావున [illegible] వేదవాక్యము [illegible]. [illegible], కాని [illegible] ములెవ్వియో! [illegible] రా?

అని ఇట్లు చెప్పు[illegible] సావధాన[illegible] [illegible] శాస్త్రులవారు [illegible] సవరించుకొని పశ్చాత్తాపమొంది ప్రియవచనము[illegible] [illegible] ఈసంవాదము గ్రంథమునఁ జేర్చుకొనుట [illegible] గిరి[illegible] వారిపేరు మాత్రము ప్రకటింప[illegible] [illegible] మమ్మిందు [illegible] వీలులేదయ్యె.

కం॥ ఒరులెయ[illegible]

నరులెంతటివారలైన, [illegible] ।

ఒరులను జూచిసహింపకఁ
గొఱకొఱలాడంగరాదు, గుణనిధివినుమా॥ (గు. శతకము)

ఖగోళ భూగోళ విచార సంగ్రహము.

మనమెచ్చటనున్నను మనకుఁ గొంతదూరమున ఆకాశము భూమితో గలిసిపోవుచున్నట్లుఁ గానవచ్చుచున్నది. కాని యెంతదూరము పోయిచూచినను నదియట్లు జూపట్టునుగాని చేరియుండదు. ఓహో! ఇదెవ్వరికిని తెలియని క్రొత్తవిషయమా? కాదు, అందరికిని తెలిసినవిషయమేయగును. దీనికారణమేమై యుండవచ్చును;—ఇది యేయాధారముచే నిలిచియుండవచ్చును; దీని మర్మములేవి? అనినిత్యాది విషయములను విచారింపఁబూనిన వీటిమర్మములు కొంతవఱకుఁ బోధపడగలవు.—భూమిని శేషుడు మోయుచున్నాడనుట యెల్లరికిఁ దెలిసిన విషయమేయగును; శేషుడనగా 'మిగిలినవాడు' అన్నియునశించగా తనకు మిగిలియుండువాడొక్కడే పరమాత్మ యిక్కడ యన్యులుగారు కావున, భగవంతునిచే నీభూమి ధరింపఁబడియున్నదనుట యుక్తమేయగును. భూమి సూర్యునిచేతనాకర్షింపఁబడియున్నదనియుఁ బ్రమాణముగలదు. 'ఉక్షాదాధార పృథివీముతద్యాం' ఉక్ష యనగా సూర్యుడనియు, భూమి సూర్యునిచే యాకర్షింపఁబడియున్నదనియు ఋగ్వేదప్రమాణముగలదనిసుజ్ఞులు వక్కాణింతురు. "త్వమేవప్రత్యక్షం బ్రహ్మాసి। త్వమేవప్రత్యక్షం విష్ణురసి। త్వమేవప్రత్యక్షం రుద్రోఽసి। త్వమేవసర్వంఛందోఽసి" అనునిత్యాది ప్రమాణములచొప్పున సూర్యునివలనగదా లోకరక్షణము జరుగుచున్నది.

భగవంతుడు ఔదుంబర వృక్షమువంటివాడనియు అందలిపండ్లవలె యనేకబ్రహ్మాండములాతనియందుగలవనియు, అత్తిపండ్లయం .

దలి క్రియలు పంటివారు [illegible] [illegible] వంటి పింక [illegible] [illegible] [illegible] [illegible] [illegible] బుద్ధి [illegible] [illegible] బ్రహ్మం [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] "[illegible] బ్రహ్మ [illegible]" [illegible] [illegible] [illegible] న్నారు. [illegible] బ్రహ్మం [illegible] [illegible] గా నున్నది.

భూమి తిరుగునా? సూర్యుడు తిరుగునా?

[illegible] [illegible] [illegible] [illegible] ని వాదింపబడుచున్నది. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రత్యక్షముగా [illegible] [illegible] [illegible].

"[illegible] [illegible]" [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

నమంత్రముగఁ జెప్పఁబడియున్నదని, యాధునికులు కొందఱు విశదపరచియున్నారు.

భూభ్రమణమునుగురించిన ప్రశ్నదృష్టాంతములు ప్రత్యక్షమున బోధించినఁగాని యనేకులకు పట్టదు (ఈవిషయమింకను విచారణీయమని మరికొందరు వచింతురు)

గ్రహణములు.

పురాణములయందు గ్రహణములనుగురించి రాహుగ్రస్త, కేతుగ్రస్తము, లని చెప్పఁబడియున్నది. సూర్యునిఁజుట్టుచుండు గ్రహమండలములలో రాహుమండల కేతుమండలములని రెండుమండలములు గలవు. (యూరేనస్ నెప్ట్యూన్) అని ఖండాంతరులమతము. (ఈమండలములనీడయ సూర్యునిపైఁబడునప్పుడు గ్రహణముకలుగునని కొందఱందురు) ఇదియంతగా నమ్మతగినది కాదని సిద్ధాంతులు వచింతురు. చంద్రుఁడు భూసూర్యులకు మధ్యమున నున్నప్పుడు సూర్యగ్రహణమును, రవిమండలము మరుగై; భూమినీడ చంద్రునిపై బడుటవలన చంద్రగ్రహణమునుఁ గలుగుచున్నవని ఖగోళశాస్త్రజ్ఞుల సిద్ధాంతము. భాస్కరాచార్యకృత 'సిద్ధాంతశిరోమణి' యు నీయర్థమునే బోధించుచున్నది.

పురాణగాథ.

దేవరాక్షసులు మందరపర్వతమును కవ్వముగను, వాసుకిని త్రాడుగనుఁ జేసి క్షీరసాగరమును మథింపఁగా నందమృతము బుట్టెను. అసురుల నమృతకలశము నపహరింపఁగా విష్ణుమూర్తి 'మోహినీ' రూపము ధరించి యసురులకు భ్రాంతికలుగజేసి వారివద్దనుండిన సురాఘటమునుదీసికొని, సురులకుఁ బంచిపెట్టుచుండగా; స్వర్భానుఁడను రాక్షసుఁడు కపటవేషముతో బృందారకులమధ్య గూర్చుండి

యుండెను ; విష్ణుమూర్తి వానిచేతనున్నంత యమృతమును వేయగా వాఁడు దానిఁద్రావెను. అంతలో వాఁడు కృత్రిమవేషధారియనుటను సూర్యచంద్రులు కనుసైగచే భగవంతునకు తెలిపిరి. వెంటనే విష్ణుమూర్తి వాని శిరంబును ఖండించెను, ఐనను అమృతపానము చేసినవాఁడగుటవలన చావలేదు. మొండెము రాహువుగను శిరస్సు కేతువుగను నయ్యెను నాటినుండియు వారిలు రవిచంద్రులను ప్రతివత్సరమును బట్టుచున్నారు. ఇట్లు భారతాదులయందు జెప్పఁబడినది.

భాస్కరాచార్యులు.

ప్రాచీన జ్యోతిష గ్రంథములలో సుప్రసిద్ధమైన సిద్ధాంత శిరోమణియను గ్రంథమును వ్రాసి జగత్ప్రఖ్యాతిఁ బడసిన భాస్కరాచార్యులు 1[illegible]వ శతాబ్దారంభమును నుండినవాఁడు. అతఁడు తన్నుగురించి తన జ్యోతిష గ్రంథములో నిట్లు వ్రాసికొనియున్నాఁడు. "సహ్యపర్వత సమీపమునఁగల విజ్జడవిడ గ్రామమున మహేశ్వర భట్టారకుఁడను బ్రాహ్మణుఁడుండెను, అతఁడు శాండిల్యస గోత్రోద్భవుఁడు. మూఁడు వేదములను పరిపూర్ణముగా సంభ్యసించియుండిన దేకాక శ్రౌతస్మార్తకర్మలలోను, జ్యోతిష విద్యలోను అతఁడు నిపుణుఁడై యుండెను. అతని గర్భమున నేను శాలివాహన శక 1036వ సంవత్సరమున జన్మించితిని. మాయింటి పేరు జ్యోతిష్కుల వంశము. మా పెద్దలవద్దనే నేను విద్యనభ్యసించితిని. జ్యోతిషమును గూడ వారివద్దనే చదివితిని. 36 ఏండ్ల ప్రాయమున నేనీగ్రంథమును రచించితిని"

సిద్ధాంత శిరోమణి యను గ్రంథమున అంకగణితము, బీజగణితము, గణితాధ్యాయము, గోలాధ్యాయము నను నాల్గు భాగములుగలవు. వానిలో మొదటి భాగము అత్యుత్తమమైనది. అ

యీకాలపు గొప్ప విద్వాంసుఁడెవఁడో వ్రాసినట్లు కానవచ్చును. ఈభాగమును తన కుమార్తె కొరకు వ్రాసినట్లు వాడుకలో నుండు నీక్రింది కథవలనఁ దెలియవచ్చుచున్నది:— తనకుమార్తెకు వైధవ్యము సంప్రాప్తమగునని యామె జాతకమును బట్టి భాస్కరాచార్యులకుఁ దెలియవచ్చినదఁట. అతఁడు బహుప్రయాసపడి వైధవ్యము సంప్రాప్తము కాకుండునట్టి మంచి ముహూర్తమును ఆమె పెండ్లి కొరకుఁ బెట్టెను కాని ఆ నియమితకాలము మీరిపోవుటవలన నామెకు వైధవ్యము తప్పలేదఁట. కావున దానికతఁడు పశ్చాత్తాపపడి తనకుమార్తెను సమాధానపరుచుటకుఁగాను, ఆమె జ్ఞాపకచిహ్నముగాను తనగణిత శాస్త్రములోని యీభాగమునకు లీలావతి యను నామము నిచ్చెనఁట. ఈభాగమున నుదాహరణముల నిచ్చుటలో, హే లీలావతీ! అను సంబోధన మాటిమాటికిని బ్రయోగింపఁబడియున్నది. బీజగణితము నందును నొకచోట లీలావతిని జూచి, నీకొకర్ణకుండలముల కొరకు నేనిన్ని రత్నములను, ఇన్ని నీలములును, ఇన్ని ముత్యములను గొంటినని వ్రాసియున్నాఁడు. ఈకథ మాట యటుండనిండు. కాని తన కూఁతురిపేర భాస్కరాచార్యులు ఉదాహరణములను రచించినదిచూడ, బాలికలకు విద్య నేర్పఁగూడదను నీకాలపు మనవారి దురాగ్రహ మాకాలమునందుండ లేదనుట స్పష్టమగుచున్నది.

గణితాధ్యాయ, గోలాధ్యాయములలో జ్యోతిర్గణితము సంపూర్ణముగా వివరించి యున్నది. ఈభాగములలో లోపమున్న మాటలేదు. వానిలోని యుపపత్తి సహితమైన గణితవిధములెల్ల నర్వాచీనులగు పాశ్చాత్య జ్యోతిష్కుల గ్రంథములలోని పద్ధతులకు నణుమాత్రమును భేదములేక పోలియున్నవి. భూమితి సిద్ధాంత

మును బీటనీత్యా మొట్టమొదట విడదీసిన ప్రతిష్ఠ భాస్కరాచా ర్యులకే చెల్లవలసిన దనుటకు సందేహములేదు. ఈసిద్ధాంత శిరోమణి గ్రంథము యూరపు ఖండములోని యన్నిభాషలలోను భాషాంతరీకరింపఁబడి యున్నది. గణిత శాస్త్రజ్ఞులయినను భారతీయులకు లభించుచున్న కొద్దిపాటి ప్రతిష్ఠయును భాస్కరాచార్యుల గ్రంథములే కారణమని చెప్పిన బాధకముండదు. అక్బరుచక్రవర్తి లీలావతీ భాషాంతరీకరణమును 1587 వ సంవత్సరమున చేయించెను.

1183 వ సంవత్సరమున భాస్కరాచార్యులు కరణకుతుహలమను మరియొక గ్రంథమును రచించెను. అప్పటి కాయన 69 సంవత్సరముల వార్ధక్యము. దీనినిబట్టి వృద్ధాప్యమునందుఁ గూడాతనికి శారీరక మానసిక శక్తులు తప్పియుండ లేదని విశదమగుచున్నది. భూమియొక్క అక్షాంశ రేఖాంశములను గురించి యాతని యభిప్రాయము సరిగానే యున్నది. భూమి గోళాకారముగా నున్నదనియు, స్థిరముగా నున్నదనియు, నది తన పృష్ఠభాగముమీఁద నున్న పదార్థములను తనవంకకు లాగుకొనుచున్నదనియు, గాని చుట్టును చంద్ర, బుధ, శుక్ర, రవి, మంగళ, గురు, శనులు క్రమముగాఁ దిరుగుచున్నవనియు నతఁడు వ్రాసియున్నాఁడు. ఈగ్రహక్రమములో నాల్గవ వాఁడు రవి, వానినుండి నాల్గవవాఁడు చంద్రుఁడు, వానినుండి నాల్గవ వాఁడు మంగళుఁడు ఈక్రమవలన నిట్లమఁ జేయిన వారముల యుపపత్తి తెలియ వచ్చునతఁడు చెప్పుచున్నాఁడు. ఇంతియకాక భూమినీడ వ చంద్రగ్రహణమును, చంద్రుఁడు సూర్యునకు నడ్డముగా వచ్చుటవ సూర్యగ్రహణమును, కలుగుచున్నవని యతఁడు నుడివియున్నాఁ

భాస్కరాచార్యుల యొక్క జ్యోతిషము మాత్రమే కాక కవిత్వము గూడను ప్రవీణుఁడై యుండెనని యాతని గ్రంథములోని యనుభవ ప్రయోగము వలనఁ దెలియవచ్చును. ఈయనయొక్క తరువాతి సంతతి వీతని వంశములో నొక్కొక్కరు విద్యాభ్యాసము చేసిరని మనకు వినవచ్చుచున్నది. కాని వారిలో నెవ్వరును ప్రసిద్ధికి వచ్చునంతటి గొప్ప విద్యావంతులు కాలేదు.

భాస్కరాచార్యుల యవసానకాలము నిశ్చయముగాఁ దెలి యదు. కాని యతఁడు 70 సంవత్సరములు మించి జీవించియుండి, సన్న్యా సమును బడసి కీర్తిశేషుఁడయ్యెనని మాత్రము చెప్పవచ్చును.

(ఆ. 1-3-11)

సుహృదుల యభీష్టము చొప్పున జ్యోతిష విద్యానుభవ మను భవమును సమన్వయించి వేరొకచోట వ్రాయఁబడెను.

ఉఱుములు, మెఱుపులు, పిడుగులు, వర్షము.

కాలస్వరూపుఁడగు సూర్యుఁడు తన కాంతిచే నదీ, నద, వాపీ, కూప, తటాక, సముద్రములయందలి జలమును పీల్చి యది మేఘమండలమున నిలుపును ఆ మండలము భూమికి సమీపమున వాయుమండలముచే నావరింపఁబడి యున్నది. దానికి పైభాగమున మిక్కిలి ప్రకాశమానంబగు (సూర్య) విద్యుత్ స్థలము గలదు. పూర్వోక్త మేఘములు మహావేగముగ ప్రకాశించుచు సంచరించుట కారంభించి, యొకటికొకటి తాకుటవలన మిక్కిలి ధ్వనిగలిగి గొప్ప శబ్దము పుట్టుచున్నది. దానిని ఉఱుము (గర్జన) అని చెప్పుదురు. అట్లు గాలిచే నగరగొట్టఁబడిన మేఘములు తాకుటచే చొరవకలిగి విద్యుత్ స్థలముయొక్క ప్రకాశము భూమిపై బ్రసరించును. దానిని మెఱుపు(మించు) అని చెప్పుదురు. అట్లు

వానిలో [illegible] దాభ్రి[illegible] ఘర్షణముచే విద్యుత్కండల తేజస్సంజ నితాగ్నికణము [illegible] తేజోరూపముగానే భూమిపైఁ బడును. దానిని పిడుగు అని చెప్పుదురు. అది యే వస్తువుపైఁ బడిన నావస్తువ నశింపఁజేసి మరణము [illegible] గాని నాశనిపాత మందురు. గాలి సరిగా వీచుచున్నను మేఘములు స్థిరముగా కదుగుటకు విరామము లేక [illegible] బడును. దానిని శిలావర్షము (వడగండ్లు అందురు. వడగండ్లు కొన్ని [illegible] పెద్దపెద్దవిగా ఏను గుంతలంతలవి పడును. పూర్వోక్త మేఘముల రాపిడిచే గల గు ప్రకాశమే మెరుపులనియు, అందుఁ బుట్టిన అగ్ని (విద్యుచ్ఛ_ Electric Power) కణము భూమిపైఁ బడుటే పిడుగు అనియు కొందరు చెప్పుదురు. అమెరికా దేశమున కొందరు ఖగోళ శాస్త్రజ్ఞులు [illegible] చెప్పుచున్నారట. మన పూర్వు లీ [illegible], [illegible] మహాడీల పైనను [illegible] (శూలాకార) లోహము పిడుగువల [illegible] కొందరు పండితులు వక్కా [illegible] చెప్పుదురు [illegible] వృక్షములు మొదలు వాని పైనను [illegible] గల వస్తువులపైనను బడును.

[illegible]

మేఘ[illegible] (ఘన మేఘములలో తనకిష్టమగ [illegible] దానిని [illegible] మేఘము [illegible] వడిగా నడపుచుండున ఆ [illegible] బుద్ధి [illegible] మే గుడుగు (మెఱుమ [illegible] (కిమ్ము) చాటయొక్క తళు [illegible] (కుంమ) ఆ [illegible] యొక్క [illegible] భాగము (లేక రథచ

ముయొక్క రాపిడి) నుండి పుట్టినది ప్రకాశకణము పిడుగు అనియు, గ్రోకులనేకులు చెప్పెదరు.

శ్రీకృష్ణుడు, ఇంద్రయాగము.

ద్వాపరంబున వ్రేపల్లెలో నందాదు లింద్రయాగంబు సేయఁ బూని యావిషయమును గురించి శ్రీకృష్ణమూర్తితో జెప్పగా నతం డదెందుకొఱకు సేయవలెనని యడుగ; నందాదులిట్లనిరి.

ఆ॥ మఖము సేయవజ్రి మదినతంసించును ॥
వజ్రిసంతసింప వానగురియు ॥
వానగురియ గసవు వసుమతిఁ బెరుగును ॥
గసవుమేసి ధేనుగణముబ్రతుకు ॥

కం॥ ధేనువులుబ్రదికెనేనిన్
మానదుఘనమైనపాడి మందలగలుగున్ ॥
మానకనుఁబాడిగలిగిన
మానవులుసుఖులుగనిసి మనుమరుపుత్రా ॥

అని చెప్పిన నందాదులతో శ్రీకృష్ణమూర్తి ఇట్లనియె.

పూజ్యులారా ! మీరిట్లు చెప్పదగునా ;

కం॥ కర్మమునఁబుట్టుజంతువు
కర్మమున నెవృద్ధిబొందు గర్మమునజెడున్ ।
కర్మమేజనులకు దేవత
కర్మమేసుఖదుఃఖములకుఁ గారణమధిపా ॥

కం॥ కర్మములకుదగుఫలములు
కర్మలకునిడంగరాజుగానిసదాని ।
స్వకర్ముఁడగు నీశ్వరుఁడును
కర్మవిహీనునికిరాజుగాడుమహాత్మా ॥

పూజ్యులగు నందాదులారా ! కర్మానుయాతంబులయిన భూతంబులకుఁ బురుహూతు (ఇంద్రు) ని వలన భీతియేటికి ? అని యనేకవిధములఁ బోధించి ; గోపగోపాంగనలారా ! ఇంద్రయాగంబునకై మీరు సేకరించియుండు పదార్థములను పక్వముగావించి:-

తే|| బహువిధాన్నంబు పెట్టుఁడు, బ్రాహ్మణులకు ||
సచలులై పూజలొనరింపుడచలమునకు ||
సధమచండాలశునకసంహతికిఁ దగిన ||
భక్ష్యములనిండుకసవులు, పసులకిండు ||

అని యనేకగతులఁ దెలియజెప్పి గిరివైరిపూజ నిలిపి గిరిపూజగావిం నావృత్తాంతమెఱిఁగి ఇంద్రుడు కోపించి సంవర్తాది ప్రళయవర్తి మేఘంబులంబనిచి గోగోప గోపికా సంఘంబులఁ బాధింపనార భింప శ్రీకృష్ణమూర్తి గోవర్ధనగిరినెత్తి యాబాధనివారించుటచే సు పతి గర్వభంగమునొంది యదుకులకలశాబ్ధి శశాంకుని శరణ చ్చి ;—

కం|| ఒక్కొక్క లోకముఁగాచుచు
నక్కజముగ గర్వమున నే నధికులమనుచుం |
జొక్కినను బోటి వేల్పులు
నిక్కము నీమహిమ దెలియ నేరగ సంతా ||

అని యనేకవిధములఁ బ్రార్థించి ధర్మవిచక్షణుండై శ్రీకృష్ణదేవుని యనుగ్రహముఁ జెంది వెళ్ళెనట. ఈశ్వరసృష్టియం దింద్రులు చంద్రులు వేనవేలు కలరు. పరమాత్మ యన్నిటికి మూలాధారము.

శ్రీ. శ్రీ. శ్రీ.

ఓమ్.

శ్రీసుజ్ఞానచంద్రోదయము.

ఐదవ కళకుఁ అనుబంధము.

జీ వ కా రు ణ్య ము.

“ యతోధర్మస్తతోజయః ” అరువదియారు పిండివంటలు ఆవుచంటిలో నున్నది (లోకోక్తి) లోకములో మానవులకు ధర్మ బలమును మించినబలము వేరొకటిలేదు. లోకులెల్లరును సుఖప్రాప్తియు దుఃఖనివృత్తియుఁ గోరుట సహజము. చరాచరాత్మక ప్రపంచమునందుగల కోట్యంతర ప్రాణులలో యుక్తాయుక్తవిచార జ్ఞానముగలవారగుటచే మానవు లగ్రగణ్యులు. అట్లయిన మానవులాచరింప వలసిన ధర్మములెవ్వి? కర్తవ్యాంశమే రూపముగా నున్నది? ఏది ధర్మము, ఏది అధర్మము, ఏది సత్యము, ఏది యసత్యము; మానవుల మూలపురుషు లెట్టివారు? వారి హితోపదేశ మెట్టిది? అనంతానంతమగు భగవన్మహిమలను వారెట్లు ప్రకాశపరచిరి; జనన మరణ ప్రవాహ రూపమైన సంసార సాగరమున వారెట్లు వర్తించిరో? ఎట్లుతరించిరి? తమవలెనే యనేకులు తరింపవలెనను మహోద్దేశముగల వారై యేనాటి సాధనసంపత్తి సిర్మించిరి? మరియు దారాసుతోదర పోషణార్థమై, మానవులు దినమున ముప్పాతికాముప్పావుసకాలము ప్రపంచవ్యాసంగమునఁ గడిపినను తమవంటి యితరప్రాణులను ధ్ధరిం

చుట యందును, ధర్మశ్రాద్ధయందును, తక్కిన కొంతకాలమును వినియోగించుట కర్తవ్యమనియు, సంతత జడపదార్థార్జనాభిలాష గలిగి యుండుటకంటె క్రమక్రమముగా పారమార్థిక విచారముగల వారై యాత్మజ్ఞప్రవర్తనము* గలిగి యుండుట పరమధర్మమనియు

* It is wisdom to seek spiritual understanding before we seek material possesions. Everything that is built upon material foundations will fall but built upon a spiritual foundation will stand for ever.

(Star of the East

“స్వగృహే [illegible]” [illegible] । [illegible]త్యజేత్ ॥

అను నీతిగ [illegible] [illegible] జీవించువారలు తమజాతి ధర్మము [illegible], అది నిర్దో[illegible] [illegible]. ఇది ఏమాత్రమును సరికాద [illegible] [illegible]. అతి సాహసులగు కిరాతుల [illegible]. [illegible], ఇవి విభాగజే [illegible] వారివారి స్వ[illegible] [illegible] కాజాలదు. [illegible] (Green Land) [illegible] కొన్ని [illegible] సముద్రప్రాంతములందు వసింప్రవు, సదా [illegible] నిక్కిలి యల [illegible]? పంటలు పెట్టుటకు [illegible] తెలియవలెను.

శ్లో॥ [illegible] ।

[illegible] ॥

[illegible] గలవారియందు [illegible]. [illegible] వసింపరాదు। [illegible] ?

[illegible] బలియివ్వక పంటలు బండవని తలంతురు. [illegible] — బలియివ్వకనే పంటలు చక్క [illegible] చక్క యనుభవముకలదు.

నీమొదలగు విషయములను విచారముచే నెఱుంగుటగదా మానవ ధర్మము. ఇదియేగదా వివేకిలక్షణము. మానవులు సత్యసంధులయి న్యాయావలంబులయి పరోపకారులై ధర్మబలమునగలవారైనం గాని యభ్యుదయ మొందనేరరు. తానొక్క హేయవృత్తి నవలంబించియున్నను నద్దానిని సర్వోత్తమ మైనదని పొగడుటయు, నితరు లెంతటి సద్వృత్తిగలవారై యున్నను సంతసింపక సకరుణయు హేయమని వెగడుటయు దురభిమానలక్షణము. అట్టి పౌరబాహ్యులను నవరించి నిజధర్మమును జనసామాన్యమున కెఱుంగించుటే పరోపకార పరాయణులగు సజ్జనుల పరమధర్మము. అట్లితరుల కెందుకు జెప్పవలెను, తనంతట తానుగా రాదా? యనియు నుప్తోముక్త పత్రికటోభ్రష్ట యను లోకోక్తి చొప్పున ప్రకటనము డంబమునకొఱకే యనియు తెలిసినవారు బూడిదగప్పిన నిప్పువలె గుప్తముగా నుందురనియు, అరకడవ తొనకునే గాని పూర్ణకుంభము చలింపదనియు, ధర్మసంభాషణలు పరోపదేశములుగా చేయువారెందఱును శాస్త్రజ్ఞులనియు, పేరుప్రసిద్ధికొఱకట్లు చేయుదురనియు, చెప్పినట్లంతయు నడచుట యసంభవమనియు, నుదాసీనవాక్యము లాడుచు నెట్టి హితబోధనైనను పెడచెవినిబెట్టుచుందురు కంటకులు రాక్షసాంశ సంజనితులని పెద్దలు పరిగణింతురు. వారనునట్లు నుసిగప్పిన నిప్పువలెన లోకమునకే సుఖమును కలుగదు. అది తనంతటలోలోన నారిపోవుచున్నది గాని యొరులకుపకరింపదు. పూర్ణకుంభము లేక అర్ధకుంభమునందలి జలములవలని ప్రయోజనమే ముఖ్యముగాని యవి చలించినను నిండినట్లున్నను నెవరికేవిధ లాభనష్టములును కలుగవు. పూర్ణకుంభమునందలి నీళ్ళు పరోపయోగార్థమై వినియోగమొందిగదా అర్ధకుంభమగుచున్నది? "పరోపకారాయ సతాం విభూతయః

అని సత్పురుషు లగ్గైశ్వర్యము (ఐశ్వర్యమనగా కాంచనరూపము ధనమొక్కటే కాదు; ధనవంతుల ధనాదులనలెనె విద్యావంతుల విద్యయు నైశ్వర్యమే యగును) పరోపకారార్థమై వినియోగింపఁ బడుచున్నది. అది దంబముకాజాలదు

శ్లో॥ పరివర్తిని సంసారే । మృతః కోవా న జాయతే ॥
స జాతో యేన జాతేన। యాతి వంశస్సముున్నతిమ్॥ (భర్తృహరి)

తా. జననమరణ ప్రవాహరూపమగు సంసారమునఁ జచ్చినవారెల్ల (మరల) బుట్టెడివారైనను, ఎవరు వంశమునందలి దురాచారములను తొలఁగించి సదాచారములు స్థాపించి ప్రకాశమొందఁ జేయుదురో వారే వంశోద్ధారకులనఁ బరగుదురు. ఇట "ఉదారచరితానాంతు వసుధైవకుటుంబకం" అను పండితోక్త్యనుసరించి నిర్మలచారిత్రులకీ విశ్వమంతయు స్వకుటుంబమే యని సమష్టియుద్దేశములు పెద్దలంగీకరింతురు; కావున పెద్దలవలన తావెఱింగిన ధర్మమును మొదట తామనుష్ఠించుటయు, తక్కినవారిని ష్ఠించునట్లు ప్రకటించుటయు* సాధుజనుల స్వభావధర్మము అట్టి ధర్మములేవనగా శీలస్వభావము, జీవకారుణ్యము, సత్యసంధత మొదలగునవి. అందు శీలస్వభావ సత్యసంధత లను గురించి వేఱొకచోట విపులముగా వ్రాయఁబడి యున్నది.

ఇచ్చట మానవధర్మము లన్నిటికంటె ముఖ్యమగు జీవకారుణ్యమును గురించి కొంతవరకు వ్రాయబూనితిని. ఈ గ్రంథరచనకుఁ గారణము మిత్రుల ప్రోత్సాహమనుటను గురించి వేరొకచోట విన్నవించుకొని యున్నాను. మాంసాహారనిషేధ విషయి

---

* గ్రంథములు వ్రాయుట డంబమునకు గాదనుటను గురించి దానము కర్తవ్యము అను శీర్షికల క్రింద వ్రాయఁబడినది

ప్రకరణము వ్రాయుమని నన్ను కోరిన మిత్రులందరికంటె అనకాణసుతాలూకా మున్నల్ స్టేషనువద్దగల అనవర్ధిగాన్ పేట వాస్తవ్యులగు శ్రీయుత చిన్నయ్యశెట్టివారి సోదరులగు ముత్యాలుశెట్టివారు ముఖ్యులనుట, ఈక్రింద పొందుపరచియుండు కాగితపత్రికవలన విశదమగును* మద్యమాంసాదులు నిషేధమని బోధించుచుండగా, నప్పుడచ్చటనుండిన వారికిని నాకును జరిగిన ప్రశ్నోత్తరము లిచ్చట సంగ్రహముగా వ్రాయబడు చున్నవి.

(మాంసాహార నిషేధ ప్రసంగానంతరము)

ప్రశ్న॥ మాంసాహారము కూడునని భారత రామాయణాదుల యందును తదితర గ్రంథములయందును విశదమగుచుండగా

---

* కుశలము. అనవర్ధిగాన్ పేట.

శ్రీమదిత్యాది వక్రకుణ కుశల ప్రశ్నానంతరము తాము వ్రాసినజాబు చేరినది. ఈ జాబు చేరగానే అచ్చట దేవరవారల భగవద్విషయ గ్రంథ కాలక్షేపాతిశయము లకు శ్రీముఖం కృపచేయుకర్తలు. వైద్యవిషయమై పనప్పాకం వును గ్రామమునకు బోయియుండినందున వెంటనే బదులువ్రాయను సాధ్యములేకపోయినది. తాము కాంచీపురము చెన్నపట్టణము మొదలగు స్థలములను చూచుటకై వత్తురని వేచియుంటినిగాని ఇప్పుడు సందర్భములేదని వ్రాసిన జాబు చూచి మిక్కిలి విచారము కలిగినది. తాము మరల వచ్చుపర్యంతరము మా అన్నగారు అచ్చటనే వుండెని. మాంసాహారము వర్జనీయమని బోధించి మిత్రులనేకులను మాంసాహార నిషేధ దీక్ష యొసంగుచున్నారనుట మా అన్నగారి వలన విని మిక్కిలి సంతోషించినాను. తద్విషయిక శాస్త్రప్రమాణములను క్రోడీకరించి గ్రంథరూపముగా ప్రకటింపవలెనని ముందే నిశ్చయింపబడినదిగదా! అట్టి మాంసాహార నిషేధగ్రంథమును వెంటనే బంపవలెనని ప్రార్థించుచున్నాను, 20 రోజులలోపల అచ్చటికి రావలెనని యున్నాను. తదుపరి భగవత్సంకల్ప మెట్లున్నదో గదా!

ఇట్లు,
ముత్యాలుశెట్టి.

మద్యమాంసాదులు నుండనని మీరు చెప్పుటకేమి ప్రమాణము ?

ఉ॥ ప్రమాణ విషయమున మొదట ప్రమాణమగు వేదమున మాంసాహారము నిషేధింపబడి యున్నదని పెద్దలవలన నేనెఱింగిన దానిని వినుడు. "యే వాజినం పరిపశ్యన్తి పక్వం య ఈమాహుః సురభిర్నిర్హరేతి ॥ యేచార్వతో మాంసభిక్షా ముపాసత । ఉతోతేషా మభిగూర్తి ర్న ఇన్వతు ॥ (ఋగ్వేదము, 1 మండలము 2 అష్టకము 162 సూక్తము 12 వ మంత్రము)

ఏమానవులు అన్నమును జలమును శుద్ధిపరచి వండి భుజింపగనుద్యమింతురో; మాంసమును విసర్జించి శుద్ధాన్నమును భుజింతురో వారి కీర్తి వ్యాపించునుగాక యని తాత్పర్యము. దీనిచే మాంసాహారము పూర్తిగా నిషేధింపబడినది గదా ?

అట్లే ఘృతాదులనిచ్చునవియు రక్షింపదగినవియు నగు పశువులను హింసింపరాదని యజుర్వేదము 13వ అధ్యాయము 48 మంత్రము స్పష్టముగా విశదమగుచున్నది.

అట్లే యోగదర్శనాది గొప్ప ప్రమాణములు సయితము వేనోళ్ల చాటుచున్నవి.

ప్ర॥ "న మాంసభక్షణే దోషో న మద్యే న చ మైథునే" మాంసభక్షణ మద్యపానములవలన దోషము లేదని మనుస్మృతి పంచమాధ్యాయమున విశదముగా నున్నదే ?

ఉ॥ అది ప్రక్షిప్త శ్లోకము; దాని పూర్వశ్లోకమునందే—

శ్లో॥ మాంసభక్షయితాముత్ర । యస్యమాంసమిహాద్మ్యహం ॥
ఏతన్మాంసస్యమాంసత్వం । ప్రవదంతిమనీషిణః॥ (మను 5-55)
ఈలోకమునందు దేని మాంసమును నేను భక్షింతునో పరలోకమందది నన్ను భక్షించుననుటే మాంసభక్షణమున కర్థమని యభిప్రాయము. మాంసభక్షణము వర్జనీయము అని విశదముగా నున్నది కావున మీరు చెప్పినది ప్రక్షిప్తము.

ప్ర॥ పితృకార్యములగు శ్రాద్ధాదులయందు మాంసముతోఁజేయు శ్రాద్ధము శ్రేష్ఠమని పెక్కుచోట్ల విశదముగా నున్నది గదా ?

ఉ॥ అయుక్తవాక్యముల గ్రాహ్యములు జిహ్వాచాపల్యబద్ధులు వ్రాసిన యసమంజస వాక్యములు ప్రమాణములు కాజాలవు; — శ్రీ మహాభారతము అనుశాసనిక పర్వమున భీష్మ, యుధిష్ఠిర సంవాదమున మాంసాహారము బొత్తిగా నిషేధింపఁ బడినది. అసమంజస భాగముల నొకవైపునకుఁ ద్రోసి సత్యాన్వేషము చేసినయడల నది విశదమగును.

గీ॥ వినుమాంసముగోరుసురుడు ॥
దనుజుడచూవెమును దేవతలుమాంసంబుఁ ॥
దినుటుడిగి కాదె దానవ ॥
జనితభయముబోవఁ ద్రోవజాలిరివత్సా ॥
ఆ॥ అన్యమాంసముననిజాంగమాంసంబుబో ॥
షింతుననుటకంటే జేటులేదు ॥
మాంసభక్షణంబు మానుటకంటెను ॥
మేలులేదుకీర్తిజాలకమున ॥

ఇట్టి మాంసభక్షణము గుఱించి హేయమని ధర్మాత్ముడైన భీష్ముడు వచించెను.

శ్లో॥ కుర్యాదహరహః శ్రాద్ధమన్నాద్యేనోదకేనచ ॥
పయోమూలఫలైర్వాపి పితృభ్యః ప్రీతిమావహన్ ॥
(మను స్మృతి ౩ అధ్యా ౮౨ శ్లో)

అన్నాదులచే గాని, ఉదకముచే గాని, క్షీరముచే గాని, కందమూల ఫలాదులచే గాని చేయు శ్రాద్ధము పితృవులకుఁ ప్రీతికరము. అని మను స్మృతియందు విశదమగుచున్నది. కావున మాంసాహార మన్నిచోట్లను నిషేధింపఁబడి యున్నది.

ప్ర॥ పశువధ చేయకపోయిన యెడల పాదరక్షలు మొదలగు వాటికి చర్మ మెక్కడినుండి వచ్చును ?

ఉ॥ ఓహో ! పాదరక్షల కొఱకు పశువధ చేయవలెనా ? బొగ్గ లకై కల్పవృక్షమును నఱకవలె ననుట నిరర్థక వాక్యమువలె నున్నది. తమంతట జచ్చిన జంతువులను ఖననముజేయుట ఉత్తమధర్మము, చర్మముదీయుట మధ్యమ లక్షణము, బ్ర కయుండువాటిని చర్మముకొఱకై జంపుట అధమస్వభావము ఇట్టి యొక క్రైస్తవదొర యడుగగా శ్రీ కేశవలాల్ అ పండితులొక రీలాగున జవాబిచ్చిరి. అద్దానిని వినుఁడు.

ప్ర॥ శాఖ, ఫలాహారము స్థాపింపఁబడునేని చర్మాదులును రో లకు వలయు సారములును నెక్కడనుండి దొరకును.

ఉ॥ బూట్సు వ్యాపారము, గ్లాండ్లగు వ్యాపారము, గుఱ్ఱము జీనుల వ్యాపారము మొదలగు నూఱారు వ్యాపారసంబం ములను గురించిన విచారము నెత్తి చూపరాదు. శ

(వృక్ష) సంబంధమైన బూట్సులు, రసములు, వత్తులు మొదలగునవి (ఇప్పుడు) బజారులో నున్నవి ; నూతననిర్మాణము మొదలగు సర్వసహాయములతో మనుష్యవర్గము మంచి దశలో నున్నదే కాని (జంతువుల) చర్మములేక కొఱత కలిగి యుండలేదు. అని యనేకవిధముల జవాబిచ్చినటుల విశదమగుచున్నది*

"పశూన్ పాహి" అనగా (మానవులారా) పశ్వాదులను రక్షింపుడు అని యజుర్వేదము ప్రథమాధ్యాయము పధమ మంత్రమున విశదముగా నున్నది.

ప॥ పూర్వకాలమున రాజులనేకులు యజ్ఞయాగములందు పశ్వాదులను వధించుచుండలేదా ? వారికి స్వర్గలోకసుఖము కలుగుచుండలేదా ?

ఉ॥ మీరు చెప్పినట్లు యజ్ఞములకు ఫలము స్వర్గసుఖమేకదా? స్వర్గాధిపతియగు ఇంద్రుడే పలుమారులు పదభ్రష్టుడయ్యెనని పురాణములయందే విందుముగదా ? సురపతికే నిలుకడలేనప్పుడు సురలోకసుఖ మెందుకుఁ బనికిరాగలదు. ఇంక నచ్చటి సుఖమేమి ? రంభాసంభోగాదులే గదా ! అవి

---

* (Mr. Christian) If vegetarianism it established where are we to go for leather and what are we to do for cloths to the sick.

Mr, Christian need not alarm himself about the dislocotion of the boot trade the harness trade and a hundred others. Vegetarian boots vegetarian soaps and vegetarian candles are now in the market fortunately. " Mankind is not so helpless " so un nventive so literally " hide bound " as to let its progress be depend on skins bones and guts. (.........) KeshavLal, B. A.)

యను తుచ్ఛసుఖములని తత్త్వవాక్యములచే విశదమగు
చున్నది. అట్లైనను బ్రహ్మఋషులు యజ్ఞములను మెచ్చి
యుండలేదు. ప్రాచీనబర్హీ-యను రాజు తానుచేసిన
అపరిమిత యజ్ఞములయందలి పశువధను గురించి నారదుల
వడిగి యమ్మహానీయుని కటాక్షముచే లభించిన దివ్యదృష్టి
తో జూడగా, తనచే వధింపబడ్డిన పశ్వాదులు భయంకర
రూపములు దరించి చూపాలెంబోనువరాగా మిక్కిలి భయ
పడి ఏడ్చుచు కేకలువేయుచు నారదుల మనుగుపడగా నతి
డజ్ఞానిని వారించి యజ్ఞముల ల్పఫలదాయకములని బోధి
చెను. శ్రీకృష్ణభగవానుడు భగవద్గీతయందు "యజ్ఞానా
జపయజ్ఞోస్మి" అనగా యజ్ఞములలో 'జప' యజ్ఞమ
శ్రేష్టమని తన యంతరంగ భక్తుండగు పార్థునకుపదేశి
చెను; జపయజ్ఞమొక్కటే నిరుపాధికమైనది. దానికి ద్ర
వ్యమక్కరలేదు. ఎవరి సహాయమును అక్కరలేదు *

ప్ర౹౹ పంచయజ్ఞములనగా నేమి ?

---

1. పురాణాక్త ... ఉచితమా అనుచితమా ?
2. అర్థము చెప్పవచ్చునా చెప్పకూడదా ?
3. అంగహీనులకు దప్పు ఇతరులకు గాన మియ్యవచ్చునా కూడదా? ...
మా మిత్రులగు ...ప్పగారు ...సింహయ మూడుప్రశ్నలను వ్రాసియు
విపులమైన జవాబు వీలయినప్పుడు ముద్రింపబడును.

* మనుస్మృతి మొదలగునవి యు జపయజ్ఞమునే విశేషించి చెప్పుచున్నవి.

The mahabharata says the Japa is said to be the best of dharmas and also Japa begins with non-injury to beings.
సర్వసమ్మతమైనది జపము.

బ్రహ్మయజ్ఞమనగా జపము; దేవయజ్ఞమనగా దేవపూజ; పితృయజ్ఞమనగా పితృవులనుగురించిన శ్రాద్ధాదులు (సేవలు) మనుష్య యజ్ఞమనగా అతిథులను అభ్యాగతులను పూజించుట; భూతయజ్ఞమనగా (బీద) జంతువులను సంరక్షించుట అంతేగాని మనుష్యయజ్ఞమనగా, మనుష్యులను సత్కరించుట యనియు, భూతయజ్ఞమనగా జంతువులను బలియిచ్చుటనియు అపార్థము చేయరాదు.

ఇందుకు ప్రమాణమేమి ?

ఎన్నియో ప్రమాణములు గలవు—"ఇంద్రియాణి హయా నాహుః" అని కఠోపనిషద్వాఖ్యము. అనగా (ఆత్మయను రథికునకు) ఇంద్రియములు గుఱ్ఱములు; అట్లు మదించియుండు ఇంద్రియములను జయించి స్వాధీనపరచుకొని యుక్తమార్గమున నడపుటే అశ్వమేధయజ్ఞము. మరియును;

"రాష్ట్రంవా అశ్వమేధః ||
అన్నగ్ంహిగాః ||
అగ్నిర్వాఅశ్వః ||
ఆజ్యంమేధః ||" (శతపథ బ్రాహ్మణ వచనములు)

అనగా రాజు రాష్ట్రమును న్యాయముగా పాలించుట, అథవా అగ్నిని నేయి వేల్చుట అశ్వమేధమనియు, అన్నము, భూమి, ఇంద్రియములు మొదలగు వానిని పవిత్రముగా నుంచుట (రక్షించుట)గోమేధమనియు, శ్రుతి సహిత మీయర్థమునే బోధించుచున్నది.

యజ = దేవపూజాసంగతికరణ దానేషు అను వ్యాఖ్యానము ననుసరించి యజ్ఞమనగా భగవదుపాసనయు, విద్వత్సన్మానము సత్సంగమును [illegible] దానము — వైదిక ఋషులు [illegible] రూపకాలంకారముగా చెప్పిన కొన్ని భాగములు పురాణములందు [illegible] కే నిజమైన కథలుగా చెప్పఁబడినవనుటకు [illegible].

ప్ర|| దేహపుష్టికి మాంసమునుతినుట మంచిదికాదా ?

ఉ|| ఏమాత్రమును మంచిదికాదు. ధాన్యాహారులు మాంసాహారులకంటె బలిష్ఠులుగా నున్నారు. ప్రత్యక్షమునకు ప్రమాణమేల ! రష్యా, జపాన్ యుద్ధములో మాంసాహారులగు రష్యనులను [illegible], ధాన్యభక్షకులగు జపాన్ వారు [illegible] ఓడించుట మనము వినుచుంటిమి కదా ! [illegible] మాంసాహారమునందేమి యుత్కృష్టతగలదు? [illegible] బంధ్లను సయితము [illegible] బలముగల అభినవ భీమసేనుడనం గు శ్రీ. [illegible] రామమూర్తిగారను నీరుడు మాంసము దినుటలేదని వినుచున్నాము. మాంసమునందేమి విశేషము

ప్ర|| [illegible] దినుచుండలేదా ?

ఉ|| అవి [illegible] జంతువులు. వాటికిని మనకు భేదము గలదు. [illegible] వాటికని సామ్యము పోల్చరాదు

ప్ర|| [illegible] గరుడపక్షిని న [illegible] పూజించుచుండువారముకదా ! అవి మనము దినుచుండలేదా ?

ఉ|| " ప్రతిమా స్వల్పబుద్ధీనాం సర్వత్రవిదితాత్మనాం " అని

“ అజ్ఞానాంభావనార్థాయ ప్రతిమాఃపరికల్పితాః ” యని మేధావులగు ఆర్యులు అల్పజ్ఞుల చిత్తమీశ్వరాయత్తముగుట దుస్సాధ్యమని యెంచి జ్ఞాపక సూచనార్థమై విగ్రహములనేర్పరచిరి. ఒకవిధమున నది యుక్తమేయగును. అటులనే ఈశ్వరభావమునకుపకరించే నన్నియు సత్కార్యయోగ్యములని మహనీయులు కొందరు వచించిరి. అంతేకాని అవియే ఈశ్వరుడను నభిప్రాయము కాదు.

ప్ర॥ విగ్రహార్చన కూడదా !

ఉ॥ అవశ్యకముగా చేయవలెను ; అది భగవన్మహిమా సూచకము ; జ్ఞానులకది నిర్బంధ కర్తవ్యము కాదు. ఐచ్ఛికము*

ప్ర॥ భగవంతుని వాహనమగుటవలన గరుడపక్షియు, నతనికి పాన్పగుటవలన నాగసర్పములును పూజ్యములయ్యెను కావున వాట్లను పూజింపవలెను.

ఉ॥ భలా ! ఇదిమంచి సిద్ధాంతము ; వాహనముగను పాన్పగను నుండినందున నవి పూజ్యములయ్యెను—, భగవంతునికి వాహనముగానుండు ధర్మదేవతాస్వరూపమగు వృషభములచే చాకిరి చేయించుటేల? మరియును మత్స్య, కూర్మ, వరాహాది భగవంతుని యవతార విశేషములను వ్రాసియుండు నిర్జీవప్రతిమలకు ధూపదీపనైవేద్యాదులనిచ్చి యర్చింపుచు,

* ఈ యర్థమునే ! బ్రహ్మీభూతులైన ; శ్రీజగద్గురు సచ్చిదానంద శివాభినవ నృసింహభారతీస్వాములవారు హరాసూరునను విచ్చేసియుండినప్పుడు, జ్ఞానవిషయమై యుపన్యసింపుచు, తన్మధ్య “ ఈ విగ్రహార్చనతో మాకేమి ; రొక్కుడైన నొక చెట్టుక్రిందనుండిన చాలును ; కాని, ఆదిశంకరుల ఆజ్ఞానుసారము విశ్వాసులని లోకుల ఉజ్జీవనార్థమై వీటినన్నిటిని వహింపవలసియున్నది ” అని వచించియుండిరి.

నెఱుఁగక విన్నతోడనే పండ్లు పటపట కొఱికెదరే మహామతులకది పట్టుటరుదు.

వి॥ సులభముగా బోధపడునట్టి యొక దృష్టాంతము జూపెట్టుడు.

ఉ॥ సావధానముగా వినుఁడు ; సతీధర్మమున ;—

శ్లో॥ కార్యేషుదాసీ । కరణేషుమంత్రీ ॥
రూపేచలక్ష్మీః । క్షమయాధరిత్రీ ॥
భోజ్యేషుమాతా । శయనేతువేశ్యా ॥
షడ్ధర్మయుక్తా । కులధర్మపత్నీ ॥

ఇంటి పనులయందు దాసివలె, అనగా భర్తయందు వినయ విధేయతలు కలిగి యుండవలెననుటే గాని నిజముగా దాసి కాదు ; దాసిని సంతకుబోయి సరుకులు తెమ్మనునట్లును పరుల సేవాదులకు నియమించునట్లును, కులస్త్రీలను పంపుదు గదా? (అట్లే యితరములు) భోజ్యేషుమాతా భోజనవిషయమున తల్లివలెనుండవలెను. అనగా తల్లికిగల ప్రేమవంటి ప్రేమగలిగి యుండవలెను (వలయుపదార్థములను వడ్డించుటమొదలగు పోషణము) అంతేగాని నిజముగా తల్లి కాదు ; భార్యను భోజనసమయమున అమ్మాయని పిలుచుటయు, నీకేమి కావలెను కొడుకాయని భార్య భర్తను పిలుచుటయు ధర్మవిరుద్ధము కదా? మరి యట్లనుటకేమి క్రియాపాదదృష్టాంతము; ప్రేమతో వలయు పోషణముచేయుట తప్ప వేరు కాదు. ఇది రూపకాలంకారమే కాని, వారిర్వురకు భార్యాభర్తల స్వాభావికానురాగమే గలిగియుందురు ; భార్యాభర్తల యనురాగము వేరు ; మాతాపుత్రుల ప్రీతివేరు ; భార్యాభర్తలది

స్నేహ భావమును, మాతాపిత్రాదులందు గురుశిష్య భావము. ఇప్పగిది భావింపవలెనేగాని [illegible] అలంకారములు నిజములని కార్యములుగాను భావింపరాదు ; అట్లు కార్యములందును భావింపుటకు యుక్తి వేదము:——ఎట్లనగా సద్గురువులగు శ్రీ శివానందయోగీశ్వరులు విద్యార్థులను నిరూపించిన కథయొకటిప్పుడే జ్ఞప్తికి వచ్చినది.

పూర్వ మొకప్పుడొక గ్రామమునందు సభ్యుడగు నొక గృహస్థుడుండెను. అతడతిథి సత్కారమునందు పాత్రాపాత్రతలు గణింపనివాడు. ఒకనాడాతని యింటికొక మార్గస్థుడగు అతిథి వచ్చెను. గృహస్థు మిక్కిలి సంతోషముగ లేచి ఎదురేగి యాసనమునకు గూర్చుండ నియోగించి, శీఘ్రముగా వంటచేయించి స్నానానంతరమున విస్తళ్ళవద్ద కూర్చుని [illegible] భోజనము, మిక్కిలి భక్తితో నతిథికుపచారములు చేసి మఱల స్వామీ ! సావకాశముగా భుజింపుడు ; ఇది మీ యిల్లే యన్యథా భావింపకుడు, సంకోచమేమాత్రమును వలదు ; అని ప్రార్థించుచుండగా అవివేకియైన అతిథి ఇది మాయిల్లే! అని [illegible] ఉద్ధరిణితో కుడిచేత నీళ్లు వేసుకొనుచు "ఇదం గృహస్య ఆజ్ఞానుసారేణ గృహదానం శ్రీమహావిష్ణు ప్రీత్యర్థం [illegible] సంప్రదదేన మమ" అని తన చేతియందున్న నీటి నర్ఘ్యమువిడిచి, [illegible] యింటిని రిపేరు చేయింప నారంభింపగా, గృహస్థుడతని మాటలకు ఆశ్చర్యపడి, కూతలధికమై [illegible] సురా శాప శాచగ్రస్తుమన అవివేకులగు నాయనలకు బుద్ధిచెప్పి పంపిరట; కావు

ఉపచారార్థమో రూపకాలంకారార్థమో చెప్పఁబడు విష యములను నిజములని నమ్మరాదు. అట్లే యజ్ఞవిచార మును సమన్వయము చేసుకొనవలెనేగాని అన్యథా భావిం పరాదు.

క|| వాజిమేధంబుకంటెనుబూజనీయ ||
కర్తమందరుమాంసభక్షణమువిడుపు ||
వినుముచంపుటయునుచంపబనుచుటయును ||
కల్మషంబులకెల్లనగ్గలముబధిప || (భార, అనుశాస)

అని యజ్ఞములకంటె మాంసమును దినకుండుటయే శ్రేష్ఠ మని భీష్ముల వచనము. కావున నెన్నివిధముల జూచినను మాంసభక్షణము మిక్కిలి హేయమైనది.

ప్ర|| మదిరాపానమో ?

ఉ|| అది యంతకంటె నీచము.

ప్ర|| శ్రీ సీతాదేవి గంగాప్రార్థన జేయునపుడు తాననేక సురా భాండములతో గంగనర్చించునట్లు చెప్పియున్నదిగదా ?

ఉ|| అదే రామాయణమునందే పరమ ధర్మాత్ముడగు భరతుడు కౌసల్యాదేవి నూరార్చు సందర్భమున శ్రీరాముని యరణ్య వాసవిషయము తనకు తెలియదనియు, అట్లొకవేళ తానే మైన నావిషయమున జోక్యము కలిగియుండునేని మహాపా తకులు జెందెడి దుర్గతిఁ జెందునట్లును ప్రతిజ్ఞజేయుచు తన్మ ధ్యమున:—

ఆ|| కల్లులక్కయుప్పుగరళంబులోహంబు ||
పలలమమ్మెపోష్యవర్గములను ||

భోజనం వా సి గతికి భోజ్యము శ్రీరామ ||

జానకి గుణ కొలుగు కలుగు బుద్ధి ||

(శ్రీ, వాల్మీకి రామాయణము అయోధ్యాకాండము)

అనగా కల్లు, ఉల్లి, ఉప్పు, విషము, లోహము, మాంసము లమ్ము బంగారులను పోషించువారు మిక్కిలి పాతకు లని చెప్పబడెను; ఇందేది ముఖ్యము, ఏది అముఖ్యము.

వా|| ఉప్పు అనగా అన్నిటిలో చేరియున్నగా నుండును గాని ఇప్పుడు మాసములవలెనే ముఖ్యముగాను — లేని యెడల ప్రమాదమే గలదు.

ఉ|| సరి ! సీత చెప్పిన కల్లు నేటి కాలమందున్నది; ఇప్పుడుండు కల్లు కాదు. ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ ధ్రువా స్మృతిః అని సాత్త్వికాహారములను గ్రహించవలెనని చెప్పుచున్నవి. సాత్త్వికాహారములనే గ్రహించవలెనని భగవద్గీతాది పరమ ప్రమాణములు బోధించుచున్నవి. కావున మాంసభక్షణ మదిరాపానములు నిషిద్ధములుగా నిర్ణయింపదగినవి;—

శ్లో|| ఆయుస్సత్త్వబలారోగ్య సుఖప్రీతివివర్ధనాః |
రస్యాస్స్నిగ్ధాః స్థిరాహృద్యా ఆహారాస్సాత్త్వికప్రియాః ||
(భగవద్గీత

ఆయువు, సత్త్వ, బలారోగ్య, సుఖానంద వివర్ధనములగు రసవంతములు, స్నిగ్ధములు గనుండు సాత్త్వికాహారములనే గ్రహింపవలెను. "ఉచ్ఛిష్టమపి చామేధ్యం భోజనం తామసప్రియం || భగవద్గీత" మొదలగునవి మొదలగు అమేధ్య పదార్థములు తామసాహారములు. భగవద్గీతకంటె పరమ ప్రమాణము వేరొండు గలదా? కావున అవివేకుల మాటలు

సదాచారపరాయణులు ఉచ్ఛిష్టగణపతి యని, అమేధ్యదేవతయని యెంగిలి మొదలగు నశుద్ధపదార్థ సేవన చేసిన యడల ఉభయభ్రష్టులగుట నిజము ; ఎంగిలి తినువారిని రక్షించుటకై యొక గణపతి యెక్కడను లేడు ; వామమార్గులకు కల్పనలువిని మోసపోవుట మిక్కిలి శోచనీయము.

ఇట్లు చెప్పినదంతయుఁ గ్రహించి మా మిత్రులలో నలుగుర ప్పుడే కర్పూరహారతి చేతబుచ్చుకొని మాంసాహార మును నాడే విడిచి ఇఁక నెన్నటికిని దాని జోలికి పోవుట లేదని ప్రమాణములు చేసి ఇప్పటికిని అట్లే నడచుచు వారనేకులకు బోధించుచున్నారు. ఇది కదా జీవకారుణ్యము.

పరమ ధర్మాత్ముండగు భీష్ముఁడు, పశుయజ్ఞము జీవహింసారూపకమైనదనుటను గురించి మేధావియను బ్రాహ్మణ కుమారుడు తండ్రి కెఱింగించిన విధానమును ధర్మజున కెఱింగించెను. యజ్ఞములు చేయవలసినది ముఖ్యధర్మమని హితంబెఱింగించిన తండ్రితో మేధావియిట్లనియె ;—

కం॥ వినుపశుయజ్ఞము హింసన
మనంతఫలదంబుగాద, హంకృతిసహితం ।
బనఘా వాఙ్మనసమయం
బనుయాగంబిచ్చున వ్యయానందంబుల్ ॥

(శ్రీ మహాభారత శాంతిపర్వము)

అ॥ పశు యజ్ఞము హింసాకరంబైనది ; అహంకార సహితంబైనది ; వాఙ్మనస్సహితంబగు ఆత్మ యజ్ఞము ; అవ్యయానంద మిచ్చునని యభిప్రాయము పుత్రుని యుక్తియుక్తములైన వాక్యము

లందు పరమాదరముగలవాడై యా విప్రుడాత్మయజ్ఞముగావించి తరించెను. దీనినే విజ్ఞానసంపన్నుఁడైన వేమనయోగి ;—

ఆ॥ వె॥ కుక్కనుతినువాడు గురులింగజంగంబు ।
పందినిదినువాడు పరమయోగి ॥
ఏనుగదినువాడు ఎంతసుజ్ఞానియో ॥
విశ్వదాభిరామ వినరవేమ ॥

అ॥ కుక్కయనగా (తనయందుగల) కోపము ; పందియనగా మూఢత ; ఏనుగనగా మదము ; ఈ మూటిని జయించినవాడు యోగిపుంగవుడని యభిప్రాయము.

గోమాంసభక్షణ, సురాపాన శబ్దార్థవిచారము.

యోగాభ్యాసము చేయువారు గోమాంసభక్షణ సురాపానములఁ జేయుటవలన యోగసాధనమగునని కొందరు వచింతురు దానిని నమ్మి యనేకులు యోగమునకు అభక్ష్య భక్షణా పేయ పానములే ముఖ్యసాధనములని భ్రమించి తత్సేవనఁ జేయుటచే నుభయ భ్రష్టులై రెంటికిఁ జెడిన 'రేవణ' లగుచున్నారు. ఇది మిక్కిలి శోచనీయము. దీనిఁగురించి యోగశాస్త్రమునందీరీతిగా వ్రాయబడినది.

శ్లో॥ గోశబ్దేనోదితా జిహ్వా । తత్ప్రవేశో హి తాలుని ॥
గోమాంసభక్షణం తత్తు । మహాపాతకనాశనమ్ ॥

అ॥ గో అనగా నాలుక, నాలుకను చిరునాలుకపై భాగము అనగా అంగిలి ద్వారమునందు ప్రవేశపెట్టుట ; గోమాంస భక్షణము అది పాపనాశనము జేయునదిగా నున్నది.

శ్లో॥ జిహ్వాగ్రప్రవేశసంభూత వహ్నినోత్పాదితః ఖలు ।
చన్ద్రాత్స్రవతియస్సారః సస్యాదమరవారుణీ ॥

తా॥ అట్లు నాలుకను అంగిలియందు ప్రవేశబెట్టుట వలన కలుగు ఉష్ణము (అగ్ని) చేత (భ్రూస్థానము యెడమప్రక్క నుండు) చంద్ర (స్వర) స్థానమువద్దనుండి స్రవించునట్టి రసము అమరవారుణి (సుర) యనంబడును. అట్టి 'సుర' ను పానముచేయువారికి సోమపాన ఫలమును, యోగసిద్ధియు లభించునని యోగశాస్త్రములు చాటుచున్నవి*

యుక్తాయుక్తము లిట్టివని తెలిసిన వెంటనే దురభ్యాసములను విడనాడువారు భగవత్ప్రీతికిఁ బాత్రులగుదురు. అట్లుగాక తా మాచరించుచుండు విషయము దోషయుక్తమైనదని తెలిసియు దానినే సాధింపఁ బూనువారు వింతమనుజులు ; వారి కఠిణచిత్తమును ద్రిప్పుట మిక్కిలి కష్టసాధ్యము.†

---

* [illegible] తొలంగుట కిష్టములేక ; కొందరు ; ధాన్యములు, శాఖములు, సయితము ప్రాణవంతములేయనియు వాటిని తినుట సయితము ; పాపహేతుకముకాదాయనియు, వితండవాదము చేయుచున్నారు. ధాన్య, శాఖములయందు ప్రాణివధయేమాత్రమును గానరాదు. ధాన్యములు నొక పాత్రయందు వైచి యేండ్లకొలది మూసిపెట్టియుండినను నవి చెడవు ; శాఖములు సయితము కొంతకాలమువరకును చెడవు ; మాంసమునకై వధించెడి జంతువులనట్లు గోతులలో పాతిపెట్టినఁ బ్రతుకగలవా ? కావుననే ; ధాన్యాదులు నిర్జీవశాఖలో జేరినవని ; పెద్దలు నిర్ధరించి సాత్వికాహారవర్గములో జేర్చిరి.

† ఆవుపాలు త్రాగవచ్చునా అది రక్తముకాదా యనికొందరు పలుమారు వాదించుటగలదు ;—ఆవుపాలు రక్తముకాజాలదు. బురదలో తామరపువ్వు బుట్టుచున్నది, పుష్పమును శిరంబునే ధరింతురేకాని బురదను తలకు బూసుకొనరు, పద్మమునకు జన్మస్థానమైన పంకమసహ్యపదార్థమేకాని, పద్మమసహ్యమైనదికాదు. అట్లే గోక్షీ

ఆ॥ వె॥ పరగ రాతిగుండు బగులగొట్టగవచ్చు ॥
కొండలన్ని పిండిగొట్టవచ్చు ॥
కఠిన చిత్తుమనసు కరగింపగారాదు ॥
విశ్వదాభిరామ వినర వేమ ॥

అని మహాజ్ఞాని వేమనగారు వచించిరి.

గనుక శ్రేష్ఠమైన దేశాని తన్మాంసాదులు వ్యసనము లేయగును. బురద జోలికిబో వుండిన, పక్షపుప్పములకే కేవలము దొరకును. స్త్రీల స్తనములందు శిశువులకనుకూలించు పానమున్నది, దానితో తృప్తిజెందక స్తనములనే గోసి బిడ్డలకు దినిపించుట [illegible], — అగ [illegible] — మాంసభక్షణము చేయువారు జంతువులను హింసించుటేకాని, క్షీరపానము చేయువారు జంతుహింస చేయనక్కరలేదు. గోవుల సంతో దక్కగా పోషించిన నంత సంతోషముతోనే పాలిచ్చును గొప్ప శాస్త్రవేత్తలు [illegible] నొక్కిచెప్పుచున్నారు.

[illegible] ఆవులుగల [illegible] కాపువాడు సమయమునను రాత్రి వేళను పాలు పితుకునప్పుడు హార్మోనియమునుగాని బ్యాండునుగాని తెప్పించి మనోహరమైన రాగములను పాడించునట. ఈ సంగీతమువలన గలిగిన ఆనందముచేత ఆవులు మును పిచ్చు పాలకంటె ½ సంగతి (లేక రూపాయికి 0-6-4) లు ఎక్కువ పాలిచ్చుచున్నవి. ఇంగ్లాండు [illegible] పెద్ద కాపు సమయమునే ఆవులకును [illegible] పండ్లను కుంచెలతో తోముదురు, పండ్లు తోమబడినప్పుడు చక్కగా [illegible] చేయుచుండి, వానిపైన ఉన్న [illegible] గప్పించును. ఇందువలన దోమలు గాని [illegible] గాని [illegible] కుట్టకుండుటవలన పశువులెక్కువ ఆరోగ్యమును కల్గి పాలనిచ్చుచు ఎక్కువ కాలము జీవించుచున్నవి.”

(ఆ. 15-6-1912.)

శ్లో॥ [illegible] ॥
[illegible] ॥
[illegible] ॥
[illegible] ॥

(శ్రీమహాభారతము.)

లోకసంగ్రహ ధర్మమునందు సంయుతము, గొప్పవారిని గౌరవముతోను, దీనులను దయతోను, సములను స్నేహముతోను జూడవలెనని చెప్పబడినది. పారమార్థిక సంగ్రహమందన్నియు నాత్మతుల్యముగా (జూడవలసినది) ధర్మము.

కావున కృష్యాది మహోపయోగ కార్యములకు పకరించెడి సాధు జంతువులను భక్షించుట మానవులకు తగదు. పులి మొదలగు ఘాతక జంతువులుగదా ? అట్టి కార్యములు చేయుచున్నవి.

రాజయోగము, దృశ్యాదృశ్య వివేకము.

కొంత ధనముచేకూడినంతనే కొందరు " ఈశ్వరోహమహం భోగి " యనునట్లు తమకంటేనధిక ధనవంతులెవ్వరును లేరను తలం పుతో కేవల ధనార్జనమే ముఖ్యమనియు, యేమర్వ్య త్రియందు సంపాదించినను ధనము గలిగియుండుటే రాజయోగమనియు, ఇది ద్వైతప్రపంచమగుట వలన ధనార్జనము కొఱకబద్ధము చెప్పక తీరదనియు, దృశ్యప్రపంచ సౌకర్యములకంటే నన్యమేదియును గానరాదనియు* నహోరాత్రములందెప్పుడును నైహికకార్యములందే కాలము గడపుచుండుట మిక్కిలి విచారకరము. దృశ్యప్రపంచము ద్వైతమట ; ఈ ప్రపంచము ద్వైతమా ? అద్వైతమా ? లేక విశిష్టాద్వైతమా ? ఇదేమి విచిత్రము.— " బ్రహ్మసత్యంజగన్మిథ్యా " యనగా జగత్తేలేదని కొందరును, ప్రత్యక్షముగానుండు జగత్తు లేదనుటెట్లని కొందరును, బ్రహ్మకును జగతికిని సంబంధము లేదని కొందరును వాదింతురు. "యద్దృశ్యం తన్నశ్యం" అనగా గాన్పిం

---

* There are minds perfectly satisfied with things as they appear and quite incapable of apprehending anything except what is visible and tangible —— (Max. Muller.)

దృశ్య పదార్థములతోడనే దృప్తినందు బుద్ధులుకలవు. ఇంద్రియగోచరముకానివెల్లను, బుద్ధులకు గ్రాహ్యముకాజాలవు అని జర్మనీదేశపండితాగ్రేసరుఁడగు మాక్సుమూలరు దొరగారు వ్రాయించినారు.

[illegible] నశించుపోవునని యొకసిద్ధాంతము (1) బైబిలులో [illegible] సిద్ధాంతము గానవచ్చుచున్నది. 'బ్రహ్మసత్యం జగన్మిథ్య' యనగా [illegible] జగత్తు తుదకొకానొకనాడు నశించుననియు, అందుచేతనే మిథ్య యని పూర్వులు వాడినారనియు, గ్రహింపవలెను. ఉత్పత్తికాలమున ప్రకృతి పురుషులను ద్వైసంయోగము గలుగు కావున ద్వైతమనియు సంయోగ మధ్యకాలము స్థితి [illegible] పరిణామము కావున విశిష్టాద్వైతము, [illegible] అద్వైతమనియు [illegible] పదార్థములు గూడక మూడవది [illegible] ద్వైతమున్నదనుట నిజము* ఏర్పడిన పదార్థ మె

(1) The things which are seen are temporal ; but the things whic[h] are not seen are eternal. (Bible,)

శ్లో॥ [illegible] ॥
[illegible] ॥
[illegible] ॥
[illegible] ॥ (భగవద్గీత, అ. ౨.)

" ([illegible]) [illegible] ప్రారంభమునందు కనబడనివానినుండి [illegible] ([illegible]) రాత్రి ప్రారంభమ[illegible] ([illegible]) [illegible] గుచున్నవి. కా[illegible] కలదని గ్రహింపవలెన[illegible]

* [illegible] " [illegible] తేభావో నాభ[illegible] " [illegible] " అని [illegible] ? [illegible] ? యనగా,—[illegible] నైన భగవ[illegible] [illegible] యుక్తము.

క్కటివలనను, అన్యపదార్థ సమ్మేళనము వలనను, స్థితిగతుల ననుస రించి పరిణామక్రమ మేర్పడుటవలన విశిష్టాద్వైతమును, కాలక్రమ మున పదార్థములు నశించి యొక్కటిగా నగుటవలన అద్వైతమును, ఇట్లు మూడువిధములును నుండినఁగాని సృష్టిక్రమము జరుగదు(1) అలీక, ప్రాతిభాసిక, వ్యావహారిక, పారమార్థికాది దశాభేదములం దొక్క. పారమార్థికదశయందు మాత్రమే జీవేశ్వరసంబంధము చెప్పఁబడినదిగాని, తినిత్రాగి పొరలుచుండు ప్రాతిభాసిక వ్యావహా రిక దశలయందు సయితము దేహవిశిష్టులైయున్న జీవులందరును బ్రహ్మలని విఱ్ఱవీగుచుండుట యవివేకము.

జీవుడాభ్రమముడిగి నిజగురుదేవుడైతివి చూడరా ? చావు పుట్టుక లేని చిత్కళాభావుడై యున్నావురా ? (అభక్ష్యభక్షణా పేయ పానములచే నోడలెఱుఁగక) నిట్టి పదములను స్వేచ్ఛగా పాడుచుండు భంగిపత్ర వేదాంతులే నాటికిని యద్వైతులు కాజాలరు. శుద్ధా ద్వైతమునకును వీరికిని చాలాదూరము. ఇట్టియ శాస్త్రీయవేదాంతు లు ప్రబలుటచేతనే పరిశుద్ధమైన యద్వైతము మరుగుపడి యున్నది. వ్యక్త, వ్యక్తావ్యక్త, అవ్యక్తములను స్థితుల నెఱిఁగినవారు ద్వైతా, విశిష్టాద్వైత,అద్వైత ములను గురించిన సమదృష్టి కలిగి యుందురు.

ద్వైతప్రపంచమను వారును, కొంత ధనముకలిగి యుండుటే

---

(1) The current idea that God created the world out of nothing can strictly speaking mean nothing else than that nothing can ever exist by the side of God. (Maxmuller.)

శూన్యమునుండి భగవంతుడు ప్రపంచమును బుట్టించెననగా, భగవంతునికంటే ముగా నేదియునుండజాలదని యభిప్రాయము. "పురుష ప్రకృతి విధమునఁ జగతి" యని విజ్ఞాన విశారదులయనుభవము.

రాజయోగమనుకొను వారును, అదృశ్యముల సంభవములను వారు
ను, కొంతనిదానించి యోచింపలేని వారికది విశదముకాక మా
నను కావున, ద్వైతప్రపంచమనియు, అబద్ధముచెప్పక ధనము లభిం
పదనియు, కేవల ధనమే రాజయోగమనుటయు అదృశ్యమ సంభ
మనుటయు పొరబాటు. సత్యముగ ధనముగడించుచుండు కోటీశ్వ
రులెందరో గలరు. హఠయోగాదులకంటె జ్ఞానయోగము శ్రేష్ఠమై
నది కావున దానికే రాజయోగమని పేరు. ధనమునకుఁగాదు; నిద
నించి చూచువారికి నిశ్చయముగ నెరుక బడును.

శ్రీ. శ్రీ. శ్రీ.

నిమ్నజాత్యుద్ధరణము.

నిమ్నజాతులనగా మాలమాదిగ మొదలగు వారని యభిప్రా
యము. వారు పశుహింస చేయువారుగను, నిరంతర మద్యపా
నాసక్తులుగను, వివేకహీనులుగను నుండుటంబట్టి వారిని జూడగనే అ
న్యగ్రామముల వారు కొంతదూరముగ తొలగిపోవుటయు లేక వారినే తొ
లగిపొమ్మనుటయు వాడుకగా నున్నది. ఇట్లు దుష్కర్మరతుల
వారింగాంచినప్పుడు కొంతదూరముగా నుండవలసినది యుక్తమై
నను వారిని మిక్కిలి నిరసనయుతో జూచుట మాత్రము శోచనీయ
వారికి నీతిబోధించి వారాచరించుచుండు దురాచారములను తొల
గించినయెడల వారును పాపభీతి గలవారై వర్తింతురు. అందువ
లన దేశమునకున్నతియు క్షేమమును కలుగును; స్థితిగతులనుగురి
ంచి యోచించునెడ వారియందును విద్యావినయ సంపన్నులు మ
హాస్థితియందే యున్నారు. తదుద్ధరణమును గురించి విద్వాంసులు
అనేకాభిప్రాయములు చెందియున్నను. సర్వసమ్మతముగా నుండు

యభిప్రాయ మీాక్రింద పొందుపరుపఁబడియున్నది. ముఖ్యముగా వారియెడ కనికరముకలిగి యుండుటయు వారి దురాచారములఁదొలగించి పాపభీతిగలవారినిఁగా జేసి వారినాదరించుటయు శ్రేయస్కరము.

"......... మహాశయులారా! ప్రకృతమున సంస్కారబీజము మొలకలెత్తి దాని శాఖలు దెసల నావరించుటలో 'నిమ్నజాత్యుద్ధరణము' అనగా నీచజాతులను న్నతస్థితికి దెచ్చుట యనునది యొకటిగానున్నది. లోకవృత్తమును సానుభవముగా విమర్శించినచో ప్రతివిషయమును ద్వివిధముగా వెలయుచున్నది. ప్రభువు, సేవకుడు, గురువు, శిష్యుడు, భర్త, భార్య, చెప్పెడువాడు, వినువాడు, ఎక్కువ, తక్కువ, ఇత్యాదిగానున్నది. అందఱును యజమానులే యయినచో సేవకులులేరు? సేవకులులేనిదే యజమానుడెట్లు గలుగును. అందఱుకును సుఖము ప్రధానమయిన విషయముగా నుండవలెను. అట్టి సుఖమే కోరుదుమేని నిమ్నోన్నతభేదము ముఖ్యముగా నుండి తీరవలెను. దీనికి పైనజెప్పినదే కారణము. సేవకులచే పరిచర్య చేయించుకొని యజమానుడు సుఖించుచున్నాడు. యజమానుని సేవింపి యాతనివలన జీవితమునుబొంది సేవకుడు సుఖించుచున్నాడు. పోనీ యుడు; ఈశ్వరుడు పక్షపాతిగాడు. ఒకనిని యజమానునిజేసి రెండవవానిని వాని సేవకునిగా జేయుట యాయనమతము గాదందము. సేవకులనందఱను ఉన్నతస్థితికి దెచ్చి యజమానులనే జేయుదము. మఱి వారికి సేవకులేరి? మొత్తము మీాద సేవకులును యజమానులును ఉన్నగాని సృష్టి నడువదుగదా భర్త కార్యభారమున బోయివచ్చునప్పటికిని భార్య వంటజేసి పెట్టెను. నేను జేయనేల నివే చేయుమని కూరుచుండు ననుకొ

అప్పుడు భర్తయగువాడును వంటజేసి భార్యకు పెట్టవలెనుగదా? లేక యిద్దరును స్వతంత్రులైనను ఎవరును వంటజేయక ఊరకకూర్చుండు రేని దప్పికచే నాకలిచే చత్తురు. కావున నిమ్నజాతిసేవకుల నున్నతస్థితికి దెచ్చిన తరువాత వారికి సేవకులు కావలసివత్తురు. అప్పుడును ఏదో నిమ్నశాఖయొకటి యేర్పడ కావలసియుండును గదా? అట్లయినచో నిక నిమ్నజాత్యుద్ధరణమను విషయమెట్లు చేకూరును? నిమ్నజాత్యుద్ధరణమనగా వాండ్రనందరిని యజమానులునుగా జేయుటకాదనియు సామాన్యముగా విద్యాబుద్ధులు కరపుట మాత్రమేయనియు గొందఱు చెప్పుచుందు రేమో! అది యెన్నటికిని పొసగదు విద్యాబుద్ధులు గరచినవారము మనపశువుల నేల గాచెదము? ఏరంగమున నుత్తరములు వ్రాసికొనియో జీవింపజూచెదము. అప్పుడు మనకవసరములగు కాయకష్టపు బనులను చేయుటకు పనివాండ్రు దొరకక మనమే ఆపనులను చేసికొనవలసి వచ్చును. ఏది! మనలో నొక్కరైనను నట్టిపనులు చేయగలవారున్నారేమో చెప్పుడు. బుద్ధిమతులగువారు మానవవ్యాపారము నిర్వహించవలసిన యగత్యమును గుర్తించవలెను. ఇట్లనుటచే యగ్రవర్ణములవారే సర్వశ్రేష్ఠులనియు నిమ్నజాతులవారు కేవలఁ గనిష్ఠులనియు వాండ్రెట్టి ద్రోహములకు నర్హులనియు నాయభిప్రాయము గాదు. వాండ్రకన నన్యముగా దలంచుటయు నాకు గన్పించుట లేదు. ఇంకను కులము చేసిన బంధములుగా నుండుట సిగ్గుసిగ్గు ఏవో భాగమో నిల్చియుండిన వారిని అగ్రజాతులవారమును వారే నానాదుష్ప్రచారములకు నిస్సహాయుల నున్నారు. కావున నిమ్నజాతులనుగూడ యథావకాశముగా నాదరించవలెనని నాయభిప్రాయము. నిమ్నజ యత్నమును నిర్ణయముగా జెప్పదగినవాండ్రు పాకీవాండ్రు. అ

కన్న నిమ్నజాతి మనుష్యలోకములో నొండొకటుండబోదు. ఓసోదరు లారా! వారినుద్ధరించుటకు ప్రయత్నించుతురా లేదా? మీరాయత్నము నుబట్టి తప్పకుండ వారినుద్ధరించి తీరవలెను. అట్లు [illegible] జనసంకులములయి స్థలసంకుచితములగుచు పట్టణములలో పాయఖా నాలు స్వయముగా పరిశుభ్రపరచుకొనవలసిన యవస్థ సంభవిల్లునే మోయని జడియుచున్నాను. దీని కేమిగతి? నిమ్నజాతులను మన యగ్రవర్ణములవారు జేయు నీచతను జూచి విచారము గలుగుచు న్నది. వారిని పైకి దెత్తుమనుటచే పయిపనులు కావున పాయఖానా బాగులను స్వయముగా జేసుకోవలసి వచ్చునేమో యను భీతియును గలుగుచున్నది. కావున బుద్ధిమంతులయిన సంస్కర్త [illegible] ఈకంటకము గమనించి మరియు నీవిషయమునకు ప్రయత్నింతురు గాక. ఇందు బ్రయత్నించువారు తాము తమకన్న తక్కువవారి చేత నెట్టి సేవకవృత్తియును జేయించుకొనకుండవలెను. లేనిచో స్వవచనవ్యాఘాతమగును.

ఇట్లు [illegible],

య. వెంకటరంగయ్య.

ఈవిలేఖకుని వ్రాతలో మేమనుమోదించుచు ఏకీభవించు చున్నారము. కాని వీరువ్రాసినట్లు [illegible] నెంచు నిమ్నజాతులవారు విద్యాస్వాతంత్ర్యాదులు లేనివారగుటచే స్వలాభపరాయణులయిన అగ్రవర్ణములవారివలన [illegible] నణగద్రొక్కబడుచుండుటచే నాలోచనను దీక్షటకన్యో [illegible] డు విద్యాస్వాతంత్ర్యము లోనగ జూడబడుచున్నది. [illegible] దేశము బాగుపడదని సంస్కర్తల యభిప్రాయము. [illegible] నన్నతస్థితికి దెచ్చినచో కార్యభారము [illegible] గుట నిశ్చయమే. ఎట్లయినను ఒకరిని కష్టపెట్టకుండుటయు

ను కలిగించునట్టియు సుశాస్త్ర గ్రంథములుగనుక నిమ్నజాతులవారి సుఖ స్వాతంత్ర్యములను భంగము కలుగకుండ వారిని యథావిధిని ప్రేమించి గౌరవించుచు వారియన్న గ్రంథములలోనే [illegible] జేసితిమని శాస్త్రప్రమాణము చూపుటగాని వారిని సూత్రపరచుటగాని లోపము కలుగదని నా యభిప్రాయము. వారిని గొప్ప విద్యాబుద్ధులు గల వారినిగాను జేసి దేశమాతృభక్తిని [illegible] మనవారు కొందఱందరు గాని మరి యెంతయు అత్యావశ్యకము కాదు దేశము నుద్ధరించుటకు జాతీయసంఘము స్థాపించియున్న వారందరు చాలరు. వారి దేశోద్ధరణకార్యములకు తోడ్పడునట్టి పనివారలుగా జేయుటకు నిమ్నజాతులవారు నవసరము యున్నారు! కావున వారి గ్రంథములను చాటించి [illegible] యు న్యాయస్థుడై [illegible] నీచముగా నణగద్రొక్కుట [illegible] (నీచముగా చూచుటయు [illegible]) [illegible] యజేయుచున్నారము. . . . .”

(మ.) వారికి [illegible] కలుగజేసి మంచిమార్గములను [illegible] గొప్పవారి లక్షణము. అందులకు అంగీకరించు గొప్ప విద్యావంతులు కావలెనని యభిప్రాయముకాదు. (అనుభవమును) చూపుటకాని గొప్పస్థితి [illegible] ఇతరనిమ్నాన్యత నివారణములను మీరేమి సంబంధించుకొందురు ?

పారాయణము.

(భగవద్భక్తులు, ధర్మోపదేశములు యిమిడియున్నవి)

మానవజన్మ [illegible] మహనీయు [illegible] పారాయణము చేయుటవలన పారమార్థిక మార్గాన్వేషణబుద్ధియ

నీతిమార్గమును పట్టునడును. ఆపై జ్ఞానము కలుగును ; పిదప ముక్తికలుగును. అనునీ యుద్దేశముతోనే ఆర్యులు పారాయణ మేర్పఱచిరి. వారి యుద్దేశమునకును ఇప్పటి పారాయణములకు కును మిక్కిలి వ్యత్యాసము కలిగియున్నది. పారాయణము పూజా గృహములయందే కాదనియు, అవి ప్రపంచమునకంతయు సంబంధి పడినవనియు జ్ఞప్తియందుంచుకొని యుండినయెడల పారాయణము చేయువారినడత చక్కబడుచుండునుగాని, పుస్తకము మూలకెక్కుట నేనది మరచిపోవుచున్నది. జనులాచరించెడి మహాకృత్యములకై రాజదండనలు తప్పవలెను. యుద్దేశముతో ననేకులును పారాయణము చేసిన యెడల (తాము) పరులను హింసించినను పాపము కలుగ దని కొందరును దలంచియున్నారే కాని సాత్త్వికబుద్ధితో పారాయణ ము చేయువారు మిక్కిలి అరుదుగా నున్నారు "పారాయణ ము చేయుటకన్న పరులను హింసింపకుండుట మేలు" అని నాయొక్క యభిప్రాయము. కల్పవృక్షము నాశ్రయించి [illegible] యవివేకముగదా ?

"సుమహితులారా ! మనలో చాలమంది భోజనసమయ మున మడిగట్టుకొని భగవద్గీతలు, సుందరకాండ ఇత్యాదులు పారా యణము చేయుచున్నారు. దీనియర్థమేమి ? మనవారు చెప్పిన పద్ధతినిబట్టి అట్లు పారాయణము చేసెడువారికి ఇహమున సమస్తమ యిన కోరికలును, పరమున మోక్షమును సిద్ధించునట. ఈమూఢ విశ్వాసమును బురస్కరించుకొని మనలోని యనేక మహాశయులు వచ్చియురాని పచ్చిబూతులతో భోజనసమయమునందే పదిశ్లోకము లతో చదివి తామే పరమపవిత్రులమనియు తమ కార్యములన్నియు నిక నిర్విఘ్నముగ నెరవేరుననియు నమ్ముచున్నారు. ఆనఘము

నానాకష్టపాతక కరణము కమ్మిన్చేసి రాజద్రవ్యము హరించి యది బట్టబయలుగు కారాగృహవాసము తప్పించబోవునప్పుడు తనకట్టి యుగపత్ను తప్పునట్లుగాను [illegible] పారాయణము చేయనొప్పెను. ఇట్టి యనేకులు తము [illegible] గలవారలనియో లేక తాము జేయు నపకృత్యములకు శిక్ష లేకుండ దాటవలెననియో మరియు నిట్టి [illegible] జేయుచుందురు. వారిని జూచి తన్మనలవారలును [illegible] భావించుచుం దురు. ఇది యంతయు నిట్టి మహాత్మ్య [illegible]. ఇట్లనుటచే నా గ్రంథములు మంచివి కావని, యని దనుపుటచే ఫలము లేదను [illegible] గేమో! బుద్ధి [illegible] సద్గ్రంథ పారాయ ణము [illegible] మనపూర్వులు [illegible]. అది సత్యముగా [illegible] గలుగును. వానిలోని యభిప్రాయములను [illegible] గ్రంథ రచనాచేప్పిన [illegible] శ్రేయము కలుగునని [illegible] యదియంతే [illegible] ధూర్తులన గ్రహించి [illegible] బయలు తాన [illegible] నా గ్రంథమ [illegible]! [illegible]! [illegible] ! నీ దేవత్వ! [illegible]! [illegible] నీ దేహము [illegible] దే నీ పట్టి వజ్రకాయము గదా ఇట్లనుచు [illegible] పారాయణముచేయ

వారందఱును ఇట్లే తమకుష్కార్యములు ఫలించుటకై చేయుచు
న్నారని మేము చెప్పుటలేదు కొందఱు అమాయకులు ఈపారా
యణచే తమ కోరికలు ఫలించుననియు పరమున ముక్తికలుగుననియు
కేవల సదుద్దేశముతోడనే చేయువారనేకులు గలరు. కాని, అం
తమాత్రముచే వారియుద్దేశమును నిష్ఫలమయినదేయని మనవిచే
యుచున్నారము. ఏమనగా నెవరుచేసినిండు ఏయుద్దేశముతో
జేయనిండు. సద్గ్రంథపారాయణ యొక్కవిధి తద్భావమును గ్రహించి
యందువర్ణింపఁబడిన సద్ధర్మముల నవలంబించుట కొరకేర్పడబడి
నదిగాని పఠనమాత్రమునకుగాదు. తద్ధర్మముల ననుసరించుట లేదు
సరేగదా తదర్థమయినను తెలిసికొనలేనివారు మూఢమతులు.
అర్థము వేరు దేవుడెరుగును. అపశబ్దములయినను లేకుండ పఠిం
చిన జాలును. మొదటనుండియు భాషామయ గ్రంథపఠన మెట్టి
దియో కలనైనను జూడక తరువాత దురాశాప్రేరితులయి దానియువ
సరమురాగా నప్పుడు అయోమయమైన యూశ్లోకములు చదువబో
యిన నదియెట్లు వశమగును? అవి కొరుకరాని కొయ్యలు. ఒక
బ్రహ్మర్షి యూపచ్చిబూతులతో నాగ్రంథము పారాయణము
జేయుచు మాటిమాటికి నాచమనముజేసి తడియంగవస్త్రమున
చేతులనద్దుకొనుచు తాను పరమఋషినని కొనుచుండును. చుట్టు
గూరుచున్న వెంగలుబాతని సిస్టాచారసంపత్తికి మురియుచు తలలా
డించుచుందురు. వహోవ్వా! ఈవిషయమంతయు దెలిసినవాడె
వ్వడేని యచ్చట గూరుచుండెనేని వానికిమాత్ర ముంతకంటె పరిహా
సనమయముండదు. ఓజనులారా! నూరుడుపన్యాసములు వ్రాయు
టకన్న నొక యుపమానమును జూపినచో నది స్పష్టముగా నర్థమ

గును గనుక నాసునకొక్క యుపమాన మిచ్చుచున్నారము, శ్రద్ధతో గమనింపుడు.

వైద్యగ్రంథమగు చింతామణి యున్నదిగదా. అది చదివినచో సమస్తరోగములును నివారణమగునని నమ్ముదుము. కాని, అది చదివినమాత్రముననే రోగము నశించునని దాని యర్థము కాదు. అది చదివి దానియర్థమును గ్రహించి అందుచెప్పిన యోగవిధులను క్రియారూపమున చేసినప్పుడు యప్పుడు మనరోగము కుదురును. లేనిచో నాల్గులక్షల వైద్యశాస్త్రము పఠించినను వట్టి దేగదా! అట్లే తొంబదితొమ్మిది భగవద్గీతలును పంచ్చశతకోటి రామాయణములును పఠనమాత్రమున నిష్ఫలము. చదువుట, యర్థమును గ్రహించుట, తద్విధుల ననుసరించుట ఈ కార్యత్రయముతో ఫలించదగిన విషయ మొక్క పఠనమాత్రమున నెట్లు కలుగును? ఒక మొసగాడు తన తలితండ్రులను వేంచిపెట్టి వారు తిన్నదియు లేకయుగూడ కాడక తాను భోజనసమయమున తన వస్త్రలాడి మృష్టాన్నమును వడ్డించి నాస్తికరామాయణ పారాయణముచేసి భుజించుచున్నాడు. రామాయణ పారాయణముయొక్క పరమార్థము మాతాపితృభక్తియేయని యాబ్రహ్మణు డెరుగడు. ఇంక వాని పారాయణము భిన్నముగాను దానివలన ఫలమేమి? కాబట్టి తుంపులుగ పట్టి పారాయణము నోరు నొప్పిచేటనియు దానియర్థమును తెలిసికొని యాగ్రంథ ధర్మముల ననుసరించినప్పుడే ఫలము గలదనియు తెలిసికొనవలెను. దీనికి వైద్య గ్రంథపఠనము దృష్టాంతరముగా జూపబడియున్నది" (సు)

ఒకవేళ కూటసాక్ష్యాదులచే శిక్షించి రాజదండనచే దష్షించు

కాని అది తమ పారాయణప్రభావమనియు భ్రాంగుచున్నను పరమున యనుకండన మాత్రము తప్పదు. గ్ర.

(శ్రీభాగవతము ౧ స్కంధము).

భగవన్నామములను వ్రాయుట.

కొందరు రామనామములను, కొందరు శివనామములను, మరికొందరు ఇతరనామములను ఇట్లే వారివారి యనుకూలము ననుసరించి ప్రతిదినమును శత సహస్ర సంఖ్యలుగా వ్రాయుచుందురు. మరికొందరు సదా భగవత్కీర్తనములను పాడుచుందురు. వేఱు కొందరు భగవద్విగ్రహములను అర్చింపుచుందురు.

ఇందేది శ్రేష్ఠము, ఏదియుక్తము అని విచారింపవలసినది ప్రస్తుత కర్తవ్యాంశము*ఏవిధముగానైన సత్కాలక్షేపము చేయవలసినది ముఖ్యాంశము. అందుఁగల యుక్తాయుక్తతలను గుర్తెఱింగి సాధ్యమగువరకును యుక్తవిషయములందు వర్తించుట శ్రేయస్కరము ప్రతిమార్చన చేయుటవలన చిత్తమునందీశ్వరభక్తి కొంత

---

* ఈవిషయమును గురించి ప్రచురింపవలసిన యావశ్యకతకేర్పడి యుపక్రమించియుండు మిత్రుల కోరికయే కారణము.

(శ్రీ) కుశలప్రశ్నానంతరము — ప్రపంచమందు కొందరు రామకోటి వ్రాయుచున్నారు. (వ్రాయువారికి) అట్లు వ్రాయవలసినవిధి నీపురాణమునందు చెప్పఁబడియున్నదని విచారింపగా వివరము ప్రస్తాపించువారు లేరు. ఇందును గురించి తాము మిక్కిలి దయవుంచి విశదముగా తెలియచాయనలయునని కోరుచున్నాము.

(ఇత్యాదులు)

ఇట్లు భవదీయులు,

అనవర్ధిగాణపేట ముత్యాలుశెట్టి,

కుంపినీపేట ఓ. రంగనాయకులు.

వరకును బుట్టును. అంతకంటే భగవంతుని యనంతకల్యాణ గుణములను కీర్తించుటవలన నీతని యపారమహిమ హృదయమున చక్కగా నెలకొని భక్తివిశేషించి పట్టునగును. ముగ్ధభావనల కంటే అర్థము తెలిసికొనుటవలన ఆనందమెక్కుడుగా గలుగును.

భగవద్విభూతియగు ప్రాణికోట్లయందపార కారుణ్యము, నిర్మలప్రవర్తనము, అను నీరెండును ఈశ్వరపూజ చేయువారి కబ్బవలసిన ముఖ్య గుణములు. శివ, రామ, గోవిందప్రభృతి నామములను వ్రాయుటవలన (వ్రాయునంతకాల మైనను వృత్త్యంతర ప్రవర్తనాసంబంధ ముండదేని) కేవల ప్రవృత్తిసంబంధ తటస్థములగు పరిమోదవిషాదముల బాధకము కలుగకుండును. మహనీయులైన ఆర్యోత్తముల పూతచారిత్రములను చదువుటయు, వారి యనోగానము చేయుటయు, తద్గుణానువర్తనమును అవశ్యాచరణీయములు. వేదాంత శాస్త్రములు కొన్నిటియందు చిత్తపరిపక్వములేని వారికి విధించియుండు అభ్యాసయోగము. ప్రాకృత, వైకృత, కేవల, కుంభకము అని మూడు విధములు. అందు ప్రాకృతము మంత్రయోగము. అది జప, అర్చ, క్రియ, స్మరణ అని నాలుగువిధములు. అందు గోవింద, నారాయణ, మహాదేవాది నామములను స్మరించుట లేక శత, సహస్ర, లక్ష, కోటి, సంఖ్యలుగా వ్రాయుట అనునవి స్మరణరూప మంత్రయోగమునం జేరునని చెప్పఁబడి యున్నది.

కొన్ని పురాణములయందు ఏదైననొక చరిత్రము వచ్చుచోట చరిత్రాంతమున "ఈకథఁ జదివిన వ్రాసిన ప్రాకట శుభగతులు గూడు పరమగుణాఢ్యా" అని చెప్పఁబడియున్నది.

ఇత్యాదులననుసరించి పౌరాణికయుగమున కిటీవల పరంపరగా రామకోటి శివకోటి వ్రాయఁబడుచున్నదని విశదమగుచున్నది.

"గుడ్డెద్దు జొన్నచేనిలోబడినట్లు" గ తాను గతికముగా నుండుటకంటె విచారమువలన ప్రవర్తనముఁ జక్కపరచుకొనువారికీశ్వరకటాక్షముఁ జెందుదురు.

వేదమంత్రములలోని యొక్కొకశబ్దము తమకు చక్కగా జ్ఞాపకముండవలయుననియు, ఒక్కయక్షరము నయిత మిటు నటుఁ గాకుండుటకై సంహితాపాఠమును పదపాఠము, క్రమపాఠము, జటాపాఠము, ఘనపాఠము అని యేర్పరచుకొని వల్లించుచుండిన ఆర్యుల ప్రజ్ఞావైభవ మిప్పటికిని విశదముగా నున్నదిగదా? రామాయణ కిష్కింధాకాండమునందు "రామనామాంకితంచేదం పశ్య దేవ్యంగులీయకం" 36-2 ప్రమాణము వలనను, మహాభారతం ఆదిపర్వం ౧ అధ్యాయం 80, 81, 95, 108, 109, 113, 114, 115, శ్లోకముల వలనను, మరికొన్ని ప్రమాణముల వలనను, పూర్వకాలమున లేఖక, లేఖని, లేఖన, ములు ప్రచారమునందుండెనని విశదమగుచున్నది కాని, ఇప్పటివలె నింత విశేషించి యుండలేదు. గొప్ప చారిత్రములు, కావ్యములు, భాషాగ్రంథములు మొదలగు వాట్లను ఆర్యులు వ్రాయుచుండిరేకాని కేవల నామములనే వ్రాయుచుండిరని చెప్పుట కాధారము లేదని పెద్దలవలన విశదమగుచున్నది.—అట్టి యాధారము కలదేని; పండితప్రకాండులు ప్రచురించి లోకోపకారము చేయుదురుగాక.

సరాసరి.

పవిత్రప్రవర్తనులకుఁ దప్ప అన్యులకు ఈశ్వరకటాక్షము గలుగదు. అట్టి ప్రవర్తన చక్కపడుటకు భగవంతుని అపార మహిమల ననుదినము పఠింపవలసియున్నది. కేవల నామస్మరణ*నామ

* అజామిళుఁడు మరణకాలమున 'నారాయణా' యన్నమాత్రమున ముక్తిఁగాం

లేఖనముల వలననే ముక్తి కలుగునని కొందరియభిప్రాయము. భగవంతుఁడన్నిటికిని మూలము కావున, ఒక్క భగవన్నామమును స్మరించిన (లేక) వ్రాసిన యెడల ఇతరఫలములన్నియు దానియందే కలుగుననియు, విఘ్నేశ్వరుఁడును, షణ్ముఖుఁడును భూప్రదక్షిణ చేయుటకై పందెము వేసికొని షణ్ముఖుఁడు మిక్కిలి వేగముగా భూమిఁ జుట్టిరాఁగా విఘ్నేశ్వరుఁడు తటాలున శివున కొక ప్రదక్షిణముచేసి శివునిహృదయమునఁ బ్రహ్మాండములన్నియు నున్నవిగాన తానే గెలిచినట్లు సాధించెననియు, ఇత్యాది చమత్కారపూరిత గాథలను దృష్టాంతముగా జెప్పుచుండువారి వాదము ఆర్యసమ్మతమైనది కాదు. ఇది మానవుల ప్రవర్తన చక్కపడఁదగిన ముఖ్యవిషయము గావున సరాసరులు దీనికన్వయింపవు.

ఒకకథ.

ఒక ఇంజనీయరుగారు సహ్యాద్రికి బోవుచుండఁగా మార్గమందొక నదీప్రవాహము అడ్డుపడెను. కొలతవిద్యలో తేరినవారు గావున నింజనీయరుగారు పొడవైనదొక వాసముచేయించి నాలుగు చోట్లయందు లోతు కొలతయెత్తించిరి.

ఒకచోట 1½ గజము లోతుగను, రెండవచోట ½ గజము మూడవచోట ¼ గజమును, నాలుగవచోట ¾ గజమును మొత్తము మూఁడుగజములు. 4 తో భాగించగా సరాసరి ¾ గజము లోతు యేర్పడెను. భయములేదు దిగుడని ఇంజనీయరుగారు కొలత

చెనని కొందరు వాదించుచున్నారుకాని, దాని పూర్వోత్తరములనే మాత్రమును విచారింపరు; ఆంధ్ర భాగవతమును, శ్రీధరీయవ్యాఖ్యానముఁగల సంస్కృత భాగవతముతో కొంత పోల్చి చూడుఁడు. సత్యార్థము విశదముకాగలదు.

యెత్తిన మద్యస్థలమునందిగి 4 అజ్జలు పెట్టకమునుపే ప్రవాహములో గొట్టుకొని పోయిరట కావున, ప్రవర్తన చక్కపరచుకొనక ఆపాపము ఈ దానముచే తీరును, ఈ పాపము ఆస్మరణచే తీరును, తెల్లవారి పాపము సంధ్యతో తీరును, రాత్రిది తెల్లవారితో తీరును అని అపార్థములు కల్పించుకొని మీదమీద పాపములు చేయుచుండు వారు యమునిహింస ఘంటానాదము వినకపోరు. ఇట్లనుటచే నామస్మరణ నామలేఖనములు కూడదని యభిప్రాయము కాదు. ప్రవర్తనము చక్కబడినవారి కివి ఫలదాయకములు. దుష్ప్రవర్తకులకివి నిష్ఫలదాయకములు. ఈశ్వరవిభూతియగు జీవకోట్లను సేవించుచుండిన నదియే ఈశ్వరసేవ యగును.

పురాణములందు చెప్పఁబడియున్నను చెప్పఁబడకున్నను, నిర్మల ప్రవర్తకులగు భగవద్భక్తులు రామకోటి వ్రాసినను శివకోటి వ్రాసినను* అనంతఫలదాయకంబగును. నడత మంచిది కానివారు రామకోటి, శివకోటి వ్రాసినను ఓటి చెరువుయందలి నీళ్ళవలె, వేయి నోము లోకలంకములో పోవునట్లు నిరర్థకంబగును. దీని నొప్పని పండితులు నిష్పక్షపాతముగా విమర్శించి సిద్ధాంతపరతురుగాక.

ఓమ్ తత్సత్.

* భారత భాగవతాది గ్రంథములలో నచ్చటచ్చట 'ఈకథ జదివిన విన్నను' అనియు 'ఈకథ జదివిన వ్రాసిన' అనియు పెక్కుచోట్ల చెప్పఁబడియున్నది.

బాల్యవివాహము.

యావజ్జీవితకాల సుఖప్రదాయకంబైన వివాహబంధమార్యులచే విధింపఁబడెను. వారు యుక్తవయస్కులగు స్త్రీపురుషులకు మాత్రమే పాణిగ్రహణవిధి సేయఁగోరిరి. వారి పరమోద్దేశము లిప్పుడు మఱుగుపడి కేవల బాల్యవివాహములే ప్రబలుచున్నవి. ఇట్టి బాల్యవివాహములు జరుగుటకుఁ గారణములు పెక్కులున్నను ముఖ్యమైనది కన్యాశుల్కము. ధనాశాపిశాచగ్రస్తులైన తలిదండ్రులు ముక్కుపచ్చలారని తమ ముద్దుబిడ్డలను ముసలివారికి ముడివైచి ధన్యులైనట్లు సంతసించుచుందురు. నరాధములెందరో గలరు.

మొదటినుండియు మన స్త్రీకి స్వాతంత్ర్యము లేకయుండవలెనని వ్రాయబడియున్నది. విద్యాధనములు కొంచెమైనను లేనట్టి స్త్రీకి పతియెంపికయందున్న స్వాతంత్ర్యము వివాహము విషయమునను లేకుండెడిది. అందుచేతనే తక్కువ వయస్సుగల వారికి వివాహము చేయుట మిక్కిలి నీచము. ఎన్నడును లేనట్లుగా నేఁడు బాల్యవివాహములు నానాటి కధికరించుచున్నవి. ఇట్టి దురాచారములను కొన్నిటిని దిద్దుకొనవలసినది ముఖ్యము. అప్పుడుగాని కాలమున ప్రాచీన వివాహబంధములకంటె పాశ్చాత్యుల వివాహములు శ్రేష్ఠమైనవని వాదించువారు కలరు; పూర్వకాలపు హిందూవివాహబంధములకంటె నిప్పటి వివాహముల స్థితిగతులు కొన్నివిషయములందు మాత్రము నికృష్టదశ నొందియున్నవనుట నిజమే కాని ప్రాచీన హిందూవివాహబంధములే అయుక్తములనుట పొరపాటు. ముక్కుపచ్చలారని ముద్దుబిడ్డలను మూల్గుచుండు ముసలివాండ్రకిచ్చుటను సనాతనాచారమే మాత్రమునుఁ బాటింపక ... బిడ్డలకే వివాహ

ములు చేయుటయు, కన్యాశుల్క వరశుల్కములును మిక్కిలి నింద్యములు* ఇట్టి దురాచారములను సవరించుకొనుట విద్యాధికుల ధర్మము. అంతేగాని సర్వోత్కృష్టమగు ఆర్యవివాహధర్మబంధమును తిరస్కరించుట వట్టిభ్రమ. పాశ్చాత్యుల వివాహబంధములకంటె హైందవ వివాహధర్మములు త్కృష్టములనుటను పశ్చిమఖండ పండితోత్తముల వాక్యములే చాటుచున్నవి. పరమపాత్మీకములగు ఆర్య ధర్మములు సర్వత్ర వ్యాపించుగాత

Under the orders of His Highness the Maharaja of Vizayanagram. A list was prepared ten years ago of Brahmin Sulka marriages celebrated in the ordinary tracts of Vizayanagaram district during three years

The number of marriages recorded reached one thousand and thrty four giving an average of 334 for the year. 99 girls were married at the age of 5 years 44 at four 36 at three 6 at two and 3 at the age of one. The Babies in the last instance carrying a price of from 350 to 400 Rupees a head.

(Extracts from Kanyasulkam
by Mr. G Appa Rao, B. A.)

ఘనతజెందిన విజయనగరం మహారాజాగారి యాజ్ఞచొప్పున ; (పదిస్) వివాహములను గురించిన యొక పట్టి పదిసంవత్సరములకిందట తయారుచేయబడెను ; 1034 వివాహములు సరాసరి, సంవత్సరం 1కి 334 వంతున జరిగెను,—

5 యేండ్లు వయస్సుగల కన్యకలు			99	మందికిని.
3	,	,	36	,
4	,	,	44	,
2	,	,	6	,
1 ఏడాది	,	,	3	,

వివాహములు జరుపబడెను అదనుగ వర్ణించియుండు, చంటిపిల్లలు ; ఒక్కొక్కటికి 350 - 400, రూపాయలనంతున క్రయమునకీయబడిరి (ఇంతకంటె క్రౌర్య మింకేమికలదు) (శ్రీ గురుజాడ అప్పారావుగారి కన్యాశుల్క గ్రంథమునుండి సంగ్రహము.)

శ్రీ తిరుపతి వేంకటేశ్వరులు కోర్టులో సాక్షి చెప్పిన విచారము.

కొన్ని నెలలకువెనుక కాకినాడ [illegible] కోర్టులో నల్లప్ప శెట్టిపైన కాశింసాహేబు అనువాడు తప్పుదావా చేసెననియు సత్యవంతుఁడగు నల్లప్పశెట్టి పక్షమున శ్రీ వేంకటాచలపతి కోర్టునందు హాజరై సాక్షి చెప్పెననియు జడ్జీ లాయర్లు మొదలగువారు విస్మయభ్రాంతచిత్తులై దావా కొట్టివేసిరనియు, నాటిదినమే జడ్జి మొదలగువారు తమతమ ఉద్యోగములు విడనాడి తిరుపతికి వచ్చి యచ్చటనే యున్నారనియు నొక ప్రతీతిబుట్టి యాబాలగోపాలమును విస్మయసాగరమున మునుంగజేసిన విషయ మెల్లవారికిని విశదముగా దెలి యున్నదిగదా? ఈ ప్రతీతి యొక్క సత్యాసత్యములను గురించి డోలాందోళనము లనేకుల హృదయములనంటి యుండెను. ఏతద్విష యమై మాతో పలువురు ప్రస్తావించి యుండుటేగాక, నేతద్విషా మును గురించి వినుకబుట్టునట్లు వాదప్రతివాదములు సలుపు పలుమారు ఈవిషయామునే ప్రశంసించుచుండిరి. ఈ విషయ నిజమా? యని కొందరడిగిరి, అందులకు మేమిచ్చిన సమాధాన ఆ విషయము నిజమో అబద్ధమో? యెట్లైన నుండని దానిఁగూ చిన ప్రచ్ఛలు మనకెందుకు. దుష్టులకది యొకభయముండుట మ చిదిగదా? అని చెప్పినను దృప్తినొందక నొకటిరెండు ప్రశ్న కాకితమునవ్రాసి దానికి దయచేసి జవాబువ్రాసి పంపవలెనని మ పద్దకుఁబంపిరి. పిదప మేమా విషయముయొక్క సత్యాసత్య నెఱుఁగుటకై కాకినాడకు జాబువ్రాసి పంపగా వారు నిశ్చయా మును గురించి బదులువ్రాసిరి. అద్దాని వివరమును ప్రచ్ఛకులకె

గించితిమి. ఈవిషయ మిచ్చట చేర్చుటకు కారణమేమని కొం దరడుగవచ్చును.

సర్వసాక్షిగానుండు భగవానుఁడు సాక్షాత్తుగా కోర్టుకేగి సాక్షిచెప్పుననుట నిదివర కెచ్చటను వినలేదు. ఇది కల్పితకల్పన ము. తప్పుజేయువారిని భగవంతుఁడు దండించునను భయము మాన వుల హృదయము నావరించుకొని యుండుటవలన కొందరైనను పాప భీతికలిగి యుందురు. ఇట్టి యనృత ప్రకటనల వలన పాపభీతితొలఁ గి హానికలుగును. ఒకానొక గొల్లవాఁడొకాపరి హాస్యమునకై పులి, పులి, యని యరచినప్పుడెల్లఁగుపోరుగువారు వాని సహాయార్థమై వచ్చి యది యబద్ధమని యెఱిఁగి మరలిపోవుటయు; వేరొకసారి నిజముగానే పులిరాగా గొల్లవాఁడరచుటయు, నది యపహాస్యము కొఱకని యెవరును సాయపడకపోవుటచే వ్యాఘ్రము వానిఁబట్టి భక్షించుటయు, మొదలగు నీకథ బాల్యమున పాఠశాలయందే జది వియుంటిమికదా ? అట్లు చదివిన కథాసారమును జ్ఞప్తియందుంచు కొనక పోవుటచేఁగదా ! శ్రీ స్వామివారి విషయమునందును నెవరుదీ యక యసత్యప్రకటనముజేయు సాహసమేర్పడెను. వేలకొలది మైళ్ళ దూరమున నడచు వార్తల నొకటి రెండు దినములలో దెలు పుటకుఁదగిన రైలు, స్టీమరు, విమానములు, తంతివార్తలు, తంతి లేని వార్తలు, మొదలగు సాధనములుగల ఈ కాలమునందే యిట్టి యబద్ధ గ్రంథములు బుట్టుచుండగా, నిట్టి సాధనములేని కాలమున*

* ఆర్యులకిటీవలికాలము.

కుశలము ! నన్నయభట్టారకవిలాసము, కాకినాడ.

మ. రా. రా. శ్రీ. కే. శివరామయ్యగారికి.

అనేక వందనములు ;

అయ్యా తమ జాబులో కన్న, తిరుపతి వేంకటరమణస్వామి (వాయు) [redacted]

48

నెట్టి యనృతవార్తలు బుట్టినను నిజమనుకొను చుండిరనుట కేమి సంశయముగలదు. ఈ విషయమును కాకినాడనుండి వచ్చిన సత్యార్థముల నీక్రింద గాననగును.

కాకినాడ పురమునందుగల సరస్వతీ పత్రికాధిపతులును, పోలవరం జమీందారులును నగు శ్రీ కొచ్చెర్లకోట రామచంద్ర వేంకట కృష్ణారావు బహదూరు బి. ఏ., గారి యాఫీసునుండి మాకు లభించిన జవాబు. అయ్యా! మీజాబందినది. శ్రీ తిరుపతి వేంకట రమణస్వామి (వారు) కాకినాడ కోర్టులో సాక్ష్యమునకై హాజరైన

కాకినాడా కోర్టులో సాక్షి చెప్పిన వదంతి సర్వాబద్ధము. ఇందునుగురించి హైకోర్టునుండి ఈ కోర్టుకు టెలిగ్రాం వచ్చియుండెను. అట్టిదేదియు నిచ్చట జరుగలేదని వారు జవాబిచ్చిరి. నేను మెడ్రాసు, చింతాద్రిపేటలో ట్రాం బండిలో పోవుచుండగా ఎవరో ఒకడిట్లే స్వామి సాక్షి చెప్పిరని కరపత్రములు పంచిపెట్టుచుండగా నాకాశ్చర్యము కలిగినది. ఇదంతయు సర్వాబద్ధము.

ఇట్లు
కే. సూర్యారావు.

To

Mr. K Sivaramiah Garu,
Secretary, S. J V. Society,
Mukasi Barandur.
Hosur Taluk, Salem District.

From

P. Lakshmanaswamy Garu,
Agent, A. M. Hall. Coringa.

Dear Sir,

శ్రీ తిరుపతి వేంకటరమణస్వామివారు కాకినాడ కోర్టులో సాక్షి చెప్పినవదంతి నమ్మదగినదికాదు. శ్రీ స్వామివారు తిరుపతిలోనే (కోర్టులో) సాక్షిచెప్పిరని ఇచ్చట వదంతి పుట్టియున్నది (ఇదంతయు) అబద్ధము. (చేవ్రాలు,

ంగతి సర్వాబద్ధము ; అట్టివిషయ మిచ్చోట జరుగలేదు. అది న్మతగినది కాదు. (1)

ఈ విషయము గురించి పలుతావులనుండి జవాబులందినవి. కాకినాడ వాస్తవ్యులగు నన్నయభట్టారక (గ్రంథ) కార్యస్థానాధిప లు, శ్రీ క్రొత్తపల్లి సూర్యారావుగారి వద్దనుండియు, కోరంగి యుర్వేద వైద్యశాలాధ్యక్షులగు పొన్నమండ లక్ష్మణస్వామిగారి ద్దనుండియు జాబులందినవి. వాటియభిప్రాయమంతయు నొక్కటే యగుటచే సంగ్రహముగా జెప్పఁబడినవి.

Reply.

Cocanada.
Saraswati.

Sir,

Your's to hand The point that Tirupati Venkatarama-naswami appeared as a witness at Cocanada court is all lie. Never took place it here It is unbelievable.

Signature,

---

(1) Our Letter:—

From B. K, Doviah Garoo President S. J. V. Society
Mukisi Barandur Hosur Tq. Salem Dt

To M. R. Ry. K R. V. Krishna Row Bahadur Garoo
Zamindar of Polavaram and Proprietor Saraswati Cocanada.

Sir, I request you will be good enough to enlighten me (the real State) on the point that Tirupati Venkata Ramanaswami appeared the Cocanada Court as a witness and oblige ;—

I am yours truly,
(By order)
(Sd.) K. Sivaramiah Secretary S. J. V. Society.

ఈ జాబులను బ్రచురింపను యావశ్యకత యుండలేదుగాని (పల్లెటూరివాసులకుటచే లోకమెరుగని) కొందరివి (నూ) కల్పితములని నుడువుటచే నిచ్చట ప్రచురింపవలసిన ప్రసక్తి యేర్పడినది. ఇయ్యవి కొందరికి రుచింపకున్నను సత్యార్థగ్రహణపరాయణులకు వర్తమాన భవిష్యత్కాలపు చరిత్రకారులకుగాను మిక్కిలి యుపయుక్తముగా నుండునను యభిప్రాయముతో నిచ్చట ప్రచురింపబడినది. "సత్యంవద; ధర్మంచర" యని శ్రుతి నుడువుచున్నదిగదా!

శ్రీ. ప్ర. శ్రీ.



కె. యస్. కృష్ణయ్యర్ బి. ఎ., గారి ఐరిష్ ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడియె, బెంగళూరు సిటీ.

28.	తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు	10-00
29.	శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్	36-00
30.	శ్రీచక్ర పూజావిధానం(పెద్దది)	36-00
31.	లక్ష్మీ - గౌరీ నిత్యపూజ	10-00
32.	శ్రీ సరస్వతీ నిత్యపూజ	10-00
33.	శ్రీ దుర్గానిత్యపూజ	10-00
34.	కాలభైరవ నిత్యపూజ	10-00
35.	శివపూజ	10-00
36.	వీరభద్ర పూజ	10-00
37.	ఆంజనేయ నిత్యపూజ	10-00
38.	నాగేంద్ర స్వామి పూజ	10-00
39.	సుబ్రహ్మణ్య నిత్యపూజ	10-00
40.	రామదేవుని కథ	10-00
41.	శివదేవుని కథ	10-00
42.	లక్ష్మీనరసింహపూజ	10-00
43.	వేంకటేశ్వరపూజ	10-00
44.	బ్రహ్మంగారి నిత్యపూజ	10-00
45.	సూర్య నిత్యపూజ	10-00
46.	నవగ్రహ నిత్యపూజ	10-00
47.	రుక్మిణీ కల్యాణం	25-00
48.	ఉమామహేశ్వర వ్రతం	36-00
49.	శ్రీ కామేశ్వరీ వ్రతం	36-00
50.	16 సోమవారముల వ్రతము	25-00
51.	పార్వతీకల్యాణం	25-00
52.	సహస్రకమలవర్తి వ్రతము	25-00
53.	పంచముఖ ఆంజనేయ పూజావిధానము	36-00
54.	అష్టనాగపూజ	36-00
55.	పూజలు ఎందుకుచేయాలి ?	36-00
56.	ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	36-00
57.	ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	36-00
58.	ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	36-00
59.	ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	36-00
60.	హనుమద్ వ్రతం	36-00
61.	పంచాయతన పూజ	63-00
62.	28 వ్రతములు	120-00

63.	కలశపూజలు (9ఒకేసారి)	150-00
64.	కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో)	....
65.	హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో)	....
66.	గోమాత	40-00

2. స్తోత్రాలు-సుప్రభాతములు సహస్రనామములు

1.	శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	45-00
2.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	50-00
3.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	50-00
4.	స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	99-00
5.	లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి	63-00
6.	స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్	108-00
7.	సర్వదేవతా స్తోత్రమంజరి	120-00
8.	సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	24-00
9.	విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	25-00
10.	లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్)	36-00
11.	లలితా సహస్రనామములు	24-00
12.	లక్ష్మీ సహస్రనామములు	24-00
13.	దుర్గా సహస్రనామములు	24-00
14.	ఆంజనేయ సహస్రనామములు	24-00
15.	శివ సహస్రనామములు	24-00
16.	విష్ణు సహస్రనామములు	24-00
17.	గణపతి సహస్రనామములు	24-00
18.	సుబ్రహ్మణ్య సహస్రనామములు	24-00
19.	గాయత్రి సహస్రనామములు	24-00
20.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	24-00
21.	శ్రీరామా సహస్రనామములు	24-00
22.	సరస్వతి సహస్రనామములు	24-00
23.	సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం	24-00
24.	శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	24-00
25.	మణిద్వీపవర్ణన (పెద్దది)	24-00
26.	సంధ్యావందనం	24-00
27.	మంత్రపుష్పమ్	....
28.	త్రిభాషా హనుమాన్‌చాలీసా	15-00
29.	హనుమాన్ చాలీసా	10-00

30.	మణిద్వీపవర్ణన (పాకెట్)	10-00
31.	ఆరు చాలీసాలు	10-00
32.	శివారాధన (శివస్తోత్రాలు)	10-00
33.	వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	10-00
34.	ఆరుదండకాలు	5-00
35.	వేంకటేశ్వర గోవిందనామములు	5-00
36.	అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	10-00
37.	దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో)	10-00
38.	సుందరకాండ (పాకెట్)	10-00
39.	భగవద్గీత మూలం	27-00
40.	రామరక్షాస్తోత్రమ్	15-00
41.	స్తోత్ర రత్నావళి	36-00
42.	పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
43.	పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
44.	పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	10-00
45.	పురాణపండ ఆదిత్య హృదయం	10-00
46.	మంత్రపుష్పం (మినీ)	10-00
47.	శివానందలహరి-సౌందర్యలహరి	36-00
48.	కుజదోషం	10-00
49.	కాలసర్ప దోషం	10-00
50.	మీ అప్పులు తీరాలా?	10-00
51.	దృష్టిదోషాలు నివారణ	10-00
52.	పంచసూక్తములు	10-00
53.	సంధ్యావందనం	10-00
54.	రుద్రనమకమ్-చమకమ్	10-00
55.	గాయత్రీమంత్రాలు	10-00
56.	హయగ్రీవ స్తోత్రమాల	10-00
57.	దక్షిణామూర్తి స్తోత్రమాల	10-00
58.	ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో	10-00
59.	శ్రీసూక్తం పురుష సూక్తం	10-00
60.	నవగ్రహస్తోత్రమాల	36-00
61.	మహాన్యాసమ్	36-00
62.	సుందరకాండ గానామృతం	36-00
63.	గోమాతపూజావిధానము	10-00
64.	ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల	108-00

65.	ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి	108-00
66.	ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల	108-00
67.	శ్రీ కాలభైరవ రక్షా కవచమ్	63-00
68.	అర్చన	40-00
69.	నిత్యదేవతార్చన	40-00
70.	సర్వదేవతా స్తోత్ర నిధి	99-00
71.	శ్రీచక్ర నవవరణార్చన	63-00
72.	చండీ సప్తశతి పారాయణ క్రమం	99-00
73.	శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో	99-00
74.	వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్	63-00
75.	శ్రీ కాలభైరవ వ్రతము	63-00

3. శ్రీ సాయి దత్త గ్రంథములు

1.	శ్రీ సాయిబాబా సచ్చరిత్ర	120-00
2.	సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	120-00
3.	శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం	120-00
4.	శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	63-00
5.	శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	63-00
6.	నవనాధ చరిత్ర	99-00
7.	శ్రీసాయిచరిత్ర (భైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
8.	శ్రీగురుచరిత్ర (భైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
9.	సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో	30-00
10.	అనఘాదేవీ వ్రతం	30-00
11.	భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	30-00
12.	శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	25-00
13.	శ్రీ సాయిభజనమాల	20-00
14.	శ్రీ సాయి భజన్స్	20-00
15.	శ్రీ సాయిభక్తి గీతాలు	20-00
16.	శిరిడిహారతులు (భావంతో)	20-00
17.	"శ్రీసాయి"కోటి	27-00
18.	"శ్రీసాయిరామ్"కోటి	20-00
19.	శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	10-00
20.	శ్రీ సాయివేయినామాలు	8-00
21.	శ్రీ సాయి హారతులు (పాకెట్)	15-00
22.	శ్రీ సాయి స్తవనమంజరి	10-00
23.	హిందీ శ్రీ సాయి హారతులు	15-00

24. శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం	63-00
25. ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు	15-00
26. షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం	99-00
27. సాయిసత్యవ్రతం	30-00
28. సాయి అనుగ్రహమ్	120-00
29. నవగురువారాల వ్రతకల్పము	15-00
30. శ్రీదత్తలీలామృతము	99-00
31. హృదయంలో సాయి	15-00
32. శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్చరిత్ర)	120-00
33. గజాననమహరాజ్ చరిత్ర	99-00

4. జ్యోతిషాలు

1. 'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ)	72-00
2. గ్రహభూమి పంచాంగము (గార్గేయ)	108.00
3. ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి)	63.00
4. ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి)	50.00
5. ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి	12.00
6. కాలచక్రంజ్యోతిషక్యాలండర్	25.00
7. గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి)	25.00
8. శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్	25.00
9. సాదా క్యాలండర్	5.00
10. పాకెట్ క్యాలండర్	15.00
11. తాజకనీలకంఠీయమ్	100-00
12. కేరళ జ్యోతిష రహస్యాలు	180-00
13. జ్యోతిష బ్రహ్మ రహస్యాలు	180-00
14. మానసాగరి జాతకపద్ధతి	180-00
15. వరాహమిహిర జాతకపద్ధతి	180-00
16. వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు	99-00
17. సింపుల్ రెమిడీస్	180-00
18. శంభు హోరప్రకాశిక	250-00
19. పూర్వ పరాశరి	100-00
20. పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం	200-00
21. ప్రశ్న సింధు	99-00
22. నక్షత్ర విశేష ఫలితాలు	63-00
23. సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా?	180-00
24. దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా?	180-00

25.	ఆయుర్దాయ నిర్ణయం	63-00
26.	జాతక గణిత ప్రవేశిక	63-00
27.	జ్యోతిషమర్మబోధిని	63-00
28.	జ్యోతిష ప్రశ్నోత్తరమాల	63-00
29.	ముహూర్తం నిర్ణయించడంఎలా?	63-00
30.	జాతక మకరందం	63-00
31.	జ్యోతిష సరస్వతి	63-00
32.	మీజననకాల విశేషాలు	63-00
33.	ముహూర్త విజ్ఞాన భాస్కరం	63-00
34.	జ్యోతిష స్వయంబోధిని	63-00
35.	శుభముహూర్త శిరోమణి	63-00
36.	నక్షత్ర ఫలమంజరి	36-00
37.	పంచాంగం చూసే విధానం	36-00
38.	సర్వార్థ జ్యోతిషం	36-00
39.	ప్రాథమిక జ్యోతిషం	36-00
40.	నవరత్నములు శుభయోగములు	36-00
41.	శుభశకునాలు	30-00
42.	హస్తరేఖాఫలితాలు	36-00
43.	సంఖ్యల్లో భవిష్యత్	36-00
44.	ముహూర్త దీపిక	99-00
45.	పుట్టుమచ్చలు ఫలితాలు	30-00
46.	కలలు ఫలితాలు	30-00
47.	జాతక చక్రం వేయడం ఎలా?	36-00
48.	మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు	250-00
49.	జ్యోతిషశాస్త్ర చిట్కాలు	120-00
50.	గుప్తా శతాబ్ది పంచాంగం (1940-2050)	999-00
51.	ప్రశ్నచండేశ్వరమ్	63-00
52.	ద్వాదశభావ ఫలచంద్రిక	250-00
53.	జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు)	120-00
54.	అంగసాముద్రికం	36-00
55.	హస్త సాముద్రికం	63-00
56.	లాల్ కితాబ్	99-00
57.	శకునశాస్త్రం	63-00
58.	ఆధునికప్రశ్నశాస్త్రం	120-00
59.	పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం	180-00

60.	అష్టకవర్గు (కొండపల్లి)	63-00
61.	బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ)	250-00
62.	లగ్నరత్నాకరం	63-00
63.	షట్పంచాశిక	120-00
64.	40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి	270-00
65.	40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి	180-00
66.	40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం	180-00
67.	40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు	270-00
68.	40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి	250-00
69.	మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు (సాయిగణపతిరెడ్డి)	270-00
70.	కె.పి.జ్యోతిషం (పరిచయం)	63-00
71.	ముహూర్తచింతామణి	99-00
72.	సూర్యచంద్ర గ్రహణములు	63-00
73.	ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప)	180-00
74.	అదృష్టరెమెడీస్	144-00
75.	గ్రహసంచార ఫలనిర్ణయదీపిక	63-00
76.	జ్యోతిష రెమిడీస్	300-00
77.	జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
78.	జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
79.	నాడీజ్యోతిషం	63-00
80.	నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
81.	లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
82.	గౌతమసంహిత	63-00
83.	హోరరత్నమాల	63-00
84.	జాతకఫల మణిమంజరి	200-00
85.	పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25)	560-00
86.	దశాభుక్తిఫల నిర్ణయం	250-00
87.	వింత జోష్యములు	63-00
88.	షోడశవర్గులు	200-00
89.	రవిగ్రహ సమస్త ప్రభావములు	99-00
90.	చంద్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
91.	కుజ గ్రహ సమస్త ప్రభావములు	99-00
92.	బుధ గ్రహ సమస్త ప్రభావములు	99-00
93.	గురు గ్రహ సమస్త ప్రభావములు	99-00
94.	శుక్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00

95. శని గ్రహ సమస్త ప్రభావములు	99-00
96. రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు	99-00
97. ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు	99-00
98. ముహూర్తమార్తాండం	63-00
99. లఘుజాతకం	63-00
100. జాతకాలంకారము	63-00
101. మేషలగ్న ఫలితములు	99-00
102. వృషభ లగ్న ఫలితములు	99-00
103. మిధున లగ్న ఫలితములు	99-00
104. కర్కాటక లగ్న ఫలితములు	99-00
105. సింహలగ్న ఫలితములు	99-00
106. కన్యలగ్న ఫలితములు	99-00
107. తుల లగ్న ఫలితములు	99-00
108. వృశ్చిక లగ్న ఫలితములు	99-00
109. ధనుస్సు లగ్న ఫలితములు	99-00
110. మకర లగ్న ఫలితములు	99-00
111. కుంభ లగ్న ఫలితములు	99-00
112. మీన లగ్న ఫలితములు	99-00
113. నారద సంహిత	200-00
114. పంచాంగపీఠికలేఖికాగణితం	250-00
115. తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప)	99-00
116. సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా)	200-00
117. రాహు కేతువుల యోగము	99-00
118. ఛాయాగ్రహములు	99-00
119. జ్యోతిషవిజ్ఞాన దీపిక	63-00

బి.వి.రామన్ గారి గ్రంథములు

120. జ్యోతిష విద్యారంభం	50-00
121 గ్రహభావ బలములు	50-00
122. కాలచక్రదశ	50-00
123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం	50-00
124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు	50-00
125. పురోగామి జాతకం	50-00
126. భావార్థరత్నాకరం	75-00
127. భారతీయజ్యోతిష సర్వస్వం	75-00
128. అష్టకవర్గ పద్ధతిః	75-00

129.	జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు	75-00
130.	ప్రశ్నతంత్ర	75-00
131.	ముహూర్తం	75-00
132.	విశిష్ట జాతకములు	125-00
133.	భారతీయఫలితజ్యోతిషం	125-00
134.	300 ముఖ్యమైన యోగములు	125-00
135.	జాతకంపరిశీలించడంఎలా ?	300-00

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి
శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

136.	బృహత్పరాశరహోరాశాస్త్రము-1	200-00
137.	బృహత్పరాశరహోరాశాస్త్రము-2	200-00
138.	బృహత్పరాశరహోరాశాస్త్రము-3	200-00
139.	బృహత్పరాశరహోరాశాస్త్రము-4	200-00
140.	భావార్థరత్నాకరము	100-00
141.	ముహూర్త చింతామణి	100-00
142.	ముహుర్త చింతామణి-పార్టు2	200-00
143.	స్వప్న శాస్త్రము	36-00
144.	శతయోగమంజరి	50-00
145.	వ్రతనిర్ణయకల్పవల్లి	250-00
146.	దైవజ్ఞవల్లభం	75-00
147.	వసంతరాజశకునమ్ (బృహత్శకునశాస్త్రం)	250-00
148.	వాస్తుశాస్త్రవివేకము-1	100-00
149.	వాస్తుశాస్త్రవివేకము-2	200-00
150.	వాస్తుశాస్త్రవివేకము-3	100-00
151.	వాస్తుశాస్త్రవివేకము-4	200-00
152.	అనుభవసులభవాస్తు - 1	50-00
153.	అనుభవసులభవాస్తు - 2	100-00
154.	పంచాంగ వివేకము	99-00
155.	వశిష్ఠ సంహిత	360-00
156.	పంచపక్షి శాస్త్రం (కేస్బైండ్)	200-00

5. వాస్తులు

1.	40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి	180-00
2.	వాస్తుశాస్త్ర రహస్యములు	200-00
3.	వాస్తునుబట్టి మీ ఇల్లు	63-00
4.	మీరూ మీ వాస్తు	63-00

5.	గృహవాస్తు చిట్కాలు	63-00
6.	వాస్తు పూజ	63-00
7.	వాస్తు సూత్రములు	63-00
8.	వాస్తుశాస్త్ర రహస్యాలు	63-00
9.	గృహవాస్తు వర్గులు	99-00
10.	విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు	63-00
11.	విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు	99-00
12.	విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా)	180-00
13.	ఆధునిక గృహవాస్తు	99-00
14.	శుభవాస్తు	270-00
15.	వాస్తుయంత్ర రత్నావళి	120-00
16.	వాస్తుశాస్త్రం	120-00
17.	హౌస్ ప్లాన్స్	63-00
18.	గృహనిర్మాణ వాస్తు	63-00
19.	వాస్తు రెమెడీస్	63-00
20.	గృహవాస్తు దర్పణం	63-00
21.	జ్యోతిష-గృహవాస్తుచంద్రిక	200-00
22.	వాస్తురత్నాకరం (కొండపల్లి)	63-00
23.	వాస్తుశిరోమణి ,,	120-00
24.	వాస్తుసంగ్రహమ్ ,,	63-00
25.	పంచవాస్తు పారిజాతం ,,	120-00
26.	వాస్తుడిండిమమ్ ,,	63-00
27.	వాస్తుదుందిభి ,,	120-00
28.	విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్)	250-00
29.	కృష్ణవాస్తుశాస్త్రము	63-00
30.	జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్)	99-00
31.	మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120-00
32.	వాస్తు జ్యోతి	63-00
33.	మన ఇల్లు-మనవాస్తు	99-00
34.	వాస్తవ వాస్తుపూజావిధానము	108-00
35.	వాస్తు దర్పణం	120-00

6. మంత్రశాస్త్రాలు

1.	మంత్రసాధన	63-00
2.	తంత్రజాలం	63-00
3.	మంత్రశక్తి	63-00

4. దత్తాత్రేయ తంత్రవిద్య	63-00
5. దత్తాత్రేయ మూలికాతంత్రమ్	63-00
6. తాంత్రిక పంచాంగం	63-00
7. యక్షిణీ తంత్రం	63-00
8. మంత్రానుష్ఠాన చంద్రిక	63-00
9. సర్వదేవతా మంత్రకవచములు	63-00
10. మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు)	63-00
11. సర్వదేవతా మంత్రరత్నావళి	63-00
12. సదాచార దీపిక	63-00
13. యోగినీ-వామకేశ్వరతంత్రం	63-00
14. ప్రపంచసారతంత్రం	63-00
15. బదనిక తంత్రమ్	63-00
16. ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	63-00
17. గుప్త సాధన తంత్రం	63-00
18. గంధర్వ తంత్రమ్	63-00
19. సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	63-00
20. యంత్ర మంత్ర తంత్ర	63-00
21. పాశుపత తంత్రం	99-00
22. పంచదశ మహాఖడ్గ తంత్రం	99-00
23. రుద్రాష్టాధ్యాయః	99-00
24. మంత్రసిద్ధి	120-00
25. పరశురామతంత్రమ్	108-00
26. శ్రీలలితావిలోమ పంచదశీ	108-00
27. శ్రీ గురు తంత్రం	108-00
28. గాయత్రీ తంత్రమ్	108-00
29. మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150-00
30. శ్రీ దుర్గ తంత్రమ్	200-00
31. మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	200-00
32. సర్ప (నాగ)తంత్రం	250-00
33. హవన తంత్రం	250-00
34. షోడశనిత్యతంత్రం	250-00
35. శాక్తేయతంత్రం	250-00
36. రుద్రయామళతంత్రం	250-00
37. లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250-00
38. హిరణ్యశూలినీ తంత్రమ్	250-00

39.	మాయాప్రత్యంగిరా తంత్రమ్	250-00
40.	శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250-00
41.	స్వర్ణాకర్షణభైరవతంత్రం	250-00
42.	కాశీవిశాలాక్షి తంత్రం	250-00
43.	శాంతితంత్రమ్	250-00
44.	యంత్రసిద్ధి	360-00
45.	శ్రీ లక్ష్మీతంత్రమ్	360-00
46.	మంత్రమహోదధి (స్త్రీదేవతాఃకల్పమ్)	360-00
47.	మంత్రమహోదధి (పురుషదేవతాఃకల్పమ్)	360-00
48.	మంత్రశాస్త్రం (గ్రంథము)	360-00
49.	ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360-00
50.	కామధేనువు తంత్రం	360-00
51.	శూలినీదుర్గాతంత్రం	360-00
52.	శ్రీవిద్య రహస్యం	290-00
53.	కులార్ణవ తంత్రమ్	150-00
54.	ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్)	390-00
55.	సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం)	63-00

7. గ్రంథాలు - ఆరాధనలు

1.	భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	54-00
2.	భగవద్గీత (వచనం)	99-00
3.	భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్	72-00
2.	గణేశ ఆరాధన 1	99-00
3.	గణేశోపాసన 2	99-00
4.	నవగ్రహవైభవం	99-00
5.	నవగ్రహ రెమెడీస్	99-00
6.	నవగ్రహ వేదం	99-00
7.	శనిగ్రహారాధన	99-00
8.	ఆదిత్యారాధన	99-00
9.	సుబ్రహ్మణ్యారాధన	99-00
10.	శ్రీ శివ ఆరాధన	99-00
11.	లక్ష్మీ ఆరాధన	99-00
12.	హనుమదారాధన	99-00
13.	లలితారాధన	99-00
14.	శ్రీ చక్రారాధన	99-00
15.	గాయత్రీ ఆరాధన	99-00

16.	వీరభద్రారాధన	99-00
17.	కుజగ్రహారాధన	99-00
18.	భైరవారాధన	99-00
19.	దైవారాధన	99-00
20.	గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత)	99-00
21.	శ్రీవేంకటేశ్వరాధన	99-00
22.	హయగ్రీవారాధన	99-00
23.	లక్ష్మీనరసింహారాధన	99-00
24.	శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం	99-00
25.	దేవీ లీలామృతం	99-00
26.	పురాణపండ సుందరకాండ వచనం	99-00
27.	పురాణపండ రామాయణం	99-00
28.	పురాణపండ భారతం	99-00
29.	పురాణపండ భాగవతం	99-00
30.	(సూరి) వాల్మీకి రామాయణం	99-00
31.	కాలసర్ప యోగం	99-00
32.	నిత్య జీవితములో రుద్రాక్షలు	99-00
33.	నిత్య జీవితములో నవరత్నాలు	99-00
34.	వేదసూక్తములు	99-00
35.	వేమన పద్యసారామృతం	99-00
36.	పండగలు పర్వదినాలు	99-00
37.	సూక్తిరత్నాలు	99-00
38.	హనుమచ్చరిత్ర	99-00
39.	నవగ్రహ దర్శనమ్	99-00
40.	నిత్యజీవితంలో నవగ్రహాలు	99-00
41.	సాలగ్రామములు	99-00
42.	గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	99-00
43.	శనిగ్రహరెమిడీస్	99-00
44.	జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	99-00
45.	వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి)	99-00
46.	మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,,	99-00
47.	మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,,	99-00
48.	న్యూమరాలజీ రెమిడీస్	99-00
49.	మూకపంచశతీ	99-00
50.	శ్రీరామకర్ణామృతం	99-00

51.	రహస్యకుక్కుటశాస్త్రం	300-00
52.	ఉపాసన విధానం	99-00
53.	పంచమవేదం మహాభారతం	99-00
54.	దేవుళ్ళ డాట్ కామ్	99-00
55.	గణపతిభాష్యం	99-00
56.	యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి	99-00
57.	నవయోగులు	99-00
58.	ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు	99-00
59.	సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో)	99-00
60.	సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్)	216-00
61.	సకలదేవతా సహస్రనామములు	99-00
62.	ఆధ్యాత్మిక సూక్తి నిధి	99-00
63.	బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు	99-00
64.	సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు	99-00
65.	శ్రీ లక్ష్మీసన్నిధి	99-00
66.	శ్రీలక్ష్మీగణపతి హోమకల్పం	99-00
67.	మార్షల్‌ఆర్ట్స (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)	99-00
68.	మ్యాజిక్‌గైడ్	99-00
69.	చదరంగం	99-00
70.	పంచముఖ హనుమత్ వైభవం	63-00
71.	గరుడపురాణం	40-00
72.	మాఘపురాణం	36-00
73.	శివపురాణం	36-00
74.	వైశాఖపురాణం	36-00
75.	కార్తీక పురాణం	36-00
76.	కార్తీక పురాణం (చిన్నది)	25-00
77.	సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ	63-00
78.	పెద్దబాలశిక్ష	50-00
79.	గాయత్రీ మహిమ	36-00
80.	వృక్షదేవతలు	63-00
81.	యాజుష స్మార్త సంస్కార చంద్రిక	200-00
82.	సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్	150-00
83.	చతుర్వేదములు	120-00
84.	నవగ్రహారాధన	120-00
85.	తాళపత్ర సమాహార గోపురం	120-00
86.	మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు)	250-00

87.	మానవధర్మములు		120-00
88.	వేదమంత్ర సంహిత		120-00
89.	సహస్రలింగార్చన		120-00
90.	శ్రీ శివగీత		120-00
91.	ద్వాదశఉపనిషత్తులు		120-00
92.	పురాణపండవారి సౌందర్యలహరి	(కేస్‌బైండ్)	250-00
	(శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో)	సాదా	120-00
93.	బృహత్ శివ స్తోత్ర రత్నాకరము		200-00
94.	బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము		200-00
95.	బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము		200-00
96.	కేదారనాధ్ బదరీనాధ్ యాత్రాగైడు		63-00
97.	దక్షిణావృత శంఖములు		63-00
98.	108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని		36-00
99.	ధర్మసింధువు(కేస్‌బైండింగ్)		270-00
100.	భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని		99-00
101.	చిలుకూరి బాలాజీచరిత్ర		36-00
102.	భగవత్‌స్తుతి		63-00
103.	సూర్యోపాసన		36-00
104.	కాశీఖండం		250-00
105.	దేవీభాగవతం		360-00
106.	శ్రీ ఆంజనేయం		216-00
107.	ధర్మసందేహాలు		216-00
108.	ఆధ్యాత్మిక దైవిక వస్తువులు		250-00
109.	రామాయణం		600-00
110.	పోతన భాగవతం		900-00
111.	శివమంత్రములు		63-00

8. వైద్య గ్రంథాలు

1.	ఆహారం ఆరోగ్యం	36-00
2.	మూలికావైద్య చిట్కాలు	36-00
3.	ఆయుర్వేద వైద్య చిట్కాలు	30-00
4.	గృహవైద్య రహస్యాలు	36-00
5.	గృహవైద్యసారం	36-00
6.	హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స)	63-00
7.	ప్రకృతివైద్యం	36-00
8.	ఆహారం-వైద్యం	99-00

9.	సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం	99-00
10.	ఆయుర్వేదమ్	36-00
11.	ఆయుర్వేద మూలికావైద్యదీపిక	99-00
12.	దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు)	99-00
13.	ఏకమూలికావైద్యం	99-00
14.	అష్టాంగ హృదయం (4భాగాలు)	1200-00
15.	రహస్యసిద్ధయోగవైద్యసారమ్	99-00
16.	ప్రాథమిక హోమియోవైద్యం	99-00
17.	ఒబెసిటి	99-00
18.	హెల్త్‌గైడ్	99-00
19.	ఆయుర్వేదం-జీవనవేదం	99-00
20.	ఫుడ్‌థెరపి	63-00
21.	న్యాచురల్‌థెరపి	99-00
22.	సంపూర్ణఆరోగ్యానికి 20ని॥	63-00
23.	కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే...	99-00
24.	యోగామంత్ర	63-00
25.	యోగా మండే టు సండే	63-00
26.	హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే	99-00
27.	హెల్త్‌ఫైల్	108-00
28.	వస్తుగుణపాఠం	250-00
29.	రసాయన వాజీకరణ తంత్రం	150-00
30.	వస్తుగుణ మకరందం	400-00
31.	నాటువైద్యం -(కేస్‌బైండ్)	360-00
32.	నాటువైద్యం (చిన్నది)	99-00
33.	ప్రాణాయామము-యోగ	63-00

9. అయ్యప్ప - భవానీ రకాలు

1.	శ్రీ అయ్యప్ప లీలామృతం	30-00
2.	శ్రీ అయ్యప్ప భజనపాటలు	63-00
3.	శ్రీ అయ్యప్ప పూజాకల్పం	20-00
4.	శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు	20-00
5.	హారతిగైకొనుమా	40-00
6.	శ్రీ అయ్యప్ప దీక్ష F	10-00
7.	శ్రీ అయ్యప్ప భజనమాల F	10-00
8.	శ్రీ అయ్యప్ప నిత్యపూజ P	10-00

9.	శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P	10-00
10.	భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం)	36-00
11.	దేవీలీలామృతం	99-00
12.	శ్రీ దేవీ పూజాకల్పం	20-00
13.	దేవీ భక్తిగీతాలు	20-00
14.	భవానీదీక్ష P	10-00
15.	దేవీ భక్తిమాల F	10-00
16.	శ్రీ అయ్యప్ప భజనావళి	120-00
17.	అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)	24-00

10. భజనలు - కీర్తనలు

1.	అన్నమయ్య కీర్తనలు	20-00
2.	శ్రీరామదాసు కీర్తనలు	20-00
3.	సర్వదేవతా మంగళహారతులు	20-00
4.	వసుంధర మంగళ హారతులు	25-00
5.	సౌభాగ్య దేవతా మంగళహారతులు	36-00
6.	సర్వదేవతా భజనలు	36-00
7.	చిట్టి పొట్టి పాటలు	10-00
8.	జాతీయ గీతాలు	10-00
9.	దేశభక్తి గీతాలు	36-00
10.	పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	36-00
11.	గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు	36-00
12.	అన్నమయ్య సంకీర్తనలు	99-00
13.	పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	36-00
14.	భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్)	36-00
15.	సర్వదేవతాభక్తిమణిమాల	36-00
16.	బతుకమ్మ ఉయ్యాల పాటలు	36-00
17.	అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు)	270-00

11. హిట్స్ సాంగ్స్

1.	ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత	36-00
2.	ఎస్.పి.బాలు భక్తిగీతాలు	36-00
3.	ఘంటసాల సుమధురగీతాలు	99-00
4.	పి. సుశీల సుమధురగీతాలు	99-00

5.	ఎస్.పి. బాలు సుమధురగీతాలు	99-00
6.	ఎస్.జానకి సుమధురగీతాలు	99-00
7.	వేటూరి సుందరరామమూర్తిహిట్స్	99-00
8.	సర్వదేవతా సినీభక్తిగీతాలు	99-00

12. స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

1.	శ్రీకాంతామణి వంటలు (వెజ్)	63-00
2.	శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	63-00
3.	శాకాహార వంటలు	30-00
4.	మాంసాహారవంటలు	30-00
5.	చిట్టిచిట్కాలు	30-00
6.	అందానికి చిట్కాలు	30-00
7.	పిల్లల పేర్లు (పెద్దది)	30-00
8.	పిల్లల పేర్లు (చిన్నది)	10-00
9.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శాలీబోర్డర్స్	36-00
10.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	36-00
11.	చిన్నారులకు చిరుతిళ్ళు	30-00
12.	పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	30-00
13.	పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	30-00
14.	వేపుళ్ళు-ఇగుర్లు	30-00
15.	బ్రేక్‌ఫాస్ట్ వంటలు	30-00
16.	పండుగలలో చేసుకొనే పిండివంటలు	30-00
17.	మైక్రోవోవెన్ వంటలు	99-00
18.	సర్వదేవతాభక్తిమాల	36-00
19.	పిల్లలపేర్లు (బాబు)	36-00
20.	పిల్లలపేర్లు (పాప)	36-00
21.	మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	36-00
22.	మోడ్రన్ పిల్లలపేర్లు	99-00
23.	నోరూరించే నాన్‌వెజ్‌వంటలు	99-00
24.	మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్)	99-00

వివిధ రకాలు

ఎందరోమహానుభావులు	270-00
యోగాసనాలు	36-00
సూర్యనమస్కారములు	36-00
పొడుపు కథలు (చిన్నవి)	10-00

హిందీ-తెలుగు-స్వబోధిని	20-00
ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	20-00
జనరల్ నాలెడ్జ్	20-00
నూరు ఎక్కాలు	10-00
1-100 టేబుల్ బుక్	10-00
1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు)	4-50
శ్రీరామకోటి	27-00
శ్రీశివకోటి	27-00
మేజిక్	30-00
అంకెలతో గారడీ	30-00
హృదయస్పందన (కవితలు)	30-00
వాత్స్యయన కామసూత్రాలు	36-00
ఎ.పి.టూరిస్ట్ గైడు	36-00
ఇంద్రజాల రహస్యాలు	30-00
మహేంద్రజాల రహస్యాలు	30-00
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	99-00
క్రియాయోగం	36-00
ఆనందంగా జీవిద్దాం	99-00
హరిశ్చంద్ర నాటకం	50-00
వాత్సాయనకామసూత్రాలు	99-00
పంచసాయకం	99-00
రతిరహస్యాలు	99-00
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
గాయత్రీవిజ్ఞాన్	99-00
చింతామణి (నాటకం)	50-00
బాలనాగమ్మ	50-00
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	36-00
కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి)	50-00
కాళహస్తి గోవింద నామాల భగవద్గీత	36-00
కాళహస్తి గృహవాస్తు చింతామణి	99-00
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	63-00
రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు)	90-00
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	10-00
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	80-00
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	125-00
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	40-00

కాశీరామేశ్వర మజిలీ కథలు		63-00
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)		600-00
ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు		595-00
ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు		
విశ్వకర్మ ప్రకాశము		80-00
ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన	,,	250-00
నారద సంహిత	,,	150-00
వాస్తురాజవల్లభము-మూలానువాదము	,,	60-00
మయమతము - వచనము	,,	80-00
బృహత్సంహిత - వచనము	,,	160-00
వాస్తువిజ్ఞానజ్యోతి		......
పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య)		....
విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు	,,	....
వాస్తు విజ్ఞాన చంద్రిక	,,	....
మహాదశా పారిజాతం	,,	....
వాస్తు నారాయణీయం	,,	120-00
యోగావళీఖండం	,,	120-00
ముహూర్తసింధువు		150-00
సర్వార్థచంద్రిక (4భాగాలు)		1208-00
మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్)		370-00
నిర్ణయసింధు (2భాగాలు)		590-00
సాయి...	,,	45-00
శ్రీ దుర్గానందలహరి	,,	200-00
ఆరతిసాయిబాబా	,,	11-00
ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి)		500-00
తాజుద్దీన్‌బాబా సచ్చరిత్ర		100-00

సుమారు 100 సం॥రాలునాటి ప్రాచీన ప్రతులు తిరిగి
ఈ క్రింది గ్రంథములు ప్రచురించబడినవి.

శ్రీరామ మంత్రానుష్ఠానము	300-00
శ్రీరామనవరాత్రోత్సవకల్పః	300-00
సీతారామ కథా సుధ అయోధ్యకాండ	200-00
సీతారామ కథా సుధ బాలకాండ	150-00
అరణ్యకాండ	100-00
శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు	200-00
స్మార్త కాపర్ది కారికలు	200-00
నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి	200-00
విషవైద్య చింతామణి	200-00

హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః	300-00
సర్వమూలికా గుణరత్నాకరం	300-00
ఆపస్థంబీయ ధర్మసూత్రాలు	300-00
సర్వశాంతి దర్పణం - అపర ప్రయోగ దర్పణం	200-00
గణకరంజని	200-00
సంతాన దీపిక	200-00
తిథినిర్ణయ కాణ్డః	250-00
ముహూర్త దర్పణం	200-00
జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి)	250-00
లఘుతాచకము	200-00
శ్రీ వైఖనస పైతృమేదిక ప్రయోగః	300-00
స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం)	400-00
జాతకామృతతసారం	300-00
జాతక బోధిని	300-00
సంగీత విద్యాదర్పణం	300-00
సంగీత సర్వార్థసారసంగ్రహం	300-00
ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం)	450-00
జాతకరహస్యం	200-00
రాజమార్తాండం	200-00
ఆయుర్దాయదీపిక	200-00
వైద్యామృతం	200-00
అనుపానమంజరీ	200-00
నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః	200-00
చికిత్సరత్నము	200-00
స్వరచింతామణి	200-00
ద్వాదశలోహ భస్మవిధానం	200-00
దైవజ్ఞయశో విభూషణం	200-00
అనుపాన రత్నకరము	200-00
కాలామృతము	250-00
దైవజ్ఞకర్ణామృతము	300-00
రసేంద్ర చింతామణి	300-00
రసరత్న సముచ్చయం	300-00
వస్తుగుణరత్నాకరము	300-00
హోరానుభవదర్పణము	360-00
విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము	250-00
స్త్రీజన కల్పవల్లి	450-00
సంగీత సర్వార్థ సంగ్రహం	300-00
సంగీత సుధాసంగ్రహము	250-00
అర్క ప్రకాశము	200-00
సంగీత మార్తాండము	200-00
సంగీత ప్రథమబోధిని	200-00

వైద్యకల్పతరువు	200-00
రసప్రదీపిక	250-00
గణకానందము	250-00
శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో	200-00
నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం	200-00
శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక	360-00
సంగీతమార్తాండము	250-00
సారావళి	360-00
భేషజకల్పము	200-00
గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి	360-00
జాతకమణి	200-00
సర్వశకున ప్రకాశిక	200-00
యాజుష ప్రయోగ చంద్రిక	250-00
శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ	300-00
వసంతరాజ శకునము	250-00
తొట్టి వైద్యం	450-00
జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం)	300-00
సహస్ర యోగప్రకాశిక	300-00
శ్రీవిద్యారహస్యం	290-00
మహర్షుల చరిత్ర 1,3 300+300	
వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము	250-00
శ్రీఆంజనేయం	216-00
రాశితుల్యవత్సర ఫలితం	200-00
నాడి జ్యోతిష విశ్లేషణ	400-00
రహస్యకుక్కుటశస్త్రం	300-00
స్త్రీ ధర్మరత్న బాండాగారము	200-00
శైవోత్సవరత్నాకరం	300-00
యాజుషప్రయోగ చిన్తామణి	300-00
సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని	300-00
ఆయుర్వేద వైద్య సంగ్రహం	300-00
వశిష్ఠ సంహిత	360-00
హోమియోపతి గృహవైద్యం	200-00
వ్రతచూడామణి	300-00
వైశ్యధర్మప్రకాశిక	300-00
ఆలయ నిత్యార్చన పద్ధతి	200-00
స్మృతిముక్తాఫలం	300-00
ఆపస్థంబయల్లాజీయమ్	300-00
జ్యోతిషశాస్త్రసంగ్రహము	200-00
కర్మవిపాకాఖ్యయం	360-00
ముహుర్త రత్నావళి	250-00
సుదివిలోచనం	300-00
ఉత్తర కాలామృతం	200-00
సర్వవిషయ సర్వస్వసంగ్రహం	200-00